ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

*º$«§æþÐéÆæÿ…,  Ðèþ*Ça 14, 2001*

వాల్యూం -- III నంబరు -- 5

శకసంవత్సరము - 1922, ఫాల్గుణ -23

*WEDNESDAY, THE 14th MARCH, 2001*

VOL-- III No. 5

**23 - PHALGUN , 1922 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యానారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : పదిహేడవ రోజు )

**బుధవారము, మార్చి 14, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్న
4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. సభా సమక్షంలో పెట్టిన పత్రం

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

(1) రాష్ట్రంలో అంత్యోదయ అన్న పథకము అమలు గురించి

(2) రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిని గురించి

8. చట్టబద్ద తీర్మాణం

1. 2000, హైదరాబాదు నగర పాలక సంస్థ (రెండవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరస్తూ

9. ప్రభుత్వ బిల్లు

1. 2001, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 2/2001)

10. చట్టబద్ద తీర్మాణం

2. 2000, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాలు (మూడవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

11. ప్రభుత్వ బిల్లు

2. 2001, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 3/2001)

12. చట్టబద్ద తీర్మాణము

3. 2000, ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

13. ప్రభుత్వ బిల్లు

3. 2001, ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(సవరణ) బిల్లు

14. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

వ్యవసాయం మరియు తదితర డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

15. ప్రకటన

బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) :– ఎయిడెడ్ లెక్చరర్లకు నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని వారు ధర్నా చేస్తుంటే పోలీసులు అమానుషంగా లాఠీలతో కొట్టారు. నాలెడ్జ్, నాలెడ్జ్ అంటారు. నాలెడ్జ్‌ని ప్రసాదించే వారికి మీరు ఇచ్చే బహుమానం ఇదా?

(అంతరాయం)

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) :– జీతాలు ఇవ్వమని అడగడం తప్పా? లాఠీ దెబ్బలు వారికి ప్రసాదిస్తారా? మీరైనా డైరెక్షన్ ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- అమ్మా, మీరు కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా చేశారు. లెక్చరర్లను ఇలా కొడుతున్నారు అంటే ఏమీ చెప్పరేమిటి?

(అంతరాయం)

యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను కొట్టినట్లు కొట్టారు. పోలీసులు ఇలా చితకబాదడం న్యాయమా? వారు చేసిన పనికి జీతం ఇవ్వమని అడగడం తప్పా?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్) :- వారికి జీతాలు ఇవ్వడం లేదు అని అడగడం తప్పా? జీతాలు అడిగితే లాఠీ దెబ్బలు ఇచ్చారు. దీని మీద చర్చకు అనుమతించండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:-అధ్యక్షా, మీరు అన్నీ తెలిసిన వారు. మీరే ఆలోచించండి. లెక్చరర్లను పశువులను కొట్టినట్లు కొడుతున్నారు. విద్యార్థులకు విద్యను బోధించే వారికి ఇచ్చే బహుమానం లాఠీ దెబ్బలు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకశిర) :- లేడీ లెక్చరర్ల పైన చాలా ఇన్‌హ్యూమన్‌గా బిహేవ్ చేశారు. మేడమ్ స్పీకర్ మీరు ఆలోచించండి. మీరు మంత్రి గారికి చెప్పి స్టేట్‌మెంట్ ఇప్పించండి.

(అంతరాయం)

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhar Reddy and others regarding brutal lathi-charge by police and arrest of aided college lecturers who were peacefully demonstrating in front of Commissioner of Collegiate Education on Tuesday, the 13th March, 2001 for their genuine demands has been dis-allowed.

Another Adjournment Motion given notic of by Sri N.Narasimhaiah and another regarding brutal lathi-charge by police on 13-3-2001 at Hyderabad on the lecturers of Aided colleges who are demonstrating for non-payment of salaries since four months thereby the public in general and educated in particular getting agitated has been dis-allowed.

Please come in another form. I will allow.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇది ఎట్లా?

MADAM SPEAKER: Please come in another form. I will definitely allow. You can discuss.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి:- వారిని బాండెడ్ లేబర్ కన్నా హీనంగా చూస్తున్నారు. మీరు మినిస్టరు గారికి డైరెక్షన్ ఇవ్వండి. వారు పని చేసిన దానికి జీతాలు కూడా అడిగే దానికి లేకుండా పోతున్నది. మనం నిన్ననే చైల్డ్ లేబర్ పైన డిస్కస్ చేశాము. ఈ రోజు వీరి గురించి డిస్కషన్‌కి ఎలౌ చేయండి. 5 వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి. ఆలోచించే పరిస్థితి లేకపోతే ఎలా?

MADAM SPEAKER: I will alow you to discuss. What is there. Please come in another form.

SRI N.RAGHUVEERA REDDY: You please direct the Minister to come out with a statement.

లెక్చరర్లు జీతాల కోసం అడుగుతుంటే వారి పైన ఈ విధంగా బిహేవ్ చేస్తుంటే ఎక్కడి న్యాయం?

మేడమ్ స్పీకర్:- నేను డెఫినెట్‌గా ఎలౌ చేస్తాను. మీరు ఇంకో ఫారమ్‌లో రండి. తప్పకుండా ఎలౌ చేస్తాను.

శ్రీ డి. నాగేందర్:- హోం మినిస్టర్ గారిని చెప్పమనండి. హోం మినిస్టరు గారు, ఎడ్యుకేషన్ మినిస్టరు గారు ఇక్కడే ఉన్నారు. వారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్:- మీరు ఇంకో ఫారమ్‌లో రండి తప్పక ఎలౌ చేస్తాను. కూర్చోండి. నౌ క్వశ్చన్స్. మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## గూడూరు - తిరుపతి రహదారి నిర్మాణ పనులు

ప్రశ్న నెంబరు - 151 (2069)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డిః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) గూడూరు-తిరుపతి జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా? అయితే, ఆ పనిని ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారు?

(ఆ) గూడూరు-తిరుపతి జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ పనులలో పని చేస్తున్న హాట్ మిక్సింగ్ ప్లాంట్ల క్వారీలు ఎన్ని ఉన్నాయి? అవి ప్రభుత్వం క్రింద పనిచేస్తున్నాయా? లేదా ప్రైవేటు రంగ సంస్థల క్రింద పని చేస్తున్నాయా?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

(అ) గూడూరు నుండి నాయుడు పేట వరకు గల రోడ్డు జాతీయ రహదారి-5 పై ఉన్నది. నాయుడుపేట నుండి రేణిగుంట వరకు గల రోడ్డు రాష్ట్ర రహదారి క్రింద ఉంది. రేణి గుంట నుండి తిరుపతి వరకు గల రోడ్డు జాతీయ రహదారి 205 పై ఉంది. గూడూరు-నాయుడుపేట రోడ్డు పనిని 25-3-1999 తేదీన ప్రారంభించడమైనది. పని పూర్తి కావచ్చింది. నాయుడుపేట-రేణిగుంట రోడ్డు పనిని 17-4-99 తీదీన ప్రారంభించడమైనది. ఈ పని 31-3-2002 తేదీ నాటికి పూర్తి చేయడమవుతుంది.

(ఆ) ఈ రోడ్ల పనుల కోసం ఒక క్వారీ, నాలుగు హాట్ మిక్సింగ్ ప్లాంట్లు పని చేస్తున్నాయి. ఇవి అన్ని ప్రైవేటు రంగ సంస్థల క్రింద పని చేస్తున్నాయి.

ఉ.8.40

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః మేడమ్ స్పీకర్ః ఈ గూడూరు, తిరుపతి రోడ్డు రెండు భాగాలుగా ఉన్నది. గూడూరు నుంచి నాయుడుపేట వరకు ఐదవ నెంబర్ జాతీయ రహదారిగా, నాయుడుపేట నుంచి రేణిగుంట వరకు స్టేట్ హైవేగా, రేణిగుంట నుంచి తిరుపతి వరకు 205 జాతీయ రహదారిగా పేర్కొనడం జరిగింది. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఈ రోడ్డు ప్రారంభించడం జరిగింది. సోమ్‌దత్ అనే కంపెనీకి ఈ పనులను అప్పగించారు. దానిని పిఎన్ రోడ్డు అని కూడా పిలవడం జరుగుతుంది. సోమ్‌దత్ కంపెనీకి పనిని అప్పగించినప్పుడు స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద వరల్డ్ బ్యాంకు నిధులతో దీనిని అప్పగించడం జరిగింది. అయితే కంపెనీకి రు.25కోట్లు అడ్వాన్సుగా ఇచ్చినట్లుగా ఇన్ఫర్మేషన్ ఉంది. రెండున్నర సంవత్సరాలుగా ఈ పని పూర్తి కాలేదు. నెల్లూరు జిల్లా నుంచి తిరుపతికి వెళ్లాలంటే రెండే రెండు మార్గాలున్నాయి. ఆ విషయం తమరికి కూడా తెలుసు. నాయుడుపేట నుంచి తిరుపతికి వెళ్లేది ఒకటి. వెంకటగిరి నుంచి ఏర్‌పేట మీదుగా తిరుపతికి వెళ్లే మార్గం రెండవది. ఈ రెండు మార్గాలు తిరుపతికి వెళ్లాలంటే కోస్తాఅన్ని జిల్లాలకు అంటే తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లావరకు కూడా రెండే మార్గాలున్నాయి. ఆపనులు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. అక్కడ రోడ్డు మొత్తం త్రవ్వి వేశారు. పనులు చేయకుండా నిలిపివేయడం జరిగింది. ఆ రోడ్డు మీద వాహనాలు ప్రయాణం చేసే పరిస్థితి లేదు. నెల్లూరు జిల్లా నుంచి స్విమ్స్ హాస్పిటల్‌కు వెళ్లాలన్నా, రుయా హాస్పిటల్‌కు వెళ్లాలన్నా, తిరుపతిలోని బర్డ్ హాస్పిటల్‌కు వెళ్లాలన్నా అదే రోడ్డు మీదగా వెళ్లాలి. ఆ రోడ్డులో బస్సులు, వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. ఆ రోడ్లను ఎందుకంత నిర్లక్ష్యం చేశారో తెలియదు. ఆ కాంట్రాక్టరుకు అడ్వాన్సు పేమెంట్ కూడా ఇచ్చారు. అది ఎంతవరకు రికవరీ అయిందో తెలియదు. నిధుల కొరత మాత్రం లేదు. ప్రపంచబ్యాంకు నిధులతో ఇది మొదలైంది. ఈ రోడ్డు నాయుడుపేట, కాళహస్తి కాని, కాళహస్తి, రేణిగుంట మార్గాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారంటే మార్చి 2003వరకు అని అన్నారు. ఇప్పటికి రెండు సంవత్సరాలుగా త్రవ్వకాలకే టైమ్ పట్టింది. త్రవ్విన తరువాత సంవత్సరం నుంచి పనిని ఆపివేశారు. ఈ సంవత్సరంలో ఆ పనిని పూర్తి చేస్తారా? అక్కడి నుండి ఎక్విప్‌మెంట్‌ను కూడా షిఫ్ట్ చేశారు. మెషినరీ లేదు. ప్రభుత్వం నిర్మాణం చేయడానికి చర్యలు చేపడుతుందా? ఈ రోడ్డు వేయడానికి ల్యాండ్ అక్విజిషన్ అయింది. ఫారెస్ట్ క్లియరెన్సు కావాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడానికి ఫారెస్ట్ క్లియరెన్సు కావాలని చేస్తున్నారు. ప్రభుత్వం యొక్క అలక్ష్యాన్ని అడ్డం పెట్టుకొని, ఆ కాంట్రాక్టరు కోట్లాది రూపాయలు రాబట్టడానికి చూస్తున్నాడు. ఆ విధంగా వారెంత క్లెయిమ్ చేశారు? ప్రభుత్వం నుంచి వారికెంత ఇవ్వబోతున్నారు? ఈ వరల్డ్ బ్యాంక్ క్రింద శాంక్షన్ అయిన వర్క్, విదిన్ ది టైమ్ కంప్లీట్ చేయకపోతే, వారి గైడ్‌లైన్సు ప్రకారం ఆ ఫండ్సు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉంది. ఇచ్చిన టైములో పూర్తి చేయాలి కాబట్టి దీనికి నిధులు ఎక్కడ నుంచి తెస్తారు? వరల్డ్ బ్యాంకును ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ అడుగుతున్నారా? రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చించి రోడ్లను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె.విజయ రామారావుః గౌరవ సభ్యులు రామనారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ ఇది రెండు సంవత్సరాల క్రితం అప్పచెప్పడం జరిగిందని, చాలా చోట్ల త్రవ్వారని, చాలా అసౌకర్యంగా ఉందని చెప్పారు. ఇది గత నాలుగైదు నెలల వరకు నిజం . ఆ తరువాత పనులు చాలా చురుకుగా సాగుతున్నాయి. ఇప్పుడు వారి ఇన్ఫర్మేషన్ కోసం గూడూరు నుంచి నాయుడుపేట వరకు, నాయుడుపేట బైపాస్ నేషనల్ హైవే అయినప్పటికీ మన ప్రభుత్వం డబ్బును వెచ్చించి రు.20కోట్లతో గూడూరు నుంచి నాయుడుపేట వరకు ఏ అడ్డం లేకుండా ఆ పని పూర్తి అవుతుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. నాయుడుపేట నుంచి రేణిగుంట వరకు స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద తీసుకున్న కాంట్రాక్టరు ఒకేసారి త్రవ్వారు. అనుకోకుండా వర్షాలు పడడం వల్ల

గలబా అయిపోయి ప్రజలకు చాలా ఇబ్బంది కలుగచేసిన మాట వాస్తవమే. ఇవన్నీ పరిశీలించి కొనసాగించకుండా ఉండడానికి అక్కడికి అధికారులను పంపించడం జరిగింది. నేను కూడా స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. ఆ తరువాత పనులు ముమ్మరంగా పూర్తి చేసి అక్కడున్న 54 కి.మీ.లలో 24 కి.మీ. పూర్తి చేశారని తెలియచేస్తున్నాను. 24 కి.మీ. ఇన్ ఆల్ రెస్పెక్ట్స్ పూర్తి అయింది. పెయింటింగ్స్, ట్రీ ప్లాంటేషన్ 24 కి.మీ. పూర్తి అయ్యాయి, లేటెస్టు ఇన్ఫర్మేషన్ ప్రకారం . ఇంకా 20 కి.మీ. సిఆర్‌బి క్రష్ రోడ్డు బేస్ పూర్తి అవుతుంది. అది కూడా పూర్తి అయింది. పది కిలోమీటర్లు గ్రావెల్ మెటల్ పూర్తి అయింది. ఈ 30 కి.మీ. కూడా రానుపోనూ అవకాశం ఉండేట్టు ఏర్పాటు చేయడం జరిగింది. కొంచెం ఇన్‌కన్‌వీనియెన్సు ఉన్న మాట వాస్తవమే. ఇది ఈ సీజన్‌లోను, వర్షాకాలం కాగానే పూర్తిగా సమర్థవంతంగా సరి చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ప్రతి రోజు దీని గురించి ఇక్కడ నుండి మానిటర్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. వారు అడ్వాన్సు గురించి అడిగారు. ఇప్పటివరకు రు.20.6కోట్లు యాజ్ పర్ ది కాంట్రాక్ట్ కండిషన్సు ఇవ్వడం జరిగింది. అందులో we have already recovered Rs. ten crores from this amount. ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. చాలావరకు సాల్వ్ చేయడం జరిగింది. తొందరపడి చేసి పాడై పోయిన ప్రదేశం సుమారు 10 కి.మీ. ఉంది. దానిని తన ఖర్చుతో పూర్తిగా సరిచేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అందులో మనకెలాంటి నష్టం లేదు. నిధులు సక్రమంగా ఖర్చు చేయడం జరుగుతుంది. ఒక్క పైసా కూడా ఎక్స్‌ట్రా పెట్టే అవకాశం లేదు. ప్రజలకు అసౌకర్యం కలిగింది. వాటిని త్వరలోనే కరెక్టుగా పూర్తి చేసేట్టుగా ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా ఆలస్యం జరిగింది, కాంట్రాక్టరు పొరపాటు చేశాడని మంత్రిగారు చెప్పారు. వారి సమాధానంలో ఆలస్యం జరిగిందని, కాంట్రాక్టరు యొక్క తప్పిదం ఉందని చెప్పారు. వరల్డ్ బ్యాంక్ ఫండ్సు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందా? అని స్పెసిఫిక్‌గా అడిగాను. ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ తీసుకుంటున్నారా? అని కూడా అడిగాను. రాష్ట్ర ప్రభుత్వం నుంచి దానికి నిధులు వెచ్చిస్తున్నారా? మంత్రిగారు స్వయంగా ఆ ప్రాంతం పర్యవేక్షించడం జరిగిందని అన్నారు. మంత్రిగారు నెల్లూరు జిల్లానుంచి ఎసి కారులో ప్రయాణం చేశారని పత్రికలలో కూడా వచ్చింది. ఎసి కారులో ప్రయాణించడం తప్పని నేను అనను. మామూలు వాహనాలు ఆ రోడ్డులో ప్రయాణం చేసే పరిస్థితిలో ఆ రోడ్లు లేవు. ఎసికారులో కాబట్టి వారు ప్రయాణం చేయగలిగారు. మామూలువాళ్లు వెళ్లే పరిస్థితి లేదు. మామూలు జనాలు ప్రయాణం చేయాలంటే ప్రాణాలరచేత పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. కాబట్టి ఇది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కె.విజయరామారావుః అధ్యక్షా, రామనారాయణ రెడ్డిగారు వరల్డ్ బ్యాంక్ లోన్ , ఎక్స్‌టెండ్ చేయడం కాని, ఎక్కువ టైమ్ కాని జరగదని తెలియచేస్తున్నాను. స్టేట్ గవర్నమెంట్ ఫండ్సు వెచ్చించడం జరగదని మనవి చేస్తున్నాను. ఆలస్యం అయిన దానికి, రిపెయిర్స్ ఖర్చు పూర్తి ఆ కాంట్రాక్టరే భరించాడని మనవి చేస్తున్నాను. అంతకంటే ఏమి చెప్పాలో మీరే చెప్పండి.

## చేయ్యేరు నదిపై వంతెన పునర్నిర్మాణం

ప్రశ్న నెం .152(2054)

సర్వశ్రీ బ్రహ్మయ్య (రాజంపేట) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) ః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాజంపేట-రాయచోటి ఆర్ అండ్ బి రోడ్డుపై ప్రయాణం చేస్తున్న వేలాది మంది ప్రయాణీకులకు వర్షాకాలంలో చెయ్యూరు నదిపై గల ఒక వంతెన వలన అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవమేనా?

ఆ. గత ఐదు సంవత్సరాలలో ఆ వంతెనకు మూడు సార్లు గండ్లు పడినమాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే రాకపోకలు సజావుగా జరిగేందుకు చెయ్యూరు నదిపై సదరు వంతెనను పునర్‌నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**శ్రీ కె.విజయరామారావు**

అ. అవునండీ రాజంపేట-రాయచోటి రోడ్డుపై చెయ్యూరు నది మీద ఒక లో లెవెల్‌కాజ్‌వే ఉంది. నదికి వరదలు వచ్చినప్పుడల్లా రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది.
ఆ. 1996లో వచ్చిన వరదల్లో కాజ్‌వేకి గండిపడింది. దానిని మరమ్మత్తు చేయడమైంది. గత ఐదు సంవత్సరాలలో అంటే 1996, 1998లలో రెండు సార్లు రాకపోకలకు అంతరాయం కలిగింది.
ఇ. లేదండీ.
ఉ.8.50

శ్రీ పి.బ్రహ్మయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అయిదు సంవత్సరాల్లో ఈ బ్రిడ్జి రెండుసార్లు తెగిపోవడం, తిరిగి నిర్మించడం జరిగింది అని చెప్పారు. మైసూరు రాజాగారు ఉన్నప్పుడు కడప జిల్లా దుగ్గరాజుపట్నం నుండి కర్ణాటకలోని తుంకూరు వరకు ఒక రోడ్‌ను ఫార్మ్ చేయడం జరిగింది. ఈ రోడ్డు వల్ల జనరల్‌గా కడప జిల్లా, నెల్లూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి ఎక్కువగా వ్యాపారాల కోసం రవాణా సౌకర్యం కోసం నిర్మించడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లుగా, ఈ బ్రిడ్జి 1991 నుండి 1999 వరకు అయిదు సార్లు తెగిపోవడమే కాకుండా, అంతకు ముందు కూడ అంటే 1981 నుండి 1989 వరకు నాలుగుసార్లు తెగిపోయింది. అంటే మొత్తం తొమ్మిదిసార్లు ఈ బ్రిడ్జి తెగిపోవడం వల్ల ప్రతిసారి వేలాది వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కల్గడం జరుగుతున్నది. అంతేకాకుండా, గౌరవ మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో తెలియదు కాని, రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యనే 75 కోట్ల రూపాయల వ్యయంతో అన్నమయ్య ప్రాజెక్టును నిర్మించడం వల్ల దాని బ్యాక్ వాటర్ అంతా ఈ బ్రిడ్జికి అరకిలోమీటర్ దూరంలో నిలువ ఉంచడం వల్ల వరదలు వచ్చినపుడు బ్రిడ్జి పూర్తిగా మునిగిపోతున్నది. దాని వల్ల ఈ బ్రిడ్జి మీద నుండి ప్రతి రోజూ వెళ్లే దాదాపు 2150 వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గుతున్నది. నెల్లూరుజిల్లాలోని రాపూరు, గూడూరు, నెల్లూరు తాలూకాలు, అదే విధంగా చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు, మదనపల్లి, తంబళ్లపల్లి, చిత్తూరు, బెంగళూరు పట్టణాలకు చేరుకోవడానికి ఈ బ్రిడ్జి ద్వారా వెళ్లితే దూరం తగ్గుతుంది. కాబట్టి చెయ్యేరు నదిపై ఉన్న ఈ కాజ్ వే బ్రిడ్జిని పూర్తి స్థాయి బ్రిడ్జిగా నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ బ్రిడ్జి మీదగా ఎన్.హెచ్.118 కి చేరుకోవడానికి కూడ తక్కువ దూరం అవుతుంది. కాబట్టి దీనిని అత్యవసరంగా భావించి ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేయించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు:- అధ్యక్షా, గౌ.సభ్యులు చేసిన సూచనలు, వారు చెప్పిన అభిప్రాయాలు కరెక్టు. అయితే అక్కడ బ్రిడ్జి న్యారోగా ఉంది. దాని వెడల్పు 380 మీటర్లు. అంతేకాకుండా, అక్కడ అన్నమయ్య ప్రాజెక్టు కట్టినందువల్ల, దాని యొక్క బ్యాక్ వాటర్ ఈ బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్నదని చెప్పారు . అది కరెక్టు. కాబట్టి పూర్తి స్థాయి బ్రిడ్జిని కట్టవలసిన అవసరం ఉన్నది. అయితే ప్రయార్టీ బేసిస్‌లో కొంత టైమ్ పట్టవచ్చు. ఈ బ్రిడ్జి ద్వారా దుగ్గరాజుపట్నం, కడప, తరువాత రాయచోటి, కదిరి మీదగా వెళ్లే రహదారి ఇది. దీనిని ఇంప్రూవ్ చేయవలసిన ఆవశ్యకతను గుర్తించి బ్రిడ్జి ఒక వైపున వైడనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం దశల వారీగా కొనసాగింపు చేస్తాం . ఇందులో ఒక భాగాన్ని బి.ఓ.టి. ప్రాతిపదికపైన చేపట్టే విషయాన్ని పరిశీలించి, తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, రోడ్డు వైడనింగ్ గురించి ప్రభుత్వం వారు 1997-98, 1998-99 సంవత్సరాల్లో నాలుగు కోట్ల రూ.లను మంజూరు చేసి, టెండర్లు పిలిచి, కంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. అయితే కాంట్రాక్టరు తనకు లాభం వచ్చే

మెటాలిక్ పని వరకు చేసి, ఆ తరువాత బి.టి.వర్క్ వచ్చేటప్పటికీ, తారు రేటు పెరిగిపోయింది, ఆ డిఫరెన్స్ ఇస్తేనే చేస్తానని చెప్పి, పనుల్ని గత సంవత్సరం నుండి నిలిపివేయడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరపు బడ్జెట్‌లో దుగ్గరాజుపట్నం-తుంకూరు రోడ్డు వైడనింగ్ కొరకు నిధులకేటాయించి మిగిలిపోయిన పనిని పూర్తి చేయిస్తారా, లేక వేరే టెండర్లు అయినా పిలిచి పూర్తి చేయిస్తారా అని గౌరవ మంత్రిగారిని కోరుతూ, త్వరలోనే ఈ రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, రోడ్డు వైడనింగ్ గురించి ప్రభుత్వం వారు 1997-98, 1998-99 సంవత్సరాల్లో నాలుగు కోట్ల రూ.లను మంజూరు చేసి, టెండర్లు పిలిచి, కంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. అయితే కాంట్రాక్టరు తనకు లాభం వచ్చే మెటాలిక్ పని వరకు చేసి, ఆ తరువాత బి.టి.వర్క్ వచ్చేటప్పటికీ, తారు రేటు పెరిగిపోయింది, ఆ డిఫరెన్స్ ఇస్తేనే చేస్తానని చెప్పి, పనుల్ని గత సంవత్సరం నుండి నిలిపివేయడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరపు బడ్జెట్‌లో దుగ్గరాజుపట్నం-తుంకూరు రోడ్డు వైడనింగ్ కొరకు నిధులకేటాయించి మిగిలిపోయిన పనిని పూర్తి చేయిస్తారా, లేక వేరే టెండర్లు అయినా పిలిచి పూర్తి చేయిస్తారా అని గౌరవ మంత్రిగారిని కోరుతూ, త్వరలోనే ఈ రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను.
సంవత్సరాల్లో నాలుగు కోట్ల రూ.లను మంజూరు చేసి, టెండర్లు పిలిచి, కంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. అయితే కాంట్రాక్టరు తనకు లాభం వచ్చే మెటాలిక్ పని వరకు చేసి, ఆ తరువాత బి.టి.వర్క్ వచ్చేటప్పటికీ, తారు రేటు పెరిగిపోయింది, ఆ డిఫరెన్స్ ఇస్తేనే చేస్తానని చెప్పి, పనుల్ని గత సంవత్సరం నుండి నిలిపివేయడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరపు బడ్జెట్‌లో దుగ్గరాజుపట్నం-తుంకూరు రోడ్డు వైడనింగ్ కొరకు నిధులకేటాయించి మిగిలిపోయిన పనిని పూర్తి చేయిస్తారా, లేక వేరే టెండర్లు అయినా పిలిచి పూర్తి చేయిస్తారా అని గౌరవ మంత్రిగారిని కోరుతూ, త్వరలోనే ఈ రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు:- దుగ్గరాజుపట్నం-రాపూరు, రాపూరు నుండి రాయచోటి మీదుగా వెళ్లే రోడ్డు విస్తరణ కార్యక్రమం టేకప్ చేశామని నేను ఇంతకు ముందే చెప్పాను. అయితే దానిని మధ్యలో కొంత వనరుల కొరత కారణంగా ఆపివేయడం జరిగింది. ఈసారి దానిని మళ్లీ టేకప్ చేసి పూర్తి చేయడం జరుగుతుంది అని చెప్పి , టేకప్ చేసిన పోర్షన్‌ను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం .

## దుర్భిక్ష ప్రాంతాలకు గోదావరి జలాల మళ్లింపు

ప్రశ్న నంబరు 153(399)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య (భద్రాచలం) : గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) గోదావరి నీటిని రాష్ట్రంలోని అనావృష్టి ప్రాంతాలకు మళ్లించడానికి ప్రభుత్వం తన దర్యాప్తును పూర్తి చేసిందా?
(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?
( ఇ) ఎలాంటి ప్రాజెక్టు నిర్మించకుండా ఎత్తిపోతల సాగునీటి ద్వారా నీటిని వినియోగించవచ్చునని తెలియచేస్తూ, నిపుణుల సంఘం 4 సంవత్సరాల క్రితమే తమ నివేదికను సమర్పించిన విషయం కూడా వాస్తవమేనా?
(ఈ) అయితే, సదరు నిపుణుల అభిప్రాయాన్ని అమలు పరచేందుకు నిర్ణయం తీసుకోకపోవడానికి గల కారణాలేమిటి?

**భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం .వేంకటేశ్వరరావు):-**

(అ) గోదావరి నదిలో లభ్యంగా వున్న నీటిని వినియోగించుకోవడానికి, క్రొత్త పథకాల దర్యాప్తులు కొనసాగుతున్నాయి.

(ఆ) గోదావరి నదీ జలాల వినియోగం నిమిత్తం ప్రాజెక్టు నివేదికలను రూపొందించి, అమలు పరచే నిమిత్తం వాటికి అనుమతిని పొందడానికి 12-4-99 తేదీ, ఐ అండ్ సిఎడి (పిడబ్ల్యు.జి.పి.)శాఖ ఎంఎస్.నెం . 55 జి.ఓ ద్వారా గోదావరి నీటి వినియోగ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ోదావరి ప్రధాన నదిపై అమలుపరచేందుకు ఎల్లంపల్లి, ప్రాణహిత, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం వంటి ముఖ్యమైన పథకాలను గుర్తించడం జరిగింది.

(ఇ) అవునండీ. గోదావరి, తుంగభద్ర (జిటి) కాలువ ఎత్తిపోతల సాగునీటి పథకం, కిన్నెరసాని మూసి (కెఎం) కాలువ ఎత్తిపోతల సాగునీటి పథకాలను చేపట్టేందుకు డాక్టర్ కె.శ్రీరామకృష్ణయ్య అధ్యక్షతన గల ఒక నిపుణుల సంఘం, తమ నివేదికను సమర్పించింది.

(ఈ) గోదావరి జలాల వినియోగాన్ని పర్యవేక్షించడానికి 11-3-1999 తేదీ, ఎంఎస్.29 జి.ఓలో ప్రభుత్వం , ఒక మంత్రిమండలి ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘం గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన ఇతర ప్రతిపాదనలతోపాటు ఈ విషయాన్ని గురించి కూడా సాంకేతిక నిపుణులతోనూ, వివిధ రాజకీయ పార్టీల సభా నాయకులతోనూ 22-2-99, 26-2-99, 4-3-99, ఆఖరుసారిగా 8-3-99 తేదీలలో అసెంబ్లీ కమిటీ హాలులో చర్చించింది. నిపుణుల సంఘం సిఫార్సులను అమలుపరచడం సాధ్యం కాదని కనుగొన్నది.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పారు కాని తమరి ద్వారా కోరేదేమిటంటే, 1999 నుండి 2004 వరకు 3101 కోట్ల రూ.లతో 117 టి.ఎం .సి.ల నీటిని 10 లక్షల ఎకరాలకు వినియోగించుకోవడానికి ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన గోదావరి జలాల అథారిటీని ఏర్పాటు చేశారు. అది పనిచేయడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి? రెండవది, దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని చెప్పి ముఖ్యమంత్రిగారు లేఖలు వ్రాయడం, ప్రధానమంత్రిని స్వయంగా కలవడం, ప్రత్యేకించి, బి.జె.పి. కూడ ఈ అంశం గురించి మాట్లాడటం జరిగింది. కాబట్టి కేంద్రం యొక్క స్పందన ఏమిటోతెలియచేయవలసిందిగాకోరుతున్నాను. ఉ.9.00

ఉ.9.00

ఇంకో విషయం. ప్రతి 10 - 15 సంవత్సరాల కొకసారి అనివార్యంగా కరువు వస్తోంది. తెలంగాణాలో అయితే భయంకరమైన కరువు వచ్చి, బావులలో నీటి చుక్క కూడా ఉండటం లేదు. త్రాగు నీటి కొరకు మైళ్లకొద్దీ వెడుతున్నారు. నేను మనవి చేసేది, ఎత్తిపోతల ద్వారా రైతులకు సత్వరంగా నీరు ఇవ్వడానికి వీలుందా, లేదా? వీలుంటే ఇప్పటి వరకూ ఏం చర్యలు తీసుకున్నారు? " చచ్చేవరకు ఉంటే పెళ్లి చేస్తాం" అంటే ఇక పెళ్లి చేసేదెప్పుడు? ఆ రకంగా ఉంది. 12 సంవత్సరాలు గడచిపోయింది. ఏ రకమైన నిర్ణయాలు తీసుకున్నారు?

మేడమ్ స్పీకర్ :- మీ వద్ద సామెతల బుక్కు ఏదైనా ఉందా? రోజుకో సామెత చెబుతున్నారు.

( సభలో నవ్వులు)

శ్రీ నోముల నరసింహయ్య :- సామెతలని కాదు మేడమ్. ఆ రకంగా జనం చచ్చిపోతున్నారు వెనక బడిన జిల్లాలైన తెలంగాణాలో.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ః- అధ్యక్షా, నిపుణుల సంఘం చెప్పినట్లు గోదావరి వాటర్సు మీద ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా జిల్లాలలోను, క్రింద ఉన్న వాటిల్లోనూ లిఫ్ట్ మాత్రమే శరణ్యమనే మాటతో ఏకీభవించడం జరిగింది. వారు సూచించిన విధంగా కాల్వల ద్వారా ప్రత్యేకంగా నీరు అందించాలనే దానికి- గ్రావిటీ లేదు కాబట్టి, నదులు, వాగులు ద్వారా లిఫ్ట్ చేసి తీసుకువెళ్లాలని వారు చెప్పిన దానికి భిన్నంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, లిఫ్ట్ చేసే కార్యక్రమాన్ని చేపట్టి 4 పాయింట్సును ఐడెంటిఫై చేసింది. నిజాం సాగరు, ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, మరియు క్రింద ఉన్న పోలవరం లను గుర్తించి దాదాపు ప్రతి చోట లిఫ్ట్‌తో కార్యక్రమం చేయాలని పెడుతున్నాం. ప్రత్యేకంగా నిజాంసాగరులో 10 టిఎంసి, ఎల్లంపల్లిలో 53 టిఎంసి, ఇచ్చంపల్లి లో 50 టిఎంసి, దుమ్ముగూడెంలో 10 టిఎంసి వాటర్ లిఫ్ట్ చేసుకుని, ఇరిగేషను చేసుకోడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంతకు ముందు, వారు చెప్పినట్లు 5 సంవత్సరాల ప్లాను కార్యక్రమంలో 9 లక్షల 90 వేల ఎకరాలను తీసుకునే అవకాశం ఉంది. దానిలో ప్రత్యేకంగా ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ 1 కింద 2 లక్షల ఎకరాలు, స్టేజ్ 2 కింద ఒక లక్షా 30 వేల ఎకరాలను మేజర్ ఇరిగేషను కింద తీసుకోవడం జరిగింది. అలాగే మీడియం ఇరిగేషను కింద 3 లక్షల 35 వేల ఎకరాలు, మైనర్ ఇరిగేషను కింద 2 లక్షల 10 వేల ఎకరాలను తీసుకోడానికి యాక్షను ప్లాను చేయడం జరిగింది. దానికి అదనంగా ఈ లిఫ్ట్ ఇరిగేషను కార్యక్రమం జరుగుతోంది. ఇది వివిధ స్థాయిలలో ఉంది. ఎల్లంపల్లిలో టెండర్సు పిలవడం జరిగింది. డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్టు త్వరలో తయారుచేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. ఇచ్చంపల్లి లిఫ్ట్ ఇరిగేషను స్కీము తీసుకోవాలనే దాని మీద స్పీడ్‌గా అన్ని కోణాలలో ప్రయత్నం చేయడం జరుగుతోంది. గౌరవసభ్యులకు తెలుసు. దానికి సంబంధించి హైలెవెల్ కమిటి ఈ 16 -17 తేదీలలో రాష్ట్రంలో పర్యటిస్తారని సిడబ్ల్యుసి హైలెవెల్ కమిటీ డేట్సు కమ్యూనికేట్ చేశారు. అలాగే దుమ్ముగూడెంలో దానికి సంబంధించిన ప్రాజెక్టు వ్యూహ రచనలో పవర్ ప్రాజెక్టు కూడా మిళితమైంది కాబట్టి జెన్కో వారికి అప్పగించడం జరిగింది. వాళ్లు కూడా కెనడియన్ కంపెనీతో కన్‌సెల్ట్ చేసి, త్వరలో రిపోర్టు తయారు చేస్తున్నారు. అలాగే పోలవరం దగ్గర నుంచి 5 టిఎంసి నీటిని లిఫ్ట్ స్కీము ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతానికి నీరందించడానికి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు) ః- అధ్యక్షా, గోదావరి నదికి సంబంధించి, ప్రాణహిత ఆదిలాబాద్ - కరీంనగర్ బోర్డరు ప్రక్కనుంచి పోతున్నది. మంత్రి గారు ప్రపోజ్ చేసినట్లు కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉత్తరాంధ్ర ప్రాంతం వారికి సాగునీటికి అవకాశం ఉంది. ఇది చూసి ఆదిలాబాదు జిల్లా రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఆదిలాబాదు జిల్లాకు కూడా సాగునీటికి లిఫ్ట్ ఇరిగేషను సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే చెన్నూరు నియోజకవర్గం, అసిఫాబాదు నియోజకవర్గం, సిర్పూరు నియోజకవర్గం, ఆదిలాబాదు నియోజకవర్గాలలో ఉన్న పెన్‌గంగ ప్రాజెక్టు ఇంప్లిమెంటు చేయడానికి తక్షణ చర్యలు తీసుకుంటారా? లిఫ్ట్ సర్వే చేయడానికి అఫీషియల్ కమిటీ ఏదైనా ఫారం చేశారా? ఆ కమిటీ ఎక్కడైనా విజిట్ చేసి ప్రణాళిక అందించిందా? నా నియోజకవర్గంలో ఇప్పటికి నాలుగైదు సంవత్సరాల క్రితం జైనూర్ మండల్‌లో బెజ్జాల లిఫ్ట్ ఇరిగేషను స్కీము కొరకు సర్వే చేసి పంపించడం జరిగింది. కోటపల్లి మండలంలో కొల్లూరు అనే గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషను కొరకు పంపించడం జరిగింది. ఇవన్నీ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సంబంధించినవి. మీ వద్ద పెండింగులో ఉన్నాయి. ఎన్నో ప్రాజెక్టులకు లిఫ్ట్ ఇరిగేషను కింద తీసుకుంటున్నప్పటికీ అవి ఇంప్లిమెంటు కావడం లేదు. ఏవో కుంటి సాకులు చెబుతున్నారు.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) ః- అధ్యక్షా, గోదావరి జలాల వినియోగంలో భాగమైన వరద కాల్వల ద్వారా వరంగల్ జిల్లాకు ఎగువ ప్రాంతమైన చేర్యాల, జనగాం లకు నీరందించే ప్రతిపాదన ఉందా? అది ఎపుడు పూర్తి చేస్తారు? కాకతీయ కాల్వకు సమీపంలోని వర్ధన్నపేటలో రిజర్వాయరు నిర్మాణం చేసే ఆలోచన ఉందా? ఉంటే ఎప్పటివరకూ పూర్తి చేస్తారు? ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, ఎల్లంపల్లి వద్ద లిఫ్ట్ ఇరిగేషను గురించి ఇంతకు ముందుచెప్పారు. అది ఎప్పటి వరకూ పూర్తి చేసి, మా వరంగల్ జిల్లాకు,ఖమ్మం జిల్లాకు, నల్గొండకు నీరిస్తారు?

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కనుక అడుగుతున్నాను, వెనుకబడ్డ జిల్లాల గురించి వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. శ్రీరాంసాగరుకు కేంద్రం నుంచి దేవగౌడ ప్రభుత్వం ఉన్నపుడు రూ.494 కోట్లు తీసుకువచ్చి, పూర్తి చేసి మా జిల్లాకు లక్షలాది ఎకరాలకు నీరందించిన ఘనత వారికే దక్కింది. వెనుకబడిన జిల్లాల ఎమ్మెల్యేలను కోరేది, దయచేసి చేసింది చెప్పుకుందాం, చేయాల్సింది అడగాలి. కాంగ్రెసు ప్రభుత్వంలో శ్రీరాంసాగరు ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో జరిగింది. ఇది పూర్తి చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రి గారికే దక్కింది.

మేడమ్ స్పీకర్, మాది వెనుకబడిన జిల్లా. మాకు మరికొంత అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రి గారు చేశారు, వారు చేస్తారనే నమ్మకం మా జిల్లాలో ఉంది. ఇచ్చంపల్లి లిఫ్ట్ ఇరిగేషను గురించి ముఖ్యమంత్రి గారు చెప్పాలి. వారు చేస్తారన్న నమ్మకం మా జిల్లాలో ఉంది. వర్థన్నపేటలో రిజర్వాయరు పెట్టాలనే ఆలోచన ఉంది. దీనిని గురించి మంత్రి గారు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

ఉ 9 . 10

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి (బాల్కొండ) ః అధ్యకా? గోదావరి రివర్‌ఫోర్స్ ఏవిధంగా అటు ఇటు మారుతుందో ఆ విధంగానే ఈ ప్రభుత్వనిర్ణయం మారుతూ వస్తున్నది . గత నాలుగు సంవత్సరాల నుండి అనేకసార్లు గమనించితే ప్రతిసారి కొత్త ప్రపోజల్‌తో వస్తుంది . ఇప్పుడున్న ప్రపోజల్ ప్రకారం గౌరవ మంత్రివర్యులు లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు కొన్ని పాయింట్లు ఐడెంటి ఫై చేశామని చెప్పడం జరిగింది . ఐడెంటిఫై చేసిన నాలుగు పాయింట్లలో ఎంత వాటర్ లిఫ్ట్ చేయాలని ఆలోచన ఉంది ? గోదావరి నదిలో అన్ యుటిలైజ్డు వాటర్ ఎంత ఉంది ? మీరు లిఫ్ట్ చేసే వాటర్ ఎంత ? లిఫ్ట్ చేసిన తరువాత మిగిలిన వాటర్‌ను ఏమి చేయాలనుకుంటున్నారు ? లిఫ్ట్స్ ప్రస్తుతం ఏవయితే ప్రపోజల్స్ పెట్టారో వాటి రేటు ఎంత ? ఆ కాస్ట్ ఏ సంవత్సరం ఎంత కేటాయిస్తున్నారు ? రెండు మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు దుమ్ముగూడెం ప్రాజెక్టుకు రు 550 కోట్లు ఎనౌన్స్ చేసినట్లు పత్రికలలో చదవడం జరిగింది . ఈ వాటర్ ప్రైమరిలీ వెనుకబడిన ప్రాంతమయిన తెలంగాణాకు వాడే అవకాశం ఉంది కాబట్టి ఈ స్కీములను ఎంత కాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందో తెలపాలని మంత్రిగారిని మీద్వారా కోరుతూ, ఎస్ఆర్ఎస్పి విషయానికి వస్తే మొదటిదశ రెండు లక్షల ఎకరాలు అని మంత్రిగారు చెప్పారు . మొదటి స్టేజిలో 10 లక్షల ఎకరాలకు ఎన్విసేజ్ చేస్తూ ఈరోజు కేవలం ఈరోజు రెండు లక్షల ఎకరాలు మాత్రమే యుటిలైజ్ అవుతుంది కాబట్టి మిగిలిన ఏరియా యుటిలైజ్ కావడానికి ఏమిచర్యలు తీసుకుంటున్నారు ?

ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది . అది ఏర్పాటుచేసి సంవత్సరం పైన అయింది కాబట్టి ఆ అథారిటి ఎన్నిసార్లు సమావేశమయింది ? అందులో మీరు తీసుకున్న నిర్ణయాలేమిటి ? అందులో గౌరవ మంత్రులో పాటు ఆ ప్రాంత శాసనసభ్యులను కూడా ఇన్‌క్లూడ్ చేస్తారా ?

శ్రీ ఎం . ధర్మారావు (హనుమకొండ) ః అధ్యక్షా, 11 . 2 . 1999 నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా గోదావరి నదీజలాల వినియోగానికి సంబంధించి ప్రధానమైన ప్రకటన చేయడం జరిగింది . డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాలలో శాశ్వతమైన కరువు ప్రాంతాలయిన వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని ప్రాంతాల నుండి నీటిని తీసుకుని పోవడానికి, నీటి వినియోగానికి హామీ ఇస్తున్నట్లుగా ప్రకటించడం జరిగింది . దానికి అనుగుణంగానే రాష్ట్రప్రభుత్వం గోదావరి నీటి వినియోగ సెల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది . ఇది చాలా హర్షించదగిన విషయం . మంత్రిగారు గోదావరి నదిలో 128 టిఎంసి వాటర్ మాత్రమే 6 లిఫ్ట్ ఇరిగేషన్ పాయింట్ల ద్వారా వినియోగంలోకి తెస్తామని చెప్పడం జరిగింది . తద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి అవకాశం ఉందని చెబుతున్నారు .

సముద్రంలో కలిసే నీరు ఎంత ? రామకృష్ణగారు ఇచ్చిన నివేదిక ఆధారంగా 750 టిఎంసి అని వుంది . మిగతా నీరు వినియోగంలోకి తేవడానికి ఏదయినా పథకాలు ఆలోచన చేస్తున్నారా ? అందులో మిడ్ – మానేరు ద్వారా వాడుకోడానికి ఏదయినా ఆలోచన చేశారా అని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ఎస్ రాజయ్య : దుర్భిక్షప్రాంతమయిన భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి, శబరి, సీలేరు నదులు ప్రవహిస్తున్నాయి . అక్కడ దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు గానీ నా నియోజకవర్గానికి 250 కిలోమీటర్ల దూరంలో చత్తీస్ ఘడ్ నుండి పాపికొండల వరకు గోదావరి నది ప్రవహిస్తున్నది . ఎత్తిపోతల పథకం ఏదయితే ప్రవేశపెట్టారో దానిని నేలకోటలో సీలేరు వద్ద ప్రాజెక్టు కట్టాలనే ప్రతిపాదన ఉందా ? దుర్భిక్ష నివారణకు ఎన్ని ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తున్నారు ?

శ్రీ జి. నగేష్ (భోథ్) : గోదావరీ జలాల్లో భాగం అయిన మా ఆదిలాబాద్ జిల్లాలో పెనుగంగ ఉంది . ఈ ఎత్తిపోతల పథకాలు మా జిల్లాకు ఎక్కువగా వర్తించడంలేదు . అయితే, పెనుగంగ ప్రాజెక్టు విషయంలో ఇది గోదావరి అథారిటీలో నీటివినియోగంలో ఉందా లేదా ? ఇది మహారాష్ట్ర, మన రాష్ట్రలకు చెందిన ఉమ్మడి ప్రాజెక్టు . మహారాష్ట్ర ప్రభుత్వం వారు చాలా చురుకుగా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు . వారు మన ఆంధ్ర రాష్ట్రప్రభుత్వంతో ఏదయినా సంప్రదింపులు చేశారా ? దీనివలన ఆదిలాబాద్ ప్రాంత రైతులకు చాలా ప్రయోజనం ఉంది కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించాలని కోరుతున్నాను .

శ్రీ ఎం వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లు ఈరోజు గోదావరిలో 3000 టిఎంసి ఎవైలబిలిటీ ఉందనే విషయం మనందరికీ తెలిసిందే . అందులో 75 శాతం డిపెండబిలిటీ మనకు 1480 టిఎంసిలు ఆవార్డు ద్వారా ఎలొకేట్ అయిందనే విషయం మరొకసారి గుర్తుచేస్తున్నాను . ఇప్పుడు 687 వరకు మనం వాడుకుంటున్నాము . అలాగే ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల వలన సుమారు 113 టిఎంసి ప్రాజెక్టులకు ఆన్‌గోయింగ్‌లో వుంది . మిగిలిన 685 టిఎంసి యుటిలైజేషన్‌కు యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకున్నాము . దీనికి 5 సంవత్సరాల టెంటేటివ్ ప్లాన్ చేసుకున్నాము .. అందులో గౌరవసభ్యులు చెప్పినట్లు 9 లక్షల 90 వేల ఎకరాలు ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టులో ఉంది . గత సంవత్సరం ప్రాజెక్టు పూర్తయిన తరువాత రెండున్నర నుండి 3 లక్షల ఎకరాల వరకు సాగులోకి వస్తుందన్న మాట ప్రకారం కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి తెలుసు . గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకుని నిధులు మొబిలైజ్ చేయడం వలన 7 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిన మాట మరొకసారి గుర్తుచేస్తూ, మిగిలిన 2 లక్షల ఎకరాలకు 5 సంవత్సరాలలో పూర్తిచేయమని చెప్పాము తప్ప మిగిలన 5 లక్షల ఎకరాలు ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11 నిర్మాణంలోకి తీసుకోవడం వలన చలనం కలిగింది . ల్యాండ్ ఎక్విజిషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది . 284 మైలు నుండి చివరి వరకు ప్రాజెక్టు తయారుచేసేదానికి సెంట్రల్ గవర్నమెంట్ అసిస్టెన్స్ తీసుకున్న విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను . మిగిలిన స్కీములు ఇంతకుమునుపు వారు చెప్పినట్లు 110 టిఎంసి మొదటి ఫేజు క్రింద యుటిలైజ్ చేసుకోడానికి మనకున్న పాయింట్స్‌ను ఐడెంటిఫై చేసి ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం ద్వారా వీటిని తీసుకుంటామని చెబుతూ, లిఫ్ట్ ద్వారా సుమారు 350 టిఎంసి యుటిలైజ్ చేసుకోడానికి ఫేజువైజ్ ప్రోగ్రాం తయారుచేసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు గుర్తు చేస్తున్నాను .

ఆదిలాబాద్ జిల్లాకు అక్కడ వున్న వనరుల అవకాశాలను గ్రావిటీ పారే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను ఐడెటిఫై చేయడం జరిగింది . అక్కడ మూడు ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకుని సుద్దవాగు, పెద్దవాగులకు ఫడింగ్ కార్యక్రమాలు చేపట్టగా మరొక 5, 6 ప్రాజెక్టులు ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయి . వీటికోసం

ఒక ప్రత్యేకమైన సర్కిల్ ఇచ్చి ఆదిలాబాద్ జిల్లాలో అవకాశం ఉన్న అన్ని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టేందుకు తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను .

ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో సురేష్ రెడ్డిగారు చెప్పినట్లు కెనాల్‌ఫోర్స్ మారినట్లు ఎక్కడా మారడంలేదు . ప్రభుత్వానికి ఒక స్పష్టమైన దిశ ఉంది కాబట్టి ఈ కార్యక్రమాలు నిర్మాణంలోకి తీసుకున్నాము . అ థారిటీ వచ్చిన తరువాత ఫ్రీక్వెంట్‌గా మీటింగులు పెట్టుకొని కార్యచరణ, టైం బౌండ్ కార్యక్రమం ఏర్పాటుచేసుకోవడం జరిగింది . డేట్‌వైజు మీటింగులు వారికి కమ్యూనికేట్ చేయడం జరుగుతుంది . ఈరోజు సెంట్రల్ గవర్నమెంట్ సి . డబ్ల్యు . సికి రాసి ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు క్లియరెన్స్ కావాలని కాబట్టి అది ఇంటర్ ప్రాజెక్టుగా వున్నందున, కమిటీ కూడా ఉన్నందున సెంట్రల్ గవర్నమెంట్ పాజిటివ్‌గా రియాక్టయి, త్వరలోనే ఇచ్చంపల్లి లిఫ్ట్‌స్కీములు ఆచరణలోకి వస్తుందని దయాకర రావుగారికి కూడా తెలియజేస్తూ, ప్రాజెక్టు నిర్మాణం చేసి రాష్ట్రానికి అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

ఉ.9.20

( అనేకమంది ప్రతిపక్ష సభ్యులు లేచి నిలుచుని మాట్లాడడానకి ప్రయత్నం చేసారు)

MADAM SPEAKER: I will not allow anybody. ఇంత డిటెయిల్డ్‌గా ఇచ్చినా కూడా ఇంకా మాట్లాడతామంటే ఎట్లా? కావాలంటే మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ఆల్‌రెడీ గోదావరి వాటర్స్ మీద 304 ఒకటి అడ్మిట్ అయి వుంది. సభ్యులు ఇంకా డిటెయిల్డ్‌గా డిస్కస్ చేయదలచుకుంటే, దానిని తొందరలో పోస్ట్ చేస్తే, డిటెయిల్డ్‌గా డిస్కస్ చేసుకోవచ్చు.

(శ్రీ నోముల నర్సింహయ్యచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, నేను ఒకే ప్రశ్న కోసం 20 నిమిషాలు ఇచ్చాను. మీకు ఇంకా డిటెయిల్డ్ డిస్కషన్ కావాలంటే, ఇంకొక ఫార్మ్‌లో రండి, I will allow you to discuss.

DR. Y.S. RAJASEKHAR REDDY (Pulivendla) : Madam, you are aware that it is a very very important subject. This is agitating the minds of many colleagues of ours. ఈవాళో, రేపో బి.ఎ.సి. పెడతామని అంటున్నారు కాబట్టి నా రిక్వస్ట్ ఏమిటంటే, అక్కడ గోదావరి వాటర్స్ మీద షార్ట్ డిస్కషన్‌కు ఒక హాఫ్-యాన్-అవరో, వన్ అవరో, టైమ్ ఇవ్వండి.

MADAM SPEAKER: Let us discuss in BAC.

## కులధృవీకరణ పత్రాలు జారీ

ప్రశ్న నెం.154(2228)

శ్రీ ఎం.మారెప్ప (ఆలూరు) : గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ఏలాంటి సక్రమమైన తనిఖీ లేకుండా కుల ధృవీకరణ పత్రాలను విచక్షణారహితంగా జారీ చేస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ధృవపత్రాలను తనిఖీ చేయడానికి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖా మంత్రి (శ్రీ పి.అశోక్ గజపతిరాజు)**

(అ) లేదండి
(ఆ) లేదండి

శ్రీ ఎం.మారప్ప : అధ్యక్షా, కుల ధృవీకరణ పత్రాలను జారీ చేసే విషయంలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను అధికారులు పాటించడం లేదు. భారత రాజ్యాంగం పేద, బడుగు, బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లను కల్పిస్తున్నది. అయితే మన దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎక్కువ కులాలు వుండడంవల్ల, అంటే సుమారు 6,500 కులాలు వుండడంవల్ల, నిజమైన పేద, బడుగు, బలహీన వర్గాల వారికి రిజర్వేషన్ ఫలితాలు అందకుండా, దొంగ క్యాస్ట్ సర్టిఫికెట్స్ తెచ్చుకునే వారే ఆ ఫలితాలను పొందుతున్నట్లుగా కనపడుతున్నది.

క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇస్యూ చేయడంలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించకపోవడంవల్ల, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రత్యేకమైన సెల్‌ను, జిల్లాలవారీగా, మండలాల వారీగా ఏర్పాటు చేయకపోవడంవల్ల, దొంగ సర్టిఫికెట్లు తీసుకుని లబ్ది పొందేవారు భవిష్యత్‌లో ఎటువంటి పనిష్‌మెంట్స్‌కు గురవుతారో ప్రభుత్వం సరియైన పద్ధతిలో విస్తృతమైన ప్రచారం చేయకపోవడంవల్ల, అవి ఏ 10 సంవత్సరాలకో, 20 సంవత్సరాలకో బయటపడడం వల్ల, నిజమైన పేద వర్గాల వారు దొంగ సర్టిఫికెట్ల వల్ల నష్టపోతున్నారు.

కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చే విషయంలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ సిస్టమేటిక్‌గా ఇంప్లిమెంట్ చేయకపోవడంవల్ల బోగస్ ఎస్.సి, ఎస్.టి. సర్టిఫికెట్లను పొందిన 7 మంది ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. అధికారులు కాని, ఫారెస్ట్ రేంజర్లు కాని, ఎడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్స్ కాని, అసలైన ఎస్.సి, ఎస్.టి.లకు ద్రోహం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ముగ్గురు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ దొంగ ఎస్.సి. సర్టిఫికెట్స్ తెచ్చుకున్న విషయంలో హై కోర్టు, సుప్రీం కోర్టు, తీర్పు ఇచ్చినప్పటికీ అటువంటి వారిపై మీరు ఎటువంటి చర్య తీసుకుంటున్నారు అంటే, దానికి సరియైన సమాధానం లేదు. అదే విధంగా మన సి.ఎం.గారి పేషీలోనే ఒక ఎస్.సి. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ గారున్నారు. ...

(మైకు కనక్షన్ తొలగించబడింది)

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నిజానికి చాలా దూరం. స్టేట్ లెవెల్ స్క్రూటినీ కమిటీ, రెవ్యూ కమిటీ ...........

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఎం.మారెప్ప : అధ్యక్షా, సి.ఎం.ఛాంబర్‌లోనే ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌గారు ఎస్.సి. సర్టిఫికెట్‌పై లబ్ధి పొందుతున్నారు. నాగిరెడ్డి అనే ఐ.ఎ.ఎస్.ఆఫీసర్ ఎస్.టి. సర్టిఫికెట్ పై లబ్ధి పొందుతున్నారు. ఆనంద్ అనే ఆఫీసర్ ఎస్.సి. సర్టిఫికెట్‌ను పొందగా, ఇంద్రసేనారావు అనే ఎడల్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్, వెలమ కులానికి చెందగా, 'మాల' కులంతో ఎస్.సి. సర్టిఫికెట్ తెచ్చుకుని ఎన్‌జాయ్ చేస్తున్నారు. రామకృష్ణారావు అనే ఫారెస్ట్ రేంజర్, ఎస్.సి. సర్టిఫికెట్ తెచ్చుకుని ఎన్‌జాయ్ చేస్తున్నారు. వారు ఇటీవలనే ఎ.సి.బి. దాడులకు గురయ్యారు కూడా.

ఆదోని మునిసిపల్ ఛైర్ పర్సన్ ఎస్.సి., 'మాల'గా సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఇంత ఘోరం బయట జరుగుతుంటే, ఇక్కడ నేను వేసిన ప్రశ్నకు సరియైన సమాధానం రాలేదు. అందుచేత దీని మీద ఒక కమిటీని వేయండి. ఎవరు దొంగ సర్టిఫికెట్ తెచ్చుకుని అనుభవిస్తున్నారు అనేది బయట పడుతుంది. నేను ప్రూవ్ చేస్తాను, ఒకవేళ ప్రూవ్ చేయలేకపోతే నేను రెండవ సెషన్‌కు రాను. స్వాతంత్ర్యం వచ్చి 52 సంవత్సరాలు గడచినా, బడుగు, బలహీన వర్గాల వారికి చెందవలసిన రిజర్వేషన్ ఫలితాలు వారికి చేరడం లేదు. వారి హక్కులు భంగపరచబడుతున్నాయి. ఎంతో ఘోరమైన అవమానం జరుగుతోంది. నీది ఏ కులమని ఫ్యూచర్‌లో ఎవరైనా నన్ను అడిగితే, నేను చెప్పేది ఒక్కటే.

"కూటి కోసం, కాసు కోసం కక్కుర్తి పడే కసాయి కులం నాది కాదు,
మనిషి కోసం, మనుగడ కోసం, మానవత్వం కోసం ప్రాకులాడే కులం నాది,
మాల, మాదిగలు అన్నవాడు మాడి పోవాలి,
కుల మతాలను సృష్టించేవాడు కూలిపోవాలి,
వాడు, వీడు అన్నవాడు ఊడిపోవాలి,
అంటరానివాడు అన్నవాడు ఆరిపోవాలి,
సమసమాజ స్థాపన అన్నవాడు క్షేమంగా వుండాలి"

అన్న భావంతో రావాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(తిరిగి మైకు కనక్షన్ తొలగించబడింది)

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన ఉపన్యాసంలో చాలా విషయాలను లేవనెత్తారు. అందులో చాలా విషయాలు నిజానికి చాలా దూరంగా వున్నాయి. అధ్యక్షా, స్టేట్ లెవెల్‌లో ఒక కమిటీ వుంది. Principal Secretary, Social Welfare Department is the Chairman. Members are Commissioner of Social Welfare, Commissioner of Tribal Welfare, Commissioner of BC Welfare, Inspector General of Police of CBCID, CCR in the Vigilance Cell and Additional/Joint Secretary in the Social Welfare Department who is the Member Convenor. అలాగే జిల్లాలలో కూడా ఒక కమిటీ వుంది. Joint Collector is the Chairman. DRO, Deputy Director of Social Welfare, Deputy Director of Tribal Welfare, Deputy Director of BC Welfare, Officer of Research Organisation in the Commissionerate of Social Welfare nominated by the concerned Head of the Department and also an officer representing the CCR in Vigilance Cell in the district are the Members.

From 1st April, 2000 to 28th February, 2001 the number of caste certificates issued through computer is 54,945 and through manual 1,88,089 and out of these only two certificates were found to be bogus. One MRO, Nalgonda had given a certificate and MRO, Dhumugudem had also given a certificate. Both these certificates were given without verification. Action is being taken in this regard. So, there is no large-scale issuance of bogus certificates.

ఉ . 9 . 30

MADAM SPEAKER: Now, it is 9.30 A.M., now onwards I will allow only single supplementary. మీకు ఇంకా సమాచారం కావాలంటే పోస్ట్‌పోన్ చేస్తాను .

డా . పి . శంకర రావు : వేలాదికేసులు వున్నాయి . మేము హౌస్‌కమిటి డిమాండ్ చేస్తున్నాము .

SRI P.ASHOK GAJAPATHI RAJU: In one accounting year, we have issued 1,88,089 caste certificates manually and 54,945 caste certificates through computers. And we have found only two wrong cases. I do not think that it warrants any House Committee at all. This demand should be rejected straight away.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకా కావాలంటే నేను పోస్ట్‌పోన్ చేస్తాను .

( అంతరాయం )

డా ఎం తిప్పేస్వామి (పలమనేరు) : గౌరవసభ్యులు స్పెసిఫిక్ పేర్లు చెబుతున్నారు మేడమ్ .

మేడమ్ స్పీకర్ : మీరు సమాచారం పంపండి . వారు ఎంక్వయిరీ చేస్తారు .

( సర్వశ్రీ ఎం మారెప్ప, ఎం . శిఖామణి, డా ఎం తిప్పేస్వామి, డి . గోపాల్, ఎస్ రాజయ్య, డా . జి కుతూహలమ్మ పోడియం దగ్గరకు వచ్చారు )

మీరు పంపండి . మంత్రిగారు ఎంక్వయిరీ చేస్తారు .

డా . జి . కుతూహలమ్మ (వెపంజరి) : మేడమ్, స్పందించండి .

శ్రీ పి అశోక గజపతి రాజు : అధ్యక్షా, మీ దృష్టికి ఒక సబ్మిషన్ .

మేడమ్ స్పీకర్ : మీరు పంపించండి, మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తారు .

శ్రీ పి అశోక గజపతి రాజు : వారి దగ్గర ఏమయినా డీటెయిల్స్ ఉంటే రాసి పంపితే ఖచ్చితంగా ఎంక్వయిరీ చేస్తాము . We are not here to shield any body. Infact, the process is very transparent. ఏదన్నా వుంటే మా దృష్టికి వస్తే ఖచ్చితంగా యాక్ట్ చేస్తాము .

(Interruptions)

MADAM SPEAKER: Don't you want enquiry?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వాళ్లను పోయి కూర్చోమనండి, అడుగుకు ఒకసారి పోడియం దగ్గరకు రావడం మంచి సంప్రదాయం కాదు .

మేడమ్ స్పీకర్ : ఈ రోజే ..... మీరు కూర్చోండి వెళ్లి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఎవరూ కూడా ఈ సమస్యను సమర్థిస్తారనుకోవడం లేదు . ఈ సమస్య తెలియగానే హౌస్‌లో అందరం స్పందిస్తున్నాము . మీరు అడిగితే సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాము . ఇమీడియట్‌గా పోడియం దగ్గరకు వచ్చే సంప్రదాయం మంచిది కాదని తెలియజేస్తున్నాను .

( అంతరాయం )

ఏమి చెబుతాము ఇంకా ?

MADAM SPEAKER: This is not correct.

డా . పి శంకర రావు : మా ప్రొటెస్ట్ తెలియజేయడానికి రావడం జరిగింది .

( పోడియం వద్దకు వచ్చిన గౌరవసభ్యులంతా తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను సభ సంప్రదాయంగా, హుందాగా జరగాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను తప్ప ఇంకొకటి కాదు .

( అంతరాయం )

ఈ విధంగా అయితే, క నీసం కూర్చోండి . కూర్చోమని కోరుతున్నాను . కనీసం కూర్చోవడం నేర్చుకోండి . ఇంతకుముందు మినిస్టరుగారు చాలా చాలా స్పష్టంగా చెప్పారు . మీరు హౌస్‌కమిటీ అడుగుతున్నారు . ఈ ఇష్యూలో హౌస్‌కమిటీ ఏమిచేస్తారో నాకు తెలియడంలేదు . స్ట్రెయిటవే మీకు ఇవిడెన్స్ ఉంటే సిబిసి ఐడి కి రిఫర్ చేస్తాము . ఎవరయినా ఎంత ఉన్నతాధికారులయినా మేము యాక్షన్ తీసుకుంటాము .

( అంతరాయం )

హౌస్ కమిటీలో ఈ విషయం ఏమి చేస్తారు ? అర్థం చేసుకోలేరు . ఏమో చెబుతున్నారు ఇంకా ... ప్లీజ్ .

( అంతరాయం )

చాలా స్పష్టంగా చెబుతున్నాము . ఎవరయినా సరే, ఏదయితే దొంగ క్యాస్ట్ సర్టిఫికట్లు ఇవ్వడం నేరం కాబట్టి తప్పకుండా క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంది . ఎంక్వయిరీ చేయిస్తాము, ఏమి యాక్షన్ తీసుకున్నామో హౌస్‌లో

పెడతాము . మీ అందరికీ తెలియజేస్తాము . రాబోయే రోజులలో ఏదయితే క్యాస్ట్ సర్టిఫికెట్లు, నేటివిటి సర్టిఫికెట్లు బర్త్ సర్టిఫికెట్లు కంప్యూటరైజ్ చేస్తున్నాము . ఇంటిగ్రేట్ చేశాము . ఏప్రిల్ 1 నుండి ఎస్‌సి, ఎస్‌టి క్యాస్ట్ సర్టిఫికెట్లు ....

శ్రీ డి శ్రీనివాస్ (నిజామాబాద్) ః ఏప్రిల్ 2 నుండి పెట్టండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః మనకు ఏప్రిల్ 1 అం టే ఏప్రిల్ ఫూలే గుర్తుకు వస్తుంది . అది చేసే చేసి అలవాటు కాబట్టి ఇంకా మర్చిపోలేక పోతున్నారు . అందుకనే ప్రజలు మిమ్ములను అక్కడ కూర్చోబెట్టారు . మాకు ఆ విషయం అసలు గుర్తులేదు . ఇంకా మీదగ్గర ఏదన్నా సమాచారం ఉండి ఇస్తే, తప్పకుండా వీటన్నింటిపైచర్య చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అసలు మా సభ్యులు పోడియం దగ్గరకు రావడం తప్పుగా అభివర్ణించారు . పోడియం దగ్గరకు రావడం పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారం తప్పు కాదని అనడంలేదు . ఎందుకు వచ్చారు, ఎప్పుడు వచ్చారు, ఎటువంటి సమస్య మీద వచ్చారు దయచేసి గమనించాలని కోరుతున్నాను . మంత్రిగారు చాలా క్లియర్‌గా హౌస్‌కమిటీకి రిజెక్ట్ చేశారు . ఇంత ఓపెన్‌గా చాలామంది తప్పుడు సర్టిఫికెట్లతో రాజ్యాలు ఏలుతున్న పరిస్థితి ఉందని చెప్పిన తరువాత మంత్రిగారు మాట్లాడుతూ నల్గొండ ఎంఆర్‌వో విషయం చెప్పారు . తప్పుడు సర్టిఫికెట్ అనే విషయం రుజువయిందని చెప్పారు . సాక్షాత్తు నల్గొండ ఎంఎల్‌ఏగారు చెబుతున్నారు ఆ ఎంఆర్‌వోగారు ఇంకా ఉద్యోగంలో ఉన్నారని . అటువంటిది హౌస్‌కమిటీ అపాయింట్ చేయబడి మొత్తం అన్ని జిల్లాలు తిరిగితే ఎక్కడెక్కడ ఏ ఏ అధికారులున్నారు స్టేట్ లెవెల్లో ఐఏఎస్, డిస్ట్రిక్ట్ లెవెల్లో చిన్న అధికారులు ఎవరు ఉన్నారనే విషయాలు బయటకు రావడానికి హౌస్ కమిటీని అపాయింట్ చేయడం చాలా చాలా అవసరం . ముఖ్యమంత్రిగారిపైన ఆరోపణలు వస్తే ఎలాగూ ఒప్పుకోవడంలేదు . కనీసం ఇటువంటి విషయాలయినా ఎందుకు ఒప్పుకోవడంలేదో నాకు అర్థం కావడంలేదు .

MADAM SPEAKER: We have a Legislature Committee.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః సమస్య చాలా గంభీరమైనది, చాలా ముఖ్యమైనది . ఇంతమంది ఎంఎల్‌ఏలు గట్టిగా అడుగుతున్నారు . సమస్య గంభీరమైనదని గవర్నమెంట్ కూడా ఒప్పుకుంటున్నది . దీనివలన అన్ని విషయాల్లోకి పోవడానికి అవకాశం ఉంటుంది . జిల్లాల్లో ఎక్కడయినా కమిటీ వస్తుంది అంటే ఇరెగ్యులారిటీస్ ఉంటే బయటకు తేవడానికి సామాన్యులు ముందుకు వస్తారు . విషయాలు తెలిసినా కొందరు ఊరి కే వుంటారు . హౌస్‌కమిటీ వస్తుందని తెలిసినప్పుడు సామాన్యులు కూడా ముందుకు వచ్చి ఎక్కువ ఇవిడెన్స్ రావడానికి అవకాశం ఉంటుంది . This is a very, very fit case for constituting a House Committee. I request the Government to come forward.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః ఈరోజు హౌస్‌లో ఉండే అందరికీ తెలుసు . ఫ్లోర్‌లీడర్స్‌కు ఇంకా బాగా తెలిసి వుండవచ్చు . మన శాసనసభలో చాలా చాలా కమిటీలు వున్నాయి . ఎస్‌సి వెల్ఫేర్ కమిటీ వుంది . ఇంకొక కమిటీ వస్తే డూప్లికేషన్ తప్ప ఇంకొకకటి కాదు . ఎవరయితే బోగస్ సర్టిఫికెట్లు ఇస్తారో, ఇచ్చినవారిపైన, తీసుకున్న వారిపై న ప్రభుత్వ క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి చట్టం తెచ్చాము .

ఉ 9.40

వెంటనే యాక్షన్ తీసుకోవచ్చు. దీనికి గాను చట్టం ఉంది. శాసనసభ కమిటీ ఉంది. కమిటీ వీటన్నిటినీ పరీక్షించవచ్చు. మీరు మళ్లీ హౌజ్ కమిటీని కోరడం భావ్యంగా లేదు. సభ్యులు వారి వారి స్థానాల నుండి మాట్లాడండి, వివరాలు చెప్పండి. మీరు చెప్పిన తరువాత నేను స్పందించాల్సి వస్తే సమాధానము చెపుతాను. ప్రతిదానికి పోడియం దగ్గరకు రావద్దండి. నేడు పోడియం దగ్గరకి రావద్దని చెప్పినదాన్ని కుడా ప్రతిపక్ష నాయకులు సమర్థించుకొనే పరిస్థితికి వస్తే దీని గురించి నేను ఎక్కువగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రజలే అన్ని చూస్తున్నారని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, హౌజ్ కమిటీని వేయడమన్నది డూప్లికేషన్ అవుతుందని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. The House Committee is a specific Comittee. పర్టిక్యులర్ పర్పస్‌కి వేయబడింది. హౌజ్ కమిటీ పర్పస్ సర్వ్ చేస్తుందనే నమ్మకం నాకు ఉంది. But the Government is not coming forward. మా సభ్యులు పోడియం వద్దకు వెళితే దాన్ని నేను సమర్థించిన విషయం గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఒక్కో పర్యాయం సమస్య తీవ్రతను బట్టి పోడియం వద్దకు రావాల్సి వస్తుంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా వారి పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యులకు, పార్లమెంట్ ఉభయసభల్లో ధర్నా చేయండనీ, పోడియం వద్దకు వెళ్లండని చెప్పిన విషయాలను నేడు మర్చిపోయారా ? మీకో రూలు, మా వారికో రూలా ? మీరేమి చెప్పినా ఫర్వాలేదా? మీ పార్టీ వారు లోక్ సభలో ఏమి చేసినా ఫర్వాలేదా? ఈ సమస్యకు సంబంధించినంత వరకు హౌజ్ కమిటీని వేయాలని మేము తప్పని సరిగా డిమాండ్ చేసినా ప్రభుత్వం ముందుకు రాలేదు. With a deep heart we are registering our protest against the attitude of the Government.

## బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు స్వంత భవనాలు

ప్రశ్న నెం.155( 2042)

సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట) , కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) ః గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో బాలికల కోసం ఉద్దేశించిన అనేక సాంఘీక సంక్షేమ హాస్టళ్లను ప్రయివేటు భవనాలలో ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనా ?
(ఆ) అయితే, అ హాస్టళ్ల వివరాలేమిటి ?
(ఇ) ఒక ప్రణాళికాబద్ధమైన రీతిలో ఆ హస్టళ్ల కోసం స్వంత భవాలను నిర్మించే ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద వుందా ?

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. పుష్పలీల)**

(అ) రాష్ట్రములో మొత్తం 570 సాంఘీక సంక్షేమ బాలికల హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో కేవలం 165 హాస్టళ్లను ప్రయివేటు భవనాలలో నడుపుతున్నారు.
(ఆ) ఆ వివారాల జాబితాను సభా సమక్షమునందుంచబడినది. (అనుబంధము – 1)
(ఇ) అవునండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- అధ్యక్షా, సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించిన వసతి గృహాల్లో బాలురకు సంబంధించి 1640 హాస్టళ్లు ఉంటే అందులో సగం హాస్టళ్లకు సొంత భవనాలు లేవు. బాలికలకు సంబంధించిన హాస్టళ్లను ప్రయివేటు భవనాల్లో నడపడం వల్ల సరైన వసతులు ఉండక, చిన్న చిన్న గదుల్లో 20-30 మంది వరకు ఉండడం వల్ల చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. మంత్రి గారు ఈ విషయంలో ఏదో పరిశీలిస్తామని సమాధానము చెప్పకుండా, ఈ సంవత్సరంలోనో, లేక వచ్చే సంవత్సరానికో ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకొని, ప్రయివేటు భవనాల్లో ఉన్న హాస్టళ్ల స్థానే ప్రభుత్వం క్రొత్త భవనాలను నిర్మించి ఇస్తుందని చెప్పాలని కోరుతున్నాను. షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలలో అక్షరాశ్యత చాలా తక్కువ ఉంది. సరైన సదుపాయాలు లేకపోవడం వల్లనే మహిళలు డ్రాప్ ఔతున్నారు. కాబట్టి, సొంత భవనాలను నిర్మించి హాస్టళ్లను నడపాలని కోరుతున్నాను. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులకు రావాల్సిన కాస్మోటిక్స్ ఛార్జీలు రావడం లేదు. వారికి రావాల్సిన అరియర్స్ అన్నింటిని తక్షణమే చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీమతి కె.పుష్పలీల :- అధ్యక్షా, సభ్యులు అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ 165 బాలికల హాస్టళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని చెప్పారు. వీటికి సంబంధించి గత సంవత్సరం ప్లాన్ బడ్జెటులోని రూ. 50 లక్షలు, కేంద్ర భ్రుత్వం నుండి వచ్చిన రూ. 50 లక్షలు మొత్తం ఒక కోటి రూపాయలును మంజూరు చేయడం జరిగింది. బాలికల హాస్టల్స్‌లో రక్షణ నిమిత్తం ప్రయారిటీ గా సాధ్యమైనంత వరకు కాంపౌన్డ్ వాల్స్ కట్టాము. ప్రభుత్వం ఫేజ్డ్ మ్యానర్‌లో సొంతగా హాస్టళ్లను నిర్మించే నిమిత్తం చర్యలు తీసుకొంటోంది. దీనికి గాను కోటి 20 లక్షల రూపాయలు ఉన్నాయి. దీనితో 5 హాస్టళ్లను నిర్మించడానికి అవకాశం ఉంది. గత 5 సంవత్సరాలలో 8 బాలుర, 9 బాలికల హాస్టళ్లను నిర్మించాము. షెడ్యూల్డ్ క్యాస్ట్ మహిళల్లో అక్షరాశ్యత 20.9 శాతం ఉంది. వీరి అక్షరాశ్యతను పెంచడానికి డి.పి.ఐ.పి. క్రింద నూతన హాస్టళ్లను ప్రారంభిస్తున్నాము. ఫేజ్డ్ మ్యానర్‌లో హాస్టళ్లన్నింటినీ నిధుల ఆవశ్యకతను బట్టి నిర్మిస్తామని తెలియజేస్తున్నాను. కాస్మోటిక్స్ ఛార్జీలను చాలా వరకు ఇవ్వడం జరిగింది. ఎక్కడా పెండింగ్ లేదని సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఏజెన్సీ ప్రాంతాలలోని అంగన్‌వాడి కార్యకర్తల అవకవతవకలు

ప్రశ్న నెం. 156( 2139)

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) : గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ?

అ. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాలలోగల 89 గ్రామాలలో (పాఠశాలపూర్వ) ప్రాథమిక పూర్వ విద్యా పథకం క్రింద పనిచేస్తున్న అంగనన్‌వాడి కార్యకర్తలు విధులకు హాజరవడం లేదన్న విషయం నిజమేనా ?

ఆ. ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లు, పుస్తకాలు, ఆటవస్తువులు, సంఖ్యా బొమ్మలు మున్నగునవి దుర్వినియోగమువుతున్న విషయం కూడా నిజమేనా ?

ఇ. అయితే, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి ?

**మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎస్. సరస్వతి )**

( అ ) 89 గ్రామాల పేర్లను నిర్ధిష్టముగా పేర్కొనలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజన్సీ ప్రాంతాలలో 3933 అంగన్‌వాడీ కేంద్రాలతో 29 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిలో పాఠశాల పూర్వ కార్యకలాపాలను

నిర్వహించడమవుతున్నది. 39433 అంగన్‌వాడీ వర్కర్ల పోస్టులకుగాను 108 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి అవసరమైన చర్యను తీసుకోవడమవుతున్నది.

(ఆ మరియు ఇ) ఏజన్సీ ప్రాంతాలలోని 29 ఐసిడిఎస్ ప్రాజెక్టులన్నింటికీ 1996 -98లో పాఠశాల పూర్వ సామాగ్రిని సరఫరా చేయడమయ్యింది. సామాగ్రి సంతటిని తగురితిగా నమోదుచేసి సంబంధిత ప్రాజెక్టుల యొక్క అంగన్‌వాడి కేంద్రాలకు సరఫరా చేయడమయ్యింది. ఈ సామాగ్రిని అంగన్అవాడి కేంద్రాలతోపాటు, శిశు అభివృద్ధి ప్రాజెక్టు కార్యాలయాలలోని స్టాకు రిజిస్టర్లలో తగురీతిగా నమోదుచేయడానికి వీలుగా తనిఖీలను చేపట్టడమవుతున్నది ఆ ప్రకారంగా ఎవరేని డిఫాల్టరును కనుగొన్నట్లయితే నియమావళి ప్రకారం వారిపై చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానము చెపుతూ గ్రామాల పేర్లను నిర్దిష్టముగా పేర్కొనలేదని చెప్పారు. మేము ప్రశ్నవేసినప్పుడు శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట అని వ్రాశాము. కానీ ఆ పేరు ప్రశ్నలో రాలేదు. శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట అంగన్‌వాడి కేంద్రములో కార్యకర్తలు కొంతమంది లేరు. వారిని ఎప్పటిలోపు భర్తీచేయడానికి ప్రయత్నం చేస్తారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఏజన్సీ ప్రాంతములో ఎన్ని ఉన్నాయి ? గత నాలుగైదు సంవత్సరాలలో ఎన్ని పెట్టడం జరిగింది. వీటి ద్వారా ఎంతమంది లబ్దిపొందుతున్నారు. వస్తువులను ఇచ్చామని మీరు చెపుతున్నారు. ఆ వస్తువులు దుర్వినియోగమైనట్లు మీ దృష్టికి వచ్చిందా ?

ఉ.9.50

ఏజన్సీ ఏరియాలలో వున్న ఈ ప్రాజెక్టు వల్ల ఎంతమంది ఆడవారు, ఎంతమంది పిల్లలు లబ్ధిపొందుతున్నారు? అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలను సీనియారిటీని బట్టి సూపర్‌వైజర్స్‌గా ప్రమోట్ చేస్తారని ఈ మధ్య పేపర్లలో చూస్తున్నాము. ఏ పద్ధతి ప్రకారం , ఎవరిని, ఎప్పటిలోగా ప్రమోట్ చేస్తారని అడుగుతున్నాను. చివరగా ,ఈ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌ను శ్రీకాకుళంలో జిల్లాలోగానీ , విజయనగరం జిల్లాలో గానీ పెట్టడానికి ఆలోచన ఏమైనా వుందా? శ్రీకాకుళం జిల్లాలో పొందూరు, జిసెగడ అనే మండలాలు వున్నాయి, అలాగే విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, గరివి రెండు మండలాలు వున్నాయి. ఆ రెండు జిల్లాలలో ఎక్కడైనా ఈ ప్రాజెక్టు పెట్టే ఆలోచన వుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు గద్దె బాబూరావు గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి సీతం పేట ప్రాజెక్టు 1981-82 లోనే శాంక్షన్ చేయబడింది. ఇందులో అంగన్ వాడీ సెంటర్స్ 89 వున్నాయి. అదే విధంగా అంగన్‌వాడీ వర్కర్స్ పోస్టులు 89 వున్నాయి. అందులో 86 పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. ఇంకా మూడు పోస్టులు మాత్రమే ఖాళీగా వున్నాయని తెలియజేస్తున్నాను. అలాగే ఏజన్సీ ఏరియాలలో ఎన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లు వున్నాయని అడిగారు. 29 ప్రాజెక్ట్‌లు వున్నాయి. అదే విధంగా అంగన్ వాడీ సెంటర్స్ 3,933 వున్నాయి. ఏజన్సీ ఏరియాలలో 108 అంగన్ వాడీ వర్కర్స్ పోస్టులు వున్నాయని తెలియజేస్తున్నాను.

అలాగే ఈ ఏజన్సీ ఏరియాలలో ఐసిఎస్‌ల ద్వారా ఎంతమంది మహిళలు, పిల్లలు లాభం పొందుతున్నారని అడిగారు. పిల్లలు 2,67,444 మంది, మహిళలు 62,988 మంది బెనిఫిట్ పొందుతున్నారని తెలియజేస్తున్నాను. అదేవిధంగా చీపురుపల్లి ప్రాజెక్ట్ గురించి అడిగారు, చీపురు పల్లిలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 2001-02 సంవత్సరంలో కవర్ అవుతుందని తెలియజేస్తున్నాను.

సూపర్‌వైజర్స్ పోస్టుల గురించి అడిగారు. ఇందులో గ్రూప్ -1 , గ్రూప్-2 అని రెండు రకాల గ్రేడ్స్ వున్నాయి. ఎవరైతే అంగన్ వాడీ వర్కర్స్‌గా 10 వ తరగతి పాస్ అయి వున్నారో, 10 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసుకున్నారో, వారికి ఈ

గ్రేడ్ –2 పోస్టుల పరీక్షలకు ఎలిజిబిలిటీ వుంటుంది. అందులో 80 శాతం అంగన్ వాడీ వర్క్‌ర్సనుంచి, 5 శాతం మొబైల్ క్రెచ్ టీచర్స్‌ను, ఆ తరువాత 5 శాతం వీడియో టీచర్స్‌ను తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు :– గత 4, 5 సంవత్సరాలుగా ఎన్ని ప్రాజెక్ట్‌లు వచ్చాయి? వీటి మూలంగా ఎంతమంది లబ్ధి పొందుతున్నారని అడుగుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి :– 1998 నుంచి ప్రపంచ బ్యాంకు ప్రాజెక్ట్‌లు 42 ప్రాజెక్టులతో మొదలైంది. తదుపరి, ఇప్పటివరకు 35 ప్రాజెక్ట్‌లు మొదలు పెట్టాము. ఇంతకు ముందు టోటల్‌గా ఈ ప్రాజెక్ట్‌లు 251 రన్ అవుతున్నాయి. ఈ విధంగా స్టేట్ వైడ్‌గా లబ్ధిదారులు ఎంతమంది అని వారడిగారు. స్టేట్‌వైడ్‌గా 5,90,032 మంది మహిళలు, 26,67,636 మంది పిల్లలు ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా బెనిఫిట్ పొందుతున్నారని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## కళాశాలలలో ర్యాగింగ్

ప్రశ్న నెం .157(798).

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) : గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా? :

అ) ర్యాగింగ్‌ను నిషేధించిన తరువాత కూడా వృత్తి విద్యా కళాశాలలతో సహా పలు కళాశాలలలో ర్యాగింగ్ నిరాటంకంగా జరుగుతున్న విషయం నిజమేనా?
ఆ) ర్యాగింగ్ చిత్రహింస కారణంగా పలువురు బాల, బాలికలు ఆత్మహత్య చేసుకుంటున్నారన్న విషయం కూడా నిజమేనా?
ఇ) అయితే, అట్టి అమానుషమైన చర్యను నిరోధించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు ) :–**

అ) లేదండి
ఆ)లేదండి.
ఇ) విద్యా సంస్థలన్నింటిలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ 1997, ఆంధ్రప్రదేశ్ ర్యాగింగు నిషేధ నిషేధ చట్టాన్ని తీసుకు రావడమయింది. ఈ చట్టం 4–7–1997 నుండి అమలులోకి వచ్చింది. విద్యార్థులందరిలో ఆ చట్టంలోని నిబంధనల గురించి విస్తృత ప్రచారం చేయవలసిందిగా ఆదేశిస్తూ సదరు చట్టంలోని నిబంధనలను సంబంధిత విద్యాసంస్థలన్నింటికీ తెలియజేయడమయింది. సిబ్బంది, విద్యార్థులతో యాంటీ –ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కూడా వారిని ఆదేశించడమయింది. కళాశాలలలో ర్యాగింగ్‌ను నిరోధించడానికి ప్రత్యేక నిఘాను వుంచవలసిందిగా కలెక్టర్లను, పోలీసు సూపరింటెండెంట్లను కూడా కోరడమయింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :– అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. నాకు అవకాశం యిచ్చారు. టైము కూడా యిప్పించవలసిందిగా కోరుతున్నాను. మొత్తం విద్యార్థి లోకాన్ని పెడదారి పట్టించి, సంచలనం సృష్టించే విధంగా ఈ ర్యాగింగ్ విధానం వుంది. గౌ. మంత్రిగారు ఎక్కడికి వెళ్లినా, ఎప్పుడు మాట్లాడినా వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్ అని అంటారు. అలా విద్యార్థులలో వాల్యూను పెంచడం మంచిదే. నేను కాదనను. అది చాలా మంచి విద్యే. వాల్యూ పెంచిన తరువాతనే ఎడ్యుకేషన్ వుండాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ ర్యాగింగ్ అన్నది రాక్షస క్రీడ ని తెలియజేస్తున్నాను. అలాంటి ర్యాగింగ్ లేదని మంత్రిగారు మొదటి

సమాధానంలో అన్నారు. మంత్రి గారు పెద్ద మనుషులు, చాలా మంచి వారు. అలాంటి వారు యిలా ఘోరమైన అబద్ధం ఆడితే ఎలా? ర్యాగింగ్‌అన్నది యిప్పుడు ఏ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లోనూ లేదనడం బాగాలేదు. ఇక్కడ వున్న అందరూ కూడా కాలేజీలలో చదువుకున్న వారే.

ఈనాడు కాలేజీలలో ప్రత్యేకంగా ప్రొఫెషనల్ కాలేజీలు , ఇంజనీరింగ్ మరియు మెడికల్ కాలేజీలలో వున్నటు వంటి ర్యాగింగ్‌వల్ల విద్యార్థులను కాలేజీలకు పంపాలంటే వారి తల్లితండ్రులు ఎంతో మెంటల్ టెన్షన్ పడుతున్నారు. ఈ ర్యాగింగ్ వల్ల ఆత్మహత్యలు కూడా చేసుకుంటూ వుంటే , ఎక్కడా కూడా ర్యాగింగ్ లేదని అనడం న్యాయమా, ధర్మమా మీరే ఆలోచన చేయాలి.

ఈ కాలేజీలలో ర్యాగింగ్ పేరిట అల్లరి మూకలయిన విద్యార్థులకు యిదొక వినోద క్రీడ. అది ఏ విధంగా జరుగుతోందో నేను చదువుతాను. అయినా యిది నిజం కాదని మీరు రుజువు చేస్తే, నేను నిజం అని రుజువు చేయగలనని ఈ సభలో తెలియజేస్తున్నాను. 'బూట్ పాలిష్ తో, బ్రషింగ్ చేయమనడం, కాలేజీ మెస్‌లో తినిపారేసిన ఎంగిలి మెతుకులను వంగి ఏరుకుని తినమంటున్నారు. ఇది అక్షరాలా నిజమేనని నేను సభలో చెపుతున్నాను. ఎప్పుడూ సభలో అబద్ధం చెప్పను. భవిష్యత్తులో కూడా. జూనియర్ విద్యార్థులను నగ్నంగా చేసి, డ్యాన్స్ చేయమంటున్నారు. దానికి కేవలం జెంట్సే కాదు , లేడీస్ కూడా తోడయ్యారు. ఆ జూనియర్ గరల్‌ను అసభ్యకరంగా మాట్లాడమని చెపుతున్నారు. ఆ మాటలను మనం నోటితో ఉచ్చరించలేము. అలాంటి మాటలను మాట్లాడమంటున్నారు. ఇది జరగడం లేదని అనడం ఎంత అన్యాయమండీ. మంత్రిగారూ మీరు చాలా సంస్కారవంతులు, ఇంత ★★* ఆడటం చాలా అన్యాయం .

MADAM SPEAKER: It is unparliamentary. Don't use that word. If you want to say, you can say సత్యదూరం .

(అంతరాయం )

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- నేను రుజువు చేస్తాను. 1997లో ఈ యాంటీ ర్యాగింగ్ యాక్ట్ ఇంట్రడ్యూస్ చేశామంటున్నారు. నాలుగు సంవత్సరాలయింది . మనం యిప్పటికీ ఈ ర్యాగింగ్‌కు సంబంధించిన విషయాలను న్యూస్ పేపర్స్‌లో చూస్తున్నాము. మూడు రోజుల క్రితం 'ఆంధ్రావని' లో టి.వి.లో చూడటం జరిగింది. విజయవాడ వద్ద ఒక నాయకుని కొడుకు ఈ ర్యాగింగ్‌ను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోబోతే, ఆ విద్యార్థి తల్లితండ్రులు , గ్రామ పెద్దలు అంతా కలసి 2, 3 జీపులలో కాలేజీకి వెళ్లి కనుక్కోబోతే, ఆ జీపులపై అక్కడి విద్యార్థులంతా ఏకమై దాడిచేశారు.

ఉ.10.00

ఆత్మహత్య అంటే చావడం ఒక్కటే కాదు క్షోబతో తల్లిదండ్రులు, విద్యార్థులు కుమిలి, కుమిలి చావడం అది కూడా ఆత్మహత్యతో సమానం అని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. జూనియర్ విద్యార్దులు ర్యాగింగ్‌కు గురైె వాళ్లు 2,3 సంవత్సరాలు పోయిన తరువాత జూనియర్ విద్యార్దుల మీద కసిగా విజృంభణతో ర్యాగింగ్ చేస్తు న్నారు.

* Expunged as ordered by the Chair

మేడమ్ స్పీకర్: మీరు ప్రశ్న అడగాలి, కాని స్పీచెస్ ఇస్తే ఎట్లాండీ?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం వారు యాంటీ ర్యాగింగ్ యాక్టు చేశారు. సెక్రటరీస్ ,కలెక్టర్సుకు, ఎస్.పి.లకు ఆ సర్క్యూలర్సను పంపిస్తున్నారు. అవి వద్దు, యాంటీ ర్యాగింగ్ యాక్టు ఎంతవరకు పనిచేస్తుంది? చట్టాలు కేవలం పేపర్ల వరకే పరిమితం అవుతున్నాయి రోజు రోజు ఇంకా విజృంభణ అవుతుంది కాని అది రూపుమాసిపోలేదు.

మేడమ్ స్పీకర్: మంత్రిగారు ఏమి ఆన్సర్ చెబుతారు?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, ఆవేదనంగా చెబుతున్నాను ఆవేశంగా కాదు, నొక్కివక్కాణించి చెబుతున్నాను. భవిషత్తులో మీరు ఏ విధంగా సమర్దవంతమైన చర్యలు తీసుకోబోతున్నారు? ప్రభుత్వం వారు ఎన్ని కేసులు బుక్ చేశారు? ఎటువంటి యాక్షన్ తీసుకున్నారు?

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) : అధ్యక్షా, ఈ క్వొశ్చన్ పోస్టుపోన్ చేయండి.

మేడమ్ స్పీకర్: పోస్టుపోను చేయమని చెప్పి ఆయన అడగాలి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, పోస్టుపోన్ చేయండి.

మేడమ్ స్పీకర్: ఐ విల్ పోస్టుపోన్ ఇట్.

## దేవాలయాల ఆస్థుల పరిరక్షణ

ప్రశ్న నెం .158(2221 )

సర్వశ్రీ డి.ఉమామహేశ్వరరావు (నందిగామ) , పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) , బి.శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) , కె.రేవతిపతి (టెక్కలి) , రమేష్‌రాథోడ్, డి.వి.బాలవర్ధనరావు (గన్నవరం) , ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) , పి.బాబూమోహన్ (ఆందోల్) ః గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) దేవాలయ ఆస్తులు దొంగలించబడకుండ నివారించడానికి కైంకర్యానికి వినియోగి ంచనట్టి రాష్ట్రంలోని దేవాలయాలకు చెందిన ఆభరణాలను బంగారంగా అమ్మివేయాలని రాష్ట్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమేనా?

ఆ) 1998, సంవత్సరంలో విజయవాడలోని కనకదుర్గమ్మవారి 1,211 గ్రాముల బరువుగల కిరీటం, నగలు దేవాలయం నుండి దొంగలించబడిన మాట వాస్తవమేనా?
ఇ) అయితే, దేవాలయాలలోని ఆభరణాలు దొంగిలించబడకుండా పరిరక్షించడానికి సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలు ఏమిటి?

**దేవాదాయశాఖ మంత్రి ( శ్రీ డి.శివరామరాజు)**

అ) లేదండీ,
ఆ) అవునండీ.
ఇ) 26-4-1998 తేదీన విజయవాడ వద్ద శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన ఆంధోళనకరమైన దొంగతనాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం రాష్ట్రంలోని పెద్ద దేవాలయాలలో సెక్యూరిటి ఏర్పాట్లను సమీక్షించింది ఏడాదికి రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఆదాయం వచ్చే అన్ని పెద్ద దే వాలయాలలో సాయుధ గార్డులను ఏర్పాటు చేయాలని 21-5-1998 తేదీ రెవెన్యూ (దేవాదాయ-4) శాఖ ఎంఎస్.నెం .346 జిఓ.ద్వారా నిర్ణయించడమయింది . తదనుసారంగా, పెద్ద దేవాలయాలకు సాయుధ గార్డులను నియమించడ మయింది. భద్రతా ఏర్పాట్లను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సుకు అప్పగించాలని కూడా నిర్ణయించడమైంది. ఆ విధంగా భద్రతా చర్యలను చేపట్టడంలో భాగంగా అవసరమని భావించిన దేవాలయాలలో బర్గ్‌లర్ అలారం సిస్టంను ఏర్పాటు చేయడంతోపాటు, దేవాలయాల భద్రత కోసం ఎస్.పి.ఎఫ్. జవాన్లను నియమించడ మయింది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్రంలో ఆదాయంలో తిరుమల దేవస్థానం తరువాత రెండవ స్థానంలో ఉన్నాము. విజయవాడ కనకదుర్గమ్మ వారి నగల అపహరణ విషయంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది మీద ఏమి చర్యలు తీసుకున్నారు. నిందుతుల మీద ఏమి చర్యలు తీసుకున్నారు? వజ్ర కిరీటం ఆభరణాలు దొరికాయా మళ్లీ అవి దేవస్థానానికి అప్పగించడం జరిగిందా? దేశద్రోహులు రాష్ట్రంలో ఉన్న చిన్న చిన్న దేవాలయాల్లో పంచలోహ విగ్రహాలను మూల విరాట్‌లను దొంగిలిస్తావున్నారు. అటువంటి వారి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దేవాలయ హుండీలలో భక్తులు ఇచ్చే విలువైన కానుకలు, బంగారు నగలను ఏ విధంగా భద్రపరుస్తున్నారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.శివరామరాజు: అధ్యక్షా, ఈ దొంగతనానికి పాల్పడింది ప్రకాశ్‌కుమార్‌షాహు. అతనికి 3 సంవత్సరాలు జైలు శిక్ష పడింది , జైల్లో ఉన్నాడు. తదుపరి అతను మళ్లీ అపీల్ చేసుకోవడం జరిగింది. మొత్తం 9 ఆభరణాలు దొంగిలించారు అందులో 4 ఆభరణాలు పోలీసులు పట్టుకున్నారు. అవి కోర్టు పరిధిలో ఉన్నాయి, ఇంకా కోర్టు ఫైనల్ తీర్పు చెప్పని మూలంగా కోర్టులో ఉంచడం జరిగింది. మిగతా 5 ఆభరణలు పట్టుకుంటామని పోలీసులు ప్రభుత్వానికి హామీ ఇవ్వడం జరిగింది. అవి కూడా అతి తొందర్లోపట్టుకోవడం జరుగుతోంది. పంచలోహ విగ్రహాలు 5చోట్ల దొంగిలించబడ్డాయి తరువాత అవి దొరికాయి. చిన్న పెద్ద దేవాలయాల్లో సరైన రక్షణ కల్పించడం కోసం గార్డులను, ఘూర్ఖాలను, అదే విధంగా 50 వేల రూపాయలకు పైగా ఆదాయం వచ్చే దేవాలయాలకు వాచ్‌మెన్‌లను నియమించడం జరిగింది. పెద్ద దేవాలయాలకు బాగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తు న్నాము. దేవాలయల్లో దొంగతనాలు జరగకుండా భక్తులు, ప్రజలు, శాసన సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

## ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు

ప్రశ్న నెం .159(732-బి )

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఉస్మానియా జనరలు ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను నిర్వహిస్తున్నారా,
ఆ) అయితే, 1999లో యూరాలజీ, నెఫ్రాలజీ విభాగంలో అట్టి ఆపరేషన్లను ఎన్నింటిని నిర్వహించారు, సాఫల్యతా శాతం ఎంత?
ఇ) సాఫల్యతా రేటును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.ఎస్. అరుణ)**

అ) అవునండీ.
ఆ) 1999లో హైదరాబాదులోని ఉస్మానియా జనరలు ఆసుపత్రిలో 21 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను నిర్వహించడమైనది. సాఫల్యతా శాతం 62.
ఇ) 1995, మానవ, అవయవాల మార్పిడి చట్టం క్రింద ఏర్పాటయిన అధీకృత కమిటీ సిఫారసు చేసిన దాతలు, రోగులకు మాత్రమే కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను నిర్వహించడమైనది. పోస్టు–ఆపరేటివ్ ఇమ్యూనో సప్రెషన్‌ను తట్టుకోగల రోగులకు మాత్రమే ఈ ఆపరేషన్లను చేయడమైనది. ఇన్‌ఫెక్షన్ ను రాకుండా చూడడానికై ఆపరేషను థియేటరులోకి వ్యక్తుల ప్రవేశాన్ని పరిమితం చేయడం జరిగింది సర్జరీ సమయంలో మంచి నాణ్యతగల డిస్పోజబుల్స్‌ను ఉపయోగించడమైనది. ఆపరేషన్లలో ఉపయోగించే పరికరాల నాణ్యతను , సర్జికల్ బృందం చేసిన సిఫారసుల ప్రకారం, ఎంపిక చేయడమవుతున్నది.

SRI PREM SINGH RATHORE: Madam Speaker, Osmania General Hospital is one of the best hospitals in the State. In nephrology unit, kidney transplantation unit is a very good unit. Chronic patients for dialysis are being neglected. Will the Government take necessary steps for improving the infrastructure like dialysis machine for the benefit of the white-card holders?

Madam, restricting for donation of organs by relatives only is causing great difficulty for the poor patients. Will the Government review this Act for the benefit of the real sufferers and real donors through this authorisation Committee?

With effect from October,1999 to 1st April,2000, 9 operations were conducted and 7 dialyses were performed. Is it a fact? Madam, Rs.45 lakh worth lazer machine is lying idle in the Osmania General Hospsital there being no knowledge for operating this machine.
ఉ.10.10

For the last one and a half year from 10th June, 1999 kidney transplanation operations were done and they are all hundred per cent successful. But I want to know whether it is a fact that from 10th June, 1999 onwards for four months no kidney operation was conducted in Osmania General Hospital. Finally, I also want to know whether the previous Doctor who was expert in doing operations in the hospital has been transferred for political reasons. అదేవిధంగా ప్రభుత్వం తరపున పేదవారికి రూ.10 లక్షలు గ్రాంట్ ఇస్తున్నారు. ఆ మొత్తాన్ని ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కొరకు వాడకుండా రిటన్ చేయటం జరిగిందా, లేదా?

శ్రీమతి ఎస్. అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు రాథోర్‌గారు చెప్పినట్లు 1982 నుండి ఉస్మానియా హాస్పటల్‌లో మూత్రపిండాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 218 ట్రాన్స్‌ప్లాంటేషన్స్ చేయటం జరిగింది. వాటిలో 50% టఙుఠిజీప్సిజూ ట్జుట ఉన్నాయి. 1999 నుండి 2000 వరకు ఎన్ని ఆపరేషన్స్ జరిగాయని వారు అడిగారు. 1999లో

21 ఆపరేషన్స్ చేయగా అందులో 12 మంది టఱుఠజీఫ్ఫి కాగా 9 మంది చనిపోయారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేండిడేట్స్ సెలెక్షన్‌లో, ప్రొసీజర్‌లో మరియు ఞొట్టాౄఞుట్టుజీఫ్ఫి ఛ్పిట్ఛ లో జాగ్రత్తలు తీసుకోవటంవలన 2000 సంవత్సరంలో చేసిన 11 ఆపరేషన్స్‌లో 10 సక్సెస్ అయి ఒక్క పేషంట్ మాత్రమే చనిపోవటం జరిగింది. ఈ జాగ్రత్తలు తీసుకున్న తరువాత 2001 సంవత్సరంలో ఇప్పటివరకు 6 ఆపరేషన్స్ చేయగా 6 ఆపరేషన్స్ సెక్సెస్ అయి పేషంట్స్ ఆరోగ్యంగా ఉన్నారు. At present 4 machines are working for dialasis. సర్జరీలు చేసేప్పుడు పేషంట్స్ సెలెక్షన్‌లో మరియు సర్జికల్ ప్రొసీజర్‌లో జాగ్రత్తలు తీసుకుంటున్నాము. post operative care కూడా తీసుకుంటున్నాము. రూ.30,000 నుండి రూ.40,000 ఖరీదు చేసే మందులు పేషంట్ హాస్పటల్‌లో స్టే చేసే రెండు నెలల సమయంలో వాడుతున్నాము. Emino strip, cyclo sporin మొదలగు మందులు హాస్పటల్‌లో ఉన్నంతవరకు పేషంట్స్‌కు ఇస్తున్నాము. ఆపరేషన్ అయినప్పటికీ పేషంట్ ఒక సంవత్సరంపాటు ఛిఢిజూా టఝటజీ వాడాలి. అందుకు సుమారు రూ.10,000 ఖర్చవుతుంది. హాస్పటల్‌లో ఉన్నంతవరకు ప్రభుత్వం తరపున ఆ మందులు ఫ్రీగా అందచేస్తున్నాము. హాస్పటల్‌నుండి బయటకు వెళ్లిన తరువాత కొంతవరకు పేషంట్స్ మందులను బయట కొనుగోలుచేసి వాడవలసి వస్తుంది. ఆవిధంగా పేషంట్స్‌కు చాలావరకు సహాయం చేయటం జరుగుతోంది. Dialsis is not there in any Government Institution all over India. ఇందుకు పెద్ద మెషిన్స్, స్టాఫ్ అవసరం. ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవసరమైన డయాలిసిస్ కొంతవరకు ఉస్మానియా హాస్పటల్‌లోనే జరుగుతోంది. దీనిక్రింద పేదవారికి ఉద్దేశించబడిన డబ్బు పూర్తిగా ఉపయోగించుకోనట్లయితే ఆ డబ్బు వెనక్కువెళ్లే అవకాశం ఉన్నది. ఆవిధంగా డబ్బు వెనక్కువెళ్లకుండా ఖచ్చితంగా ప్రజలకు వైద్యం కొరకు ఉపయోగించటానికి ప్రయత్నంచేస్తున్నాము. ఈ డబ్బు ప్రజలకొరకు ఖర్చు చేసే ఉద్దేశ్యమే తప్ప వెనక్కుతీసుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలియచేస్తున్నాను.

## నగరాలలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి

ప్రశ్న నం.160 (2500)

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి) : గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదు, రాష్ట్ర ంలోని ఇతర పట్టణాలలో కూడా రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం ప్రయివేటు పారిశ్రామిక వేత్తల ప్రమేయంకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయాన్ని తీసుకున్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి తరపున రవాణాశాఖా మంత్రి (శ్రీ బి.వి. మోహనరెడ్డి):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

## రాజమండ్రిలో పోలీసు కమిషనరేట్‌ను స్థాపించుట

స్వల్ప వ్యవధి ప్రశ్ననంబరు 160-ఎ (2784-ఎఫ్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారూ దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) రాజమండ్రిలో పోలీస్ కమిషనరేట్‌ను స్థాపించుటకు సంబంధించిన ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?
ఆ) ఆ నగరంలో అంతర్ రాష్ట్ర నేరస్థులు పట్టుబడిన విషయం వాస్తవమేనా?
ఇ) తగిన సంఖ్యలో పోలీస్ స్టేషన్లు లేనందున, సిబ్బంది కొరత కారణంగా ఆ నగరంలో నేరాల రేటు పెరిగిపోతున్నదను విషయం కూడా వాస్తవమేనా?

**హోంశాఖామంత్రి (శ్రీ టి. దేవేందరగౌడ్):**

అ) లేదండి.
ఆ) అవునండి.
ఇ) లేదండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్ ఏర్పాటుచేస్తామని ఈమధ్య కాలంలో మంత్రిగారు ప్రకటించారు. కాని ఇక్కడ చెబుతున్న సమాధానంలో ' లేదు ' అని చెబుతున్నారు. రాజమండ్రి నగరం మరియు చుట్టుప్రక్కల సమారు 5 లక్షల పైచిలుకు జనాభా ఉన్నారు. రోజూ సుమారు 2 లక్షలమంది బయటనుండి వ్యాపార కార్యకలాపాల నిమిత్తం ఇక్కడకు రావటం జరుగుతోంది. ఓల్డ్ సిటి అంతా ఇరుకుగా ఉండి ట్రాఫిక్, వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. పేపర్ మిల్స్, హార్లిక్స్ ఫ్యాక్టరి, అల్యూమినియం ఫ్యాక్టరి, మోటార్ వర్కర్స్ షాప్స్ మొదలైనవి పెద్ద సంఖ్యలో ఉన్నాయి. దాదాపు వెయ్యి వర్క్‌షాప్స్ ఇక్కడ ఉన్నాయి. పెద్దయెత్తున క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నేరాల సంఖ్య పెరిగిపోతోంది. 'ఆల్ ఉమా'' తీవ్రవాదులు రాజమండ్రిలోనే పట్టుబడిన విషయాన్ని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ''దీన్‌దార్ అంజుమన్'' సంస్థ కార్యకలాపాలు కూడా ఇక్కడ పెరిగాయి. రాడికల్స్ ఈ నగరాన్ని తమ hide out గా ఉపయోగిస్తున్నారు. చర్చీలు, సమాధులు ఇక్కడ ధ్వంసం చేయబడటం జరిగింది. ఈవిధంగా నేరాల సంఖ్య ఎంతో పెరిగింది. పెరిగిన నేరాలను అదుపుచేయటానికి తగిన సిబ్బంది లేరు. కనీసం ట్రాఫిక్ సి.ఐ., లా అండ్ ఆర్డర్ సి.ఐ. లేరు. ఒక్క సి.ఐ. మాత్రమే అక్కడ ఉన్నారు. ఆరుగురు సి.ఐ.లు ఉండవలసి ఉండగా ఒక్క సి.ఐ. మాత్రమే ఇక్కడ ఉండటం జరిగింది. డి.సి.పి. లేరు, ఎ.సి.పి. ఒక్కరే ఉన్నారు. 26 మంది ఎస్.ఐ.లు ఉండవలసిన ఉండగా 5గురు మాత్రమే ఉన్నారు. ఎ.ఎస్.ఐ.లు 25 మందికిగాను 4గురు, హెడ్‌కానిస్టేబుల్స్ 45 మందికిగాను 13 మంది, పి.సి.లు 370 మందికిగాను 180 మంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది తక్కువగా ఉండటంవలన నేరాలు అదుపుచేయటం కష్టమౌతోంది. రెండవ ఫ్లైవే కూడా అక్కడ వేశారు. పెరుగుతున్న నేరాలను దృష్టిలో పెట్టుకుని అక్కడ పోలీస్ కమిషనరేట్ తప్పక ఏర్పాటుచేయాలి. పరిశీలన చేస్తామని అనటం కాదు. ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలి. పైస్థాయి అధికారులు చాలామంది ఖాళీగా ఉన్నారు. ఒక కమిషనర్‌ను అక్కడ పోస్ట్ చేయాలి. ఎప్పటిలోగా పోస్ట్‌చేస్తారో చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు రాజమండ్రిగురించి ప్రస్తావించారు. రాజమండ్రియొక్క ఇంపార్టెన్స్ నాకు కూడా తెలుసు. అక్కడ ఫ్లోటింగ్ పాప్యులేషన్ ఉన్నది. టౌన్ కూడా విపరీతంగా పెరిగిపోయింది. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో ఈవిధమైన సిట్యుయేషన్ ఉన్నది. రంగారెడ్డి డిస్ట్రిక్ట్‌లోని 10 మునిసిపాలిటీల్లోనూ, గుంటూరు కార్పొరేషన్, వరంగల్ కార్పొరేషన్, రాజమండ్రి కార్పొరేషన్ మరియు తిరుపతి కార్పొరేషన్‌లనుండి ఈవిధమైన ప్రపోజల్స్ కొన్ని వచ్చాయి. ఈ ప్రపోజల్స్ 1995లో వస్తే అప్పుడు వయబిలిటీ లేదని రిజక్ట్ చేయటం జరిగింది. ఫ్రెష్‌గా ప్రపోజల్స్ తెప్పిస్తాము. ఏమి చేస్తే బాగుంటుంది, ఏవిధంగా స్ట్రెంగ్థెన్

చేయాలని మొదలైన అన్ని కోణాలనుండి ఆలోచించి చేస్తాము. ఓవర్‌సైట్‌లో చేయాలంటే కష్టం. ఏవిధంగా చేయాలి, అక్కడ కమిషనరేట్ పెట్టటానికి ఎంతవరకు అవకాశం ఉంది మొదలైన అన్ని కోణాలు పరిశీలించి చేస్తాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, సి.ఐ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులలో ఎప్పటిలోగా సిబ్బందిని పోస్టుచేస్తారు? కమిషనర్‌ను ఎప్పటిలోగా వేస్తారు? మిగిలిన పోస్టులు కూడా చాలావరకు ఖాళీగా ఉన్నాయి. అవి భర్తీచేయాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఖాళీగా ఉన్న పోస్టులు ఇమ్మీడియెట్‌గా ఫిలప్ చేపిస్తాము.

## నిజామాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో జాప్యం

స్వల్ప వ్యవధి ప్రశ్న నంబరు.160-బి (2785-ఎల్)

సర్వశ్రీ డి. శ్రీనివాస్, కె.ఆర్. సురేష్‌రెడ్డి, బి. గోవర్ధన్ (ఆర్మూరు) , పి. సుదర్శన్‌రెడ్డి (బోధన్) ః గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

అ) ప్రపంచ బ్యాంకు ప్యాకేజీ క్రింద 1994వ సంవత్సరంలో నిజామాబాద్ పట్టణంలో ఆసుపత్రి మంజూరైన విషయం వాస్తవమేనా?
ఆ) అయినచో, జాప్యానికి గల కారణాలెవ్వి? అది ఎప్పటికి పూర్తికాగలదు?

**శ్రీమతి ఎస్. అరుణ**

అ) అవునండి.
ఆ) ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ, మౌళిక సదిపాయాల అభివృద్ధి మేనేజింగ్ డైరెక్టరు పనుల కోసం బిడ్లను ఆహ్వానించారు. పనులను మెసర్స్ బి. మాలకొండయ్య అండ్ కంపెని అనే కాంట్రాక్టరుకు అప్పగించడమైనది. కాంట్రాక్టరు ఒప్పందాన్ననుసరించి పని ప్రగతిని నిర్వహించలేదు. అందుచేత, 4-4-2000 తేదీని ఆయన కాంట్రాక్టును రద్దుచేయడమైనది. కాంట్రాక్టరు టెర్మినేషన్ ఉత్తర్వులపై 12-4-2000 తేదీని సిటి సివిల్ కోర్టులోని 2వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటిషను దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జారీచేసిని టెర్మినేషన్ ఉత్తర్వులను కోర్టు సస్పెండ్ చేసినది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆ పని ప్రగతిలో జోక్యం కల్పించుకోరాదని నిషేధం విధించింది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ 17-7-2000 తేదీన గౌరవ హైకోర్టులో ఈ విషయమై అప్పీలువేసింది. గౌరవ హైకోరు 19-9-2000 తేదీన ఇచ్చిన సాధారణ ఉత్తర్వులలో అకౌంట్లను ఖరారుచేసి కాంట్రాక్టరు ప్రమేయం లేకుండా పూర్తికాని పనులను నిర్వహించాలని పేర్కొంది. ఆవిధంగా మిగిలిన పనికోసం 2000, సెప్టెంబరులో టెండర్లను పిలవడమయింది. ప్రపంచబ్యాంకునుండి ఆమెదం పొందిన పిదప పనిని మెసర్స్ లాంకో ఇంఫ్రాటెక్ లిమిటెడ్‌కు అప్పగించడమయినది. మిగిలిన పని నిర్వహణ కోసం మెసర్స్ లాంకో ఇంఫ్రాటెక్ లిమిటెడ్‌తో 23-2-2001 తేదీన ఒప్పందాన్ని కుదుర్చుకోవడమయినది. ఒప్పందం షరతులననుసరించి ఈ పని 22-8-2002 తేదీనాటికి పూర్తికావలసి ఉన్నది.
ఉ.10-20

శ్రీ డి.శ్రీనివాస్ః మేడమ్ స్పీకర్, మా నిజామాబాద్ దాదాపు మూడు లక్షల జనాభా గల పట్టణం.అక్కడ ఆసుపత్రి నిర్మాణం కోసం 1994లో శాంక్షన్ అయితే, 1995లో టెండర్స్ పిలిచారు. దాని కోసం ఎగ్జిస్టింగ్ హాస్పిటల్‌ను సగం కూలగొట్టారు. ఈ రోజు హాస్పిటల్‌లో అడుగుపట్టాలంటేనే పేషంట్స్‌కు ఎంతో ఇబ్బందికరమైన పరిస్థితి ఉందక్కడ.ఐదు సంవత్సరాల నుండి కేవలం బేస్‌మెంట్ వర్క్ వరకే పని జరిగి ఆగిపోయింది. దానికి చాలా కారణాలు చెబుతూ వచ్చారు. దాని గురించి మేము తరచుగా హాస్పిటల్ అడ్వైజరీ కమిటల్లోక్వశ్చన్స్ వేస్తూ వచ్చాము. 1995లో పని మొదలు పెట్టి కొంచెం కూడా పూర్తి కాకుండా ఆగిపోతే దానిని టర్మినేట్ చేయడానికి ఐదేళ్లు పట్టింది. ఇప్పుడు లాంకో ఇంఫ్రాటెక్ లిమిటెడ్‌తో ఫిబ్రవరి 23వ తేదీన అగ్రిమెంట్ చేసుకునారంటున్నారు. ఇదివరకు అగ్రిమెంట్ చేసుకున్న మెజర్స్ మాలకొండయ్య అండ్ కంపెనీ వారితో ఆ పని ఎప్పటిలోగా పూర్తి చేయాలన్న టైంకు సంబంధించిన క్లాజ్ గురించి చెప్పలేదు. ఇప్పుడు ఈ లాంకో వారితో మాత్రం ఆగస్టు22, 2002 నాటికి పూర్తి చేయాలని అగ్రిమెంట్ చేసుకున్నామని మంత్రి గారు చెబుతున్నారు. కాని వీరు ఎంతవరకు పూర్తి చేస్తారోనన్నది నాకు అనుమానమే. ఎందుకంటే సాధారణంగా టెండర్స్ ఎవరికైతే వెళతాయో వాళ్లే ఆ పని చేపట్టాలి. కాని అలా వాళ్లు చేపట్టకుండా సబ్ లీజ్‌కు, సబ్ కాంట్రాక్ట్‌కు ఇస్తు ంటారు. కాబట్టి ఇటువంటి సందర్భాలలో ఎంతవరకు కమిట్‌మెంట్ ఉంటుందో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరముంది. ఎందుకంటే కొత్త హాస్పిటల్ నిర్మాణం పేరుతో ఎగ్జిస్టింగ్ హాస్పిటల్‌ను 50 శాతం కూలగొట్టడం వల్ల పేషంట్లను నేల మీద పడుకోబెడుతున్నారు. దాని వల్ల వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ పనిని టైంబౌండ్ ప్రకారం ఫలానా పని ఫలానా టైంలోపల పూర్తి చేయిస్తామని మంత్రి గారు స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ లాంకో కంపెనీ యొక్క సమర్థత గురించి నాకు తెలియదు. ఎందుకంటే ఇందులో కాస్ట్ ఎస్కలేషన్ లాంటివి ఏవైనా వుంటే ప్రభుత్వానికి నష్టమొస్తుంది. అటువంటప్పుడు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే చాలా ఆలస్యమయింది. ఇక ఎంత మాత్రం ఆలస్యం జరిగినా నిజామాబాదు జిల్లా ప్రజలు భరించే స్థితిలోలేరు.

డా.ఎస్.అరుణః అధ్యక్షా, గౌ.సభ్యులు శ్రీనివాస్ గారు చెప్పింది చాలవరకు కరెక్ట్.ఇంతకుముందు కాంట్రాక్టర్ ఐనటువంటి మెజర్స్ బి. మాల కొండయ్య అండ్ కంపెనీ వాళ్లు పనిని మధ్యలో ఆపుచేయడం జరిగింది. నేను డీడీఆర్సీ ఛైర్మెన్‌గా దానిని సీరియస్‌గా తీసుకోవడం జరిగింది. ఇప్పుడు కాంట్రాక్ట్ కుదుర్చుకున్న వారితో ఏమాత్రం ఆలస్యం కాకుండా టైంబౌండ్ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందుకొరకు దశల వారీగా ఖచ్చితంగా పూర్తయ్యేలా మైల్‌స్టోన్ వన్, మైల్‌స్టోన్ టు మరియు మైల్‌స్టోన్ త్రీ అని నిర్ణయించడం జరిగింది. వివిధ దశలను 18 నెలలు, 8 నెలలు ఇలా నిర్ణీత టైం లోపల పూర్తి చేయాలన్న నిబంధనలు విధించడం జరిగింది. వారు ఆ టైం లోపల ఆ దశలను పూర్తి చేసినట్లయితేనే పేమెంట్ చేయడం జరుగుతుంది. ఆ పనులను కంటిన్యువస్ గా మానిటర్ చేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కాంట్రాక్టర్ మీద ఎటువంటి లాక్సిటీ లేకుండా ఒత్తిడి తెచ్చి 22-8-2002 నాటికి ఖచ్చితంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా గత కాంట్రాక్టర్ నుండి రు.2,27,50,913 రూపాయలు హైకోర్టు ఆదేశాల మేరకు రాబట్టవలసి వుంది. దానిని ఏవిధంగానైనా రాబట్టడం జరుగుతుంది.

శ్రి డి.శ్రీనివాస్ః అధ్యక్షా, చెప్పడంవరకు చాలా బాగుంది. ఇదివరకు లిఖితపూర్వకంగా కూడా చెప్పడం జరిగింది. కాని ఏం జరిగింది? ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాలేదు.మళ్లీ ఇంకొక కాంట్రాక్టర్ వచ్చాడు. వాళ్లు ఎంతవరకు పూర్తి చేస్తారోనన్నది అనుమానమే.

మేడమ్ స్పీకర్ః మీరేమైన సొల్యూషన్ చెప్పదలచుకున్నారా?

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, నేను కోరేది ఒక్కటే.ఇది కేవలం డిస్ట్రిక్ట్ లెవెల్‌లోఇంజనీరింగ్ డివిజన్ వారితో ఒకరితోనే జరిగే పని కాదు. పైస్థాయిలో జరగాలి. కాస్ట్ ఎస్కలేషన్ అని, మరొకటని ఈ కాంట్రాక్టర్ పని కంప్లీట్ చేయకుండా మధ్యలో వదిలేసి వెళ్లిపోతే దానికి ఎవరు బాధ్యత వహించాలి? ఎందుకంటే నిజామాబాద్ ప్రజలు ఇక జాప్యాన్ని ఎంతమాత్రం భరించేస్థితిలోలేరు. కాబట్టి అటువంటి సందర్భంలో దానిని పూర్తి చేయించడానికి గవర్నమెంట్ బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలి. గవర్నమెంట్ ఆ కమిట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరముంది పైగా సంబంధిత జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా, డీడీఆర్సీ ఛైర్మెన్‌గా ఆ కమిట్‌మెంట్ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాము. అలాగే ఆ ఆసుపత్రిలో 18 మంది సివిల్ అసిస్టె ంట్ సర్జన్లకు గాను కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. అక్కడ స్పెషలిస్ట్స్ కూడా లేరు.ఈ విషయం డీడీఆర్సీలో కూడా రెప్రజెంట్ చేశాము. వారు ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కాబట్టి ఈ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా మా నిజామాబాద్ హాస్పిటల్‌ను తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మరోసారి కోరుతున్నాను.

MADAM SPEAKER: She takes care of everything.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ స్పీకర్, నేను కేవలం నాలుగు విషయాలు మాత్రమే అడుగుతాను అంతకు మించి ఎక్కువ అడగను. కాంట్రాక్ట్‌కు ఇచ్చిన బిల్డింగ్ కాస్ట్ ఎంత? క్లాజ్-50 (2) ప్రకారం నిర్దేశించిన పీరియడ్ లోపల పని పూర్తి కాకపోతే ఆ కాంట్రాక్ట్‌ను టర్మినేట్ చేసే అధికారం ఉందా, లేదా? ఉంటే ఆ అధికారాన్ని ఎంత కాలం లోపల వినియోగించుకోవచ్చు? ఆ కాంట్రాక్టర్‌కు మీరు స్ట్రక్చరల్ డిజైన్స్ ఎప్పుడు ఇచ్చారు? కోర్టులో మీ యొక్క స్టాండింగ్ కౌన్సెల్ కాంట్రాక్టర్ యొక్క కన్సెంట్‌తో మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ వేశారా?

డా.ఎస్.అరుణః రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, రాష్ట్రంలోని ఫస్ట్ రెఫరల్ హాస్పిటల్స్‌ను రు.622 కోట్లతో కన్‌స్ట్రక్ట్ చేస్తున్నాము. ఆవన్నీ కూడా దాదాపు కంప్లీటింగ్ స్టేజ్‌లో ఉన్నాయి. దురదృష్టవశాత్తూ ఈ నిజామాబాద్ హాస్పిటల్ ఒక్కటే కాంట్రాక్టర్ ప్రాబ్లం వల్ల ఆగిపోయింది. లక్కీగా నేను ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిని కాబట్టి ఆ బిల్డింగ్ పనిని టైంబౌండ్ ప్రకారం పూర్తి చేయించడానికి తగిన జాగ్రత్తలన్నీ తీసుకుంటాను.ఇక గౌ.సభ్యులు శ్రీ నాగేందర్ గారు కొన్ని డీటెయిల్స్ అడిగారు. ఆ వివరాలు కూడా తెలియజేస్తున్నాను.ఈ కాంట్రాక్టును మెజర్స్ బి.మాలకొండయ్య అండ్ కంపెనీ అనే కాంట్రాక్టర్‌కు రు.999.90 లక్షల విలువతో అప్పగించడం జరిగింది. ఆయన దానిని రెండు దశల్లో 20 నెలలలోపల పూర్తి చేయాలి. మొదటి దశ 14 నెలల్లోనూ, రెండవ దశ ఆరు నెలల్లోనూ పూర్తి చేయవలసివుంది. ఈ పని కోసం స్థలాన్ని 10-9-88న ఆయనకు అప్పగించడం జరిగింది. ఆయన ఆ పనిని 17-8-98న ప్రారంభించడం జరిగింది. మొదటి దశలోని 1, 2, 3 మైల్‌స్టోన్స్‌ను వరుసగా 16-2-99, 16-6-99 మరియు 16-1199 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది.
ఉ 10.30

అలాగే రెండవ దశలోని మైల్‌స్టోన్స్ 1,2,3 లకు సంబంధించిన పనులను వరుసగా 16.1.2000, 16.3.2000 మరియు 16.5.2000 నాటికి పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగింది. కాని మొదటి దశలోని మైల్‌స్టోన్స్‌లో ఒక పని 16.2.99 నుంచి 15.6.99 వరకు, అలాగే రెండవ మైల్‌స్టోన్‌లో పనిని 16.6.99 నుంచి 14.9.99 వరకు పొడిగించినా కూడా కాంట్రాక్టర్ ఈ మైల్‌స్టోన్స్ పనులను పూర్తి చేయలేకపోయారు. ఈవిషయాన్ని ఎపిహెచ్ఎంహెచ్ఐడిసి మేనేజింగ్ కమిటీలో 19.1.2000 నాడు చర్చించిన పిమ్మట ఈ కాంట్రాక్టర్‌కు మరొక నెల గడువు పొడిగించి, ఈ గడువు లోపల పనులు పూర్తి చేయకపోతే అగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారం అతనికి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయాలని నిర్ణయించడం జరిగింది. అయినా కాని ఈ పనులను నిదానంగా చేస్తున్నందువల్ల కార్పోరేషన్‌యొక్క న్యాయపరమైన సలహాతో ఈ ఎంఎస్‌బి మాలకొండయ్యకు ఇచ్చిన కాంట్రాక్టును 4.4.2000 నాడు రద్దు చేయడం జరిగింది. ఈ చర్చపై మాలకొండయ్య సివిల్ కోర్టును ఆశ్రయించారు. 12.6.2000 నాడు ఆ కోర్టు ఆదేశాలు జారీ చేస్తూ వర్క్ టెర్మినేషన్ ఆర్డర్స్‌ను నిలిపివేసింది. ఈ సివిల్ కోర్టు ఆదేశాలపై

ఎపిహెఎంహెచ్ఐడిసి హైకోర్టులో రిట్  ఫైల్ చేయడం జరిగింది .  క్రింది కోర్టు ఆదేశాలను మార్పు చేస్తూ హైకోర్టు వారు తగిన సూచనలు ఇచ్చారు.   అందులో ఒకటి,  ఈ హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయడానికి  తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు.   అప్పటివరకు అనగా 4.4.2000 వరకు  రూ.976 లక్షల పనుల అంచనాల్లో రూ.132 లక్షల విలువైన పనులు మాత్రమే పూర్తి అయ్యాయి.    హైకోర్టు సూచనల మేరకు  26.9.2000న  మిగిలిన పనులకు మళ్లీ టెండర్లు  పిలువగా, 4.11.2000 నాటికి టెండర్లు అందాయి.  దీన్ని ప్రపంచబ్యాంకు ఆమోదం కొరకు పంపించడం జరిగింది.   25.11.2000  నాటి ప్రపంచబ్యాంకు ఆమోదం మేరకు  మెజర్స్ ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ వారికి ఈ పని అప్పగించడం జరిగింది.   16.1.2001 నాడు ఈ హాస్పిటల్‌యొక్క మిగిలిన  పనులను రూ.1030 లక్షల మొత్తానికి  ఈ ల్యాంకో కంపెనీకి అప్పగించడం జరిగింది. ఆమేరకు 23.2.2001 నాడు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.  ఈ కంపెనీ 23.2.2001 నుంచి 18 నెలల్లో  పని పూర్తి చేసే విధంగా  పని ప్రారంభించింది.  ఈ పనిని 22.8.2002 నాటికి పూర్తి చేస్తారు.

శ్రీ డి .నాగేందర్‌:  స్పీకర్ మేడమ్,  నేను ఈవిషయానికి సంబంధించి కొన్ని డాక్యుమెంట్సు ఇస్తాను, అయితే ముందు విషయం చెప్పి ఆ తర్వాత వాటిని ఇస్తాను.   ఇంతకుముందు మీ పర్మిషన్ తీసుకునే నాలుగు ప్రశ్నలు వేశాను.   నాకు అన్యాయం చేస్తే ఎలా మేడమ్?  నేను బ్రీఫ్‌గా మాట్లాడతాను, ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.      మేడమ్, నేను వాళ్ల డిపార్టుమెంటుకు ఫిబ్రవరి 8 నాడు ఒక లెటర్ పంపించాను.  దాన్ని మీకు పంపిస్తాను.   మరొక డిపార్టుమెంటు లెటర్‌లో ఏముందంటే  we have handed over the approval copy of the structural design  of the project..........ఆ లెటర్ డేట్ కూడా ఇస్తాను.   చీఫ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ,    సూపరింటెండెంట్ భిక్షపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్నారెడ్డి,  మరియు స్టాండింగ్ కౌన్సిల్ ఈ నలుగురు అధికారులు కలసి  పనులకు సంబంధించి రూ.2కోట్లను పెంచి ఆ వర్క్‌ను కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగింది. పాత కంపెనీ వాళ్లు రూ.10 కోట్లకే పనులు పూర్తి చేస్తామన్న, వారిని కాదని మరో రెండు కోట్లు పెంచి, ఆ డబ్బును తినడానికి, ఇబ్బందుల పాలు చేయడానికి, ఉద్దేశ్యపూర్వకంగానే  కొత్త కంపెనీకి ఇచ్చారు.     మేడమ్, నేను డాక్యుమెంటరీ ప్రూఫ్‌తో మాట్లాడుతున్నాను, వేగ్ గా మాట్లాడడం లేదు.    డేట్‌వైజ్‌గా వర్క్‌ఎగ్జిక్యూషన్‌కు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిగతా వాళ్లంతా సిగ్నేచర్స్ చేశారు, ఆ డాక్యుమెంటును కూడా మీకు పంపిస్తాను.    కోర్టు డైరెక్షన్ కూడా వుంది, ఈ మాలకొండయ్య ఎంఓయు లో ఎక్కడా కూడా సంతకం పెట్టలేదు.    ఆవిధంగా సంతకం పెట్టనప్పటికీ,  స్టాండింగ్ కౌన్సిల్ భాస్కర్ రెడ్డో, లేక సుబ్బారెడ్డో వున్నారు, పేరు సరిగా తెలియదు, చీఫ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్  భిక్షపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరంతా కలిసి ఉద్దేశ్యపూర్వకంగానే ఆవిధంగా చేశారు.    వీరి మీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలి. ప్రజాధనాన్ని అధికారులు దోచుకుంటున్నారు,  గవర్నమెంట్ ఎక్స్‌చెక్కర్ మీద భారం వేస్తున్నారు, వీళ్ల మీద ఏమి  యాక్షన్ తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్‌:  నాగేందర్‌గారూ, మీదగ్గర వున్న డాక్యుమెంట్స్ నాకు పంపించండి,   ఎంక్వైరీ చేయమని చెబుతాను.

శ్రీ డి. నాగేందర్‌:  రూ. 9కోట్లకు సంబంధించి వున్న పనిని రూ.11 కోట్లకు పెంచారు.  ఆ నలుగురు అధికారుల మీద ఏమి యాక్షన్ తీసుకుంటారో మంత్రిగారిని చెప్పమనండి మేడమ్.

మేడమ్  స్పీకర్‌:  మీరు డాక్యుమెంట్స్ పంపించండి, ఎంక్వైరీ చేయకుండా ఏవిధంగా యాక్షన్ తీసుకుంటారు?  మీరు పంపించే డాక్యుమెంట్స్‌పై ఎంక్వైరీ అవసరం లేదా?  ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకుంటారు.

డా.ఎస్. అరుణ‌:  రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్,  గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నేను విన్నాను.   ఆయన దగ్గర వున్న సమాచారాన్ని నాకు పంపించమనండి.    యాక్చువల్‌గా ఎస్కలేషన్  ఛార్జెస్ కొంతవరకు వుంటాయి, వాటికి కొన్ని లిమిటేషన్

వుంటాయి. ఎక్కువగా రేట్స్ కోట్ చేసి వుంటే ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

( శ్రీ డి. నాగేందర్ తన దగ్గర వున్న సమాచారాన్ని గౌరవ సభాపతికి పంపించారు.)

MADAM SPEAKER: Question Hour is over. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః మేడమ్ స్పీకర్ గారూ, చిత్తూరు జిల్లాలో కరువు పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. కరువు మాదిరిగానే త్రాగునీటి సమస్య సీజన్ మారినా 1999 నుంచి ఇప్పటి వరకు ఇక్కడ తీవ్రంగానే వుంది. ఈ మార్చి నెలల్లోనే రెండు వందల గ్రామాలకు పైన నీళ్లు దొరకక, ఒకటి రెండు కిలోమీటర్లు నడిచిపోయి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం పోయిన సంవత్సరంలో శాంక్షన్ చేసి విడదుల చేసిన 52 బోర్లను ఇప్పటివరకు డ్రిల్ చేయలేదు . మే నుంచి అంటే తొమ్మిది మాసాల నుంచి డ్రింకింగ్ వాటర్ పైన బ్యాన్ విధించినట్లుగా ఒక్క బోరు కూడా డ్రిల్ చేయలేదు. ఎవరైతే వర్క్స్ చేశారో వారికి డ్రౌట్ ఫండ్స్ నుంచి ఇంతవరకు రూ.51 లక్షలు పేమెంట్ చేయలేదు. మళ్లీ ఇప్పుడు ఒక కోటి రూపాయలు విడుదల చేశామని చెబుతున్నారు. దానివల్ల ఒక్కొక్క మండలానికి కనీసం రూ.80 వేలు కూడా రాదు. ఎంఎన్‌పి క్రింది, ఎఆర్‌డబ్ల్యుఎస్ క్రింద, మిగతా వాటర్ స్కీముల క్రింద వున్న పనులను పూర్తి చేయడానికి ఇంకా రూ.7కోట్ల డబ్బు అవసరం వుంది. పెండింగ్ బిల్లులకు రూ.4కోట్లు ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం వుంది. బిల్స్ అమౌంట్స్ చెల్లించలేదని 85శాతం పనులు పూర్తి అయినా వాటర్ కనెక్షన్స్ ఇవ్వడం లేదు. ఇదేవిధంగా సత్యసాయి వాళ్లు రెండు సంవత్సరాల క్రితం 1098 గ్రామాలకు మంచినీటిని అందించాలని పనులు మొదలుపెట్టారు, ఇందులో వర్క్స్ టేకప్ చేసింది మాత్రం 311 గ్రామాల్లో, పనులు పూర్తి చేసింది కేవలం 77 గ్రామాల్లో . జిల్లాలో పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. కావున పాత బకాయిలకు కాకుండా ప్రతి మండలానికి రూ. 10లక్షలు ఎమర్జన్సీ వర్క్స్ క్రింద శాంక్షన్ చేసి వెంటనే పనులు టేకప్ చేస్తే గాని త్రాగు నీరు దొరికే పరిస్థితి లేదు. ఈ హౌస్‌లేమో ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లాకు ఎక్కువ నిధులు ఇస్తున్నారనే ఇంప్రెషన్ వుంది. కాని అక్కడి పరిస్థితేమో వేరే విధంగా వుంది. '' ఇంటి దీపం వుంది కదాని దగ్గరకు పోతే మీసాలు కాలినట్లు'' వుంది పరిస్థితి . కావున త్రాగునీటి సమస్యను ఎదుర్కోవడానికి వెంటనే మండలానికి రూ.10లక్షలు రిలీజ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, I have noted down what the Hon'ble Member has said and I will look into it.

ఉ.10.40

డా.ఆర్ .రవీంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, నేను లేవనెత్తే అంశం , ఈ మొత్తం హౌస్ గౌరవ మర్యాదలకు సంబంధించిన విషయం . ఏడుకోట్ల ప్రజలకు ప్రతినిధులుగా 294మంది ఈ హౌస్‌లో సభ్యులుగా ఉన్నారు. అందరి గౌరవానికి సబంధించిన విషయం . ఇది మీకు కూడా తెలుసు. గతంలో మీరు ఎమ్.ఎల్.ఎగా ఉన్నప్పుడు........

మేడమ్ స్పీకర్ః నేను ఇప్పుడు కూడా ఎమ్.ఎల్.ఎ.నే.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) ః ఇప్పుడు మీరు స్పీకర్.

మేడమ్ స్పీకర్ః ఇప్పుడుకూడా ఎమ్.ఎల్.ఎ . అయిన తరువాతే స్పీకర్ని.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డిః ఇక్కడున్న చీఫ్ మినిస్టరు, మినిస్టర్లు అందరూ ఎమ్.ఎల్.ఎ.లే. తరువాత మంత్రులు, ముఖ్యమంత్రి అవుతారు.

మేడమ్ స్పీకర్ః నేను కాదనడం లేదు.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డిః గతంలో మీకు చేదు అనుభవం జరిగింది. ప్రోటోకాల్ వాయిలేషన్సు బ్లాటెంట్‌గా జరిగాయి. పని కట్టుకొని ప్రొటోకాల్ వాయిలేట్ చేయడం జరిగింది. జిఎడివారు 5.1.98లో జి.ఒ.నెం .81ను విడుదల చేశారు. దానిలో వారు ప్రొటోకాల్ ర్యాంక్స్ ఫిక్స్ చేయడం జరిగింది. దానిలో పబ్లిక్ రిప్రజెంటేటివ్స్, అఫీషియల్స్ ఏ ర్యాంకులో ఉంటారనేది ఫిక్స్ చేశారు. ప్రోటోకాల్ నెం .1 మరియు 2లలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఉన్నారు. చీఫ్ జస్టిస్, లోక్‌సభ స్పీకర్ ప్రోటోకాల్ నెం .6లో ఉన్నారు. చీఫ్ మినిస్టరు, యూనియన్ మినిస్టర్సు నెం .7లో, మిగతా క్యాబినెట్ మినిస్టర్ ఆఫ్ స్టేట్, జెడిపి ఛైర్మన్ నెం .15, 18 ర్యాంకులో వస్తారు. డిప్యూటి మినిస్టర్ ఆఫ్ స్టేట్స్, ఎమ్‌పిలు, ఎమ్.ఎల్.ఎలు 21 ర్యాంకులో, చీఫ్ సెక్రటరీ 23వ ర్యాంకులో, ఎమ్.ఎల్.ఎల తర్వాత వస్తారు. డిస్ట్రిక్ట్ కలెక్టర్సు 28వ ర్యాంకులో, ఎస్‌పిలు 30వ ర్యాంకులో, హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్సు 31వ ర్యాంకులో ఉన్నారు. ఈనాడు ప్రోటోకాల్ ర్యాంక్ 21లో ఉండి కూడా, 31వ , 28వ ర్యాంకులో ఉన్నవారు మనలను లెక్క చేయడం లేదు.

(కాంగ్రెసు సభ్యుల నుండి షేమ్, షేమ్.)

ఇది ఎవరో ఒకరు సంతోషపడి, ఇంకొకరు అసంతోషపడేది కాదు. ఈ అనుభవం ఇక్కడున్న మంత్రులకు, ఎమ్.ఎల్.ఎలకు జరిగే ఉంటుంది. ఇక్కడి వాళ్లకు, అక్కడి వాళ్లకు, మాకు కూడా జరిగింది. అందరికీ జరిగింది. అందరూ జాగ్రత్తగా వినండి. 31, 28 పొజిషన్‌లో ఉన్నవారు ఎమ్.ఎల్.ఎలను లెక్క చేయడం లేదు. ఒక సామెత ఉంది. It is our position and disposition which determines our destiny. మనకు అధికారం ఉంది. మన పొజిషన్ గౌరవ మర్యాదల మీద డెస్టినీ ఆధారపడి ఉంటుంది. మనకు మర్యాద, గౌరవం లేకపోతే, ప్రజలలోకి వెళ్లి ఏ విధంగా పని చేస్తామని, అధికారులతో ఏవిధంగా పని తీసుకుంటామని మనవి చేస్తున్నాను. డిస్ట్రిక్ట్సులో డిస్ట్రిక్ట్ కలెక్టర్లను ఏ విధంగా ఎమ్.ఎల్.ఎ.లను అవమానపరుస్తున్నారు, అగౌరవ పరుస్తున్నారు. వారి మిద కామెంట్సు చేస్తున్నారు. వారిని లెక్కచేయవలసినవసరం లేదని అంటున్నారు. కొత్తగా అయిన మంత్రుల గురించి మాట్లాడుతున్నారు. డిపార్ట్‌మెంట్ హెడ్స్‌కు లెక్కచేయవద్దని చెబుతున్నారు. ఇదెప్పటి నుండి మొదలైంది? గతంలో కూడా జరిగింది. ఎప్పుడైతే టెలీ కాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సులు మొదలయ్యాయో అప్పటి నుండి తీవ్ర స్థాయికి వెళ్లింది. వారి సంబంధాలు నేరుగా ముఖ్యమంత్రితో ఏర్పడ్డాయి. ఎవరినీ లెక్క చేయవలసిన అవసరం లేదు, ఎమ్.ఎల్.ఎలు నిమిత్తమాత్రులు, వారిని గౌరవించవలసిన అవసరం లేదనే పద్ధతి వచ్చింది. ముఖ్యమంత్రి మాకు దగ్గర వాడు, ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడుతాము, ఎమ్.ఎల్.ఎలను లెక్క చేయమని అనే విధంగా డిపార్ట్‌మెంట్ హెడ్స్ మాట్లాడుతున్నారు. అదే విధంగా గతంలో కరీంనగర్ కలెక్టరుగారు ఒక మాట చెప్పారు. కేంద్రంలో పి.ఎమ్., రాష్ట్రంలో సి.ఎమ్., డిస్ట్రిక్ట్‌లో డి.ఎమ్ పవర్‌ఫుల్. అక్కడ డిస్ట్రిక్ట్సులో ఉన్న మినిస్టర్సుతో సంబంధం లేదనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. దీనిని ఏదో విధంగా ఆపుచేయాలి. ఇది చాలా సీరియస్ మేటర్.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : కూర్చోండి. మీరు చెప్పారు. ఆయన మాట్లాడుతున్నారు. నేను అలా చేస్తాను.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి: మా గౌరవం కాపాడండి. మా ప్రోటోకాల్ కాపాడండి. సభ్యులకు సంబంధించింది. ఈ మధ్యలో చీఫ్ సెక్రటరీగారు ఒక సర్క్యులర్ పాస్ చేశారు. దానిలో కేంద్ర మంత్రులు వస్తే you need not attend those programmes అని ఒక సర్క్యులర్ ఇచ్చారు. Is it not violation of the protocol programmes?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ప్లీజ్ వినండి. మీరు చెప్పక్కరలేదు. కూర్చోండి. How many issues, do you want to raise? I will clarify. You please resume your seat.

(అంతరాయం)

డా.ఆర్ .రవీంద్రనాథ్ రెడ్డి: ఏడవ ర్యాంకులో యూనియన్ మినిస్టర్లు, చీఫ్ మినిస్టరు ఉన్నారు. ఇటువంటి సర్క్యులర్ ఇవ్వడం వల్ల వారిని అవమాన పరిచినట్లు అవుతుంది. యూనియన్ మినిస్టర్లను, చీఫ్ మినిస్టరును అవమానపరిచినట్లు అవుతుంది. అందువల్ల ఈ ప్రొటోకాల్ వాయిలేషన్‌ను సరిచేయాలని , ఈ సర్క్యులర్‌ను విత్‌డ్రా చేయవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ఇటువంటి సర్క్యులర్ మనకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. మన గౌరవ మర్యాదులకు భంగం కలిగిస్తుంది. మా రెస్క్యూకు రండి. ఈనాడు మెదల్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో అయినా, ఏ జిల్లాలో అయినా జిల్లా కలెక్టరుగారి ఆఫీసులో ఇన్ఫర్మేషన్ సెంటర్లు ఉంటాయి. కలెక్టరుతో మాకు సంబంధాలు తెగిపోయాయి. అక్కడున్న క్యాంప్‌క్లర్క్ మినిస్టర్లు వస్తున్నారని ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి. ఈ విధంగా ఉండే సరికి జిల్లాలకు పోవడం మానివేశాము. మాకు అక్కడ గౌరవం దొరకడం లేదు. కాబట్టి మానివేశాము. దీని గురించి ఒక రూలింగ్ ఇవ్వవలసి ఉంటుంది.

మేడమ్ స్పీకర్: మీరు కూర్చోండి చెబుతాను. దయచేసి కూర్చోండి. నేను చెబుతాను వినండి.

(కాంగ్రెసు సభ్యులు లేచి నిలబడ్డారు)

జీరో అవర్ అవ్వకుండానే స్పెషల్ మెన్షన్‌కు వస్తారా? నాకు వారు ఇన్ఫర్మేషన్ పంపించారు. ఆయనే చెబుతారు. మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.రాజలింగం (చెరియాల్) : అధ్యక్షా, నాతోటి ఒక వ్యక్తి హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి రిప్రజెంటేషన్ ఇవ్వాలని వచ్చాడు. అతను సస్పెండ్ అయిన ఎంప్లాయి. ఆయన పాసులో సెంట్రల్ హాల్ అని వ్రాసినట్లు ఉంది. ఆయనను, ఆపితే, పాసు మార్చుకుని రమ్మని నేను వస్తున్నాను. నిబంధనలను దాటి ఇవతలకు వచ్చిన తరువాత సెక్యూరిటీ వారు వచ్చి నన్ను తడిమి చెక్ చేశారు. ఎందుకయ్యా నన్ను తడుముతున్నారంటే, నేను చెక్ చేయవలసిన బాధ్యతతో చేస్తున్నాను అని అన్నారు. సంవత్సరం నుంచి నేను సభకు వస్తున్నాను. నిబంధనలు దాటి దూరంగా వచ్చాక ఇది ఏమిటి? అంటే, మా పద్ధతి మేము చేస్తున్నామని అన్నారు.

మేడమ్ స్పీకర్: సెక్రటరీగారికి చెప్పి ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తాను.

శ్రీ ఎన్.రాజలింగంః డిప్యూటీ కమీషనర్ అరవిందరావుగారు మా జిల్లాలో ఎస్‌పిగా చేశారు, ఆసమయంలో నేను సమితి ప్రెసిడెంట్‌గా చేశాను. ఏమిటండీ ఇలా చేస్తున్నారని అంటే, ఆయన వారి పని వారు చేసుకుంటారని అన్నారు. వారి పని వారు చేసుకోవడం ఏమిటి? నేను లోపలికి వచ్చాను, నేను సభ్యుడిని ఇలా చేయడమేమిటి? ఇక్కడుండే వారికి తెలియదా? సిబ్బందికి తెలియదా? అవమానపరిచేట్టుగా, మీకు యూనిఫార్మ్ ఉందా? డ్రెస్ ఉందా అని అంటున్నారు. శాసనసభ్యుడికి యూనిఫార్మ్ డ్రెస్ ఏమిటి?

(అంతరాయం)

అధ్యక్షా పచ్చ బట్టలు వేసుకుంటేనే యూనిఫారమా? అనే అనుమానం వచ్చింది. ...............

(అంతరాయం)

ఉ. 10.50

నేను , పరిచయం వున్న వ్యక్తి వస్తే ఆయనను కూడా అడిగి తెలుసుకోమని చెప్పాను . అయినా నన్ను అవమానపర్చడం జరిగింది . యూనిఫారమ్ అడగడం జరిగింది . శాసనసభ్యుడిగా నాకు వున్న హక్కును పరిరక్షించడానికి మీరు చొరవ తీసుకోవాలి . ఆ పద్ధతిలో నన్ను అవమానపరచే పద్ధతిలో పోలీసు అధికారులు చేయడం చాలా విచిత్రంగా వుంది . తప్పకుండా – అధ్యక్షా, మీరు వారి మీద చర్య తీసుకోవాలని కోరుచున్నాను . ప్రివిలెజ్ కమిటికి పంపించడానికి నిర్ణయం తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను .

MADAM SPEAKER:Hon'ble Deputy Speaker is the Chairman of the Privileges Committee. On March 19th at 11.30 A.M there will be a meeting of the Privileges Committee and the Chief Secretary, Secretary, GAD and the DGP will be called for discussions. రవీంద్రనాథ్ రెడ్డిగారు చెప్పింది కూడా డిస్కస్ చేస్తారు . I will inform the Deputy Speaker. I will take care of it. You do not worry. I will call for the explanation of the concerned Police Officer.

( కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులు మరియు ఎంఐఎం పార్టీ శాసనసభ్యులందరూ, కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరూ తమ స్థానాల్లో లేచి వున్నారు . )

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి : ఇమ్మిడియేట్‌గా వారిని సస్పెండు చేయండి ......

శ్రీ డి . నాగేందర్ : శాసనసభ్యులకు ఏదైనా డ్రెస్సులు ఇవ్వండి మేడమ్ .......

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . నేను చెప్పింది వినండి? మీరు ఏమీ వినరు నేను చెప్పేది I will call for the explanation of the concerned Police Officer. I will take care of it. You do not worry. Please resume your seats.

(అంతరాయం )

దయచేసి కూర్చోండి – నేను చెప్పేది వినండి? శాసనసభ్యుడు జరిగిన సంఘటన ఇప్పుడు చెప్పడం జరిగింది . అందుకే నేను మాట్లాడడానికి ఎలౌ చేశాను . శాసనసభ్యుని గౌరవానికి సంబంధించింది . కాబట్టి, నేను ఆఫీసర్‌ను పిలిచి మాట్లాడడం జరుగుతుంది . సభ్యులు కూడా చెప్పడం జరిగింది . ఐ విల్ టేక్ కేర్ ఆఫ్ ఇట్ . యు డోంట్ వరి

SRI ASADUDDIN OWAISI (Charminar) : It is an assault on the MLA. How will he digest it?

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య: ఇంతకంటె మతి పోయిన పరిస్థితి ఏమివుంటుంది అధ్యక్షా .....

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : జరిగిన సంఘటన ఏ ఒక్కరూ సహించలేనటటువంది . ఎంఎల్ఏ అని – చెప్పుకున్న తరువాత కూడా శాసనసభ జరుగుతున్నప్పుడు – మీరు ఇక్కడ కుర్చీలో కూర్చున్నప్పుడు – శాసనసభ్యుడిని అని చెప్పుకున్న తరువాత కూడా ఆ విధంగా మాట్లాడడం – యూనిఫామ్ వుందా మీకు అనడం – యు మస్టు కమ్ టు అవర్ రెస్క్యూ – యూనిఫామ్ అయినా ఏర్పాటు చేయించండి? లేదంటారా? హౌసును ఎడ్జరన్ చేయండి, ఆఫీసరును పిలిపించండి – జరిగిన విషయాన్ని తేల్చండి? అప్పుడు దాని తరువాతే హౌసు జరుగుతుంది అధ్యక్షా . యు మస్టు కమ్ టు అవర్ రెస్క్యూ అధ్యక్షా . ఇది కేవలం కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులకు సంబంధించిని సమస్య కాదు . అవతలి వారికి అయినా ఇది సంబంధం వుంది . ఎక్కడ అయితే డోర్స్ దగ్గర ఎంఎల్ఏలను గుర్తించాల్సిన అవసరం వుందో అక్కడ ఎంఎల్ఏను చూసిన వారిని ఖచ్చితంగా అక్కడ పోస్టు చేయవలసిన అవసరం వుంది . ఎంఎలఏలతోబాటు వారి వెనుక వచ్చే మనుష్యులను పంపించాలని అని అనలేదు . వారిని గుర్తుపట్టనప్పుడు వారిని లోపలికి పంపించాలని అనడం లేదు . ఒకటిన్నర సంవత్సరం కాలం తరువాత కూడా గుర్తించలేకు ండా వున్నారు సెక్యూరిటి వారు అంటె

( కాంగ్రెసు సభ్యుల నుంచి '' షేమ్ – షేమ్ –'' )

You must come to our rescue. Please adjourn the House.

ఆఫీసర్‌ను పిలిపించండి? హౌసును ఎడ్జరన్ చేయండి? హౌసుకు హుందాగా వుంటుంది, మీకు హుందాగా వుంటుంది, శాసనసభకు హుందాగా వుంటుంది .

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, శాసనసభ జరుగుతున్న సమయంలో – ఈ ప్రిమిసెస్ అంతా కూడా తమరి అధీనంలో వుంటుంది . సెక్యూరిటి నిమిత్తం పోలీసులను నియమించారు . వారి సెక్యూరిటి చూడవలసిన బాధ్యత తప్ప – వస్తున్న శాసనసభ్యులను అవమానపర్చాలని ఎక్కడా లేదు . వారికి చెప్పారు కూడా . అందుచేత, ఇన్‌సిడెంటు జరిగిందని, శాసనసభ్యులు చెప్పుతున్నారు . ఒకవేళ వారు చెప్పిన ఇన్‌సిడెంటు వారు చెప్పినట్లు జరిగినా, తమరి పరిధిలో వుంది కాబట్టి, సంబంధించిన ఆఫీసరును పలిచి, ఎంక్వయి చేయండి? వెరిఫై చేయించి నిజంగా జరిగితే దాని మీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది .

మేడమ్ స్పీకర్ : అందుకే నేను చెప్పాను . This is what I have already told also.

శ్రీ డి. శ్రీనివాస్ : సభను ఎడ్జర్న్ చేయండి? ఇంతకంటె అగౌరవం ఏమి వుంటుంది.

మేడమ్ స్పీకర్ : నేను లోపలికి వెళతాను -- నేను సెక్యూరిటి వారిని పిలుస్తాను.

శ్రీ డి. శ్రీనివాస్ : ఒక ఎంఎల్ఏను అగౌరవపర్చిన తరువాత ...

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) : లేదు మేడమ్ .....

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : మీరు కూర్చోండి - ఐవిల్ కాల్ఫర్ ఎక్స్ప్లనేషన్ -- అవమానం జరిగితే చర్య తీసుకుంటాను. దయచేసి వినండి? Srinivas garu, please listen. I will call for the concerned Officer. I will call for the explanation from the concerned Officer. Please resume your seats.

శ్రీ డి. శ్రీనివాస్ : హౌసును ఎడ్జర్న్ చేయాలి.

శ్రీ వై. రామకృష్ణుడు : అవమానం జరిగిన విధానాన్ని వారు రేజ్ చేయడానికి తమరు పర్మిషన్ ఇచ్చారు. వారు చెప్పడం కూడా జరిగింది. దాని మీద గౌరవ ప్రతిపక్షనాయకులుకూడా చెప్పారు. నేను కూడా చెప్పాను. ఇష్యూ మీ పరిధిలో వుంది. అందుచేత పిలిపించి , వెరిఫై చేసి దాని మీద ఏ విధమైన చర్య తీసుకోవాలో తమకు అధికారం వుంది. అందరూ మాట్లాడాల్సిన అవసరం లేది. ఈ హౌసులో వున్న శాసనసభ్యులు ఎవరికి ఏ విధమైన ఇన్సల్టు జరిగినా కూడా బాధ్యత తీసుకోవడం జరుగుతుంది.
ఉ.11.00

We are feeling. దీనిలో ఏ విధమైన అనుమానం లేదు. రెయిజ్ చేసిన తరువాత, మీరు దాని మీద చెప్పిన తరువాత కూడా సభ్యులు దీని మీద ఇంకా లాగడం మంచిది కాదు. దయచేసి అందరూ ఛైర్కు సహకరించాలని కోరుతున్నాను. I appeal. సభా కార్యక్రమాన్ని కంటిన్యూ చేద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మేడమ్ స్పీకర్,

మేడమ్ స్పీకర్: నేను లోపలికి వెడుతున్నాను. I will go inside. I will call the Hon. Member. ఆ అధికారిని కూడా పిలుస్తాను. I will call explanation from the concerned officer. గౌరవ సభ్యులకు అవమానం జరిగితే నేను బాధపడనా? Is it not my responsibility? నేను వెడుతున్నాను. ఎందుకు ప్రొలాంగ్ చేస్తారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మీరు డెసిషన్ తీసుకోండి. కాదనడం లేదు. మేము మాట్లాడిన తరువాత చెప్పండి.

మేడమ్ స్పీకర్: దీనికి చర్చ ఎందుకు? సభ్యుడు చెప్పారు. నేను చెప్పాను కదా? ఇంకా అందరి అభిప్రాయాలు ఎందుకు? వినండి. కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మా అభిప్రాయం వినండి.

మేడమ్ స్పీకర్ః అసెంబ్లీలో జరిగింది కనుక నేను చూస్తాను. ఇంకా ఎందుకు? రాజశేఖర రెడ్డిగారు చెప్పారు. నేను చెప్పాను. ఆఫీసర్ నుండి ఎక్స్‌ప్లనేషన్ అడుగుతాను. ఎందుకు ఇంకా దీనిని ప్రొలాంగ్ చెయ్యడం?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఇటువంటి సందర్భాలలో మా మాట కూడా విన్న తరువాత మీరు చెబితే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః అవసరం లేదు. సజ్జాద్ గారూ జీరో అవర్ విషయం చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మా అభిప్రాయాలు విన్న తరువాత ...

మేడమ్ స్పీకర్ః అవసరం లేదండీ. కూర్చోండి. సభ్యుల గౌరవ మర్యాదలను కాపాడవలసిన బాధ్యత నాది. నో. కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఇటువంటి సందర్భాలలో మా మాట విన్న తరువాత .

..

మేడమ్ స్పీకర్ః అవసరం లేదు. కూర్చోండి.

SRI N. INDRASENA REDDY : This is not fair.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) ః పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి మైసూరా రెడ్డిగారూ, సజ్జాద్‌గారూ ..

(అంతరాయం)

నేను పిలిచి మాట్లాడతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పిలవడం మీదనే అబ్జెక్షన్.

మేడమ్ స్పీకర్ః పిలవడానికి అభ్యంతరం ఎందుకు? పిలవక్కరలేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పిలిచే హక్కు ఉంది. రూలింగ్ ఇచ్చి పిలవండి. దాని మీదనే చెప్పదలుచుకున్నాను.

మేడమ్ స్పీకర్ః మా హక్కును మీరు ఎట్లా క్వశ్చన్ చేస్తారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః దీనిలో మా అభిప్రాయాలు చెబుతాను. తరువాత మీ నిర్ణయం తీసుకోండి. అది ఫైనల్.

మేడమ్ స్పీకర్ః వినండి దయచేసి.

( బి.జె.పి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మైక్ ఇవ్వండి మేడమ్.

మేడమ్ స్పీకర్ః ఏంటండీ? ఇదేం పద్ధతి? పీస్‌ఫుల్ సొల్యూషన్ గురించి ఆలోచించరేం? ఏం చెబుతారు? చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సభకు సంబంధించిన విషయాలలో సభ్యులకు సంబంధించిన విషయాలలో, సభ్యుల గౌరవానికి సబంధించినదానిలో. . .

మేడమ్ స్పీకర్ః నేను అదే చెప్పాను కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చెప్పనివ్వండి. జనరల్‌గా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటారు. మీరు తీసుకోకపోయినా, మీరు కన్విన్స్ అయితే చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరే సుప్రీం హౌస్‌కి రబంధించి. ఇటువంటి విషయాలు వస్తే, ఆఫీసర్‌తో డైరెక్ట్‌గా మాట్లాడితే, తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు కదా? మీరు పిలిచి మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు. రెండు విషయాలు ఇటువంటి వాటిలో ఉంటాయి. మీరు కన్విన్స్ అయితే, సూమోటోగా ప్రివిలేజ్ కమిటీకి పంపాలి.

మేడమ్ స్పీకర్ః ఏంటండీ? ఇదేం పద్ధతి? పీస్‌ఫుల్ సొల్యూషన్ గురించి ఆలోచించరేం? ఏం చెబుతారు? చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సభకు సంబంధించిన విషయాలలో సభ్యులకు సంబంధించిన విషయాలలో, సభ్యుల గౌరవానికి సబంధించినదానిలో. . .

మేడమ్ స్పీకర్ః నేను అదే చెప్పాను కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చెప్పనివ్వండి. జనరల్‌గా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటారు. మీరు తీసుకోకపోయినా, మీరు కన్విన్స్ అయితే చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరే సుప్రీం హౌస్‌కి రబంధించి. ఇటువంటి విషయాలు వస్తే, ఆఫీసర్‌తో డైరెక్ట్‌గా మాట్లాడితే, తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు కదా? మీరు పిలిచి మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు. రెండు విషయాలు ఇటువంటి వాటిలో ఉంటాయి. మీరు కన్విన్స్ అయితే, సూమోటోగా ప్రివిలేజ్ కమిటీకి పంపాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సభకు సంబంధించిన విషయాలలో సభ్యులకు సంబంధించిన విషయాలలో, సభ్యుల గౌరవానికి సబంధించినదానిలో. . .

మేడమ్ స్పీకర్ః నేను అదే చెప్పాను కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చెప్పనివ్వండి. జనరల్‌గా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటారు. మీరు తీసుకోకపోయినా, మీరు కన్విన్స్ అయితే చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరే సుప్రీం హౌస్‌కి రబంధించి. ఇటువంటి విషయాలు వస్తే, ఆఫీసర్‌తో డైరెక్ట్‌గా మాట్లాడితే, తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు కదా? మీరు పిలిచి మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు. రెండు విషయాలు ఇటువంటి వాటిలో ఉంటాయి. మీరు కన్విన్స్ అయితే, సూమోటోగా ప్రివిలేజ్ కమిటీకి పంపాలి.

మేడమ్ స్పీకర్ః నేను అదే చెప్పాను కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చెప్పనివ్వండి. జనరల్‌గా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటారు. మీరు తీసుకోకపోయినా, మీరు కన్విన్స్ అయితే చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరే సుప్రీం హౌస్‌కి రబంధించి. ఇటువంటి విషయాలు వస్తే, ఆఫీసర్‌తో డైరెక్ట్‌గా మాట్లాడితే, తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు కదా? మీరు పిలిచి మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు. రెండు విషయాలు ఇటువంటి వాటిలో ఉంటాయి. మీరు కన్విన్స్ అయితే, సూమోటోగా ప్రివిలేజ్ కమిటీకి పంపాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చెప్పనివ్వండి. జనరల్‌గా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటారు. మీరు తీసుకోకపోయినా,

మీరు కన్విన్స్ అయితే చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరే సుప్రీం హౌస్‌కి రబంధించి. ఇటువంటి విషయాలు వస్తే, ఆఫీసర్‌తో డైరెక్ట్‌గా మాట్లాడితే, తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు కదా? మీరు పిలిచి మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు. రెండు విషయాలు ఇటువంటి వాటిలో ఉంటాయి. మీరు కన్విన్స్ అయితే, సూమోటోగా ప్రివిలేజ్ కమిటీకి పంపాలి.

మేడమ్ స్పీకర్ః అదే చెప్పాను. సొల్యూషనే వద్దంటే ఎట్లా?

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డిః ఒకసారి మీరు మాట్లాడిన తరువాత ఏమీ ఉండదు.

మేడమ్ స్పీకర్ః చెప్పాను కదా? కూర్చోండి. సొల్యూషన్ వద్దు మీకు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మొత్తం చెప్పనివ్వండి. పూర్తి చెయ్యనివ్వండి.

మేడమ్ స్పీకర్ః సొల్యూషన్ గురించి ఆలోచిస్తే ఇబ్బంది ఉండదు. అందుకే నేను పర్మిషన్ ఇవ్వాలంటే ఇంతసేపు ఆలోచిస్తున్నాను. సొల్యూషన్ కోసం ఆ సంబంధిత అధికారిని పిలుస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఫైనల్ డెసిషన్ తీసుకునేటప్పుడు. . .. .

శ్రీ వై. రామకృష్ణుడుః ఈ హౌస్, ఈ ప్రెమిసిస్ స్పీకర్‌గారి పరిధిలో ఉంటుంది. ఎట్లా చెయ్యాలి అనో, ఈ రకంగా చేస్తే బాగుంటుందనో చెప్పడం సందర్భం కాదు. ఇష్యూను మీ దృష్టికి తెచ్చారు. ఏం చెయ్యాలో మీరు నిర్ణయం తీసుకోవాలి. మెంబర్స్ ఫీలింగ్ అర్థం అయింది మీకు. ఆ విధంగా చెయ్యండి, ఈ రకంగా చెయ్యండి అని చెప్పడం సమంజసం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మా ఫీలింగ్స్ వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ః విన్నాను. కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఇది కరెక్ట్ కాదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మేడమ్, ఒక మాట వినండి. మీ మాట కాదనడం లేదు. సభ్యునికి అగౌరవం జరిగింది. ఇది సభ యొక్క డిగ్నిటీకి సంబంధించినది. ప్రతి ఒక్కరి ఆవేదన కూడా అదే రకంగా ఉంది. ఈ రోజునే కాదు, ప్రతి చోట జరుగుతోంది. సభ్యుల గౌరవానికి సంబంధించినది. మీరు కనీసం ఆ గౌరవాన్ని కాపాడాలంటే సభను వెంటనే అడ్జర్న్ చేసి, విచారించి, యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. సెక్యూరిటీ కోసం పెట్టారు. కాదనడం లేదు కానీ ఎం.ఎల్.ఎ అని చెప్పిన తరువాత కూడా వినకపోతే ఎట్లా? ఆయన ఏమన్నా రౌడీనా, గూండానా? మన తరఫున వాచ్ అండ్ వార్డ్ ఉంటారు. వారికి సభ్యులను గుర్తించవలసిన బాధ్యత ఉంటుంది. ప్రొటెక్షన్ కోసం పోలీసు ఉండాలే తప్ప, వారు బాస్ కాదు? పోలీసులు అధిక పాత్ర ఏమిటి? ప్రొటెక్షన్ కోసం పెట్టారు. వాచ్ అం డ్ వార్డ్ ఉంటారు. వారు గుర్తించాలి. చెప్పిన తరువాత కూడా అవమానంగా మాట్లాడడం చాలా విచారకరం. సభను కనీసం అడ్జర్న్ చేసి, విషయం తేలిన తరువాత నడపుకుందాము. ఇది సభ డిగ్నిటీకి సంబంధించిన విషయం. ఇక్కడ మన ప్రివిలేజ్‌కు భంగం అయితే, గౌరవం లేకపోతే, మనకు బయట అధికారులు ఎంత గౌరవం ఇస్తారు?

మేడమ్ స్పీకర్: చెప్పేది వినండి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: ఇదొకటే కాదు. చాలా జరుగుతున్నాయి. దీనికి ఏ రకంగా ప్రాముఖ్యత ఇస్తారో ఇవ్వండి. ప్రివిలేజ్ కమిటీకి పంపుతాము, విచారిస్తాము అంటే ఎట్లా?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్: నో, I will not allow. ఇప్పుడు నేను లోపలకు వెడతాను. నేను చెబుతాను. నేను ఆ సభ్యుడిని పిలుస్తాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి: సభ్యునికి అవమానం జరిగింది. మీరు రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఆల్‌రెడీ రూలింగ్ ఇచ్చాను. ప్లీజ్ కూర్చోండి. సజ్జాద్ గారూ మట్లాడండి. జీరో అవర్.
ఉ 11.10

سید سجاد- اسپیکر میڈم جو مسلہء میں ایوان میں اٹھارہا ہوں وہ ہوم منسٹر سے تعلق رکھتا ہے- آندھرا پردیش کا لا اینڈ آڈر کا مسلہء بلکل ابتر ہے- ڈاکٹر شریف احمد جوالوال پولیس اسٹیشن کے حدود میں آج صبح قتل کر دیا گیا اس سے صاف ظاہر ہوتا ہے کہ حکومت اقلیتوں کی جان و مال کی حفاظت کرنے میں بری طرح ناکام ہو گئی ہے-
جہاں پر ایک شریف آدمی کا قتل ہوا وہیں پر...... شور.....

(డా. ఎమ్.వి. కృష్ణారావు గారు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- సమస్యను పరిష్కారం చేసే ఉద్దేశ్యం కనపడడం లేదు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులము ---

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్) :- హౌస్ అడ్జర్న్ చేయండి.

(అంతరాయం)

CHAIRMAN: Let me please tell you..

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– మీరు హౌస్ అడ్జర్న్ చేయండి. లేదా మేము మాతోబాటు మిగిలిన ప్రతిపక్ష సభ్యులము బయటకు పోతాము. We will go and sit in the carridor. సమస్య తేలేంతవరకు మేము బయటకు పోతాము.

చైర్మన్:– లెట్ మి టెల్ యు. ప్లీజ్ లిజన్ టు మి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– చెప్పండి అధ్యక్షా, మీరు హౌస్ అడ్జర్న్ చేయండి. లేకపోతే మేము బయటకు పోతాము.

చైర్మన్:– ప్లీజ్ లిజన్ టు మి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఇప్పుడు ఈ హౌసు, ఈ హౌసు యొక్క ప్రొసీడింగ్స్ అంతా they are directly under the administration of the Hon'ble Speaker. You are not raising any question against any omissions or commissions in this particular administration in this House. If any question is to be raised, it is only against the administration of the Government, but not against the administration of the Hon'ble Speaker. That fact probably everybody knows. Now it is up to you to decide.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– థాంక్యూ.

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఎవరికైతే ఇబ్బంది జరిగిందో వారు హౌస్‌లో చెప్పడం జరిగింది. అదే విధంగా రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు. నేను కూడా చెప్పాను. స్పీకర్ గారు దాని గురించే లోపలకు వెళ్లారు. వారిని పిలిపించి మాట్లాడతారు. ఇది సంప్రదాయం. ఎప్పుడు ఏమి జరిగినా స్పీకర్ గారు పిలిచి వారితో మాట్లాడి వెరిఫై చేసుకుని దానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందుచేత మళ్లీ కొత్తగా సంప్రదాయాన్ని రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టడం మంచిది కాదు. డిమాండ్స్ ఉన్నాయి. అవన్నీ కూడా మనం మాట్లాడుకోవాలి. ఫ్లోర్ లీడర్స్‌ము వెళదాము. స్పీకర్ గారితో మాట్లాడదాము. హౌస్ జరుగుతూ ఉంటుంది. కావాలంటే ఫ్లోర్ లీడర్స్‌ని పిలవమని స్పీకర్ గారికి చెబుదాము. స్పీకర్ గారితో మాట్లాడిన తరువాత అన్నీ చేస్తారు. అందుచేత హౌస్ నుంచి బయటకు పోతాము అని చెప్పడం మంచి సంప్రదాయం కాదు.
I appeal to the Hon'ble Members to sit in the House and continue the agenda. We request the Hon'ble Speaker also to call the Floor Leaders to discuss this issue in her chamber.

చైర్మన్:– మన రూల్సులో కూడా ఒకవేళ ఏదైనా కంప్లయింట్ చేయవలసి వస్తే అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ది హౌస్ ప్రొసీడింగ్స్ అని మనం డైరెక్టుగా ఛాంబర్‌కి వెళ్లి స్పీకర్ గారికి డైరెక్టుగా కంప్లయింట్ చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– ఇప్పుడు విషయం గంభీరమైనది. మీరే ఒప్పుకుంటున్నారు. హౌస్ మొత్తం ఒప్పుకుంది. అయినా కూడా ఇది కేవలం ఒక హౌస్‌లో జరిగింది కాదు. ఇటువంటివి ప్రతి రోజు రాష్ట్రం అంతా చాలా మంది శాసన సభ్యులు ఎదుర్కొంటున్నారు. ఇంత అన్యాయం అయిన పరిస్థితిలో ఇక్కడ మీ ముందు జరిగితే కూడా హౌస్ అడ్జర్న్ చేసి విషయాన్ని సార్టవుట్ చేయండి. హౌసే అడ్జర్న్ చేయండి. ఫ్లోర్ లీడర్స్‌ని పిలవండి అంటే మీరు పట్టించుకోవడం లేదు. మేమే కాదు, మాతోబాటు వచ్చే సభ్యులను రిక్వెస్టు చేస్తున్నాను – పార్టీలు పక్కన పెట్టండి. తెలుగు దేశం పార్టీ సభ్యులను కూడా రిక్వెస్టు చేస్తున్నాను. సభ్యులందరినీ దయచేసి కోరుతున్నాను. మనం అందరమూ పోయి కారిడార్‌లో కూర్చుందాము. ధర్నా చేద్దాము. స్పీకర్ గారికి ఎప్పుడు వీలుంటే అప్పుడు మమ్ములను పిలవమని చెప్పండి. అధికారులను పిలిపించమని చెప్పండి. విచారణ జరిపించండి. విచారణలో తేల్చండి. తప్పు ఉంటే క్షమాపణ చెప్పించండి. తరువాతే హౌస్‌కు వస్తాము.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు సభ నుంచి బయటకు వెళుతూ ఉండగా ––)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– వన్ అపీల్ అండి. –

–

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

ఫ్లోర్ లీడర్స్‌ను అక్కడికి పిలిస్తే వారి సమక్షంలో జరిగితే ఫ్లోర్ లీడర్స్ అక్కడకు వస్తే ఆ విధంగా అక్కడ ఏమి జరిగిందో వారు కూడా తెలుసుకుంటారు. ఫ్యూచర్‌లో ఇలాంటివి జరగకుండా ఏమి చేస్తే బాగుంటుందో మాకు చెబితే బాగుంటుంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, we are all very very concerned with this issue. This is in the purview of the Hon'ble Speaker. She invited the leaders of the political leaders to discuss this issue. She also said that she would enquire into the matter. So, it becomes our duty to run this House in a peaceful manner and to cooperate with the Hon'ble Speaker and with the Chair, so that this can become a vibrant institution. I once again appeal to everyone to come and participate in the proceedings. Let us make this House a vibrant institution.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ جو مسلہء میں ایوان میں اٹھارہا ہوں وہ ہوم منسٹر صاحب سے تعلق رکھتا ہے- ڈاکٹر شریف احمد الوال میں جو ڈاکٹر ہیں آج صبح میں ان کا قتل کر دیا گیا- آندھرا پردیش میں لاء اینڈ آڈر بلکل ابتر حالت میں ہے- اقلیتوں کی جان اور مال کی حفاظت کرنے میں حکومت بری طرح ناکامیاب ہے- جہاں پر ایک شریف آدمی جو دینی مدرسہ چلاتا ہے، غریب بچوں کو تعلیم دیتا ہے، جہاں ایک ہزار بچے پڑھتے ہیں انکا آج قتل کر دیا گیا ہے- یہی نہیں نو تاریخ کو جو واقعہ پرانے شہر میں ہوا ہے، جو معمولی گڑبڑ ہوئی، ایک تالاب کٹہ کہ نوجوان کو مغل پورہ پولیس نے گرفتار کیا اور اسے خوب مارا پیٹا گیا، یہ نوجوان جس دن یہ واقعہ ہوا اپنی بہن کی شادی میں مصروف تھا- آپ تحقیقات کرواکر اس بے قصور نوجوان کو رہائی دلائیں اور اسکے ساتھ انصاف کریں- آج الوال میں جو قتل ہوا قاتلیں جو فرقہ پرست طاقتیں ہیں ان کو فوری گرفتار کیجئے- اور نوجوان کو مغل پورہ میں مختلف دفعات کے تحت گرفتار کیا گیا- آپ بچے کا میڈیکل چیک آپ کرایئے اور اسکے بعد آپ کو معلوم ہوگا یہ بے قصور و معصوم نوجوان کو اس طریقہ سے گرفتار کر کے ان پر اس طرح ظلم و زیادتی کی جارہی ہے- بازو میں آج کا ایک واقعہ بھی تازہ ہوا ہے- یہاں پر پبلک گارڈن کی مسجد کہ اندر آج قرآن شریف کو جلایا گیا- فرقہ پرست طاقتیں چاہتی ہیں کہ حیدرآباد کے امن کو تباہ و برباد کریں- لیکن آپ لوگ خاموش بیٹھے ہوئے ہیں- اگر آپ خاموش بیٹھے ہوئے ہیں تو مجبوراً ہم کو بھی جواب دینا ہوگا- ہم آپ کو کہنا چاہتے ہیں کہ آپ فوراً خاطیوں کو گرفتار کریں اور ان کو سخت سے سخت سزا دیں جو شہر کہ امن کو برباد کرنا چاہتے ہیں- فرقہ پرست طاقتیں دہلی میں قرآن شریف کو جلائے اور آج حیدرآباد کے اندر واقع شاہی مسجد جو اسمبلی کے بازو ہے وہاں صبح میں قرآن شریف کو جلایا گیا- اس طریقہ سے مسلمانوں کی دل آزاری کررہے ہیں- ہم اپنی جان گنواء سکتے ہیں لیکن قرآن شریف کی عظمت کے لئے ہم اپنی جان دینے کے لئے بھی تیار ہیں- لیکن آپ اس کی حفاظت کیجئے- اور میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں ان کو فوری گرفتا کیجئے- یہاں ہوم منسٹر صاحب موجود نہیں ہے- کوئی نوٹ کرنے والا نہیں ہے- ہم اقلیتوں کی آواز کہ اوپر کوئی بھی............

پی چندر شیکھر (لاء منسٹر)- جو کچھ بھی کہے ہم نوٹ کر لئے ہیں ہم غور کرتے ہیں- حکومت اقلیتوں کی بھلائی کے لئے ہر وقت کام کرتی ہے- کوئی فکر کرنے کی ضرورت نہیں ہے، گھبرانے کی ضرورت نہیں ہے ہم ضرور ایکشن لیں گے، اگر آپ جو بولے واقعی صحیح ہے یہاں پبلک گارڈن میں- ہم ضرور اسکا ایکشن لیں گے- مغل پورہ کہ بچے کے بارے میں بولیں گے.... شور .... وہ بھی میں ان کو انشاءاللہ دیتا ہوں....شور..... اور ان کو بھی اطلاع دیتا ہوں- ان کو اطلاع دیتا ہوں- ابھی ہوم منسٹر صاحب کو سب اطلاع دونگا- جو بھی آج بولے ہیں اس کو ادھر دے دو سر-

ఏమి రాస్తున్నారో సార్. మీ రాజ్యంలో మాకు ప్రాణం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కల్లుగీత కార్మికులు అనేక వెతలు పడుతున్న దాని గురించి మీకు తెలియజేస్తున్నాను. ప్రమాదాలకు గురయ్యి చనిపోయినప్పుడు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే వారు. ఎక్స్‌గ్రేషియాను రద్దు చేసి అది కాస్త ఆపద్బంధు క్రింద పెట్టారు. రాష్ట్రం మొత్తం మీద రెండు వేల మందికే ఇచ్చేది. అన్ని రకాల ప్రమాదాలలో చనిపోయిన వారికి సంబంధించి ఇచ్చేదానిని అది కూడా రాకుండా చేశారు. రెండవది – ఈ కార్పొరేషన్ పెడుతూ రు.5 కోట్లు నాబార్డ్ నుంచి లోన్స్ తీసుకు వచ్చి గీత కార్మికుల కోసం అని పక్కకు వేసి దానిలో 20 శాతం చైర్మన్లకు, ఇతరాలకు సంబంధించి వాడుకుంటారు అన్నారు. గీత కార్మికులకు ఇచ్చే లోన్స్ రు. 1.50 కోట్లు రాజకీయ నిరుద్యోగులుగా ఉన్న చైర్మన్‌లు మేసే దానికి ఇస్తున్నారు. ఎవరికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికి కూడా తుఫాను వచ్చి మొత్తం మామలా అంతా ఎండి పోతే చెట్టుకు పన్ను లేకుండా చేస్తాము అన్నారు. అది ఇప్పటి వరకు రద్దు చేయలేదు. హైదరాబాదులో కల్లు కాంపౌండ్‌లో పని చేస్తున్న ఎంప్లాయీస్‌ను వారు వేతనం పెంచమని అడిగినందుకు తీసి వేశారు. వారిని రీఇన్‌స్టేట్ చేస్తామని చెప్పి కూడా తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయలు వస్తున్నప్పటికీ గీత కార్మికులకు సంబంధించి మాత్రం మీరు పెట్టడానికి సిద్ధంగా లేరు. ఉన్న ఎక్స్ గ్రేషియా రద్దు చేశారు. ఆపద్బంధు క్రింద చూపించడం కంటే దయనీయమైన పరిస్థితి లేదు. రాజకీయ నిరుద్యోగులైన చైర్మన్లకు రు. 1.50 కోట్లు ఖర్చు పెడుతూ ఎవరికీ ఏమీ చేయలేని పరిస్థితి. గీత కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నుంచి ఎకడమిక్ ఇయర్ ఫర్ ఎక్సైజ్ మొదలు పెడుతున్నది. కాని ఇది వరకు ఎలా ఉన్నదో అక్టోబర్ నెల అని చెప్పి దానిని యథాతథంగా ఉంచాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ గీత కార్మికులకు సంబంధించి ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ఎక్స్‌గ్రేషియా గురించి పెండింగ్ ఉన్న అప్లికేషన్స్ ఫైనల్ చేసినవి కూడా చెక్‌లు ఇవ్వకుండా ఉన్నాయి. అందుచేత వారు ఎంతో ఆందోళనగా ఉన్నారు. ధర్మా చేస్తున్నారు. సంబంధించిన మంత్రి గారు ఏవో ఇబ్బందులలో బయటకు వెళ్లినట్లు ఉన్నారు. అందుకని ఎవరైనా నోట్ చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ఉ.11.20

డా. యన్. జనార్దనరెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి సమాచారం అందజేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను యింతకుముందే చెప్పాను. నిన్నటి రోజున గౌరవ సభ్యులు రాజయ్య గారి శ్రీమతి బస్సు ఎక్కుతే , ఆమె పాస్ చూపించినా అది ఆమెది కాదని పాస్ గుంజుకున్నారు. దానికి సంబంధించి సరైన చర్య తీసుకోనందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామని తమ ద్వారా తెలియజేస్తున్నాము.

( సిపిఐ(యం) శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, భద్రాచలం తరువాత కడప జిల్లాలోని ఒంటిమిట్టలోని కోదండరామస్వామి దేవాలయం ప్రసిద్ధి చెందింది. 1998లో ప్రభుత్వం ఆ దేవాలయానికి సింగిల్ ట్రస్టీ చైర్మన్‌ను వేయడం జరిగింది. ఈ దేవస్థానంలోనే బమ్మెర పోతనామాత్యుడు ఆంధ్ర మహా భాగవతమును వ్రాసి కోదండరామస్వామికి అంకితం చేశారు. ఆంధ్ర వాల్మీకిగా పేరుగాంచిన శ్రీ వావిళ్లకొలను సుబ్బారావు గారు రంగనాథ రామాయణాన్ని కోదండరామస్వామికి అంకితం చేస్తూ, 159 ఎకరాల పొలం, మద్రాసులోని తంబుచెట్టి వీధిలో గల 5362 చదరపు గజాల విస్తీర్ణం గల రెండంతస్థుల భవనం, 279 బంగారు ఆభరణాలు స్వామికి సమర్పిస్తూ స్వామిపట్ల భక్తిని ప్రకటించారు. ఒక మహానుభావుడు ప్రభుత్వాన్ని మేనేజ్ చేసి , ప్రభుత్వం ద్వారా జీవోయంయస్ నం . 116, తేదీ 23.1.99 యిస్యూ చేయించడం జరిగింది. ఆ దేవస్థానంలో గత 50 సంవత్సరాలుగా ఆ మండలంలోని ఆరేడు మంది పెద్దల తోడ్పాటుతో , సింగిల్ ట్రస్టీతో వ్యవహారాలు నిర్వహించేవారు. ఈమధ్య ఆ దేవాలయానికి సంబంధించి హిందూపూర్‌లో వున్న లక్షలాది రూపాయల విలువ చేసే ఆస్థిని దుర్వినియోగం చేస్తూ వున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మద్రాస్‌లో వున్న కోట్ల విలువ చేసే రెండంతస్థుల భవనాన్ని రు. 4 లక్షలకు అమ్మివేశారు. అంతే కాకుండా మరొక విషయం కూడా విన్నాము. ఆయన హైదరాబాద్‌లో గల గ్రూప్ టెంపుల్స్ అధికారిని కూడా మేనేజ్ చేశారు. శ్రీశైలానికి తూర్పు ద్వారంలో వుండే సిద్ధవటేశ్వరస్వామి దేవాలయానికి గ్రూప్ టెంపుల్స్ అధికారిని ట్రస్టీగా వేసుకొని, స్వంత కుమారుడిని వాచ్‌మెన్‌గా చూపించి నెలకు రు. 1600 చొప్పున మూడు సంవత్సరాల జీతం కూడా వ్రాసుకున్నాడు. ఆ సందర్భంగా పట్టుపడితే అతడిని శ్రీశైలం దేవస్థానం వారు ట్రస్టీగా తీసివేశారు. 'హిందూ, ఈనాడు' వార్తా పత్రికల్లో ఈ విషయం ప్రచురితం అయినా యింకా ఆ వ్యక్తి కంటిన్యూ అవుతున్నాడు. గుంటూరులోని బకింగ్‌హ్యాం కెనాల్ దగ్గరున్న 53 ఎకరాలు, హిందూపూర్‌లో వున్న 17 ఎకరాలు, మద్రాస్‌లోని మూడు కోట్ల రూపాయల విలువ చేసే రెండంతస్థుల భవనం, ఇవన్నీ చౌకగా అమ్మడం జరిగింది. వావిళ్లకొలను సుబ్బారావు గారు యిచ్చినటువంటి కోట్ల రూపాయల విలువగల ఆభరణాలతో సహా దోచుకోవడం జరుగుతోంది. ప్రజలు గత ఆరు మాసాలుగా దేవాదాయ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ మహానుభావుడు యిచ్చిన ఆస్థులను కాపాడడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సింగిల్ ట్రస్ట్ బోర్డ్‌ను తీసివేసి, కనీసం ప్రభుత్వ పరంగా ఇవోతో వ్యవహారాలు నడిపించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. దేవాదాయ మంత్రిగారిని తక్షణమే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు: ఒంటిమిట్ట దేవాలయాన్ని నేను కూడా సందర్శించాను. ఆయన దగ్గరకు వెళ్లి పూర్తి సమాచారం తీసుకొని అటెండ్ అవుతాను.

శ్రీ బి. రాజయ్య (పరకాల) : అధ్యక్షా, మా పరకాల నియోజకవర్గంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఏర్పడింది. మా నియోజకవర్గానికి సంబంధించి మంచి నీటి పథకాల కోసం నిధులు యిచ్చినప్పటికీ గత శాసనసభ్యులు పట్టించుకోకపోవడం వల్ల మంచి నీటి పథకాలను చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. నీటి కొరతను తీర్చడం కోసం కోటి రూపాయలు మంజూరయినా అందులో

కొంతవరకు మాత్రమే నిధులు మంజూరయినాయి. సోర్స్ వున్న గ్రామాల్లో పైప్ లైన్స్ లేక, పైప్ లైన్స్ వున్న గ్రామాల్లో సోర్స్ లేక నీరు అందని విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఫ్లోరైడ్ కంటెంట్ వున్న వాటర్ గల గ్రామాలు కూడా నా నియోజకవర్గంలో వున్నాయి. ఎల్లంపల్లి, బి చిట్యాల్ మొదలైన గ్రామాల్లో మూడు వేల పైచిలుకు జనాభా వున్నా ఫ్లోరైడ్ కంటెంట్ గల నీరు తప్ప మంచి నీరు లేదు. ఆ నీరుత్రాగి ప్రజలు అనారోగ్యానికి గురి అగుచున్నారు. సిఇ, జిల్లా కలెక్టర్, యస్ఇ, ఆర్‌డబ్ల్యుయస్ ద్వారా రు. 15 లక్షల అంచనాతో ప్రపోజల్స్ పంపడం జరిగింది. దానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా భూపాలపల్లి మండలంలో సింగరేణి వారి బావులు రావడంవల్ల బావులలోని నీరు బాగా లోపలికి పోవడమే కాకుండా, బోరు బావులు కూడా ఫెయిల్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. జంగేడు, కాశింపల్లి, వెలిశాలపల్లి, భూపాలపల్లి, మానేరు, ఈ ఐదు గ్రామాలకు సంబంధించి మోరంచ దగ్గర మంచినీటి పథకం ఏర్పాటు చేసి లిఫ్ట్ ద్వారా ప్రజానీకానికి మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలకు వెంటనే సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. సెప్టెంబర్‌లో తప్ప మరలా వర్షాలు లేకపోవడం వల్ల బోరుబావుల్లో కూడా నీరు లేకుండా వుంది. వాటర్ టేబుల్ బాగా పడిపోయినందున , ఈ విషయాలన్నింటిని దృష్టిలో వుంచుకొని మంచినీటి పథకం కోసం మంజూరయిన నిధుల నుండి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలోని 5 మండలాలకు గాను, నాలుగున్నర మండలాల్లో మంచినీటి ఎద్దడి వున్నందున కోటి రూపాయల నిధులను విడుదల చేసి , నా నియోజకవర్గంలో నీటి ఎద్దడి తీర్చవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా మా పక్క నియోజకవర్గంలోని మహీపాడు ప్రజలను ఆదుకోవడం కోసం అక్కడి చెరువును నింపాలని కోరుతున్నాను. వారికి కూడా తగిన నిధులను మంజూరు చేసి వారి మంచినీటి యిబ్బందులు కూడా తీర్చాలని తమ ద్వారా సంబంధిత మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఉ.11.30

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ కూడ నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్య తీసుకొంటాం .

శ్రీమతి కె.అచ్చమాంబ (బూరుగుపూడి): అధ్యక్షా నా బూరుగుపూడి నియోజకవర్గంలో సీతానగరం మండలం ఉంది. ఈ మండలంలో 14 ఏటి గ్రామాలున్నాయి. ఈ 14గ్రామాలు కూడ రాజమండ్రి నుండి సీతానగరం వరకు గల రోడ్డులో ఉన్నాయి. ఇది ఆర్ అండ్ బి రోడ్డు. చాల అధ్వాన స్థితిలో ఉంది. దాని వల్ల ఈ 14 గ్రామాల ప్రజలు చాల ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్‌లో గల కాటవరం నుండి సీతానగరం వరకు గల రోడ్డు చాల ఇరుక్కుగా ఉండటం వల్ల చాల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చాల మంది సఫర్ అవుతున్నారు. కాబట్టి వెంటనే ఈ రోడ్డుకు రిపేర్స్ చేయించి, కొంచెం వెడల్పు చేయాలని గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి వివరించడం జరుగుతుంది.

డా. ఎన్. సుధాకర్‌రావు (చెన్నూరు) :- అధ్యక్షా, వరంగల్ జిల్లా పాలకుర్తి మండల హెడ్ క్వార్టర్స్‌లో ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాన్ని పెట్టలేదు. దాని వల్ల విద్యార్థినులు 25 కి.మీ.దూరంలో ఉన్న ఎగ్జామ్ సెంటర్‌కు వెళ్లవలసి వస్తున్నది. ప్రెస్క్రైబ్డ్ నార్మ్స్ ప్రకారం 15 కి.మీ .దూరంలోనే ఎగ్జామ్ సెంటర్ పెట్టాలి. ఈనెల 28వ తేదీ నుండి ఇంటర్మీడియేట్ ఎగ్జామ్స్ ప్రారంభం కాబోతున్నాయి. కాబట్టి ఈలోపలనే పాలకుర్తి మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఇంటర్మీడియేట్ ఎగ్జామ్ సెంటర్ పెట్టాలని నా కోరిక.

శ్రీమతి జి. మరియ కుమారి (నిడుమోలు) :- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగారికి సంబంధించినది. ఈ అంశం రెండు నియోజకవర్గాలకు సంబంధించినది. కృష్ణా జిల్లా నిడుమోలు, ఉయ్యూరు నియోజకవర్గాల

సమస్య ఇది. నిడుమోలు నియోజకవర్గంలోని ఐనంపూడి దగ్గర బందరు కాలువ ప్రవహిస్తూ ఉంటుంది. దాని మీద వంతెన నిర్మాణానికి 1992వ సం .లో శంఖుస్థాపన జరిపి, దాని ఎస్టిమేట్ కాస్ట్ 35 లక్షల రూ.లుగా నిర్ధారించారు. దానిని టూ థర్డ్స్ కట్టి ఆపివేశారు.దానికి ప్యారలల్‌గా కనకవల్లి డ్రెయిన్ ప్రవహిస్తున్నది. దాని మీద కూడ వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కట్టిన నిర్మాణం, కడుతున్న నిర్మాణం యొక్క డిజైన్ బాగుండలేదని చెప్పి మధ్యలో ఆపివేశారు. తాడిచెట్టంత ఎత్తు వరకు కట్టి అసంపూర్తిగా వదలివేశారు. ఈ వంతెన నిర్మాణాన్ని ఆపివేయడం వల్ల రెండు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 25 గ్రామాల ప్రజలకు అసౌకర్యంగా ఉంది. ప్రధానమైన పట్టణాలను చేరుకోవాలంటే, అక్కడి గ్రామస్థులు గాని, విద్యార్థులు కాని కనీసం 8 కి.మీ. చుట్టుతిరిగి వెళ్లవలసి వస్తున్నది. కాబట్టి మంత్రిగారిని కోరేది, తొందరగా ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ గద్దే బాబూరావు :- అధ్యక్షా, నా నియోజకవర్గం అయిన చీపురుపల్లిలోని జి.సిగదం మండలం, లావేరు గ్రామానికి చెందిన జగన్నాథం, పైడి వలసమ్మలను దొంగ సారా అమ్ముతున్నారనే నెపంతో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వారిని అదుపులోకి తీసుకొని విపరీతంగా కొట్టడం జరిగింది. ఆ తరువాత వారిని హాస్పిటల్‌లో జాయిన్ చేయించి, మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, వారి వాంగ్మూలాన్ని రికార్డు చేయడం జరిగింది. కాబట్టి సదరు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మీద ఈ పిటీషన్ ఆధారంగా చర్యతీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( చైర్మన్‌కు పిటీషన్‌ను సమర్పించడం జరిగింది)

CHAIRMAN: The Paper to be placed on the table of the House is deemed to have been placed.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

1. A copy of Statement regarding using of symbols on S.S.C. Public Examination Papers in pursuance of an assurance given while answering L.A.Q. No.1559 (starred) on introduction of new education code on 3-3-2001.

CHAIRMAN: The House is adjourned for Tea .

(Then the House adjourned at 11.35 A.M. )

......

( సభ మధ్యాహ్నం 12.05 గంటలకు తిరిగి సమావేశమైనది.)
(డా. ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## 1. రాష్ట్రంలో అంత్యోదయ అన్న పథకము అమలు గురించి

CHAIRMAN: Now 304. To raise the matter "implementation of Anthyodaya Anna Pathakam' in the State"

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– అధ్యక్షా, కేంద్రప్రభుత్వం మొన్న డిసెంబరు 25వ తేదీన వాజపేయి గారి జన్మదినం రోజున ఈ దేశంలో ఉన్న poorest of the poor ఎవరైతే ఉన్నారో వారికి, రెండు పూటలా భోజనం కూడా లేని వారికి భోజనం పెట్టాలని Hunger free India చేయాలనే ఉద్దేశంతో food security for all అనే ఆలోచనతో ' అంత్యోదయ' అనే పథకాన్ని ప్రారంభించడం జరిగింది. దీనిలో below poverty line ఉన్న వారు ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పి.డి.ఎస్. స్కీము కింద ఇచ్చే బియ్యాన్ని కూడా కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారు. అటువంటి వారెవరైతే ఉన్నారో వారికి నెలకు 25 కేజీల బియ్యం చొప్పున కేవలం రూ.3 కే సప్లయి చేయాలని, ఆ రకంగా వారి యొక్క ఆకలిని తీర్చాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినపుడు poorest of the poor ఎవరైతే ఉన్నారో వారిని గ్రామాలలో ఐడెంటిఫై చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన నిర్ణయాలతో, ఆ రకమైన రూల్సుతో ఈ పథకంలో చేర్చడం జరిగింది. ఇక్కడికి ఆ రూల్సును పంపించడం జరిగింది. ఇలా poorest of the poor గుర్తించేటప్పుడు మండలాల్లో ఉండే అధికారులు ప్రతి గ్రామానికి కోటా ఫిక్సు చేయాలి. వాళ్లు రాష్ట్రానికిచ్చారు. ప్రపోర్షనేట్‌గా జిల్లాలకు, మండలాలకు ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఒక అధికారికి

ఎకౌంటబిలిటీ ఉండేటట్లుగాను, వారు సెలక్టు చేసేటట్లు గాను నిర్ణయం చేశారు. వారు ముందుగా కొన్ని పేర్లను ఐడెంటిఫై చేసి, వైట్ కార్డు ఉన్న వారిని ఐడెంటిఫై చేసి, below poverty line ఉన్న వారిని ఐడెంటిఫై చేసి, తదుపరి గ్రామ సభను నిర్వహించి, దానికి కావలసిన పబ్లిసిటీ ఇచ్చి, ఆ పబ్లిసిటీలో 'ఫలానా వారు అందరికంటే పేదవారు' అని డిక్లేర్ చేయాలి. ఎందుకంటే అంతకంటే పేదవారు ఎవరైనా వుంటే, అవసరమైతే మార్పు చేయడానికి ఈ విధంగా నిర్ణయించడం జరిగింది.
ను.12.10

దీనికి అధికారులు కట్టుబడి ఉండాలని ఈ రకంగా గ్రామ సభ నిర్వహించేటప్పుడు ఖచ్చితంగా కోరం ఉండాలి. పబ్లిసిటి ఇవ్వాలి, లోకల్ రిప్రజెంటేటివ్స్‌ని పిలవాలని చెప్పడం జరిగింది. ఈ విధంగా నిర్ణయించిన లిస్ట్‌ని అధికారుల ముందు, గ్రామ పంచాయితీ ముందు ఈ ప్లేసెస్‌లో పబ్లిక్ బాడీస్‌ముందు లిస్ట్ పబ్లిష్ చేయడం జరిగింది. అదే విధంగా, దీనికి అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డ్‌ని ఒక పర్టిక్యులర్ కలర్‌తో ఇవ్వాలని చెప్పడం జరిగింది. వాస్తవంగా, ఈ కార్డ్ ఎంపిక అవకతవకలు ఉన్నాయి. ప్రాపర్‌గా జరగలేదనేది ముఖ్యమయిన సమస్య. ఈ కార్డ్స్ సెలక్షన్ చేసేప్పుడు ఇంకా కొన్ని ప్రతిపాదనలు చేసి పంపించింది. సర్క్యులర్ ఇచ్చింది వైట్‌కార్డ్స్‌ని తీసివేయాలి, ఇవి వస్తాయని అన్నారు. ఈనాడు గ్రామాలలో వైట్‌కార్డ్‌లేని వారు ఉన్నారు. భిక్షం ఎత్తుకొని తినేవారున్నారు. అన్నీ లభ్యమయిన వారు భిక్షమెత్తుకోరు. అటువంటి వారికి కార్డ్స్ ఇచ్చే అవకాశం లేదు.

గత కొన్ని సంవత్సరాలుగా కార్డ్స్ లేని వారిని అప్పుడప్పుడు సెలెక్ట్ చేసి ఎవరయితే నాయకులు ప్రతిపాదించినవారు ఉంటారు. డీలర్స్ దొంగకార్డ్స్‌ని దీని క్రింద కన్వీనియంట్‌గా చేసి ఇవ్వడం, వివిఓలు ఇష్టం ఉన్నవారిని ఈ విధంగా సెలెక్ట్ చేయడం వల్ల ఈ రోజు గ్రామాలలో సెలెక్షన్‌లో పారదర్శకత లేదు. అంత్యోదయ అన్నయోజన పథకంలో ఈ అన్నపూర్ణ పథకం విలీనం చేయడం జరిగింది. అనర్హులయిన వారికి కార్డ్స్ ఇచ్చారు. లక్షలాది మంది కడుపులలో ఆకలి తగ్గించాలనీ, ఇఆకలి తీర్చాలనే ఆలోచన పూర్తిగా అమలు కావడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు అమలు చేయాలని కేంద్రప్రభుత్వం చెప్పింది. ఎంత త్వరగా పూర్తి చేసి తీసుకుంటే అంత త్వరగా ఇస్తామన్నారు. గత నెల 1వ తేదీన ప్రారంభించారు. కానీ ఆ మరుసటి రోజే దీని ఇంప్లిమెంటేషన్ ఆపారు. కాబట్టి వెంటనే ఈ కార్డ్స్ ఇంప్లిమెంటేషన్ చేసి ఇక్కడున్న పేదలకు ఇవ్వవలసిన అవసరరం ఎంతయినా ఉంది. ఈ కార్డ్స్ ఇవ్వడంలో ఈనాడు కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఇవి ఇచ్చేటప్పుడు ఉన్న తెల్లకార్డులను తీసుకొంటున్నారు. ఇంతకుముందు ఇచ్చిన కార్డ్స్‌ని తీసుకోవడంవల్ల వారికి ఇచ్చే ఫెసిలిటి ఇస్తారా లేదా? చక్కెర, కిరోసిన్ ఇస్తారా, లేదా? ఈ తెల్లకార్డ్ ఉన్నవారికి నిమ్స్ మొదలగు ఆసుపత్రులలో ఉన్న అడ్వాన్‌టేజెస్ ఆ కార్డ్స్ తీసుకోవడం వల్ల పోతాయనే అనుమానం చాలా మందికి ఉంది. వాటిని నివారణ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ తెల్లకార్డ్స్ ఇంప్లిమెంటేషన్ కేవలం 5 సంవత్సరాలు, తరువాత ఇది ఉండదుఅని భయపడుతున్నారు, కాబట్టి కొంతమంది తీసుకోవడం లేదు. ఈ విషయంలో సరయిన పబ్లిసిటి స్పష్టత ఉండాలి. మన ప్రభుత్వం ద్వారా వారికి తెలియచేయాలని కోరుతున్నాను.

వైట్‌కార్డ్ ఇచ్చే సమయంలో సెలెక్ట్ చేసేటప్పుడు అర్హులయినవారిని మనవారు చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్నా, వృద్ధాప్య ఫించను తీసుకున్నా, వికలాంగుల ఫించను తీసుకున్నా, విడో ఫించను తీసుకున్నా ఇవ్వముఅని వారు చెబుతున్నారు. రకరకాలుగా చెబుతున్నారు. కాని కేంద్రం ఇచ్చిన సర్క్యులర్‌లో ఈ రకమయిన కండీషన్ లేదు. ఇంతకుముందు లబ్ధిపొందినవారికి ఇవ్వరాదనేది లేదు. కాబట్టి వెంటనే దీనిని ఆలోచన చేయాలని మరొక రెండు విషయాలు చెప్పదలచాను. ఈ రోజు హైటెక్ సిటి హైదరాబాదులో నా నియోజకవర్గంలో నేను అడిగాను. ఎక్కడ సెలక్ట్ చేస్తున్నారో చెప్పండి, ఎప్పుడు సెలెక్ట్ చేస్తున్నారో చెప్పండిఅంటే, అక్కడున్న నోడల్ ఆఫీసర్ తన ఇష్టం వచ్చినట్లు పేర్లు వ్రాసుకోవడం వారికి ఇవ్వడం తప్ప ఇప్పటివరకూ నాకు చెప్పలేదు. మొన్న 304 వేసిన తరువాత మాకు వచ్చి ఒక లిస్ట్ ఇచ్చిపోయారు.

ఈ విధంగా ఎందుకు జరుపగుతోందంటే, అక్కడున్న డీలర్లతో ఈ అధికారులు కుమ్ముక్కయి ఈ విధమయిన కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పదలచాను. చాలా చోట్ల అర్హులయిన వారికి ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చిన వారికి ఇస్తున్నారు. ఈ అంత్యోదయ అన్న పథకం ఈ కండీషన్స్ లేకుండా వీరికి మాత్రమే ఇస్తాము, వేరే ఎవరికి ఇవ్వములని కాకుండా అర్హులయినవారికి అందరికి కార్డులతో నిమిత్తం లేకుండా, ఈ ప్రభుత్వం ఇవ్వాలని ఈ స్కీమ్ త్వరగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ స్కీమ్‌ని ఎప్పుడు అమలుచేస్తారో ప్రభుత్వం వెంటనే చెప్పాలి. ఈ స్కీమ్ ఇంప్లిమెంటేషన్‌లో ఏ అధికారులు వారి సొంత ఇంట్రస్ట్‌తో ప్రాపర్‌గా గైడ్‌లైన్స్ ఫాలోకాని వారు ఉన్నారో వారిపై ఏ చర్య తీసుకుంటారో తెలియచేయాలి. అంత్యోదయ అన్న యోజన పథకం క్రింద ఒక పత్రం ఇచ్చారు. దీని వెనక స్టాటిస్టిక్స్ ఇచ్చారు. ఈ పేజీలో ఇంతకుముందున్న కార్డ్ హోల్డర్ నెంబరు , నంబర్ ఆఫ్ ఫ్యామిలీస్, క్యాటగిరి, ఎస్‌సి,ఎస్‌టి, బిసి, ఫ్యామిలీ ల్యాండ్ హోల్డింగ్, ఆక్యుపేషన్, టోటల్ ఫ్యామిలి ఇన్‌కమ్ (ఆన్యుల్), ఇవన్నీ బాగానే ఉన్నాయి. ఇంకా క్రిందకు చూసినట్లయితే, కిరోసిన్ కూపన్, వెదర్ అన్నపూర్ణ కార్డ్ ఇష్యూడ్, వెదర్ ఎన్ఓఏపి/ఓఏపి శాంక్షన్డ్, వెదర్ విడో పెన్షన్ శాంక్షన్డ్, వెదర్ పిహెచ్‌సి పెన్షన్ శాంక్షన్డ్, వెదర్ దీపం శాంక్షన్డ్, నంబర్ ఆఫ్ ఎల్‌పిజి రీఫిల్స్ టోకెన్ ఇవన్నీ వ్రాయడంవల్ల ఇందులో ఏమయినా ఉన్నట్లయితే వారికి ఇవ్వము వారు అర్హులు కారని ఈ రోజు గ్రామాలలో అనుకుంటున్నారు. ఇవి కేవలం మా స్టాటిస్టిక్స్ కోసమేఅని వారంటే వెల్‌కమ్ చేస్తాము. కాబట్టి మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి. గ్రామాల్లో అర్హులయిన వారికి ఇది ఇచ్చి ఈ స్కీమ్ అమలుచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః పేద ప్రజల సంక్షేమం, సౌభాగ్యం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాల్లో ఈ అంత్యోదయ అన్న యోజన పథకం ముఖ్యమయినది. ఈ రాష్ట్రంలో తినడానికి తిండిలేక, ఉండడానికి ఇల్లు లేక దారిద్ర్యంతో బాధపడుతున్నవారు ఈనాడు 40 లక్షల 80 వేల కుటుంబాలు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ నుండి కిలో రు.12/– కొనుగోలుచేసి రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 13 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు ఇచ్చి కిలో రు.5.25 పైసల చొప్పున ఈ పథకం ప్రవేశపెట్టి నిరుపేదలకు సహాయం చేస్తున్నారు. ఈ అంత్యోదయ అన్న యోజన పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 6,22,800 మంది లబ్దిపొందుతున్నారు. దీని ప్రకారంగా ఒక కిలో రు.3/– చొప్పున 25 కిలోలు ఇస్తున్నారు. దీనిలో ఒక ప్రత్యేకత ఉంది. మామూలుగా లబ్ధిదారులకు ఇద్దరు, ముగ్గురుఅనే సంఖ్యతో నిమిత్తం లేకుడా 25కిలోల బియ్యం ఇవ్వడం దీని ప్రధాన్యత. తెల్లకార్డ్‌బదులు నీలి రంగు కార్డ్‌లవారికి కూడా సంఖ్య ఏమీ అవసరం లేదు. కిరోసిన్, గోధుమ ఇస్తున్నారు. లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా ఎంపిక చేస్తోంది.

మొదటి దశలో నోడల్ టీమ్ యంఆర్‌వొ, యండివో, ఇతర అధికారులతో గ్రామ సభ పెట్టి అక్కడ పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌ని గుర్తించి తరువాత విఏఓ లబ్దిదారులను గుర్తిస్తారు. రెండవ దశలో స్వయం సహాయక గ్రూప్‌లు, డ్వాక్రా గ్రూప్‌లు ఈ లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఈ లిస్ట్‌ని కలెక్టర్‌గారికి పంపించి, అక్కడి నుండి వచ్చిన తరువాత, గ్రామ సభలో, పంచాయితీ ఆఫీస్‌లో, రేషన్ షాప్ డీలర్ దగ్గర పెడతారు. నిజమయిన లబ్ధిదారులకే ఇస్తున్నారు, ఎక్కడా అన్యాయం లేదు. ఇందాక సభ్యులు చెప్పినట్లు పియంఆర్‌పై, సియంఇపై, దీపం మొదలయిన పథకాలలో లేని వారికి మాత్రమే ఇస్తున్నారు కారణం ఏమంటే, ఒకసారి ప్రభుత్వ లబ్ధి పొందిన తరువాత అదే మనిషికి రెండవ సారి లబ్ధిని చేకూర్చడం ఎంతవరకూ న్యాయం అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ పథకం శాశ్వతంగా కంటిన్యూ చేయాలని కూడా కోరుతున్నాను.

డా. యం .వి. మైసూరారెడ్డిః మంత్రిగారి సమాధానంగా తీసుకొమంటారా? ఇది సభ్యుడి అభిప్రాయమా, మంత్రిగారి అభిప్రాయమా? మంత్రిగారు మాట్లాడుతున్నారా, సభ్యుడా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః ఈ పథకాన్ని శాశ్వతంగా కంటిన్యూ చేయవలసిన అవసరం ఉంది. 6 శాతం మాత్రమే ఇస్తున్నారు. దయచేసి కేంద్ర ప్రభుత్వం ఇంకా ఎక్కువ మంది పేదవారికి ఇస్తే బాగుంటుంది. ఇది వచ్చిన తరువాత అన్నపూర్ణ

పథకం ఆపాలని వచ్చిందని అన్నారు. అన్నపూర్ణ పథకంగానీ, స్వర్ణప్రియ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుంది. దీనిని కొనసాగించమని కోరుతున్నాను. ఎక్కడయినా లోపాలుంటే, బెనిఫిషరీస్‌కి సంబంధించి సరిచేయవలసింది ఉన్నట్లయితే సరిచేయవలసిందిగా కోరుతున్నాను. ట్రైబల్ ఏరియా వారికి ఉచితంగా ఇచ్చేది ఏమయినా ఉంటే పరిశీలించాలని కోరుతున్నాను.
మ.12.20

అంత్యోదయ అన్నయోజన పథకాన్ని పొరపాటున నిలిపివేస్తే, తెల్ల రేషన్ కార్డులను రద్దుచేసిన వారి పరిస్థితి ఏమిటనే ఆలోచన కలిగి ప్రజలలో ఆందోళన వున్న మాట వాస్తవం. ఈ పథకానికి ఎంపిక చేసిన వారి స్థానంలో కొత్తవారికి తెల్ల కార్డులను ఇచ్చే ప్రతిపాదనను ఆలోచించమని కోరుతున్నాను. పేద వారు అయి వుండీ కూడా తెల్లకార్డులు లేని వారికి ఇదీ లేని పరిస్థితి వస్తోంది. దానిని కూడా పరిశీలించమని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.గోవర్ధన్ : అధ్యక్షా, గత 2,3 సంవత్సరాల నుంచి గ్రామాలలో వుండే పేదవారు తమకు తెల్ల రేషన్ కార్డులు కావాలని అడుగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తెల్ల కార్డులను ఇస్తామని చాలా సంవత్సరాల నుంచి చెబుతూనే వారిని పట్టించుకోని నేపధ్యంలో, ఈ రోజు అనుకోకుండా, అదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం పేద వారికి 'అంత్యోదయ అన్న యోజన పథకాన్ని' ప్రవేశపెట్టినందుకు నిజంగా కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ రాష్ట్రంలోని 6,22,800 ఫామిలీస్‌కు ప్రయోజనం చేకూర్చడానికి టార్గెట్‌ను పెట్టి ప్రవేశపెట్టిన ఈ స్కీమ్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గైడ్‌లైన్స్‌ను ఫాలో కాకుండా తనకు తానుగా కొత్త గైడ్ లైన్స్‌ను ప్రపోజ్ చేసి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను తొక్కిపెట్టి, కొంతమంది తెల్ల రేషన్ కార్డులను రద్దు చేసి, కొంత మందికే ఈ స్కీమ్‌ను వర్తింపజేసి, మిగిలిన పేదలందరికీ ఈ స్కీమ్‌ను ఇవ్వవద్దనే ప్రభుత్వం యొక్క రెండు నాల్కల ధోరణి చాలా దారుణం.

గతంలో కూడా మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీమ్స్‌ను డైవర్ట్ చేసి, ప్రజలకు అందుబాటులోకి లేకుండా చేసింది, దీనిని నేను ఖండిస్తున్నాను. గతంలో రు.2.00 లకే కిలో బియ్యం ఇస్తామని చెప్పిన ఈ రాష్ట్ర ప్రభుత్వం దానిని మరలా రు.3.50 చేసి, పేద వారిపై విపరీతమైన భారాన్ని వేసారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్కీమ్‌లో కూడా కిలో రు.3.00 లకే బియ్యం ఇస్తుంటే, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తన లబ్ది కోసం వాడుకుని, తెల్లకార్డుదారుల కార్డులను రద్దు చేసి ఈ స్కీమ్‌ను తామే ప్రవేశపెట్టినట్లుగా చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు సేవింగ్ చేస్తున్నారు. ఇది ఎంతవరకూ సమంజసమో ఆలోచించవలసిన అవసరం వుంది.

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేక పండించుకున్న పంటలను తక్కువ ధరకు అమ్ముకుంటున్న దృష్ట్యా, ప్రభుత్వం పి.డి.ఎస్.ద్వారా నిత్యావసరాలను సరఫరా చేసే పథకాన్ని గ్రామాలలో సరిగా అమలు చేయలేకపోతున్నారు. డీలర్స్ కూడా అమ్మడానికి ముందుకు రావడం లేదు. మేము గ్రామాలలో చూస్తున్నాము. ఉదాహరణకు మా జిల్లాలో గత 14 జన్మభూములలో దాదాపు 42,000 మంది కొత్తగా తెల్ల రేషన్ కార్డులు కావాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కాని ఈ రోజున అంత్యోదయ అన్న యోజన పథకం క్రింద ఐడెంటిఫై చేసిన వారి సంఖ్య కేవలం 22,589 మాత్రమే. ఇంకా 20,000 మంది వున్నారు. 42,000 మంది కొత్తగా తెల్ల రేషన్ కార్డులు కావాలనుకుంటున్నపుడు స్క్రూటినీ చేసినపుడు 10% తగ్గినా నికరంగా 32,000 మంది కార్డులు కావలసిన వారున్నారు. ఇదే విధంగా రాష్ట్రం యావత్తు తెల్ల రేషన్ కార్డులు కావలసిన వారు చాలా మంది వున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తమ స్వార్ధం కొరకు అంత్యోదయ అన్న యోజన పథకాన్ని తమకు అనుకూలంగా చేసుకుని, డబ్బును సేవ్ చేసుకుని, వచ్చే ఎన్నికలలో కొత్త కార్డులను మా ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోడానికి తప్ప మరొకటి కాదు, ఇది మంచి పద్ధతి

కాదు. బెనిఫిషియరీల సర్వే మీరు చేసింది కరెక్ట్ కాదు. ఇది ఫాల్స్ సర్వే. రీ-సర్వే చేసి, అర్హులైన వారికితెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం డిసెంబరు నెలలో అంత్యోదయ అన్నయోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. అంటే ఇప్పటికి సుమారు 4 నెలలైంది. కాని ఈ పథకం మన రాష్ట్రంలో అయోమయ అన్నయోజన పథకంగా నడుస్తోంది. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాలలోను, పట్టణ ప్రాంతాలలోను వున్న అత్యంత పేదలను గుర్తించి వారికి ఈ పథకం క్రింద కుటుంబానికి 25.00 కిలోల బియ్యాన్ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బాగా పేదరికంలో మగ్గుతున్న 40.00 లక్షల మంది తెల్ల రేషన్ కార్డులు వున్న వారికి ఈ పథకాన్ని వర్తింపచేయవలసి వుండగా కేవలం 6,22,800 కుటుంబాల వారికి మాత్రమే దీనిని వర్తింపజేస్తున్నారు.

డెప్యూటీ తహసీల్దారు, ఎం.డి.ఒ., ఎం.ఆర్.ఒ.లను ఒక టీమ్‌గా పంపి గ్రామాలలో లబ్దిదారులను ఎంపిక చేయవలసి వుండగా, ఇందులో కొన్ని స్వార్థపర శక్తులు జోక్యం చేసుకోవడం జరుగుతోంది. ఎటువంటి అవకతవకలు లేకుండా అర్హులైన 40.00 లక్షల మంది తెల్ల రేషన్ కార్డులున్న వారికి ఈ పథకాన్ని వర్తింపచేయవలసిన అవసరం వుంది. గడచిన 14 జన్మభూమి గ్రామ సభలలో దాదాపు 14, 15 లక్షల మంది నిరుపేదలు ఒక ప్రక్క తమకు తెల్ల రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకుంటే అన్నపూర్ణ పథకం ఇచ్చామని, వితంతు పెన్షన్ పథకం ఇచ్చామని, ఇంకొకటి ఇచ్చామని చెప్పి, 6,22,800 మందికి తెల్ల రేషన్ కార్డులు తొలగించడం అన్యాయం. ఇందులో ఎం.ఆర్.ఒ.లు చౌక ధర దుకాణాల డీలర్లతో కుమ్మక్కయ్యే ప్రమాదం కూడా వుంది.

ఈనాడు మీరు చెప్పిన 4,5 టెక్నికల్ రీజన్స్‌తో ముడిపెట్టి, లబ్దిదారులను ఎంపిక చేసి నమోదు చేసుకోవడంలో మీకు అనుకూలమైన కొత్త కొత్త నిబంధనలను పెడుతున్నారు. ఒక్కొక్క మండలానికి చూసినా 1000, 1500 మంది పేదరికంతో మగ్గుతున్న వారు, తెల్ల రేషన్ కార్డులు కావలసిన వారున్నారు. కాని మీరు మండలానికి 300, 400 మందినే నిర్ణయిస్తున్నారు. ఇందువల్ల పేదలలో విపక్షతను, అసమానతలను సృష్టించడమే కాక, అది ఘర్షణలకు దారితీసే పరిస్థితి కూడా వస్తుంది. కాబట్టి గ్రామసీమలలో వుండే పేదలందరికీ ఈ అంత్యోదయ అన్నయోజన పథకాన్ని వర్తింపజేయవలసిన అవసరం వుంది. 6 లక్షల మందికే పరిమితం కాకుండా 40.00 లక్షల మంది పేదలకూ ఈ పథకాన్ని వర్తింపజేయాలని, దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇందులో వున్న కొన్ని లోపాలను సరి చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, అంత్యోదయ అన్నయోజన పథకాన్ని ఈ దేశంలో దాదాపు 5% జనాభా అంటే, దాదాపు 5.00 కోట్ల మంది జనాభాకు, ఒక కోటి కుటుంబాల వారు రెండు పూటలా తిండి లేక బాధ పడులతున్నారనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి శ్రీ ఎ.బి.వాజ్‌పాయ్ గారి జన్మదినమైన డిసెంబరు 25వ తారీఖున ప్రకటించడం జరిగింది. ఇది చాలా మంచి స్కీమ్. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ స్కీమ్‌ను పేదలలో అతి పేదవారికి, అర్హులైన వారికి మాత్రమే వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఆధారంగా రాష్ట్రంలో మన దగ్గర వుండే ఎం.పి.హెచ్.ఎస్., రెవిన్యూ రికార్డులు, వైట్ కార్డ్స్ కీ-రిజిస్టర్స్ ఆధారంగా నోడల్ ఆఫీసర్స్, ఎం.ఆర్.ఒ.లు, వి.ఎ.ఒ.లు ఒక టీమ్‌గా పేదరికంతో మగ్గే వారిని అందరినీ గుర్తించి ఒక లిస్ట్ తయారు చేసి, ఆ లిస్ట్‌ను గ్రామాలకు తీసుకువెళ్ళి, గ్రామాలలో వుండే సర్పంచ్‌ను కాని, ఇతర సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారిని సంప్రతించి, గ్రామ పెద్దలందరి సమక్షంలో వుంచి, వారితో వెరిఫై చేయించడం జరుగుతోంది.
మ. 12.30

ఏమయినా మార్పులు చేర్పులు ఉంటే చూసి దాని తరువాత ఈ లిస్టని కలెక్టర్‌గారికి పంపించి ఒకసారి వారి ఆమోదం తీసుకొని మళ్లీ గ్రామ సభలో ఈ లిస్టను చదివి గ్రామ సభకు ఖచ్చితంగా కోరం వచ్చే విధంగా ప్రజలు ఎక్కువ సంఖ్యలో అటెండ్ అయ్యే విధంగా గ్రామ సభలు ఏర్పరచి లిస్టని చదివి అక్కడ గ్రామ సభ ఆమోదంతో కార్డ్స్ డిస్ట్రిబ్యూట్ చేయమని చెప్పడం జరిగింది. ఇందులో గ్రామ సభకు అధికారం ఇచ్చాము. ఈ లిస్ట్‌లో ఎవరయినా అనర్హులుంటే వారిని తొలగించే అధికారం గ్రామ సభకు ఇచ్చాము. ఇంద్రసేనారెడ్డిగారు చూపించిన లిస్ట్ ఇచ్చాము. అందులో స్టా టిస్టిక్స్ కాకుండా అక్కడుండేవారి స్థితిగతులను తెలుసుకోవాలని మా సమాచారం నిమిత్తం ఇచ్చాము. ఈ దీపం స్కీమ్ మొదలయినవి ఏ విధంగా ఎంత వరకూ చేస్తున్నారనేది ఎన్ని కుటుంబాలు ఇందులో కవర్ అయినాయా లేదా, అధికారులు వెళుతున్నారాలేదాఅనేది తెలుస్తుంది.

1983లో ఆనాడు అన్న రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత పేద ప్రజలకు ఈ బియ్యం ఇవ్వాలని ఈ రాష్ట్రంలో ఈ స్కీమ్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంకా పేదలు ఈ ధరకు కొననివారు ఉన్నారో, వారికి ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. ఈనాడు మన రాష్ట్రంలో 6,22,800 మందికి ఈ స్కీమ్‌ని వర్తింప చేస్తున్నాము. ఈనాడు ధరలు పెంచారని అంటే ఆ విషయం కూడా చెబుతాను. ఆనాడు మార్కెట్‌లో ఉన్న రేటు ఇప్పుడు మార్కెట్‌లో ఉన్న రేటు చూడాలి. మిగులులో అనుమానం ఉందని అన్నారు. ఈ విషయంలో ఒక్కటే చెప్పదలచాను. ఇది కేంద్ర ప్రభుత్వం 6,22,800 మందికి ఇచ్చింది. గతంలో ఇచ్చిన బిపిఎల్ ఫ్యామిలీస్ దాదాపు 25.68 శాతం . ఆనాడు బిపిఎల్‌వారికి బియ్యం అలాట్‌మెంట్ చేసింది. అది తగ్గిస్తున్నారు. గతంలో వైట్‌కార్డ్ మీద ఇచ్చే బియ్యం కిలో 5.65 పై. దాన్ని తగ్గిస్తున్నారు. గతంలోగుర్తించిన వైట్‌కార్డ్స్‌వారికి కేంద్రప్రభుత్వ ఆదేశానుసారం తగ్గిస్తున్నారు. కాబట్టి వారికి మాత్రమే వర్తింపచేయడం జరిగింది. అదే విధంగా, బిక్షం ఎత్తుకునే వారు కొంతమంది ఉన్నారని ఇంద్రసేనారెడ్డిగారు అన్నారు. గ్రామంలో పూర్తిగా వైట్‌కార్డ్ వారు ఉంటారు. లేని సంఘటనలు రాలేదు. ఉంటెగనక అటువంటి వారికి అన్నపూర్ణ స్కీమ్ గతంలో వర్తింప చేశాము. డీలర్ వద్ద ఉన్న దొంగ కార్డ్స్‌కి ఇచ్చారని అన్నారు. ఇది వాస్తవం కాదు. ట్రాన్స్‌పరెంట్‌గా ఇది గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి బెనిఫిషరీస్‌ని ఐడెంటిఫై చేయడం జరిగింది. దానికి ఇఎక్కడయినా అవకతవకలు జరుగుతున్నాయని అంటే, అది మా దృష్టికి తీసుకువస్తే సదరు అధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఇవి ఇష్యూ చేయడంలో జాప్యంఅని అన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఇది ఉంది. మన రాష్ట్రంలో ఫిబ్రవరి నెలలో ఈ కార్యక్రమం చేపట్టాము. మార్చ్‌లో కొన్ని చోట్ల ఈ స్కీమ్‌ని అమలు చేయడం జరుగుతోంది. కడప, ప్రకాశ జిల్లాలో బైఎలక్షన్స్ కారణంగా బెనిఫిషరీస్‌ని ఐడెంటిఫై చేయడంలో ఆలస్యం అయ్యింది. కేంద్ర ప్రభుత్వాన్ని మూడు రూపాయల కిలో బియ్యాంని డ్రా చేయడానికి అనుమతి అడిగితే మెంబర్స్ లిస్ట్ వారడిగారు. కర్నూలు ఇంకా రెండు, మూడు జిల్లాల్లో 20వ తేదీవరకూ పూర్తిగా లిస్ట్ తయారుచేయమని చెప్పాము. కార్డ్స్ డిస్ట్రిబ్యూట్ చేయమని చెప్పాము. వెంటనే 20వ తేదీ తరువాత రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ స్కీమ్‌ని ప్రవేశపెట్టడం జరుగుతుంది.

కార్డ్స్‌కి రీప్లేస్‌మెంట్ తీసుకుంటే వైట్‌కార్డ్స్‌కి ఇచ్చే ఫెసిలిటి ఈ బ్లూ కార్డ్స్‌కి దొరుకుతాయోలేదోననే అనుమానాన్ని వ్యక్తపరచారు. ఈ విషయంలో నేను పత్రికాముఖంగా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పలుమార్లు చెప్పడం జరిగింది. వైట్‌కార్డ్ ఫెసిలిటీస్ ఉన్నాయో, అవన్నీకూడా వీటికి వర్తింపచేయడం జరుగుతుంది. ఈ బ్లూ కార్డ్‌లో షుగర్, కిరోసిన్ కాలమ్స్ లేవు. అక్కడ సెపరేట్‌గా పేపర్ అతికించమని కూడా చెప్పడం జరిగింది. సదరన్ స్టేట్స్‌లో రీజినల్ మీటింగ్‌లో కేంద్ర మంత్రిగారిని ఈ విషయంలో అడిగాను. ఈ స్కీమ్ 5 సంవత్సరాలు పూర్తిగా ఉంటుందని వారు అన్నారని తెలియచేస్తున్నాను. అధికారులు డీలర్లతో కుమ్ముక్కయినారని చెప్పారు. అటువంటి సంఘటనలు ఉంటే, నా దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటాము. పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ స్కీమ్ శాశ్వతంగా ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మనవిచేసుకోవడం జరుగుతుంది. దాదాపు ఈ రాష్ట్రంలో కేవలం ఈనాడు 40 లక్షల కుటుంబాలకు మాత్రమే కేంద్రప్రభుత్వం బిపిఎల్ రైస్ రు.5.65 పై. చేసింది. అది మనం రు. 5.25 పై.లకి ఇస్తున్నాము. ఈనాడు దాదాపు రాష్ట్రంలో 1,13,00,000 కుటుంబాలకు తెల్ల

కార్డులద్వారా రైస్ ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజు ఉన్న సర్‌ప్లస్ దృష్ట్యా ఈ 6 లక్షలే కాకుండా అదనంగా ఈ స్కీమ్‌ని వర్తింప చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రిగారిని ఈ విషయంలో కోరాము.

గోవర్ధన్‌గారు మాట్లాడుతూ, డబ్బు సేవింగ్ అవుతోందని అన్నారు. ఇది వాస్తవం కాదు. ఈ నాడు ఈ స్కీమ్ కి రాష్ట్ర ప్రభుత్వం కొంత ఖర్చు భరిస్తుంది. ఈనాడు కేంద్ర పథకం 3 రుపాయల కిలో బియ్యం ఉందో అందులో ట్రాన్స్‌పోర్ట్, డీలర్‌కి ఇచ్చే కమీషన్, ఇంట్రస్ట్ అంతా చూస్తే, దాదాపు 1 కిలోకి మనం 50 పైసల వరకూ భరిస్తున్నాము. రేట్ తక్కువయ్యింది అంటే అది కన్స్యూమర్‌కి లాభం . రాష్ట్ర ప్రభుత్వానికి భారమే కానీ ఎలాంటి మిగులు దీని వల్ల లేదు. ఈ తెల్లకార్డ్స్ లో తొలగించమని కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చిన బిపిఎల్ రైస్ ఎప్పుడయితే కట్ చేసిందో దానికి అనుగుణంగా, తెల్లకార్డ్‌వారికి ఇది పరిమితం చేయడం జరిగింది. తప్పులు దొర్లే అవకాశం ఉంటుంది తెల్లకార్డుల వారికి నిబంధనలువ విధించకపోతేఅని అలా చెప్పాము. అన్నపూర్ణకన్నా ఇందులో ఇండివిడ్యుల్‌కి ఒక్కరికి 10 కిలోలు ఇస్తున్నాము. దానికి వర్తించకూడదని అంటే మళ్లీ ఈ 25 కిలోలు, మళ్లీ 10 కిలోలు ఇవ్వడం జరుగుతుంది. అది సమంజసం కాదు. కాబట్టి అన్నపూర్ణ తీసుకున్న వారికి ఈ బియ్యం ఇవ్వడం లేదు. మిగిలిన పెన్షన్ మొదలయినవి తీసుకునేవారికి అర్హులయిన వారికి ఉన్నంతవరకూ ఇవ్వడం జరుగుతుంది. కిలో రెండు, మూడు అటు నుండి రు.5.25 పై.లు చేశారని అన్నారు. గతంలో 1952 నుండి ప్రభుత్వాలు ఉన్నాయి. ఎన్నడూ పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకుండింది. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత బియ్యం స్కీమ్ ఇంట్రడ్యూజ్ చేయడం జరిగిందని గర్వంగా చెబుతున్నాను. This is the prime scheme of the Telugu Desam Party and we will continue the scheme అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మ. 12.40

ఈ నాడు డీలర్స్ ముందుకు రావడం లేదన్నారు. డీలర్ వెకెన్సీలు ఉన్నాయి. వాటన్నిటినీ భర్తీ చేస్తాము. రాష్ట్ర వ్యాప్తముగా తెల్ల కార్డుల గురించి అప్లయి చేసుకొన్న వారు ఉన్నారు. వచ్చే జన్మభూమి లో ఎమ్.పి.హెచ్.ఎస్. డాటా పూర్తి అయిన తరువాత ఆ సమాచారాన్ని, రెవెన్యూ రికార్డుల ద్వారా తెప్పించుకొన్న సమాచారాన్ని, మా దగ్గరున్న సమాచారాన్ని సేకరించి రాష్ట్రములో కొన్ని కార్డులు ఇవ్వడానికి మేము ఆలోచిస్తున్నాము. రాజయ్య గారు మాట్లాడుతూ డిసెంబరు 25 కి నాలుగు నెలలౌతోందని అన్నారు. మార్చి నుంచి ప్రారంభించాలని కేంద్రప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఈ నెలలో ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. సెలక్షన్స్‌లో అవకతవకలు జరుగకుండా చూస్తున్నామని తెలియజేస్తున్నాను. రాష్ట్రములో ఉన్న పేదలందరికీ ఈ స్కీమ్ వర్తింపజేయాలని సభ్యులు కోరుతున్నారు. ట్రైబల్ ఏరియాల్లో సరైన ఆహారము దొరక్క ఇబ్బంది పడుతున్న వారికి ఉచితముగా బియ్యం ఇస్తే బాగుంటుందని సదరన్ స్టేట్స్ మీటింగ్ జరిగినప్పుడు మేము కోరడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ స్కీమ్‌ని ట్రాన్స్‌పరెంట్‌గా, అవకతవకలు లేకుండా చేయాలని అనుకొంటున్నాము. ఒక వేళ అవకతవకలు జరిగినట్లు గ్రామ సభల్లో మీ దృష్టికి వస్తే మాకు చెప్పండి. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, తెల్ల కార్డులు ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆ రకంగానే రీ ప్లేస్‌మెంట్ ఇస్తున్నది కాబట్టే మేము తీసుకోవాల్సి వస్తోందని అన్నారు. పూరెస్ట్ ఆఫ్ ది పూర్, బిచ్చమెత్తుకొనే వారిని ఊళ్లలో ఉన్న వారిని తెల్ల కార్డులు లేకపోయినా కన్సిడర్ చేస్తామని అన్నారు. సంతోషం. అన్నపూర్ణ పథకాన్ని వారికి ఇవ్వడం లెదనీ, రెండూ ఇవ్వడం సాధ్యం కాదని కూడా అన్నారు. అన్నపూర్ణ పథకం క్రింద ఉన్న వారు, వైట్ కార్డు కలిగి ఉంటే ఆ ఇచ్చే 10 కేజీల బియ్యం ఏదైతే ఉందో దాన్ని కార్డు లేని పూరెస్ట్ ఆఫ్ ది పూర్ ని గుర్తించి వారికి వర్తింప చేయండి. దాని వల్ల లాభం ఉంటుంది. ఉన్న గైడ్‌లైన్స్ ప్రకారంగా సెలక్ట్ కాబడ్డ వారి పేర్లను ఆఫీసు ముందు అతికించాలి. మండలాలలో ఉన్న ఆఫీసర్లను పిలిపించారు. టైం టేబుల్ ప్రకారంగా, ఇక్కడ, అక్కడ అని చెప్పి గ్రామ సభల్లో కూడా కూర్చొని సెలక్ట్ చేశాము. కానీ హైదరాబాద్ లోని మలక్‌పేటకి వచ్చే సరికి ఏ రోజు ఎక్కడెక్కడ సెలక్ట్ చేస్తున్నారో చెప్పండని, టైమ్ టేబుల్, ఎజండా ఇవ్వమని అన్నా అధికారులు ఇవ్వలేదు. సెలక్ట్

కాబడిన వారి పేర్లను అతికించాలని నిబంధన ఉన్నా అతికించలేదు. మీరేమో అన్ని చోట్ల అతికించామని చెపుతున్నారు. ఫేర్ ప్రైస్ షాప్స్ వద్ద, మునిసిపల్ ఆఫీసుల వద్ద మీరెక్కడ చెపితే అక్కడకి వెళ్లి చూద్దాము. ఎక్కడా అతికించలేదు. అతికించినట్టు ఉంటే మీరు ఏమి చెప్పినా దానిని నేను ఆక్సెప్ట్ చేస్తాను. దీనిని ఎట్లా రెక్టిఫై చేస్తారో చెప్పండి.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, ఇంకా అర్హులైన వారికి కార్డులు అందలేదని గ్రామ సభల్లో ఎంతో మంది వస్తున్నారని చెప్పారు. వీరికి కార్డులు ఇస్తామని చెప్పారు. అలా చెపుతూనే వైట్ కార్డులు ఉన్న వారిని మాత్రమే ఈ అంత్యోదయ పథకంలో బెనిఫిషరీలు అంటున్నారు. మీ దగ్గర అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నప్పుడు ఎలిజిబిలిటీ ఉన్న పూరెస్ట్ ఆఫ్ ది పూర్ ని మీరు సెలక్ట్ చేయవచ్చు. ఆరు లక్షల మందికి అర్హత ఉండి కూడా వైట్ కార్డులు రాకుండా చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ అధికార్లను ప్రశ్నిస్తే వారుఅదనంగా కార్డులు మంజూరు చేయడానికి అవకాశాలు లేవని చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ పథకం క్రింద ఆరు లక్షల మందికి ఇస్తామని చెప్పింది. వైట్ కార్డు అనే నియమం లేకుండా, బయట కార్డులు లేని పేద వారు ఉంటే వారిని కూడా సెలక్ట్ చేస్తామనే గైడ్‌లైన్స్ ఇస్తే బాగుంటుంది. అలా ఇవ్వని పక్షంలో వైట్ కార్డులను ఆరు లక్షలకు తగ్గించుకొంటే, మాకు సబ్సిడీ తగ్గుతుందనే ఆలోచన ప్రభుత్వం కి ఉందనే అపవాదు ఉంది. దానిని నిజం చేసినట్లౌతుందని తెలియజేస్తున్నాను. అందువల్ల, వైట్ కార్డులు ఉన్నా లేకపోయినా, అర్హులకు కార్డులు ఇవ్వండి. సబ్సిడీని మిగుల్చుకోడానికి ప్రయత్నించ వద్దని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు చాలా గంభీరంగా చాలా విషయాలు చెప్పారు. అంత్యోదయ పథకం ఎప్పటి నుండి ప్రారంభించాలో కూడా మనకు తెలియజేశారు. అంత ఆలస్యం కావడానికి కారణ మేమిటి ? ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా అనుకొంటోందా ? లేదా ? సివిల్ సప్లయిస్‌కి సంబంధించినంత వరకు ప్రజలకు బాగానే ఇస్తున్నామని అన్నారు. సంతోషం. మనకు సంబంధించిన బియ్యం గోడౌన్స్‌లో ఉంటూనే పేపర్స్‌లో మాత్రమే మారుతున్నట్లు చూపిస్తున్నారు. వేలాది రూపాయల కుంభకోణం జరుగుతోంది. మన రైస్‌ని తీసుకువెళ్లే లారీలు జగ్గయ్యపేట వద్ద ఆగగా కొన్ని విషయాలు బయటకు వచ్చాయి. ఈ సబ్సిడీ బియ్యంకి సంబంధించిన పెద్ద కుంభకోణాల గురించి పత్రికలలో వచ్చాయి. ఈ విషయాలు మీ దృష్టికి వచ్చాయా ? మీ సివిల్ సప్లయిస్ ఆఫీసర్స్ గానీ, పోలీసులు కానీ ఇటువంటివి దృష్టికి వస్తే కేసులు రిజిస్టర్ చేశారా ? దీనిని సక్రమంగా నడిపించడానికి మీరు ఏమేమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పండి.

శ్రీ శ్రీరామ్ భద్రయ్య (మహబూబబాద్) :- అధ్యక్షా, అన్నమో రామచంద్రా అంటూ అల్లల్లాడిపోతున్న అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు ఈ పథకాన్ని చేపట్టడం చాలా మంచిదే.

ఛైర్మన్ :- క్లారిఫికేషన్ అడగండి. స్పీచ్ వద్దు .

శ్రీ శ్రీరామ్ భద్రయ్య :- బడుగువర్గాల గురించి చెప్పనీయకపోతే ఎట్లా ? ఈ పథకాన్ని ఎన్ని రోజుల్లో చేపడతారు. ఒకవేళ మధ్యలో ఆగిపోతే ఏమిచేస్తారు ? మధ్యలో ఆగిపోతే తెల్లకార్డులు మళ్లీ ఇస్తారా ? లేదా ? దయచేసి చెప్పండి. కార్డులేని బీద వారికి ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? వారిని వైట్ కార్డు హోల్డర్స్‌గా గుర్తించి ఈ పథకాన్ని వర్తించేలా చూడాలని మనవి చేస్తున్నాను. తెల్లకార్డు కలిగిన వారికి ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు అందించే విధానం ఉంది. ఈ బ్లూ కార్డులు కలిగిన వారికి కుడా ఈ సౌకర్యాలు ఇస్తారా ? లేదా ? చెప్పాలి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, కావాల్సినంత మంది డీలర్స్ మన రాష్ట్రములో లేరని చెప్పారు. ఉన్న డీలర్స్ కూడా నేడు రేషన్ బియ్యాన్ని డి.డి.లు కట్టి తీసుకోడానికి ముందుకు వచ్చే పరిస్థితులు లేవు. వారు ఆల్‌టర్నేటీవ్ మార్గాల్ని అన్వేషిస్తున్నారు. వారు ముందుకొచ్చి అమ్మే ప్రయత్నం ఎందుకు చేయడం లేదో తెలియజేయాలని కోరుతున్నాను. మా జిల్లాలో 34 లక్షల జనాభా ఉంది. 54 లక్షలకు సరిపడ కార్డులు ఇస్యూ అయ్యాయి. ప్రతి జన్మభూమి కార్యక్రమంలో ధరఖాస్తులు పట్టుకొని కార్డులు ఇవ్వమని ప్రజలు వస్తున్నారు. అర్హులకు కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. బోగస్ కార్డులను ఏరివేసి అర్హులకు కార్డులు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. అంత్యోదయ అన్నయోజన పథకం గ్రామ సభల ద్వారా పేద వారికి, సంచార బిచ్చగాళ్లకి...... సంచార బిచ్చగాళ్లలో డిఫరెంట్ డిఫరెంట్ ట్రైబ్స్ ఉంటారు. అక్కడ ఉన్న వారి కన్‌ఫషన్ తీసుకొని అంత్యోదయ స్కీమ్‌లో ఇప్పించడానికి గ్రామ సభల ద్వారా అక్కడ ఉన్నదీ, లేనిది చూడడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.12.50

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఇంతవరకూ వైట్ కార్డులు కావాలనేటటువంటి అప్లికేషన్లు మీ వద్ద ఎన్ని ఉన్నాయి? అందులో ఎంతమందిని మీరు ఎలిజిబుల్‌గా గుర్తించారు? గత రెండు మాసాల క్రితం మీరు ఇస్తున్నటువంటి రైస్ కోటా పది శాతం కట్ చేసిన మాట వాస్తవమా? గ్రామాలలో గ్రామ సభలు పెట్టామంటున్నారు. ఈ అంత్యోదయ అన్న యోజన కార్డ్స్ బెనిఫిషరీస్‌ను సెలక్టు చేయడానికి గ్రామ సభలు ఎక్కడా జరగలేదు. నేను మిమ్మల్ని కోరుతున్నాను, ఇప్పుడే అనంతపురం జిల్లా బయలుదేరుదాము. లేకపోతే మహబూబునగరు జిల్లాకు బయలుదేరుదాము. ఎక్కడైనా సరే, గ్రామ సభలు జరగలేదు. ఈ అంత్యోదయ అన్న యోజన కార్డులు సెలక్టు చేసిన వారు ఎఫ్.పి. షాప్ డీలర్సు, అక్కడ ఎమ్మార్వోలు కూర్చుని రాసుకున్నవి తప్ప గ్రామాలలో ఎక్కడా సభలు జరగలేదు.

( అంతరాయం)

దయచేసి మిస్‌లీడ్ చేయవద్దు. మేము గ్రామాలలో ఉండే వాళ్లం. గ్రామ సభలు జరగలేదని అంటున్నాము. నేను ఒకటే కోరుతున్నాను. I am going on record. మా జిల్లాలో, నా నియోజకవర్గంలో ఒక్కగ్రామంలో కూడా ఒక్క సభ జరగలేదు. మళ్లీ మీరు ఈ సభలను జరుపుతారా? మళ్లీ వారిని గుర్తిస్తారా? చివరకు వీళ్ల దివాళాకోరుతనం ఎంతవరకూ వచ్చిందంటే ఆ పేదవాడి మెతుకులు కూడా కతికి, వాళ్లే స్వాహా చేయాలనే స్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం' పూరెస్ట్ ఆఫ్ ద పూర్ ' అని చెబితే, వైట్ కార్డులున్న వారికి మాత్రమే అని వీరు ఒక సర్క్యులర్ ఇష్యూ చేశారు. 16-1-2001 తేదీన గవర్నమెంటు ఇష్యూ చేసిన సర్క్యులర్‌లో దీనిని చెప్పారు. నేనేమీ స్వంతంగా చెప్పడం లేదు. The identification of the beneficiaries should be from the B.P.L. white-card holders only. ఇంతకంటే దయనీయమైన పరిస్థితి లేదు. When you have pending applications with you.. వాళ్లకు ఇవ్వకుండా వైట్ కార్డు హోల్డర్సుకు ఇవ్వడం అనుచితం. వీరికి ఇదొక అలవాటు. ఎలక్షన్సు ముందు మాత్రమే ఈ కార్డులు గుర్తుకొస్తాయి. 1996లో అదే పని చేశారు. 1998లోనూ అదే పని చేశారు. ఇప్పుడు కూడా లోకల్ ఎలక్షన్సు కోసం మహిళా జన్మభూమి అని చెబుతున్నారు. కార్డులిస్తున్నామంటున్నారు. కార్డులివ్వాలనుకుంటే పేదవాళ్ల కివ్వండి. ఈ విధంగా సెంట్రల్ గవర్నమెంటు దేనికి ఉద్దేశించిందో అదే చేయండి. దానిని మీరు ఈ విధంగా పూర్తిగా మిస్‌యూజ్ చేశారు. కనుక దీని మీద పూర్తిగా విచారణ జరగాలి. రీకన్సిడర్ చేయాలి.

మంత్రి గారిని అడుగుతున్నాను, మీ ఊర్లో జరిగిందా? సార్, నేను చెప్పేది ఒకటే. ఇది వాళ్ల కంట్రోల్‌లో లేదు. మంత్రి గారి కంట్రోల్ ఏమీ లేదు. అక్కడ అధికారులు వాళ్ల కిష్టం వచ్చినట్లు ఎఫ్.పి. షాప్ డీలర్లకు ఇస్తున్నారు. వాళ్లదే ఇష్టారాజ్యం.

వాళ్లేమి రాసుకుంటే అదే ఫైనల్. కనుక నేను దీనిని చాలా ప్రొటెస్టు చేస్తున్నాను. దయచేసి, దీనిని న్యాయంగా పేద వారికి పోయే విధంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు (భీమునిపట్నం) :- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రివర్యును అడిగేది, గ్రామ సభలలో, జన్మభూమి సభలలో కూడా చాలామంది వికలాంగులు, విడోస్ కూడా వచ్చి ఈ పథకాలలో తమకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మార్వోలను కోరుతున్నారు. కేంద్రప్రభుత్వపరంగా వారికి ఇందులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఇప్పటికే మండలాలలో అర్హత ఉన్న అప్లికేషన్సు అన్నీ కూడా తీసుకుని పెండింగులో ఉంచారు. వారికి కూడా ప్రాధాన్యత ఇచ్చి ఈ పథకం వారికి కూడా వర్తింపజేయడానికి కేంద్రం నుంచి తగిన సహకారం పొందేలా చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు – అన్నపూర్ణ అన్నది it is for old people if that man or woman is above 65 years, వారికి ఇవ్వడం జరుగుతుంది. That is an individual scheme. వాళ్లకు కూడా ఈ స్కీము వర్తింపజేయడం మంచిది కాదు. అన్నపూర్ణ స్కీము ద్వారా ఫ్రీగా నెలకు ఒకరికి 10 కేజీల బియ్యం ఇవ్వడం జరుగుతోంది. ఇది నెలకు సరిపోతుంది. కాబట్టి దీనిని వారికి వర్తింపజేయనవసరం లేదు. అయితే, అలాగే గ్రామాలలో గ్రామ సభలంటే సర్పంచిలు, పర్సనల్ ఇన్‌ఛార్జిలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సు ఉన్నాయి. హైదరాబాదు సిటీలో బెనిఫిషరీస్ సెలక్షన్సు చురుగ్గా జరగడం లేదు. నేను అధికారులకు ఆదేశాలిచ్చి, లబ్ధిదారులు ఎవరో పూర్తి సమాచారం అందేజేయాలని చెప్పడం జరుగుతుంది. అదే విధంగా తరువాతి బెనిఫిషరీస్ లిస్టులను రేషన్‌షాప్ డీలర్సు వద్ద గానీ, ఎఎస్ఓల ఆఫీసుల వద్ద గానీ అతికించమని చెబుతున్నారు. ఆ విధంగా ఆదేశాలివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మైసూరారెడ్డి గారు అంటున్నారు, ఇదేదో ఈ ప్రభుత్వం ఏదో మిగిల్చుకోడానికి చేస్తున్నదని. He is under a wrong impression, Sir. ఇందులో రూ.5.65 పైసలకు కేంద్ర ప్రభుత్వం బి.పి.ఎల్. రైస్ ఇస్తే మనం రూ.5.25 పైసలకే రేషను కార్డులున్న వారికిస్తున్నాము. ఇది రూ. 3 లకు మనం బెనిఫిషరీస్‌కు ఇస్తున్నాము. ఇందులో ఏదో మేము ధర పెంచి, ఇచ్చి డబ్బు చేసుకోవడం లేదు. వారు ఆ విధంగా మాట్లాడతారా? ప్రజలను ఎప్పుడూ మోసం చేసే అలవాటు మాకు లేదు, వారికుండవచ్చును. మా టిడిపి కి లేదు. కాంగ్రెసు పార్టీకి ఉంది.

SRI N.RAGHUVEERA REDDY: He is misleading, Sir.

DR.N.JANARDHAN REDDY: I am not misleading. మాకు ఇంకా ట్రాన్సుపోర్టు ఖర్చు వుంది. డీలర్సు ఇచ్చే కమిషను గానీ మేము తీసుకోవడం లేదు. రైస్ తీసుకువచ్చే హేండ్లింగ్ ఛార్జెస్ గాని, ఇంట్రస్టు గాని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. అది కేంద్రప్రభుత్వం మా మీద విధించిన షరతు అని మనవి చేస్తున్నాను. అదే విధంగా కార్డు లేని వారికి రాష్ట్రం ఈనాడు కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రకారం 40 లక్షల మంది పేద వారు మాత్రమే ఉన్నారు. కాని ఈనాడు మన రాష్ట్రంలో ఒక కోటి 13 లక్షల వైట్ కార్డులున్నాయి. అలా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్డుల వారినే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. మిగిలిన వారికి తెల్ల కార్డులు యివ్వడానికి ప్రయత్నం చేస్తాము. నర్సింహయ్యగారు ఆలస్యం అయింది అంటున్నారు. ఏమీ ఆలస్యం కాలేదు. మార్చి నెలలో ప్రారంభించమని , మార్చి 20 వ తారీకు వరకు పూర్తి చేయాలి. కేంద్ర ప్రభుత్వం నుంచీ వాళ్లు రూ. 3.00 కి రైస్ ఎలాట్ చేయాలి. దానిని అంతకు ముందు కూడా కొన్ని జిల్లాల నుంచి ఈ రైస్‌ను అధిక ధరకు కొని దీనిని అమలు చేయడం జరిగిందని వారికి మనవి చేసుకుంటున్నాను. జగ్గయ్యపేట విషయం చెప్పారు. దానికై నేను అక్కడి అధికారులను ఇన్వెస్ట్‌గేట్ చేయమని చెప్పాను. దానిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అలాగే వికలాంగుల గురించి, విడోల గురించి చెప్పారు. దానిని కూడా కన్సిడర్ చేయమని ఈ రోజు చెప్పాము. వైట్ కార్డులు ఎందుకు యిస్తున్నారని రాఘవ రెడ్డిగారు అడుగుతున్నారు. 1992-93 లో కాంగ్రెసు వారు అధికారంలో వున్నప్పుడు ఈ వైట్ కార్డులు యివ్వడం జరిగింది. వాళ్లు పొరపాట్లు చేసి, అన్ని తప్పుడు కార్డులు యిచ్చారు. ఇలాంటి తప్పుడు కార్డులను బరాబర్ మేము తీసి వేస్తాము. మీరు డీలర్లతో కుమ్మక్కై ఆ నాడు ఈ కార్డులను యిచ్చారు.

(అంతరాయం )

ఈనాడు గత 8 సంవత్సరాలనుండి జరిగిన మీరు చేసిన దానిని గూర్చి నేను అడుగుతున్నాను. అది వాస్తవమా కాదా? ఈనాడు సభలు జరగలేదు అంటున్నారు. అది వాస్తవం కాదు. నేను కొన్ని గ్రామ సభలకు వెళ్లడం జరిగింది . అక్కడ ట్రాన్స్‌పరెంట్‌గా సెలెక్షన్స్ చేయడం జరిగింది. ఎక్కడ జరగలేదో వారిని చెప్పమనండి, వారిపై నేను యాక్షను తీసుకుంటానని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి :-అధ్యక్షా, మంత్రిగారు సత్యదూరమైన విషయాలు, అవాస్తవాలు చాలాబాగా చెప్పడంలో నైపుణ్యాన్ని మాత్రమే గడించారు. మిమ్ములను చూస్తే మాత్రం నిజంగా ఈ రాష్ట్రంలో ఎవరికీ వైట్ కార్డుల అవసరం లేదని అనిపిస్తుంది. అంత నున్నగా మీరున్నారు.
మ.1.00

బక్కచిక్కిన పేద వాళ్ల గురించి ఆలోచనచేయాలి. శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిలో 1-90 పైసలకే ఇచ్చారు. ఈ పథకం మీరు తెచ్చినట్లు మాట్లాడుతున్నారు మర్చిపోతే ఎట్లా? తరువాత దానిని మీ ప్రభుత్వం కిలో రెండు రూపాయలకు చేశారు. సరే దాని జోలికి నేను పోవడం లేదు. తెలుపు కార్డు వాళ్లకే ఎందుకు ఇస్తు న్నారు అంటే దానిని ఎవాయిడ్ చేశారు. ఎల్జిబుల్టి ఉన్నవాళ్లు ఎంతమంది ఉన్నారు, ఎన్ని అప్లికేషన్సు ఉన్నాయి అంటే దానిని పర్పస్‌పుల్‌గా ఎవాయిడ్ చేశారు. దానికి సమాధానం చెప్పండి నేను మళ్లీ మాట్లాడుతాను.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, దాదాపు 15 లక్షల అప్లికేషన్సు వచ్చాయి. మేము ఎంపిహెచ్ డేటాను రెవెన్యూ రికార్డ్సు అన్నీటిని అనుసంధానం చేస్తున్నాము. దాని తరువాత కొత్త కార్డ్సు ఇవ్వడం జరుగుతోంది. రామ భద్రయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడానికి సేమ్ ఉంటాయి, కార్డ్సు మాత్రం 5 సంవత్సరాలు ఉంటాయని కేంద్ర మంత్రిగారు చెప్పారు. ఈ కార్డ్సులో ఏమైనా అవాంతరం వచ్చివేస్తే మళ్లీ వైట్ కార్డ్సు ఫీడ్ చేయడానికి మాకు ఏమి అభ్యంతరం లేదు. అదే విధంగా రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ రేషన్ షాప్సుకు డీలర్సు ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. వాళ్లకి కొంత మార్జెన్ తక్కువగా ఉన్నది అది మేము పరిశీలిస్తున్నాము. బోగస్ కార్డ్సు 34 లక్షల మంది జనాభా ఉంటే 54 లక్షల కార్డులు ఉన్నాయని చెప్పారు. దానిని కూడా పరిశీలించి ఈ బోగస్ కార్డ్సును ఏవిధంగా తీసివేయాలో ఆలోచిస్తున్నాము, అందరిని సంప్రదిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- అధ్యక్షా -----

CHAIRMAN: I have given chance already. You have not protested. I cannot give it.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మేము మంత్రిగారిని నిజమైన బీదవాళ్లకు ఈ పథకాన్ని అందించడానికి ప్రయత్నం చేయాలని ఎంతో ఒత్తిడి తెచ్చాము. మంత్రిగారు సరిగా స్పందించలేదు మేము ప్రజాస్వాయ్యయుతంగా ప్రొటస్టు చేయవలసిన అవసరం మాపైన ఉన్నది. మంత్రిగారు 15 లక్షల అప్లికెషన్సు ఉన్నాయి అని అన్నారు. ప్రభుత్వం అర్హులు అయిన వారికి ఇవ్వడంలో వైఫల్యం చెందారు. వైట్ కార్డు హోల్డర్సు స్థానే వాళ్లకు ఇవ్వవలసింది పోయి ఈ ప్రభుత్వం 6లక్షల వైట్‌కార్డు వాళ్లకి ఇస్తున్నటువంటి డబ్బును సేవ్ చేసుకోడానికి మాత్రమే ఇది దుర్వినియోగం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పంపిన వారికి చేరకుండా కేవలం ప్రభుత్వం యొక్క ఖజానాను సేవ్ చేయడానికే మాత్రమే ఉపయోగించుకున్నారు.
బీద వాళ్లకు న్యాయం జరగలేదు. మా పార్టీ తరుపున స్ట్రాంగ్ ప్రొటెస్టు తెలుపుతున్నాము.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను మనవిచేసుకుంటున్నాను. ఈ నాడు మేము 3 రూపాయలకే కిలో బియ్యాన్ని ఇస్తు న్నాము. ప్రభుత్వం మిగుల్చుకొనేది ఎక్కడ ఉంది? మేమే కిలో మీద 50 పైసలు ఖర్చు పెడుతున్నాము.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు . కాని ఒక వైపునుంచి నాశనం అయి బీద వారు కూడా బియ్యం తీసుకొనే పరిస్థితిలో లేరు. రేషన్ షాప్పు అన్నీ మూలపడి డీలర్సు ముందుకు రాని పరిస్థితి తనంతట తానే వచ్చే పరిస్థితి చేశారు. అందుకని మాటలకు ఒకటి చెబుతున్నారు . చేతలు ఒకటి చేస్తున్నారు. ప్రజా పంపిణీ విధానంలో సిపిఐ (ఎం) పక్షాన మేము ప్రొటస్టు చేస్తున్నాము.

## 2. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి గురించి

శ్రీమతి పిన్నింటి వరలక్ష్మీ (విశాఖపట్నం) : అధ్యక్షా, మన ఆర్థిక వ్యవస్థ త్వరితగతిన డెవలప్ అవ్వాలంటే ప్రయివేటు సెక్టారు మీద ఫోకస్ చేస్తే తొందరగా డెవలప్ అయ్యే అవకాశం ఉంటుంది. మిగతా దేశాలు త్వరితగతిని డెవలప్ కావడానికి కారణం టూరిజం . మన ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో విజన్ 2020లో టూరిజంను గ్రోత్ ఇంజన్‌గా గుర్తించింది. దీనివల్ల వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ప్రయివేటు పార్టిసిపేషన్‌కు కూడా అవకాశం ఉంటుంది. దీనివలన ఇన్‌సెంటీవ్స్ ఇస్తూ అలాగే ప్రభుత్వం టాక్సీ బ్రేక్స్ కూడా ఇస్తూ ప్రయివేటు సెక్టారుని పార్టిసిపేట్ చేయడానికి మంచి ఫెసిలిటీస్ కల్గించింది. ప్రభుత్వం కొన్ని ఏరియాస్‌ని స్పెషల్ టూరిజం ఏరియాస్‌గా గుర్తించారు. అవి ఏవి అంటే హైద్రాబాదు చుట్టుప్రక్కల, తిరుపతి, విశాఖపట్టణం, నాగర్జునసాగర్, వరంగల్‌లో హెరిటేజ్ సెంటర్, ఇవి కాకుండా కృష్ణా, గుంటూరు జిల్లాలో టూరిజం సెంటర్సును గుర్తించేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు చేపట్టింది. టూరిజంను డెవలప్ చేయడానికి ప్రభుత్వ పరంగా ప్రత్యేకంగా ఇంటర్‌నేషనల్ కన్సల్‌టెంటును ఇన్‌వాల్వు చేస్తూ ఒక సర్వే కండక్టు చేశారు. ఈ సర్వే ద్వారా మాక్రో అండ్ మైక్రో ప్లాన్స్ కూడా డెవలప్‌చేస్తూ స్పెషల్ టూరెస్టు ఏరియాస్‌ను ఏలా డెవలప్ చేయాలనే దానికి ఒక ప్రాజెక్టు కూడా తయారు చేస్తు న్నారు. డబ్ల్యు.టి.ఒ. కూడా ఒక మాస్టర్ ప్లాన్ డెవలప్‌చేసి స్పెషల్లీ టూరిజంను ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగా ఇంప్లిమెంటు చేయాలి డెవలప్ చేయాలి అనే దానికి ప్లాన్ తయారు చేశారు. స్కోప్ ఆఫ్ టూరిజంకు ఆంధ్రప్రదేశ్‌లో అవకాశం ఉన్నది.
పిల్‌గ్రిమ్ టూరిజం, అడ్వంచర్ టూరిజం, ఎకో టూరిజం, లీజర్ టూరిజం ఇవి అన్నీ డెవలప్ చేయడానికి స్కోప్ ఉన్నది.ప్రభుత్వం ప్రత్యేకంగా ప్లాన్స్ వేస్తూ ఎన్నో యాక్టివిటీస్ డెవలప్‌చేయడానికి ప్రత్యేకంగా ఎమ్యూజ్‌మెంటు పార్క్స్, వాటర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్, గోల్ఫ్ అండ్ కన్‌వెన్షన్ సెంటర్సు ఇటువంటివి అన్ని కూడా టూరిజంను ప్రమోట్ చేయడానికి టూరెస్టుసను ఎట్రాక్టు చేయడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపట్టింది. అంతే కాకుండా ప్రత్యేంగా బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు అథారిటీని ఏర్పాటు చేస్తూ ఇంటర్‌నేషనల్‌గా రిప్యుటేషన్ ఉన్న ఆర్కిటెక్ చార్లెస్ కొరియాను అపాయింట్ చేశారు. మన రాష్ట్రంలో పిల్‌గ్రిమ్స్‌ను , టూరిస్టుసను ప్రత్యేకంగా ఎట్రాక్టు చేయడానకి దీనివల్ల మనకు అవకాశం ఉంటుంది.

టూరిస్ట్ సెంటర్స్‌గురించి పబ్లిసిటీ చేయటానికి, టూరిస్ట్‌లను ఎట్రాక్ట్ చేయటానికి టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్స్ న్యూఢిల్లీ, బెంగుళూరు, చెన్నై, ముంబాయి, కలకత్తా లలో ఏర్పాటుచేయటం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌లోని టూరిస్ట్ స్పాట్‌లను అందరకు తెలియచేయటానికి, పబ్లిసిటి కేంపైన్‌లు, ఫెస్టివల్స్, ఉత్సవాలు ఇటీవలి కాలంలో జరుపుకుంటున్నాము. విశాఖపట్టణంలో విశాఖ ఉత్సవ్, అరకులో అరకు ఉత్సవ్, భీమిలో భీమిలి ఉత్సవ్ మొదలగు ఉత్సవాల ద్వారా పబ్లిసిటి చేస్తూ టూరిస్ట్‌లను ఎట్రాక్ట్‌చేయాటనికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్ర టూరిజం బోర్డ్ ద్వారా ముఖ్యమంత్రిగారు టూరిజం ప్రగతిని పర్యవేక్షిస్తున్నారు. విశాఖపట్టణంలో బుద్ధిస్ట్ సెంటర్స్ చాలా ఉన్నాయి. ఇవన్నీ డెవలప్ చేయటానికి ఇటీవలి కాలంలో ఒక కార్యక్రమం చేపట్టారు. దీనివల్ల బుద్ధిస్ట్‌లకు విశాఖపట్టణం ఒక పిల్‌గ్రిమ్ సెంటర్‌గా తయారయ్యే అవకాశం ఏర్పడింది. విశాఖపట్టణంలో బీచ్ రిసార్ట్స్ వంటివి ఏర్పాటుచేయటానికి ప్రపోజల్స్ ఉన్నాయి. ఇటువంటి టూరిస్ట్ స్పాట్‌లను డెవలప్‌చేయటంవల్ల నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. ఎకో టూరిజం ప్రాజెక్ట్ క్రింద బొటానికల్ గార్డెన్స్, నైట్ సఫారి, బర్డ్ పార్క్ ఎక్కడెక్కడ టేకప్ చేశారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. సింహాచలంవంటి పిల్‌గ్రిమ్ సెంటర్స్ కొన్ని ఇంకా డెవలప్‌కావాలి. వాటిని ఎప్పటిలోగా డెవలప్‌చేస్తారో, ఎలా డెవలప్‌చేస్తారో తెలియచేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఫుడ్ కోర్టులు, గోల్ఫ్ క్లబ్స్, స్టార్ రిసార్ట్స్ మొదలగు సౌకర్యాలు హైదరాబాదు, విశాఖపట్టణం మొదలగు ప్రాంతాల్లో ఉన్న టూరిస్ట్ స్పాట్‌లలో ఎప్పటిలోగా కలుగచేస్తారు, ఏవిధంగా కలుగచేస్తారనేది మంత్రిగారు తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. ఈ అవకాశం కలుగచేసినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక పర్యాటక ఆకర్షక రాష్ట్రంగా రూపుదిద్దాలని, అనేక ప్రాంతాలనుండి యాత్రికులను ఈ రాష్ట్రానికి ఆకర్షించేవిధంగా చేయాలని ప్రభుత్వం అనేక పథకాలకు రూపుదిద్దటం చాలా సంతోషకరమైన విషయం. అయితే ఈ పర్యాటకులను ఆకర్షించే విషయంలో మనం ఏ పర్యాటకులను ఆకర్షించాలనుకుంటున్నామనేది ప్రధానంగా ఆలోచించాలి. స్వదేశీ పర్యాటకులనా, విదేశీ పర్యాటకులనా? స్వదేశీ పర్యాటకులలో కూడా విహారయాత్ర కొరకు వచ్చే పర్యాటకులా లేక దర్శనీయ యాత్రా స్థలాలను చూడటానికి వచ్చే పర్యాటకులా? ఈ పర్యాటకులలో కూడా అనేక రకాలైన వర్గాలు ఉన్నాయి. ఏ వర్గాన్ని ఆకర్షించటానికి మనం ప్రయత్నం చేస్తున్నామో ఒక స్పష్టమైన ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. మన రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రిగారు చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. వారు అనేకచోట్ల మాట్లాడేప్పుడు ఒక విషయం చెబుతున్నారు. ఇప్పటివరకు దేశంలో, ప్రపంచంలో సోషలిజం, కమ్యూనిజం, క్యాపిటలిజం మొదలైన 'ఇజం'లు వచ్చి చాలావరకు ఆ 'ఇజం'లు పోయాయని, ఇప్పుడు 'టూరిజం' ఒక్కటే ఉన్నదని, కనుక 'టూరిజం'పైన శ్రద్ధ తీసుకోవాలని చెప్పేవారు. ఈ విషయం పదేపదే చెబుతున్నారు. ఈ సందర్భంగా ఒక చిన్న సూచన చేయదలచుకున్నాను. ముందు చెప్పిన 'ఇజం'ల మాదిరిగా ఈ 'టూరిజం'కు కూడా కన్పించకుండాపోయేట్లు చేయకూడదని మనవిచేస్తున్నాను. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవటంద్వారా మనం విదేశీ మారకద్రవ్యం ఆర్జించవచ్చు, ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చు, రాష్ట్రం యొక్క ఆదాయ వనరులు పెంచుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలున్న ఈ టూరిజంను అభివృద్ధి చేయాలనేదాంట్లో సందేహం లేదు.

ఈనాడు తిరుపతి, శ్రీశైలంవంటి యాత్రా స్థలాలను సందర్శించే యాత్రికులను ప్రక్కనపెడితే ఇంతవరకు ఈ దేశానికి వచ్చే విదేశీ పర్యాటకులలో మన రాష్ట్రం ఆకర్షిస్తున్నది 2.6 శాతం మాత్రమే అనే విషయం యథార్థం. ఇది చాలా స్వల్పం. మనం రాష్ట్రం తరపున విదేశీ యాత్రికులను ఆకర్షించవలసిన అవసరం ఉన్నది. తద్వారా మన రాష్ట్రం కూడా ఎక్కువ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు. మన దేశంలోని ఉత్పత్తులను ఏవైనా బయటకు పంపించినట్లయితే తప్ప మనం సాధారణంగా విదేశీ మారక ద్రవ్యాన్ని పొందలేము. కాని టూరిజంలో ఉన్న మహత్తరమైన అవకాశం ఏమంటే మన దేశంలో తయారైన ఏ ఉత్పత్తిని

బయటకు పంపకుండా విదేశీయులను ఆకర్షించటంద్వారా ఈ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చును. ఇన్ని ఉపయోగాలు ఉన్న ఈ రంగాన్ని తప్పక అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. మనం రాష్ట్రంలో అందుకు చాలా బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నాయి. 974 కిలోమీటర్ల పొడవైన సుందర సాగరతీరం మనకు ఉన్నది. తూర్పు కనుమలు మన రాష్ట్రాన్ని టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధిచేయటానికి మంచి అవకాశాన్ని కలిగిస్తున్నాయి. సముద్ర తీరం పొడవునా బీచ్ రిసార్ట్స్ ఏర్పాటుచేయటానికి అవకాశం ఉన్నది. చాలామంది వేసవి కాలం సెలవలకు చల్లగా ఉండే ప్రదేశానికి వెళ్లాలనే ఆలోచనతో ప్రక్కనే ఉన్న ఊటీకి వెళుతున్నారు. అక్కడకు వెళ్లి రావాలంటే ఎక్కువ ఖర్చవుతుంది. ఊటీని తలపించే స్థలాలు మన రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. మదనపల్లివద్ద ఉన్న హార్స్‌లీహిల్స్, విశాఖవద్ద ఉన్న అరకు, పాడేరులలో హిల్ రిసార్ట్స్ అభివృద్ధిచేయాలి. [illegible]గా అరకు, పాడేరు, హార్స్‌లీహిల్స్‌ను అభివృద్ధిచేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పరిశీలించాలి. తూర్పు కనుమలు మనకు ప్రసాదించిన వరం, బొర్రా కేవ్స్ మనకు ఉన్నాయి. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రిగారికి ఒకటి మనవిచేయదలచాను. బొర్రా కేవ్స్ ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ బొర్రా కేవ్స్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు, ఒరిస్సాకు మధ్య వివాదం ఉన్నది. ఈ బొర్రా కేవ్స్ మన రాష్ట్రానికి దక్కేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ మంత్రిగారు దానిపై తగు శ్రద్ధ వహించాలి. సహజసిద్ధమైన సరస్సులు మనకు ఉన్నాయి. పులికాట్, కొల్లేరు సరస్సులు మనకు ఉన్నాయి. తిరుపతి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం మొదలగు పుణ్య క్షేత్రాలు అనేకమందిని ఆకర్షిస్తున్నాయి. నాగార్జునసాగర్, సింగూరు, శ్రీశైలం వంటి రిజర్వాయర్స్ మనకు ఉన్నాయి. ఈ రిజర్వాయర్‌లు ఉన్న ప్రాంతాలన్నీ కూడా విహార కేంద్రాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించాలి. హైదరాబాదులో ఉన్న హుస్సేన్‌సాగర్‌లో నడిచే ఒక పడవలో రాత్రిపూట విందు చేసుకునే సదుపాయం కల్పించటం ద్వారా పర్యాటకులను ఆకర్షిస్తున్నారు, చాలా సంతోషం. హైదరాబాదులోనే కాకుండా మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలి. మంత్రిగారు ఇచ్చిన ప్రకటనలో కొన్ని విషయాలు చెప్పారు. తాము ఒక కన్‌సల్టెంట్‌ను అపాయింట్ చేసుకున్నామని, వారు కొన్ని ప్రాంతాల విషయంలో సూచనలు చేయటం జరిగిందని తెలిపారు. వారు చూడని అనేక మంచి ప్రదేశాలు ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలోని అనకాపల్లివద్ద కొండకర్లవాగు అనే ఒక మంచినీటి సరస్సు ఉంది. అనేక సంవత్సరాలుగా విదేశాలనుండి పక్షులు ఇక్కడకు వలస వస్తాయి. ఈ పక్షులను చూసే పర్యాటకులు చాలామంది ఉన్నారు. ఇటువంటి సరస్సులవద్ద ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లయితే వారిని ఆకర్షించటానికి వీలవుతుంది.

మ.1–20

ఆవిధంగా ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను, పరిస్థితులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి అనుకూలంగా మార్చుకొని విహార యాత్రికులను మన రాష్ట్రానికి ఆకర్శించవలసిన అవసరం ఉంది. తద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. ఆ విధంగా చేయడంలో ప్రధానాంశంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి కేంద్రీకరించాలి .రవాణా సౌకర్యాలపై కూడా శ్రద్ధ తీసుకోవాలి. అందులో భాగంగా ప్యాకేజీ టూర్లను ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రాలలో వసతి సౌకర్యాల విషయంలోనూ, గెస్ట్‌హౌస్ నిర్మాణాల విషయంలోనూ ఏ కొరత లేకుండా చూడవలసిన అవసరముంది. మనకు కొన్ని విషయాలు చిన్నవిగా కనిపించినప్పటికీ వాటిపై శ్రద్ధ తీసుకోక తప్పదు. ఉదాహరణకు ఆంధ్రా ఊటీగా పిలువబడే అరకు వ్యాలీలో ఎంతో చల్లగా ఉంటుంది. ఉదయం స్నానం చేయాలంటే వేణ్ణీళ్లు కావలసిందే. కాని అక్కడున్న గెస్ట్‌హౌస్‌లలో వాటర్ హీటర్లు పనిచేయవు.వాటి కోసం పర్యాటకులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో పర్యాటకులు ఏవిధంగా వస్తారు. కాబట్టి ఇలాంటి సౌకర్యాల విషయంలో ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అదేవిధంగా విశాఖపట్నంలో సముద్ర తీర ప్రాంతంలో బీచ్ రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలి. కొంతమంది విహార యాత్రికులకు సముద్రంలో ఒక గంటో రెండు గంటలోఆ తీరం నుండి ఈ తీరం వరకు విహరించాలని ఇష్టపడతారు. అలాంటి పర్యాటకుల కోసం అధునాతనమైన, విలాసవంతమైన షిప్స్ కూడా ఏర్పాటు యవలసిన అవసరముంది.అలాగే విశాఖపట్నం ప్రాంతంలో తొట్ల కొండ, బావి కొండ అనే బౌద్ధ కేంద్రాలున్నాయి. వాటిని కూడ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ఆలోచన చేయాలి. తద్వారా పర్యాటకులను ఆకర్షించే అవకాశముంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ఈ సంవత్సర బడ్జెట్‌లో రు.41 కోట్లు కేటాయించింది. తద్వారా 1500 కోట్ల రూపాయల పెట్టుబడిని ప్రయివేట్ రంగం నుండి ఆకర్షించడం ఒక టార్గెట్‌గా నిర్ణయించుకున్నట్లు తెలిపింది. చాలా సంతోషం . ఆ టార్గెట్‌ను సాధించడం కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యల గురించి, ఇంకా ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ఏ విధంగా తీర్చిదిద్దనున్నదో తెలిపే ఒక పెర్ఫార్మెన్స్ అప్రైజల్ రిపోర్టును కూడా ఇచ్చినట్లయితే దానికి సాఫల్యత చేకూరేదని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఇంకొక విషయంపై మనం అత్యంత శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత ఉంది. టూరిజమ్ బాగా అభివృద్ధి చెందిన థాయ్‌లాండ్ తదితర దేశాలలో వికృత సాంప్రదాయాలు, విశృంఖలత్వం చోటు చేసుకోవడం వల్ల అనేక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మన రాష్ట్ర టూరిజం అభివృద్ధిలో భాగంగా తీసుకోబోయే చర్యలు మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు భంగం కలగని రీతిలో, మన ఆచారవ్యవహారాలకు విఘాతం కలగని విధంగా టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు అలాంటి దుష్పరిణామాలు తలెత్తకుండా ఒక కన్ను వేసి వుంచవలసిన అవసరముందని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం లభించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

డా.జి.కుతూహలమ్మ: అధ్యక్షా, రాష్ట్రంలో టూరిజమ్ అభివృద్ధి కోసం తీసుకోబోయే చర్యల గురించి టూరిజమ్ మరియు చక్కెర శాఖా మంత్రి గారు చేసిన ప్రకటనపై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మన టూరిజం శాఖా మంత్రి గారే చక్కెర శాఖా మంత్రి గారు కాబట్టి మన రాష్ట్రంలో చేసే విహార యాత్ర గాని, విజ్ఞాన యాత్ర గానీ లేక ధార్మిక యాత్ర గాని ఆ యాత్రికులకు ఒక తీపి గుర్తుగా మిగిలిపోవాలని, ఆ యాత్రల అనంతరం ఆ యాత్రల తీపి అనుభూతులు వాళ్ల జీవితాంతం గుర్తు చేసుకునే విధంగా నిలిచి ఉండేలా మన రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. అయితే ఆ దిశలో ప్రభుత్వ చర్యలు ఇంతవరకు లేవని చెప్పడానికి విచారిస్తున్నాను.

మన రాష్ట్రానికున్న ఒకే ఒక్క వేసవి విడిది అయినటువంటి హార్స్‌లీ హిల్స్ మా చిత్తూరు జిల్లాలోని మదనపల్లి నియోజక వర్గంలో ఉంది. కాని అది ఏవిధమైన అభివృద్ధికి నోచుకోక'' వెల వెల బోతున్న వేసవి విడిది'' లా మారిపోతున్నది. గతంలో గవర్నర్‌ల వేసవి విడిదిగా ఉన్నందువల్ల అక్కడ గవర్నర్ బంగళా కూడా ఉంది. చిన్న పిల్లల కోసం పార్కు, పక్షుల ప్రదర్శన శాల, లేళ్లు , కుందేళ్లు,పిల్లులు లాంటి చిన్న చిన్న సాధు జంతువుల ప్రదర్శన శాల ఉన్నాయి. పచ్చదనం, పరిశుభ్రం అని మనం అంటుంటాము . కాని అక్కడ పచ్చదనం, పరిశుభ్రాన్ని పాటించడానికి తగిన నీటి వసతి లేదు. ఇటువంటి పరిసితుల్లో అక్కడ జంతువులు కాని, పక్షులు కాని నీటి కొరతతో అల్లాడిపోతున్నాయి. మరి పర్యాటకులు అక్కడ నీటి కొరత వుంటే ఎలా వస్తారు? కనీసం త్రాగడానికి కూడా మంచినీటిని పర్యాటకులు తమ వెంట తెచ్చుకోవడమో లేక ఎక్కువ డబ్బు చెల్లించి కొనుక్కోవడమో చేయవలసివస్తుంది.పైగా అక్కడ వసతి సౌకర్యాల కొరత కూడా ఉంది.అక్కడ రోడ్డు సౌకర్యం కుడా సక్రమంగా లేదు. అంతా మలుపులు, మలుపులుగా వుంటుంది. ఇన్ని ఇబ్బందులున్నందువల్ల పర్యాటకులు ఎక్కువగా అక్కడికి కొద్ది దూరంలోనే పొరుగు రాష్ట్రంలో వున్న మైసూరుకు వెళతారు కాని ఇక్కడికి రావడానికి ఇష్టపడడం లేదు. కాబట్టి కొత్త పర్యాటక కేంద్రాల ఏర్పాటు నటుంచి ఉన్నటువంటి వాటి అభివృద్ధిపై శ్రద్ధవహించి పర్యాటకులను ఆకర్శించేందుకు కృషి చేయవలసిన అవసరముంది. అదేవిధంగా మా జిల్లాలోనే పీలేరు నియోజకవర్గంలో తలకొన అనే డీప్ ఫారెస్టు ఉంది. అక్కడ కూడా సౌకర్యాల కొరత ఉంది. అయితే ఎక్కువగా సినిమా షూటింగులు అక్కడ జరుగుతుంటాయి. దానిని కూడా మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినట్లయితే ప్రభుత్వానికి మంచి ఆదాయం వచ్చే అవకాశముంటుంది.

అదేమాదిరిగా ఖమ్మం జిల్లాలోని పాల్వంచలో ఉన్న కిన్నె రసాని ప్రాజెక్టు ప్రాంతాన్ని కూడా మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవలసిన అవసరముంది. భద్రాచలం ప్రాంతంలోని పాపి కొండలను, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతంలోనూ పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా మన రాష్ట్రంలోని ధార్మిక కేంద్రాలైనటువంటి భద్రాచలం, శ్రీశైలం, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలలో యాత్రీకులను ఆకర్శించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.వసతి సౌకర్యాల విషయంలో కూడా ప్రయాణికులకు ఏమాత్రం ఇబ్బంది లేనివిధంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా తిరుపతిలో యాత్రీకులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. అక్కడ ట్రాన్స్‌పోర్ట్ విషయంలో కాని, మరే విధంగా గాని యాత్రీకులభక్తి అనే సెంటిమెంటును ఆసరాగా చేసుకొనిఅక్కడి వారు దోపిడీ చేస్తున్నారు. చివరికి దేవుడి ప్రసాదమైన లడ్డు కూడాభక్తులకు కరువైపోయి నకిలీ లడ్డు దొరకుతున్నది. కాబట్టి ధార్మిక యాత్ర అయినా, విహార యాత్ర అయినా యాత్రీకులకు, పర్యాటకులకు తీపి గుర్తుగా మిగిలిపోయేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

మ 1.30

ఒకటి, రెండు అని కాదు, ప్రతి పర్యాటక కేంద్రాన్ని కూడా అభివృద్ధి చేస్తే మనకు మంచి ఆదాయం వస్తుంది, అదేవిధంగా రిక్రియేషన్ కూడా వుంటుంది. కార్యక్రమాలు చేయాలంటే మన మనసు ప్రశాంతంగా వుండాలని, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని మన ముఖ్యమంత్రిగారు చెబుతూ వుంటారు. ఔషధ గుణాలు కలిగిన, ఆయుర్వేదానికి పనికి వచ్చే మొక్కలు, వృక్షాలు కొండల మీద పెంచాం . ఫార్మసీ విషయంలో పనికి వస్తాయని వాటి మీద మనం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం, కాని వాటిని పరిరక్షించడానికి, నీళ్లు పోయడానికి చర్యలు తీసుకోవడం లేదు. కావున వాటిని పరిరక్షించవలసిన బాధ్యత పర్యాటక శాఖామంత్రి మీద వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇపుడు నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. పర్యాటక కేంద్రాలకు వెళ్లే వారికి అక్కడ మంచి వసతి సౌకర్యాలు వుండాలి . పర్యాటక కేంద్రాల్లో వుండే గెస్ట్ హౌస్‌లకు గాని వసతి గృహాలకు గాని ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నారు. స్కూల్స్‌కు సెలవులున్నపుడు మిడిల్ క్లాస్ వారు తమ పిల్లలతో పర్యాటక కేంద్రాలకు వెళుతుంటారు, అదేవిధంగా ఉద్యోగస్తులు కూడా ఎల్‌టిసి ను ఉపయోగించుకుని కుటుంబంతోబాటు పర్యాటక కేంద్రాలకు వెళుతుంటారు. కాబట్టి పర్యాటక కేంద్రాల్లో గదులుగాని, వసతి గృహాలకు గాని తక్కువ రేట్లు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రెండవదేమంటే, పర్యాటకులకు సురక్షితమైన మంచి నీటి సౌకర్యం కల్పించాలి. పర్యాటక కేంద్రానికి పోయి తిరిగి సొంత వూరికి వచ్చే లోపల అతిసార వ్యాధి, ట్రాన్స్‌మిషన్ ఆఫ్ డిసీజెస్ తదితర వ్యాధులకు గురవుతున్నారు. మురికి నీరు, కలుషితమైన నీరు త్రాగడం వల్ల పర్యాటకులు రోగాలకు గురవుతున్నారు, కావున పర్యాటక కేంద్రాల్లో త్రాగునీటి సమసగను పరిష్కరించాలి .

మూడవదేమంటే, ట్రాన్స్‌పోర్టు సదుపాయం మంచిగా వుండాలి, బస్సులు ఫ్రీక్వెంటుగా వుండే విధంగా, టికెట్ రేట్లు తక్కువగా వుండే విధంగా చూడాలి. క్యాంటీన్లలో తక్కువ రేట్లతో భోజన సదుపాయం కల్పించాలని కోరుతున్నాను. పర్యాటక కేంద్రాల వద్ద హాస్పిటల్స్ వుంటాయి . అత్యవసరమైన మందులు అక్కడ లభ్యమయ్యే విధంగా వుండాలి. 24గంటలూ వైద్యులు అక్కడ వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. సామాన్య ప్రజానీకంలో ఎక్కువ మందిని ఆకర్షించే విధంగా పర్యాటక రంగాన్ని రూపుదిద్దాలి . చంద్రగిరిలో లైట్ మ్యూజిక్ ఏర్పాటు చేశారు, అక్కడ రాణి మహల్, రాజ మహల్ వున్నాయి, అయితే అక్కడ టైమింగ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయడం లేదు. ఈవిషయంలో కూడా తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, పర్యాటక రంగం గురించి అవునన్నా, కాదన్నా దాని పరిస్థితి సరిగా లేదు. లక్షల కోట్లల్లో అంచనాలు కట్టారు. ఈ రంగంలోకి ప్రైవేటు వాళ్లను ఆకర్షిస్తున్నారు. అయితే దీనివల్ల అనేక మంది జేబులు నిండుతున్న పరిస్థితి వుంది. తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే, ప్రజల డబ్బును ఎక్కువగా ప్రభుత్వం ఖర్చు పెట్టడం వల్ల అది కొంత మందికే ఉపయోగపడుతోంది. ఏదైనా ఖర్చు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం రావాలి. పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసే విషయంలో ప్రైవేటు వారికి ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ఎక్కువగానే ప్రకటించడం జరిగింది. పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నందువల్ల స్థానికంగా వుండే ప్రజలు ఉపాధి కోల్పోయి, అక్కడ వుండకుండా వెళ్లిపోతే, చివరికి పర్యాటకులు అక్కడ పోలీసు కాపలా పెట్టుకుని వుండవలసిన పరిస్థితి వస్తుంది. విదేశీ మారక ద్రవ్యం, విదేశీ వస్తువుల సప్లై, సర్క్యులేషన్ పెరగడానికి వీలుంటుంది, దీని మూలంగా అనేక రకాలైన దుష్పరిణామాలు చోటు చేసుకునే అవకాశం వుంది. కరేబియన్ దేశాలు, థాయిలాండ్ వంటి దేశాల్లో లేబర్ డెడ్ చీప్‌గా దొరుకుతారు, అందువల్లే ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేషన్ పెట్టే పరిస్థితి అక్కడ వుంది, అదేవిధంగా మనం కూడా చేస్తే అనేక రకమైన ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చే ప్రమాదం వుంది. డబ్ల్యు.టి.ఓ. ఒప్పందం ప్రకారం టూరిజానికి సంబంధించి ఏ దేశంలో అయినా, ఎవరైనా, ఏ రకంగా అయినా ఈవిధమైన టూరిజం కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చు . అయితే లాభాల రూపంలో వచ్చిన డబ్బు అంతా మాత్రం నేరుగా వాళ్లకే వెళుతుంది. మనది సొమ్ము, వారిది సోకు అవుతుంది. ఈ ప్రమాదం రాబోతోంది, దయచేసి గమనించవలసిన అవసరం వుంది. మన దేశంలో వున్నటువంటి మాన, మర్యాదలకు భంగం కలుగకుండా చూడవలసిన అవసరం వుంది. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, స్థానికంగా వుండే వనరులను విచ్చల విడిగా ఖర్చు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి. పర్యాటక కేంద్రాల ఏర్పాటు పేరుతో చేపల పట్టే వారిని అక్కడి నుంచి లేపేసే ప్రమాదం వుందని, సుందరవంతంగా చేయడానికి అక్కడ చిన్న చిన్న గుడిసెలు ఏర్పాటు చేసే ప్రమాదం వుందని అక్కడ వుండే వాళ్లు ఆందోళన చెందుతున్నారు. కావున ఇటువంటి పరిస్థితులను ఫోర్‌క్యాస్ట్ చేసి ఎవ్వరికీ ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలి. పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తామంటే ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే వాటి వల్ల దుష్పరిణామలు కలుగకుండా, ఎయిడ్స్ లాంటి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే మనం ఎయిడ్స్ విషయంలో రెండో స్థానంలో పడ్డాం . కాబట్టి ఈ పరిస్థితులన్నింటినీ గమనించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఇ .పెద్దిరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు పిన్నింటి వరలక్ష్మిగారు, హరిబాబు గారు, కుతూహలమ్మగారు, నర్సింహయ్యగారు మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగం యొక్క అభివృద్ధి గురించి ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టింది, వాటి ఫలితాలు ఏమిటి? భవిష్యత్తులో రాబోయే ఫలితాల గురించి వివరించి చెప్పాలని కోరుతూ, వారు కొన్ని సూచనలు కూడా చేశారు.

అధ్యక్షా, ప్రపంచమంతా కూడా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిన తర్వాత, కమ్యూనికేషన్ కన్వేయన్స్ ఇంప్రూవ్ అయిన తర్వాత అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు గాని, మన దేశంలో కొన్ని రాష్ట్రాలు గాని సర్వీసు సెక్టారులో ఈ పర్యాటక రంగానికి ప్రాముఖ్యతనిచ్చి, ఉపాధి కల్పనకు అవకాశం ఇస్తూ, ఎలాంటి వాణిజ్యపరమైన, వస్తు మార్పిడి విధానం లేకుండా, విదేశ మారక ద్రవ్యాన్ని సముపార్జించే విధానపరమైన ఆలోచనతో ముందుకు పోతున్న విషయం మనకందరికీ తెలుసు . నర్సింహయ్యగారు చెప్పినట్లు చైనా ఈరోజు పర్యాటక రంగంలో ఎంత అగ్ర స్థానంలో ముందుకు పోతోందో గమనించవలసిన అవసరం వుంది. కేరళ, పశ్చిమ బెంగాల్ లకు సంబంధించి చూస్తే, ఈరోజు దేశంలోనే కేరళ ఈ రంగంలో ముందు వుంది. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నప్పటికీ, డబ్ల్యుటి ఓ కు అబ్రివియేషన్ కరెక్ట్‌గా అర్థంచేసుకోలేకపోయారు నర్సింహయ్యగారు. ఇక్కడ డబ్ల్యుటిఓ అంటే వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ అని అర్థం. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ కాదు. దానికి దీనికి సంబంధం లేదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఒక విజనరీ ఆలోచనతో, విజన్–2020 పెట్టి, సర్వీసు సెక్టారులో పర్యాటక రంగాన్ని ఒక గ్రోత్ ఇంజన్‌గా తీసుకుని, 1998లో టూరిజానికి ఒక ప్రత్యేకమైన పాలసీని

ప్రకటించి, పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచేచ ఎంటర్‌ప్రెన్యూనర్స్‌ను ఎంకరేజ్ చేయడానికి ఇతర రాష్ట్రాల్లో చేస్తున్న విధంగా ఇక్కడ కూడా వారికి ట్యాక్స్ రిలాక్జేషన్ గాని, ఇతర రాయితీలు గాని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే ఈ ప్రాజెక్టులన్నింటినీ అమలుచేయడం కోసం ఒక ప్లాన్ వుండాలి. ప్లాన్ లేకుండా, ఒక యాక్షన్ లేకుండా, విజన్ లేకుండా ఇవి అసాధ్యం . ఈ ప్రాజెక్టులకు సంబంధించి స్పీడీ ఎగ్జిక్యూషన్ కోసం ఛీఫ్ మినిష్టర్ ఛైర్మన్‌గా స్టేట్ టూరిజం ప్రమోషన్ బోర్డు, ఛీఫ్ సెక్రటరీ ఛైర్మన్‌గా స్టేట్ టూరిజం ప్రమోషన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిల్లో కూడా ఆయా జిల్లాల కలెక్టర్లు ఛైర్మన్‌లుగా డిస్ట్రిక్ట్ టూరిజం ప్రమోషన్ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకుండా ఎంపవర్‌మెంట్ కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ డిపార్టుమెంట్లతో కోఆర్డినేట్ చేసుకుని, ఈప్రాజెక్టులను మానీటర్ చేసుకుంటూ, సిస్టమటైజ్‌గా, ట్రాన్స్‌పరెంట్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి ఈ కమిటీలను ఏర్పాటు చేసిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ. 1.40

గౌరవసభ్యులు హరిబాబుగారు చెప్పినట్లుగా ఈ పర్యాటక రంగం క్రియేటివిటీ ఆర్గనైజేషన్ . దీనికి కాన్‌సెప్ట్‌కాని, నిర్థిష్టమైన దిశ, దశ, రూపురేఖలు లేని సబ్జక్టు. కనుక వరల్డ్‌లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇంప్లిమెంట్ చేసినట్లయితే, కొన్ని ప్రాంతాలనైనా వరల్డ్ స్టాండర్డ్‌గా ఇంప్రూవ్ చేసినట్లయితే విదేశీ పర్యాటకులను ఆకర్షించుకోవచ్చు. వచ్చిన ఆదాయంతో స్వదేశీ పర్యాటకుల, ఇంటర్ స్టేట్, డొమెస్టిక్ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇంప్రూవ్ చేయాలని, కొన్ని కంపెనీలను కన్‌సల్ట్ చేయడం జరిగింది. మెస్సర్స్ ఎదావుక్, కెపిఎమ్‌జి, వరల్డ్ టూరిజమ్ ఆర్గనైజేషన్, వాస్తుశిల్ప కన్‌సల్టెన్సీ, చార్లెస్ కొరియా, సింగపూర్ జూలాజికల్ గార్డెన్స్, మిక్‌నాన్, క్రిసెల్, పికెఎఫ్ లాంటి కన్‌సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని, వారికిచ్చిన రిపోర్ట్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలను, అన్ని జిల్లాలను, అన్ని నియోజక వర్గాలను పర్యాటక కేంద్రాలుగా మార్చడం సాధ్యం అయ్యే పని కాదని మనవి చేస్తున్నాను. అక్కడున్న ఇంపార్టెన్సును బట్టి , క్రియేట్ అయ్యే పరిస్థితులను బట్టి , అమెరికా, చైనా తీసుకున్న విధంగా కొన్ని ప్రాంతాలను ఎంచుకొని, అక్కడ క్రియేటివిటీ కలుగచేసి పర్యాటక కేంద్రాలుగా చేస్తారు. అంతేకాని ప్రతి ప్రదేశాన్ని చేసే అవకాశం లేదని మనవి చేస్తున్నాను. డబ్ల్యుటిఒ ఇచ్చిన ఒపీనియన్‌ను, కన్‌సల్టెన్సీ రిపోర్టు ప్రకారంగా మన రాష్ట్రంలో హైదరాబాదు సరౌండింగ్సు, తిరుపతి సరౌండింగ్సు, విశాఖపట్నం సరౌండింగ్ ఏరియాస్, నాగార్జున సాగర్, వరంగల్, ఈ మధ్యనే కృష్ణా–గుంటూరు ఆరు ప్రాంతాలను స్పెషల్ టూరిజమ్ ఏరియాస్ క్రింద ఏర్పాటు చేసుకొని అక్కడున్న ప్రాజెక్ట్సు సర్వే చేయించి ఆర్గనైజేషన్సు, కన్‌సల్టెన్సీ వారు ఇచ్చిన ఒపీనియన్ ప్రకారం సిద్ధం చేసి వాటిని ప్రయివేటు ఇన్‌వెస్టిమెంట్సు ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలని, ఆ విధంగా ప్రాజెక్ట్సు నిర్మాణం చేస్తూ ఈ సెక్టారును ముందుకు తీసుకువెళ్లాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఇది. హరిబాబుగారు చెప్పినట్లుగా ఇప్పటివరకు ఇంత డబ్బులు ఖర్చు పెట్టడం వల్ల ఏ మేరకు ప్రయివేటు ఇన్‌వెస్టిమెంట్సు పొందగలుగుతున్నారు? ఏ మాత్రం రెస్పాన్స్ పొందగలుగుతున్నారని అడిగారు. దాని మీద నిర్థిష్టమైన ఒపీనియన్ ఇవ్వమని అన్నారు. సబ్జక్టు చెప్పవలసిన అవసరం ఉంది.

భారతదేశంలో పది సంవత్సరాల ముందు వరకు పర్యాటకరంగాన్ని గుర్తించి, రాష్ట్రంలొ వారు చేసిన ప్రయత్నాల వల్ల, సాధించిన ప్రగతికంటే కూడా రెండు, మూడు సంవత్సరాలనుంచి చేసిన ప్రయత్నం వల్ల, ఎఫర్ట్సు వల్ల చాలా గణనీయమైన రెస్పాన్సును, ప్రగతిని సాధించడం జరిగిందని తెలియచేస్తున్నాను. కొన్ని ప్రాజెక్ట్సును ఐడెంటిఫై చేసి అడ్వర్టయిజ్‌మెంట్ చేయడం జరిగింది. హైదరాబాదులో నైట్ సఫారి, బర్డ్ పార్క్, ఏరో పార్క్, ఫామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, బొటానికల్ గార్డెన్స్ ఫేజ్–2, ఫేజ్–1 కంప్లీట్ అయిపోయింది, హెల్త్ రిసార్ట్, మినీ ఇండియా, టు మల్టీప్లెక్సెస్,ఫుడ్ కోర్ట్సు, విశాఖపట్టణంలోని మత్స్యగుండం పిక్నిక్ సెంటర్, బుద్దిస్ట్ సైట్, బుద్దిస్ట్ హెరిటేజ్ సైట్ ఎట్ తొట్లకొండ, బావికొండ, అర్బన్ సెంటర్, కన్‌వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్ , స్టార్ హోటల్సు, వాటర్ స్పోర్ట్స్ ఎట్ భీమ్లీ రోప్ వే ఫ్రమ్ కైలాసగిరి టు సింహాచలం, గల్ఫ్ కోర్స్, ఇమాక్స్ థియేటర్, టు బీచ్ రిసార్ట్సు, విజయవాడలో రోప్‌వే ఫ్రమ్ ఫుట్‌హిల్స్ టు కనకదుర్గ టెంపుల్, వాటర్ స్పోర్ట్స్ ఎట్ ప్రకాశం రిజర్వాయర్, త్రీ స్టార్

హోటల్, భవానీ ఐల్యాండ్‌ను కూడా చేయడం జరుగుతుంది. తిరుపతిలో మినీ ఇండియా, మల్టీప్లెక్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్, బీచ్ రిసార్ట్స్ ఎట్ సూర్యలంక అదేవిధంగా ఓడరేవు, మైపాడు, కొత్తపట్నం, హోప్ ఐల్యాండ్ కాకినాడ, డైమండ్ సర్క్యూట్ మొదలైనవన్నీ సుమారు రు.1699కోట్ల విలువ కలిగిన ప్రాజెక్టు అడ్వర్టయిజ్‌మెంట్ చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. వాటికిగాను ఇప్పటి వరకు వచ్చిన రెస్పాన్సు చెప్పుకోవలసిన అవసరం ఉంది. టూరిజమ్ కార్పోరేషన్ ద్వారా ఫుడ్ కోర్ట్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, చౌకీ రెస్టారెంట్, త్రీస్టార్ రిసార్ట్ ఎట్ గండిపేట్, లేక్‌సైడ్ రిసార్ట్ ఎట్ కల్యాణీడామ్, కెనాల్ గెస్ట్ హౌస్–విజయవాడ, సీ క్రూయిజ్–వైజాక్, విజిటర్స్‌జో అలిపిరి–తిరుపతి, భవానీ ఐల్యాండ్– విజయవాడ, రిసార్ట్ ఎట్ అనంతగిరి హిల్స్– వికారాబాద్, అబ్జర్వేషన్ రెయిల్ కార్ బిట్వీన్ వైజాక్ అండ్ అరకు మొత్తం కలిపి సుమారుగా రు.253కోట్లు విలువ కలిగిన ప్రాజెక్ట్సు పబ్లిష్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. దానికి గాను వచ్చిన రెస్పాన్సు ఇప్పుడే నాలుగు ప్రాజెక్టులో అగ్రిమెంట్సులో ఎంటర్ కావడం జరిగింది. బీచ్ రిసార్ట్స్ ఎట్ రిషికొండ రు.38కోట్ల విలువ గల ప్రాజెక్టు టేకప్ చేయడానికి అట్టర్ చేయడం జరిగింది. అలాగే ఇమాక్స్ థియేటర్–హైదరాబాదు, రాక్‌గార్డెన్–హైదరాబాదు, లక్నారం లేక్ ప్రాజెక్ట్– ఖమ్మం అనే నాలుగు ప్రాజెక్ట్సుకు అగ్రిమెంట్ చేయడం జరిగింది. 14 ప్రాజెక్ట్సు ఎమ్ఒయు ద్వారా మొన్న జరిగిన పార్టనర్‌షిప్ సమిట్‌లో, వారి ఓన్ యాక్టివిటీ ద్వారా, వారి క్రియేటివిటీ ద్వారా, కాంపిటీషన్‌తో , స్వంత ఆలోచనలతో చేయడం జరిగింది. 14 ప్రాజెక్టులను రు.355కోట్ల విలువ కలిగినవి. వాటికి సంబంధించి ఎమ్ఒయు చేసుకోవడం జరిగింది. అందులో ప్రధానంగా అమ్యూజ్‌మెంట్ పార్క్ రు.25o కోట్లు, గల్ఫ్ కోర్సు రు.15 కోట్లతో, స్నోడోమ్ రు. 2కోట్లతో, మీనియేచర్ గల్ఫ్ కోర్సు డయనోసార్ పార్క్ రు.1కోటితో, డ్రీమ్ వరల్డ్ రు.3కోట్లతో, సీ వరల్డ్ రు.11కోట్లతో, రెయిన్ ఫారెస్ట్ కేఫ్ రు.కోట్లతోను, తిరుపతిలోని ఎక్స్‌ట్రీమ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంప్లెక్స్ రు.20కోట్లతో, స్నో మౌంటెయిన్ రు.10కోట్లతో, త్రీ స్టార్ హోటల్ రు.11 కోట్లతో, మచిలీపట్నంలోని బీచ్ రిసార్ట్ –1 రు.2కోట్లతో, బీచ్ రిసార్ట్–2 రు.5 కోట్లతో, రివర్‌సైడ్ రిసార్ట్ ఎట్ రాజమండ్రి రు. 15కోట్లతో, బీచ్ రిసార్ట్ ఎట్ వైజాక్ రు.8 కోట్లతో ఎమ్ఒయులను ఎంటర్ చేసుకోవడం జరిగింది. ఇంకా 35 ప్రాజెక్ట్సు టెక్నికల్ వాల్యుయేషన్, కమర్షియల్ వాల్యుయేషన్స్ వివిధ కన్‌సల్టెన్సీ వాళ్ల పరిధుల్లో ఉన్నాయి. వాటిని రానున్న రెండు సంవత్సరాలలో పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా మనం అడ్వర్టయిజ్‌మెంట్ చేసి కాంపిటీటర్సును ఎక్కువ చేసి, వితిన్ ది స్టేట్, ఇంటర్ స్టేట్ వారు, ఇంటర్నేషనల్ స్టాండర్డులో ఉన్నవారు దుబాయ్, సింగపూర్, మలేషియా, అమెరికా, ఆస్ట్రేలియా లాంటి రినౌండ్ కంపెనీలు లోకల్ వారి కొలాబరేషన్‌తో కాంపిటీటివ్‌గా ఈ ప్రాజెక్ట్సును తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఆ విధంగా ఇప్పటికే రు.600కోట్ల విలువ కలిగిన ప్రాజెక్ట్సు ఎమ్ఒయుల ద్వారా కాని, అగ్రిమెంట్ ద్వారా ఎంటర్ కావడం జరిగింది. మిగిలిన ప్రాజెక్ట్సు ఇంకా రెండు సంవత్సరాలలో ఇంకా ఐదారు వందల కోట్ల విలువ కలిగిన ప్రాజెక్ట్సు లెట్ అవుట్ చేసుకోవడానికి అవకాశం ఉందని తెలియచేస్తున్నాను. హరిబాబుగారు అడిగిన దానికి డీటెయిల్డ్‌గా వివరణ ఇస్తున్నాను. అంతేకాకుండా కుతూహలమ్మగారు, నర్సింహయ్యగారు, హరిబాబుగారు చెప్పినట్లుగా ఈ పర్యాటక రంగం అనేది అందరూ అనుకున్నట్లుగా వికృతమైన సంస్కృతికి భంగం కలిగించే విధానాలతో అభివృద్ధి చేసే అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రపంచం అంతా వెక్స్ అయ్యారని మనవి చేస్తున్నాను. మనం అనుకునే ఆలోచనా విధానాలను ప్రపంచం అంతా నెగెటివ్ ప్రయత్నంలో ఉంది. కల్చర్‌ను, మంచి అలవాట్లను, ప్రకృతి సౌందర్యానికి సంబంధించిన ఆరోగ్య సూత్రాలు నేర్చుకునేటువంటి మెడిటేషన్, హెల్త్ రిసార్ట్స్ కావాలని కోరుకుంటున్నారని మనవి చేస్తున్నాను. కేరళలో తెస్తున్నది కూడా అంతా హెల్త్ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్సు అన్నీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నాయి. టూరిస్ట్సు అందరూ దాని కొరకు వస్తున్నారని మనవి చేస్తున్నాను. మనకున్న కల్చర్, మనకున్న మాన్యుమెంట్సు, మనకున్న వివిధ రకాలైన అసెట్సును బెటర్ మాన్యుమెంట్సుగా క్రియేట్ చేసుకుని వితిన్ దిస్టేట్, ఇంటర్ స్టేట్, డొమెస్టిక్ టూరిజమ్‌ను ఇంటర్నేషనల్ టూరిజమ్‌ను అట్రాక్ట్ చేసుకోవడం వల్ల ఒక మిలియన్ ఎంప్లాయిమెంట్‌ను ప్రత్యక్షంగా, పరోక్షంగా కల్పించగలము. ఆ విధంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చి వచ్చిన ఆదాయం ద్వారా రూరల్ సెక్టారులో మనం ఇంకా అభివృద్ధి చేసుకునే విధంగా ఈ సెక్టారును ఎంచుకున్నాము. ఇదంతా ఒక ప్రైమ్ సెక్టార్ క్రింద గుర్తించడం జరిగింది. ఎమిరేట్స్‌లో దుబాయ్ లాంటి ఎడారిలో కూడా ఈ షాపింగ్ ఫెస్టివల్ పెట్టి , రెండుకోట్ల మందిని ఆకర్షిస్తున్నారు. వారియొక్క అసెట్సు పెరుగుతున్నాయి. ట్రేడ్ పెరిగిపోయింది. వారియొక్క ఎకానమీ పెరుగుతుంది. సింగపూర్, శ్రీలంక లాంటి ప్రదేశాలు

కూడా నీటిలో ముందుకు వెళుతున్నాయి. ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. గౌరవ సభ్యులకు వివరంగా తెలుసుకోవాలని కోరుతున్నారు కాబట్టి నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. తెలుసుకోవలసిన అవసరం లేదనుకుంటే ఇంతటితో ముగించడానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా నిజాలు అన్నీ లేవు. ప్రతి మనిషి రిలాక్సేషన్ కావాలని కోరుకుంటాడు. అందరూ ఆ విధంగానే కోరుకుంటున్నారు. కాబట్టి దానికి కావలసిన ఎమినిటీస్ క్రియేట్ చేయడానికి తప్పకుండా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. అనేక రకాలుగా మన రాష్ట్రాన్ని అగ్రగామిగా ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు, మూడు సార్లు పోస్ట్‌పోన్ అయినా, చివరికి ఆకలి సమయంలో అవకాశం ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ.దయాకర్‌రావుః చాలా సంతోషం . పెద్దిరెడ్డిగారు ఎన్నో విషయాలు తెలియచేశారు. మా వరంగల్ జిల్లాలో టూరిజమ్ స్పోర్ట్స్ చేర్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. కాకతీయ రాజుల కాలంనాటి రామప్ప టెంపుల్‌లో మ్యూజిక్ లైటింగ్ అరేంజ్‌మెంట్ చేస్తామని అనడం జరిగింది. పేపర్ స్టేట్‌మెంట్ కూడా చూడడం జరిగింది. రామప్ప టెంపుల్ విషయంలో ఒక స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. వేయి స్థంబాల గుడి విషయంలో దారి విషయంలో కూడా మంజూరు చేశారని చెప్పడం జరిగింది.

మ. 1 .50

అదేరీతిగా తాడ్వాయి విషయంలో కుడా డెవలప్‌చేస్తామని అన్నారు . ఏటూరు నాగారం దాని ని కుడా డెవలప్‌చేస్తామని చెప్పడం జరిగింది . ముఖ్యంగా , హైదరాబాదులో , తిరుపతి, విశాఖపట్నంలలో శిల్పారామానికి చాలా పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారు . అలాగే, వరంగల్‌లో కూడా చేయాలని ఒక రిప్రజెంటేషన్ ఇస్తే చేస్తామన్నారు . జాగా ఇస్తే చేస్తామని చెప్పారు . శ్రీ కడియం శ్రీహరిగారు కూడా చెప్పారు . జాగా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం . శిల్పారామం వరంగల్లులో కుడా ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను . విశాఖపట్నంలో జరిపినట్లుగా కాకాతీయ ఉత్సవాలు వరంగల్లులో కూడా పెద్ద ఎత్తున జరుపాలని శ్రీ పెద్దిరెడ్డిగారికి – మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను .

శ్రీ జి .బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని ఒక వివరణ మరియు ఒక సలహా ఇవ్వాలని అనుకుంటున్నాను . ఒకటి, ప్రపంచంలో ఎక్కడ అయినాసరె టూరిజం అభివృద్ధికోసం అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ – ట్రాన్సుపోర్టు, ఎకామడేషన్ మరియు పీస్‌ఫుల్ వాతావరణం ఏర్పాటు చేయాలి . 4 కోట్ల మంది యాత్రికులు వెళ్తున్నారు . కొన్ని వేల కోట్ల రూపాయలు టర్న్ అవుట్ అవుతోంది . మన రాష్ట్రంలో సుందరమైన ప్రదేశాలున్నాయి . వాటికి కనీసం రహదారులు సౌకర్యాలు లేని ప్రాంతాలున్నాయి . వీటికి ఏవిధమైన సౌకర్యాలు ఏర్పాటుచేస్తారు? రెండవది – పబ్లిసిటి లేనిది యాత్రకులను మీరు ఆకర్షించలేరు . గతంలో సింగపూర్, థాయిలాండు, మలేషియా, దుబాయి ఏ దేశం అయినా పబ్లిసిటికి ప్రయారిటి ఇస్తున్నాయి . మనదేశంలో దీని మీద కేరళ రాష్ట్రం ఎక్కువ కాన్‌సెంట్రేషన్ చేస్తున్నది . కేరళ ఇవాళ దీని విషయంలో ప్రథమస్థానంలో వుంది . వారు వెబ్‌లో మొత్తం కేరళకు సంబంధించి సుందర ప్రదేశాల గురించి పెట్టడడం జరిగింది . విదేశీ యాత్రికులు వెబ్ మీద ఆధారపడతారు . వెబ్‌లో ఆయా సుందర ప్రదేశాలను ఎన్నుకొని చూడడానికి వస్తారు . కనుక మన రాష్ట్రానికి సబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చరును కల్పించి, అడ్వర్టయిజ్‌మెంట్సు చేయవచ్చు . దానికి ప్రయారిటి ఇచ్చి, ఇతర దేశాల నుండి వచ్చే యాత్రికులను అట్రాక్టు చేయడానికి కార్యక్రమాలు తీసుకుంటారా? ఏ విధంగా అయితే కేరళ చేసిందో ఆ విధంగా 6 వేల మందికి సి . డి . లు రాష్ట్ర ఇన్‌ఫర్‌మేషన్ ద్వారా పంపించాలి . అక్కడ టివి . మీడియా సంబంధించిన వారికి పంపించాలి . తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మంచి కోన సీమ సుందర

ప్రకృతి దృశ్యాలు వున్నాయి . అలాంటి పద్ధతుల ద్వారా సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బ్రహ్మాండంగా యాత్రికులను రప్పించవచ్చు . దానికి ఏ కార్యక్రమం తీసుకుంటారు? మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ మతి హైమవతి దేవి శోభ (శృంగవంపుకోట) : నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞ తలు తెలియచేసుకుంటున్నాను . నా యొక్క నియోజకవర్గంలో ఎక్కువ ప్రాంతం టూరిజం వుంది . దానికి సంబంధించి ఈ మధ్యకాలంలో మనిష్టరుగారు అరకు ప్రాంతానికి రావడం జరిగింది . ఆ సమయంలో అరకు ప్రాంతంలో ఒక ట్రైబల్ విలేజిని ఏర్పాటు చేస్తామని , ట్రైబల్స్‌ను భాగస్వాములను చేస్తామని , ప్రపోజ్ చేస్తామని చెప్పడం జరిగింది . ఆ ప్రాజెక్టు ఎంతవరకు వచ్చింది? అరకు ఏరియా అనంతగిరి మండలంలో వుంది . ఈమధ్య రాష్ట్రంలో జంగిల్ విలెజెస్‌ను స్థాపించడానికి ఇనాగరేషన్ చేయడం జ రిగింది . ఆ ప్రాంతానికి సంబంధించి నాకు వచ్చిన కంప్లయింటు ఏమిటంటె, లోకల్ ట్రైబల్స్‌కు ఆ ప్రాజెక్టులో పనులు ఇవ్వడం లేదు . అందుకోసం చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను . బొటానికల్ గార్డెన్ చాపరాయి దగ్గర ఎంతకాలంలో ఏర్పాటుచేయడం జరుగుతుంది? కలక్టరుగారి అధ్యక్షతన జిల్లాలో ఒక బోర్డును ఏర్పాటు చేశామని మినిష్టరుగారు చెప్పారు . ఆ బోర్డు లో మెంబర్సు ఎవరు వుంటారు? ఆ బోర్డు ఎన్నిరోజులకు ఒకసారి మీట్ అవుతుంది . లోకల్‌గా వుండె ఎంఎల్‌ఏస్‌కు టూరిజంకు సంబంధించి ఎక్కడ ఏమి జరుగుతుందని కూడా తెలియని పరిస్థితి వుంది . దానకి సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్ ఎప్పటికప్పుడు మాకు ఇచ్చినట్లయితే, కొద్దిగ ఉపయోగకరం గా వుంటుంది .

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) : నా నియోజకవర్గంలో అత్యంత సుందరమైన ప్రదేశం వుంది . చాలా రోజుల నుంచి కూడా మీ డబ్బు ఖర్చుచేయడం లేదు . దానికి నిధులు ముఖ్యంగా రహదారి సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో 4 – 5 జిల్లాలలో స్పెషల్ టూరిజం సెంటర్సుగా మంత్రిగారు ప్రకటించారు . కాని, ఖమ్మం జిల్లాలో స్పెషల్ టూరిజం సెంటరుగా ప్రకటించలేదు . ముఖ్యంగా అక్కడ భద్రాచలం పుణ్యక్షేత్రం, పర్ణశాల, శ్రీరామగిరి, దమ్ముగూడెం దగ్గర 330 సంవత్సరాల క్రితం కట్టిన ఆనకట్ట ను అభివృద్ధిచేయడానికి చర్యలు తీసుకోవాలి . కిన్నెరసాని, ఖమ్మం జిల్లాలో ఒక పెద్ద ప్రాజెక్టు వుంది . దమ్ముగూడెం, సీలేరు నదిపై అభివృద్ధి చేయడానికి వీలుంటుంది . వీటిని కూడా పరిశీలనలోకి తీసుకుంటున్నారా లేదా మంత్రిగారు చెప్పాలి .

శ్రీ తుమ్మల వెంకట రమణారెడ్డి (మెట్‌పల్లి) : అధ్యక్షా శ్రీ పెద్దిరెడ్డిగారు మా జిల్లా మంత్రి . వారు జిల్లా మంత్రిగారు అయినా కూడా కరింనగర్‌కు ఎటువంటి బడ్జెటును కేటాయించకపోయినయకు విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను . చిన్న సూచన చేస్తున్నాను . క్లారిఫికేషన్ కూడా అడుగుతున్నాను . తిరిమల తిరుపతి దేవస్థానం తరువాత అత్యధిక ఆదాయం కలిగిన స్థలం వేములవాడ పుణ్యక్షేత్రం . టూరిజం డెవలప్‌మెంటుగా చేయడానికి అవకాశాలున్నాయా? లేవా? ఇంకొకటి, రామగిరి – శ్రీ సిహెచ్ . విద్యాసాగరరావుగారు కేంద్ర సహాయ మంత్రిగారు రు . 20 లక్షలు వెచ్చింది దానిని అభివృద్ధి చేరిలని ముందుకు వచ్చిన తరువాత కాడా ప్రభుత్వం స్పంధించడం లేదు . కారణం – ఏమిటో మంత్రివర్యులు తెలియచేస్తే బాగుంటుంది .

డా .ఎం .వి . మైసూరారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు గ్లోబల్ విలేజ్ అన్నారు . టెక్నాలజి పెరిగింది అన్నారు . పర్యాటక రంగం అభివృద్ధి చేస్తే రాష్ట్రం అంతటా అభివృద్ధి చెందుతుంది అన్నారు . కాని, అధ్యక్షా, మొన్న ఎంఓయుస్ మీద సంతకాలు చేశామని అన్నారు . వందలాది కోట్ల రూపాయలు విలువగల ఎంఓయులపై సంతకాలు చేసింది . గ్లోబల్

టెండర్సు పిలిచి ఏమైనా సంతకాలు చేశారా? గ్లోబల్ టెండర్సు పిలువకుండా ఎవరు వస్తే వారితో ఎంటర్ అయ్యారని చెపడం – ఇది చాలా అవినీతికి దారి తీస్తుంది. పెద్ద పెద్ద స్థలాలు, మంచి స్థలాలను వారికి ఇచ్చినప్పుడు ఎక్సుపర్టైజేషన్ వుందా లేదాయని విచారించకుండా ఎంవొయులపై సంతకాలు పెట్టారు. పెట్టకూడదని నేను ఒక లెటర్‌ను మంత్రిగారికి వ్రాశాను. ఆ ఎంవొయు సంతకాలు చేసిన దానిలో టరమ్స్ ఏమిటి? కాంట్రాక్టర్సు ఏమిటి అని అడిగితే నాకు రిప్లయి ఏమి వచ్చింది అంటె – డబ్లు డబ్లు డబ్లు ఎ.పి. ఇండియా కామ్ అన్నారు. నాకు అర్థం కాలేదు. కంప్యూటర్ గురించి నాకు తెలియదు. చివరకు ఓపెన్ చేస్తే అందులో ఫరమ్స్ లేవు – డైరెక్టర్సు లేరు.

మ. 2.00

ఎం.వొ.యుల నెంబర్లు మాత్రమే ఉన్నాయి. ఈ విధంగా ఇన్ఫర్మేషన్ వస్తే, పర్యాటక రంగం ఎక్కడకు పోతోందో అర్థం చేసుకోవాలి. ఇప్పుడయినా చెప్పమనండి. ఎన్నిటి మీద సంతకాలు చేశారు, ఏఏ ఫర్మ్స్‌కి చేశారు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎవరు, ఆ సమాచారాన్ని సభ ముందు పెడతారా?

శ్రీ జె. రత్నాకర రావు (బుగ్గారం) : అధ్యక్షా, పెద్దిరెడ్డిగారు మా జిల్లా మంత్రి. చాలా కోట్ల రూపాయలు ప్రకటించారు ఇప్పుడే. గోదావరి పొంగినట్లుగా వారు మాట్లాడే భాష పొంగుతోంది. కరీంనగర్ జిల్లాలో మానేరు డ్యాం కట్టిన చోట టూరిజం డెవలప్‌మెంట్‌కు చాలా అవకాశాలున్నాయి. కానీ ఇప్పటి వరకూ ఒక బోట్ పెట్టారు తప్ప అంతకు మించి చేసింది లేదు. ధర్మపురి పిలిగ్రిమ్ సెంటర్. అక్కడ 6 గదులతో గెస్ట్ హౌస్ ఉంది. దాని గురించి చాలాసార్లు చెప్పాము. మంత్రి గారు కూడా నా ముందే అధికారులతో చెప్పారు. సున్నం వేశారు తప్ప ఏం లేదు. మనుషులు ఉండలేని పరిస్థితిగా ఉంది. అద్దె రు. 100 ఉంది. అట్లాగే కాళేశ్వరం ఉంది. దానిని కూడా అభివృద్ధి పరచాలి. వేములవాడ గురించి చెప్పారు. ఈ మధ్య నేను వెళ్లాను. అక్కడ ట్యాంక్‌లో దుర్వాసన వస్తూ, స్నానం చెయ్యడానికి వీలు లేని పరిస్థితిలో ఉంది. దీపం ఉంది కానీ క్రింద చీకటి ఉందన్నట్లు ఉంది పరిస్థితి. సముద్ర తీర ప్రాంతాలనే కాకుండా, మా ప్రాంతాన్ని కూడా మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని, అభివృద్ధి పరచాలని కోరుతున్నాను.

MS. DELLA GODFREY: Mr. Chairman, Sir, the Government of Andhra Pradesh can very well give advertisement showing Hyderabad as the destiny of the country. I have had an opportunity of working and having the past experience with the tourism industry. I would like to recommend to the Government that there are many tourists who are visiting various places for a specific reason. By giving more advertisements about the weaving items, handicrafts like Pochampally articles, we should encourage these areas particularly pottery which many people are exporting to foreign countries. Special arrangements are needed to be provided for the development of these places just like in Kerala which is called as "the tree zone country" because of its natural beauty. On the same lines, we have to exploit this natural beauty in our State, so that more income can be generated and more employment opportunities can be created. Hyderabad being the destiny of India, we should go on an awareness campaign and also advertise in foreign countries, because in India only Kerala and Rajasthan are on the adds. For the better promotion of tourism industry in our state, the Government should give wide publicity about the historical monuments, museums and sea-cost which is very vast. There are some section of people who are particularly visiting the religious places like historical churches, mosques and monuments in our state. We should be able to better advertise about these places not only in the air-ports but also on the aircrafts and special announcements should be made in the international flights about these tourist important places. As everybody knows, Hyderabad is famous for its 'Biryani' and 'Chapa Pulusu' and many foreign tourists are interesting to visit Hyderabad particularly to see the taste of these dishes. With these few words, I conclude my speech and I thank the Chairman for giving me this opportunity.

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపూర్) : అధ్యక్షా, మంత్రిగారు చాలా ప్రాంతాలను డెవలప్‌మెంట్‌కు తీసుకున్నామని అన్నారు. కానీ అన్ని రంగాలలో వెనుకబడిన అనంతపురం గురించి చెప్పకపోవడం బాధాకరం.

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః చెప్పే అవకాశం ఇవ్వలేదు.

శ్రీ బి. నారాయణ రెడ్డిః అన్ని రంగాలలో వెనుకబడిన మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఉరవకొండలో జంబూద్వీపచక్రం మా ప్రాంతంలో ప్రముఖమైనది. చాలా సార్లు అడిగాము. ఏం చర్యలు తీసుకున్నారు? మా జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ఏ కార్యక్రమాలను చేపడుతున్నారో తెలియచెయ్యాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా అనంతపురం మీద దృష్టి పెట్టాలి. గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిన తిమ్మమ్మ మర్రిమానును పట్టించుకోకపోవడం బాధాకరం. వెంటనే ప్రత్యేకంగా ప్యాకేజిని ప్రకటించి, మా జిల్లాను మోడల్ జిల్లాగా తీసుకుని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డిః అన్ని రంగాలలో వెనుకబడిన మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఉరవకొండలో జంబూద్వీపచక్రం మా ప్రాంతంలో ప్రముఖమైనది. చాలా సార్లు అడిగాము. ఏం చర్యలు తీసుకున్నారు? మా జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ఏ కార్యక్రమాలను చేపడుతున్నారో తెలియచెయ్యాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా అనంతపురం మీద దృష్టి పెట్టాలి. గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిన తిమ్మమ్మ మర్రిమానును పట్టించుకోకపోవడం బాధాకరం. వెంటనే ప్రత్యేకంగా ప్యాకేజిని ప్రకటించి, మా జిల్లాను మోడల్ జిల్లాగా తీసుకుని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, the Minister concerned has laid down various steps which the Government is taking to promote tourism in our State. I have only three clarifications to ask. Has the Minister gone to any tourist centre in Hyderabad particularly Quli Qutub Shahi Tombs where there are no basic facilities? Toilets are not there. Secondly, as to when the Government is opening the Charminar for the general public. Thirdly, there is a big talk that the Old City will be developed as one of the tourist centres and the Minister has gone on record that the Meeralam Tank will be developed on the lines of Lumbini Park and boarding will be provided. I would like to know from the Government as to what steps are being taken in this connection?

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పేది ''మాటలు కోటలు దాటుతున్నాయి, కాళ్లు గడప దాటటం లేదు'' అన్నట్లుగా ఉంది. ఇందాక మిత్రులు ఒవైసీగారు చెప్పారు. హైదరాబాద్ సిటీలో ఉన్న హిస్టారికల్ ప్లేసెస్‌ను మంత్రిగారు ఎప్పుడూ విజిట్ చెయ్యలేదు కానీ అంతర్జాతీయ యాత్రలు మాత్రం చాలా చేస్తారు. మంత్రిగారు ప్రపంచమంతా తిరుగుతున్నారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లకు అటెండ్ అయి, చాలా చోట్ల తిరిగి వచ్చారు. వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఇంత వరకు ఎటువంటి చర్యలు టూరిజం అభివృద్ధికి తీసుకోలేదు. దానికి ప్రత్యేక కారణం ఏమంటే, మంత్రిగారు టూర్స్‌కు పోతే, అక్కడ జరిగే కాన్ఫరెన్స్‌లలో జరిగిన విషయాలపై సరైన అవగాహన చేసుకునే పరిస్థితి లేదు. కనుక వారు టూర్స్‌కి వెళ్లినప్పుడు ఎక్కువ సమయం అయినా గడపాలి లేదా అనుభవం గల వారిని వెంట తీసుకుపోతే, వచ్చిన తరువాత ఆ టూర్ అనుభవం పనికి వస్తుంది. తద్వారా ఈ రాష్ట్రానికి లాభం కలిగే అవకాశం ఉంటుంది. ఈ రోజున టూరిజం డెవలప్‌మెంట్‌ను గ్రోత్ ఇంజన్‌గా చేశామన్నారు.

మ. 2.10

మొదలు మీ మైండ్ సెట్ ఛేంజ్ చేయండి. Merely identifying it as growth engine will not help to promote tourism in the State. ఈ రోజు టూరిజంను ప్రైవేటైజ్ చేస్తాము అంటున్నారు. When there is no inflow of tourists which entrepreneur will come and invest in tourism ? మీరు ఇప్పుడు ఉన్న ఫెసిలిటీస్‌తో సరిగా అయినా మార్కెట్ చేయండి. ఆ మార్కెటింగ్ చేయడానికి మీరు ప్రభుత్వం తరఫున చేస్తున్నారు. చాలా సంవత్సరాల నుంచీ చేస్తున్నా అది సాధ్యపడలేదు. You could not develop Charminar, Golconda and so many other historical places in Hyderabad. అది ప్రభుత్వంతో సాధ్యపడడం లేదు కాబట్టి ఇప్పటికైనా మీరు లోకల్‌గా టూరిస్ట్ ఏజెంట్స్‌ను, టూరిస్ట్స్ గైడ్స్‌కు,

ట్రావెల్ ఏజెంట్స్‌కు అప్పచెప్పండి. కంట్రోలు మీ దగ్గర పెట్టుకోండి. పబ్లిక్ డైలీ హైదరాబాదుకు ఫ్లైట్స్‌లో కాని, ట్రైన్స్‌లో కాని వస్తుంటారు. You cannot market it. You give a brochure to the persons at the railway-stations and airport as to what are the tourist facilities available in the State of Andhra Pradesh. ఇటువంటి కార్యక్రమాలు జరగడం లేదు. ఐ యామ్ జస్ట్ కమింగ్ టు ది డిస్ట్రిక్ట్ లెవల్. జిల్లా స్థాయిలో కలక్టర్ గారిని చైర్మన్‌గా డిస్ట్రిక్ట్ టూరిస్ట్ ప్రమోషన్ బోర్డు ఏర్పాటు. స్టేట్ ప్రమోషన్ బోర్డు పరిస్థితి ఎట్లా ఉందో డిస్ట్రిక్ట్ ప్రమోషన్ బోర్డు లో పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. డిస్ట్రిక్ట్ ప్రమోషన్ బోర్డులో మీరు జిల్లా శాసన సభ్యులను మిగతా వారిని ఇన్‌క్లూడ్ చేయండి. అదే విధంగా ఆ జిల్లా ట్రావెల్ ఏజెంట్స్‌ను ఇన్వాల్వ్ చేయండి. ఆ జిల్లాకు సంబంధించి ఎప్పుడైతే ఫీడ్‌బ్యాక్ వచ్చిందో దానిని మార్కెట్ చేయడానికి వీలు అవుతుంది కాబట్టి అటువంటి ఆలోచనలు మీ దగ్గర ఉన్నాయా?

చివరగా, ఈ రోజు గోదావరి నదికి సంబంధించి హిస్టారికల్ ప్లేస్ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణా జిల్లాల్లో ల్యాండ్ మార్క్. అక్కడ అనేకమైన ఫెసిలిటీస్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. అది క్రియేట్ చేసే ఆలోచన ఉందా? సిద్దుల గుట్ట ఆర్మూర్‌లో బుద్ధిస్ట్ ప్లేస్ దానిని కూడా పిలిగ్రిమ్ సెంటర్‌గా ఉంది. దానిని కూడా కన్సిడర్ చేసి డెవలప్ చేయండి.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: గౌరవ సభ్యులు రామాయణం అంతా విని రాముడికి సీత ఏం కావాలి అన్నట్లుగా ఉంది. నేను మొదలే చెప్పాను. 53 సంవత్సరాల నుంచీ మనం ఈ సెక్టార్‌ని నెగ్లెక్ట్ చేయడం జరిగింది. భారత దేశంలోనే టూరిజం సెక్టార్‌ను నెగ్లెక్ట్ చేశాము. అందుకు ఎవరూ అతీతులు కారు. మన రాష్ట్రంలో 2, 3 సంవత్సరాల నుంచీ దీనిని ప్రమోషన్ చేయడం కొరకు ఒక ప్రత్యేకమైన ప్రణాళిక ద్వారా ప్రభుత్వం చేసిన ఎఫర్ట్స్ వల్ల గత సంవత్సరం నుంచీ ఏ ప్రాజెక్ట్ అయితే మార్కెట్ చేయాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చ క్రియేట్ చేయాలని చెప్పి ప్రయత్నం చేశామో దానికి వచ్చిన రెస్పాన్స్ చెబితే దానిని కనీసం అప్రీషియేట్ చేసే మైండ్ సెట్ లేకపోవడం చాలా బాధాకరం. సురేష్‌రెడ్డి గారికి బహుశా నా కంటే ఇంగ్లీషు బాగా మాట్లాడవచ్చు. తనకు తాను తెలివిగలవాడిని అని సర్టిఫై చేసుకోవడం ఎదుటి వ్యక్తికి ఏమీ తెలియదు అనే పద్ధతిలో వారు వ్యాఖ్యానం చేయడం చాలా బాధాకరం. ఎవరి యొక్క సలహాలు తీసుకోవాలి? ఎవరిని కన్సల్ట్ చేయాలి అన్న సంగతి మాకు తెలియదా? I am coming to the district level.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- మినిస్టర్ గారు తప్పుగా అర్థం చేసుకున్నారు.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- నేను చెప్పిన తరువాత మాట్లాడండి. What I understood I am telling. If I am wrong please correct it. సేమ్ మీనింగ్ వచ్చేట్లుగా మాట్లాడారు. మాకు అవగాహన లేనట్లుగా మాట్లాడారు. Let me allow to explain and later you can seek clarification.

SRI K.R. SURESH REDDY: మినిస్టరు గారు నేను చెప్పిన దానిని తపగా అర్థం చేసుకున్నారు. కాబట్టి I want to set the record straight. I do not have any ill-feeling against the Hon'ble Minister for Tourism. As a matter of fact, I was trying to encourage the Hon'ble Minister. నేను చెప్పేది విదేశాలలో పర్యటించిన తరువాత ఎవరైనా సరే – పెద్ది రెడ్డి గారు టూరిజం మినిస్టర్‌గా పర్యటించిన మాట అనడం లేదు. టూరిజం మినిస్టర్‌గా గతంలో ఎవరు ఉన్నా వారు విదేశాలు పర్యటించి వచ్చిన తరువాత – ఇప్పుడు ఇంటర్నేషనల్ టూరిస్టు మీటింగ్ బెర్లిన్‌లో జరిగింది. మీరు

వెళ్లారు. డబ్ల్యుటిఎమ్ సదస్సు లండన్‌లో జరిగింది. అటువంటి అంతర్జాతీయ సదస్సులు జరిగినప్పుడు మీరు ఆ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మీరు ఎందుకు వెళుతున్నారు అని నేను అడగడం లేదు. ఆ మీటింగుకు వెళ్లి వచ్చిన తరువాత Whatever information or knowledge or experience that you have gathered from there అది టూరిజం డెవలప్‌మెంట్‌లో కనపడడం లేదు. That has been going on. కాబట్టి మీరు వెళ్లేటప్పుడు కాస్త ఎక్స్‌పీరియన్స్ ఉన్న వారిని మీ వెంట తీసుకు వెళ్లమని చెప్పాను.

శ్రీ ఇ. పెదిరెడ్డి:– వారు అంత సింపుల్‌గా మాట్లాడి ఉంటే నేను రెస్పాండ్ కావలసిన పని లేదు.

(Interruptions)

మాటలు కోటలు దాటుతాయి, కాళ్లు గడప దాట లేదు అన్నారు. 50 సంవత్సరాల నుంచీ నిజంగా మాటలు మాత్రం కోటలు దాటిన మాట నిజం. కాళ్లు గడప దాటని మాట నిజం. సంవత్సర కాలంలో వచ్చిన ఇన్వెస్ట్‌మెంట్ తప్పు అంటే చెప్పమనండి. అది మంచి రెస్పాన్స్ కాదు అనుకుంటే మీరు చెప్పండి. ఫర్వాలేదు. ఈ దేశంలో ఇంతకంటే ఏ రాష్ట్రంలోనైనా ఇన్వెస్ట్‌మెంట్ మన రాష్ట్రం కంటే ఎక్కువ వచ్చి ఉంటే చెప్పమనండి. 13 సంవత్సరాల నుంచీ ప్రయత్నం చేస్తున్నా కూడా ఇంతవరకు ప్రైవేట్ ఇన్వెస్టుమెంట్ తీసుకురాలేకపోయారు.

(అంతరాయం)

Owaisi garu, I am coming to you. గౌరవ శాసన సభ్యులు చాలా మంది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు అని చెబుతున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు అన్నది మనం అర్థం చేసుకుని ఇవ్వాళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం కోసం ఇన్వెస్ట్‌మెంట్ గురించి ప్రయత్నం చేస్తున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆల్‌రెడీ ఉంది, మనం చాలా పవర్‌ఫుల్‌గా ఉన్నాము, ఎక్కడకు వెళ్లినా బ్రహ్మాండమైన గెస్ట్‌హౌస్‌లు ఉన్నాయి అని మనం ఎక్కడా చెప్పుకోలేదు. అందుకని మినిమమ్ ఎమినిటీస్ క్రియేట్ చేయడానికి మనం ప్రయత్నం చేస్తున్నాము అని మనవి చేస్తున్నాను.

వెంకటరమణా రెడ్డి గారు అసెంబ్లీకి వస్తూనే విచారం వ్యక్తం చేయడానికి వచ్చినట్లు ఉన్నారు. మొదలు, మొదలే విచారాన్ని వ్యక్తం చేశారు. నర్సింహయ్య గారు మొదలే అన్నారు. ఇది ఒక ఎంటర్‌టైన్‌మెంట్, లక్జూరియస్ సెక్టార్. హార్డ్ ఎర్నింగ్ మనీ, ప్రజల మనీ మనం ఈ సెక్టార్‌లో ఖర్చు పెట్టడం సమంజసం కాదు. ఇంకా ప్రైవేట్ సెక్టార్‌లు చాలా ఉన్నాయి. గవర్నమెంట్ కౌంటర్ గ్యారంటీ లేకుండా, మనకు నష్టం లేకుండా ఆదాయం రాగలిగే పరిస్థితి చేయాలి. వేస్ట్ ల్యాండ్స్ ఉన్నట్లయితే అక్కడ ఇన్వెస్ట్ చేయడానికి ప్రైవేటు వారు ముందుకు రాగలిగితే అక్కడ ప్రయత్నం చేయమని ఈ శాఖ ద్వారా ప్రయత్నం చేయమని చెప్పాము. దానిని ఆధారంగా చేసుకుని ఇప్పటి వరకు ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయని, అది ప్రభుత్వ ధనం కాదు అని గౌరవ సభ్యులు అర్థం చేసుకుంటే మంచిది అని మనవి చేస్తున్నాను. అది ఏదో రు.1000 కోట్లు ప్రభుత్వం బడ్జెటు నుంచి మంజూరు అయినట్లు మాకు ఏమీ ఇవ్వలేదు, మాకు ఏమీ ఇవ్వలేదు అని మాట్లాడడం సరయినది కాదు. ప్రతి జిల్లాలో కూడా ఆ జిల్లాలో ఉన్నటువంటి ఎక్కడైతే ప్రైవేటైజేషన్‌లో ఇన్‌కమ్ ఇన్వెస్ట్ చేయడానికి రాగలిగిన ప్రతి దగ్గరా కూడా మనం ప్రాజెక్టు టేకప్ చేయడానికి అన్ని అధికారాలు ఇవ్వడం జరిగింది. కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలలో ఇన్వెస్టర్స్ ముందుకు వస్తున్నారు. మనకు ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్ కాని, మనకు ఉన్న సిట్యుయేషన్‌ను బట్టి – ఒకసారి ఆ సిట్యుయేషన్‌కు అలవాటు పడిన తరువాత, అక్కడ ఇంప్రూవ్‌మెంట్ జరిగిన తరువాత, ఫ్లోయింగ్ ఎక్కువ అయినప్పుడు క్రమ క్రమంగా ఇంకొక సెక్టార్‌కు అది ఎక్స్‌పాండ్ అవుతుంది తప్ప ఓవర్‌నైట్ అంతటా రాదు. ఎవరైనా ప్రైవేట్ పర్సన్స్ వస్తే జబర్దస్తీగా వారిని అక్కడ ప్రాజెక్టు పెట్టమని చెప్పడంలో అర్థం లేదు అని చెప్పి గౌరవ సభ్యులు అర్థం చేసుకుంటే మంచిది. ఆ విధంగా వరంగల్ కూడా స్పెషల్ టూరిజం క్రింద డిక్లేర్ చేశాము. అక్కడ కొన్ని ప్రాజెక్టులు అడ్వర్టయిజ్ చేసినప్పుడు ఎవరూ ముందుకు రాలేదు. దయాకర రావు గారు అన్నట్లు మినిమమ్

ఎమినిటీస్ క్రియేట్ చేయడం కోసం అక్కడ హిస్టారికల్ ఇంపార్టెన్స్ ప్రతిబింబింప చేయడం కోసం శిల్పారామం కాన్సెప్ట్‌లో గ్రామీణ వాతావరణాన్ని క్రియేట్ చేయాలి అనుకుంటున్నాము. థౌజెండ్ పిల్లర్ టెంపుల్ దగ్గర లైట్ అండ్ సౌండ్ మ్యూజిక్ పెట్టాలని, హిస్టరీ అంతా చక్కగా పబ్లిక్‌కు తెలియజేసే విధంగా పెట్టాలని అనుకుంటున్నాము.

ప్రభుత్వ పరంగా బడ్జెటు ప్రావిజన్‌లో సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్‌కు అనుబంధంగా కొన్ని ప్రాజెక్టులు టేకప్ చేసి పబ్లిసిటీ ఇవ్వాలని, అదే విధంగా ట్రేడ్‌ఫేర్‌కు మార్కెట్ చేసుకునేటువంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని అనుకుంటున్నాము. చాలా మంది పిల్‌గ్రిమ్ టెంపుల్స్‌కు టూరిజానికి ముడిపెట్టి మాట్లాడుతున్నారు. పిల్‌గ్రిమ్ సెంటర్స్ ధర్మాదాయ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోకి వస్తాయి. రిలేటెడ్ గా మనం డెవలప్ చేసుకోవడానికి వీలవుతుంది. హైదరాబాదులో టూరిజం ఆర్గనైజేషన్ వారు చార్మినార్ ఫెసిలిటీస్ గురించి ఆల్‌రెడీ వాస్తుశిల్పి కన్సల్టన్సీ ద్వారా ఒక రిపోర్టు తీసుకోవడం జరిగింది. అక్కడ బైపాస్ రోడ్ వర్క్ స్టార్ట్ చేయడం జరిగింది. అంత మంచి మాన్యుమెంట్ వైబ్రేషన్స్ వల్ల ఎక్కువగా బస్‌లు పోవడం, రావడం వల, భవిష్యత్తులో చార్మినార్ కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ మధ్య కాలంలో ఒక చిన్న పిల్లర్ క్రింద పడడం కూడా నేను గమనించాను. టూంబ్స్‌లో చాలా వరకు ఎమినిటీస్ లేవు. ఆర్క్యాలాజికల్ డిపార్టుమెంట్ ఆధ్వ ర్యంలో ఉన్న విషయం అందరికీ తెలుసు. వాటి నుంచి పర్మిషన్ తీసుకుని దానిని రెనోవేట్ చేసే ప్రయత్నం జరుగుతోంది. I am admitting that there are some historical places where there are no amenities. వాటిని మనం అర్థం చేసుకొవలసిన అవసరం ఉంది అని మనవి చేసుకుంటున్నాను.

అదే విధంగా మీరాలం ట్యాంకు, హుస్సేన్‌సాగర్ వాటర్ స్పోర్ట్స్ ఉన్నాయో నాన్ పొల్యూటెడ్ ఎక్కువ ఫ్రెండ్లీ రిలేటెడ్ ప్రాజెక్టులను వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీని ఇంప్రూవ్ చేయడం కోసం అన్ని చర్యలు చేపట్టడం జరిగింది అని మనవి చేస్తున్నాను. మైసూరా రెడ్డి గారు ఎమ్ఓయుల గురించి మాట్లాడారు. నేను మొదలే చెప్పాను. చాలా వరకు మన ప్రాజెక్టులు వరల్డ్ బ్యాంక్ టూరిజం ఆర్గనైజేషన్ ఇచ్చిన కన్సల్టన్సీ రిపోర్ట్సు ప్రకారం అడ్వర్టయిజ్ చేసినప్పుడు ఒకరి కంటే ఎక్కువ ఎవరు పోటీ పడ్డారో ఆ ప్రాజెక్టులను నిలబెట్టుకోలేరని ఎమ్ఓయులు అగ్రిమెంటు చేయలేదు. మేము అడ్వర్టయిజ్ చేయనివి, మా ఆలోచనలో లేనివి వారి ఓన్ క్రియేటివిటీతో, వారి ఓన్ ఇంటరెస్టుతో, వారి ఓన్ కాన్సెప్ట్‌తో, ప్లాన్స్‌తో ముందుకు వచ్చి ఇన్వెస్టు చేస్తాము అని ముందుకు వచ్చిన వారితో స్టిప్యులేటెడ్‌గా ప్రభుత్వం ఏదైతే కోరుతున్నారో అది ఇవ్వడానికి సిద్ధంగా ఉండి, ప్రభుత్వం దగ్గర నుంచి ఎలాంటి గ్యారంటీ అవసరం లేదు అనే ఒక ఆలోచనా విధానంతో వచ్చిన వారితో మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ చేసుకోవడం జరిగింది. చేసుకుని వెంటనే వారికి ఆ ప్రాజెక్టులు ఇవ్వడం జరిగింది.

మ. 2.20

కమర్షియల్ యాక్టివిటీస్‌కు సంబంధించి క్రిసిల్‌కు గాని, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌కు గాని యిచ్చి , వారి ఒపీనియన్ తీసుకున్న తరువాత , అదర్ ప్రాజెక్టుల లాగానే ఇవ్వడం జరుగుతుంది. ట్రాన్స్‌పరెంట్‌గా వున్నప్పుడే ఆ ప్రాజెక్టులను యివ్వడానికి వీలవుతుంది. ఎంఒయులకు సంబంధించిన డిటెయిల్స్ సర్క్యులేట్ చేయడం జరుగుతుంది. ఇందులో దాపరికం వుండవలసిన అవసరం లేదు. ప్రాజెక్ట్ స్టకప్ అవుతే టూరిజం ప్రమోషన్ దెబ్బతింటుంది. ఈ కార్యక్రమాన్ని ట్రాన్స్‌పరెంట్‌గా చేపట్టడం జరుగుతుంది. గౌరవసభ్యుల సూచనలను స్వీకరించడం జరుగుతుంది. భవిష్యత్తులో అన్ని ఎమినిటీస్ కలిగించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చేసింది మంచి అయినప్పుడు అప్రిషియేట్ చేయవలసిన అవసరం వుంది. కరీంనగర్ జిల్లాలోని వేములవాడలో త్రీ స్టార్ హోటల్ నిర్మాణం ఈ రకంగా ప్రతి జిల్లాలో ఐదారు ప్రాజెక్టులను ఐడెంటిఫై చేశాము. గంట సమయం యిస్తే జిల్లాల వారీగా చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరిస్తాను అంటే వద్దని, యిప్పుడు అది చెప్పలేదు, యిది చెప్పలేదని అంటున్నారు. అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి, అదిలాబాదు జిల్లాలోని బాసర, మహబూబ్ నగర్ జిల్లాలోని పిల్లలమర్రి, కడప జిల్లాలోని

అన్నమయ్య టెంపుల్, వేములవాడ, అరకు, ఈ రకంగా చాలావరకు ఐడెంటిఫై చేయడం జరిగింది. ఫేజ్డ్ మ్యానర్‌లో డెవలప్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లుగా టూరిజం కార్పొరేషన్‌కు గత 24 సంవత్సరాలుగా ఏ సంవత్సరం కూడా రెండున్నర కోట్ల రూపాయల టర్న్‌ఓవర్ రాలేదు. కానీ ఈ ఒక్క సంవత్సరంలో మా అనుభవం ద్వారా, నిర్ణయాల ద్వారా రు. 10 కోట్ల టర్న్‌ఓవర్ పొందడం జరిగింది. వచ్చే సంవత్సరం రు. 15 కోట్లకు టర్న్‌ఓవర్ పెంచగలమని మనవి చేస్తున్నాను. సభ్యులందరి సహకారంతో ప్రాజెక్ట్ ప్రమోషన్ కొరకు కృషి చేయడం జరుగుతుంది. అనంతపురం జిల్లాను టూరిజం పరంగా డెవలప్ చేయడం కోసం అన్ని ప్రయత్నాలు జరుగుతాయని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The remaining third item under Rule 304 and the matters under Calling Attention are postponed. Now, the House is adjourned to meet again at 4.30 P.M today.

(The House then adjourned at 2.23 P. M to meet again at 4.30 P.M)

**-----**

( సభ తిరిగి సాయంత్రం 4.30 ని.లకు సమావేశమయింది.)

( అధ్యక్ష స్థానంలో గౌరవ ఉపసభాపతి ఉన్నారు)

**చట్టబద్ధ తీర్మానము**

**2000, హైదరాబాదు నగరపాలక సంస్థల (రెండవ సవరణ) ఆర్డినెన్సును తీర్మానిస్తూ**

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Hyderabad Municipal Corporation (Second Amendment) Ordinance,2000, promulgated by the Governor on 15th October,2000."

MR.DEPUTY SPEAKER: Statutory resolution moved.

**ప్రభుత్వ బిల్లు**

## 2001, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు 2/2001)

SRI B.V.MOHAN REDDY(DEPUTISING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, on behalf of the Minister for Municipal Administration, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill,2001 be taken into consideration.

MR.DEPUTY SPEAKER: Motion moved.

I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఎన్నికలు జరగనటువంటి మున్సిపల్ కార్పోరేషన్స్‌కు నియమింపబడిన స్పెషలాఫీసర్ల కాలపరిమితి అయిపోతున్నందున, వారి యొక్క కాల పరిమితి ఒక సంవత్సరం పాటు పొడిగించేందుకు వీలు కల్పిస్తూ ఈ బిల్లును తీసుకొని రావడం జరుగుతున్నది......

శ్రీ పై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ రోజు కన్సిడరేషన్‌లోకి తీసుకొంటున్న మూడు బిల్లుల్లో రెండు బిల్లుల కాన్సెప్ట్ ఒక్కటే. మున్సిపల్ కార్పోరేషన్స్ మరియు మున్సిపాల్టీల యొక్క స్పెషలాఫీసర్ల కాలపరిమితి పొడిగేంచుందుకు సంబంధించిన బిల్లులు . అంచేత ఈ రెండు బిల్లులను ఒకేసారి మూవ్ చేసి కన్సిడరేషన్‌లోకి తీసుకొంటే మనకు టైమ్ సేవ్ అవుతుంది. మూడవ బిల్లును సెపరేట్‌గా డిస్కస్‌కు తీసుకొంటే బాగుంటుంది. అందుకు గౌరవ సభ్యులు అంగీకరిస్తే, ఇట్ కెన్ బీ డన్.

(శ్రీ డి.నాగేందర్ నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Mr.Nagender, no direct talk like that. If you want to talk, you ask for the mike. I will give you. You are a senior member of the House.

SRI Y.RAMAKRISHNUDU: He is in the middle of the seniority.

MR. DEPUTY SPEAKER; What is proposed by the Minister is, రెండు బిల్లుల యొక్క కాన్సెప్ట్ ఒకటే కాబట్టి రెండు బిల్లులను కలిపి తీసుకొంటే బాగుంటుంది అంటున్నారు. రెండవ బిల్లుకు కూడు మీరు (శ్రీ ఎన్.రఘువీరారెడ్డినుద్దేశించి) స్టాటిట్యూరీ రిజల్యూషన్ ఇచ్చారు. కాబట్టి దానిని మీరు మూవ్ చేస్తే, రెండు బిల్లులను ఒకేసారి తీసుకోవచ్చు . అగ్రీయబులా?

## చట్టబద్ధ తీర్మానము
## 1. 2000, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (ముడవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

SRI N.RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance,2000, promulgated by the Governor on 15th October,2000."

MR.DEPUTY SPEAKER: Statutory resolution moved.

## ప్రభుత్వ బిల్లు
## 2. 2001, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు 3/2001)

SRI B.V.MOHAN REDDY,DEPUTISING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, on behalf of the Minister for Municipal Administration, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill,2001 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved.

You can explain the salient features in one line.

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుల యొక్క ప్రధాన ఉద్దేశ్యం మీకు తెలుసు, గౌరవ సభ్యులందరికీ తెలుసు. మున్సిపల్ కార్పోరేషన్స్‌ల్లో కాని, మున్సిపాల్టీల్లో గాని నియమింపబడిన స్పెషలాఫీసర్ల కాలపరిమితి అయిపోతున్నది. కాబట్టి వారి యొక్క పదవీ కాలపరిమితిని మరొక సంవత్సరం పెంచేందుకు గాను ఈ బిల్లులను ఇప్పుడు ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ పురపాలక కార్పోరేషన్స్ చట్టం,1955 యొక్క సెక్షన్ 70-జి ,సబ్ సెక్షన్ 1కు అమెండ్‌మెంట్ తీసుకొనిరావడం జరిగింది. ఈ బిల్లుకు ముందు అసెంబ్లీ సమావేశాలు జరగని కారణంగా 15 అక్టోబరు,2000వ తేదీన ఒక ఆర్డినెన్స్ ద్వారా 30,సెప్టెంబరు,2000 నుండి ఒక సంవత్సరం పాటు హైదరాబాద్, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్స్ యొక్క స్పెషలాఫీసర్ల యొక్క పదవీ కాలపరిమితిని పొడిగిస్తూ ఆర్డినెన్స్‌ను తీసుకొని రావడం జరిగింది. అదే విధంగా మున్సిపాల్టీలకు సంబంధించి హిందూపూర్, తిరుపతి మున్సిపాల్టీల యొక్క స్పెషలాఫీసర్ల యొక్క కాలపరిమితి కూడ ముగుస్తున్న కారణంగా దానిని కూడ 27-9-2000 నుండి మరో సంవత్సరం పొడిగించేందుకు గాను ఈ అమెండ్‌మెంట్ బిల్లును తీసుకొని రావడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు జరగని కారణంగా 15 అక్టోబరు,2000వ తేదీన ఆర్డినెన్స్‌ను జారీ చేయడం జరిగింది, దాని స్థానే ఇప్పుడు ఈ అమెండ్‌మెంట్ బిల్లును తీసుకొని రావడం జరిగింది. కాబట్టి ఈ రెండు బిల్లులను గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి .నాగేందర్ :- ఆనరబుల్ డెప్యూటీస్పీకర్, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత పది సంవత్సరాల నుండి హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌కు ఎన్నికలు జరిపించమని కోరుతూ ఈ శాసనసభలో ఎన్నోసార్లు చర్చించి, ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. గతంలో కూడ ఇటువంటి అమెండ్‌మెంట్ బిల్లులను ఇప్పటి ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గారు గతంలో మున్సిపల్ శాఖా మంత్రిగా ఉండి ప్రవేశపెట్టడం జరిగింది. స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు స్థానిక సంస్థలు బలోపేతం కావాలని, స్వయం పరిపాలన చేసుకోవాలని చెప్పి, 73,74 వ రాజ్యాంగ సవరణలు తీసుకొని రావడం జరిగింది. దురదృష్టవశాత్తు, అధికార

పక్షానికి తెలుసో లేదో, లేక అధికారులు సరైన సమాచారం ఇస్తున్నారో లేదో తెలియదు కాని it is a Constitutional obligation. స్థానిక సంస్థల్లో అధికారుల యొక్క అధికార దుర్వినియోగాన్ని అరికట్టే ఉద్దేశ్యంతో, వారి మీద ఒక చెక్ ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధులను ఎన్నుకొంటున్నాం . హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క స్పెషలాఫీసర్ పదవీ కాలాన్ని గత పది సంవత్సరాలుగా మీరు పొడిగిస్తూ వస్తున్నారు, ఎవరు అధికారంలో ఉన్నా. నేను తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను– హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించడానికి మీరు ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నిజంగా మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం, విశ్వాసం ఉంటే ఇప్పటికైనా ఎన్నికలు నిర్వహించవలసిన గురుతర బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. కాని ఎన్నిసార్లు, ఎన్ని సందర్భాల్లో మేము ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినా పెడచెవిన పెడుతున్న సంగతి మీకు తెలియంది కాదు. ఇక్కడే కాదు రాజమండ్రిలోకూడ అదే పరిస్థితి. అక్కడ స్పెషలాఫీసర్ ఉన్నందువల్ల ఎన్నో అవినీతి అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ అన్నీ కుంటుపడుతున్నాయి. వీటిన్నింటి గురించి ఆలోచించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది.

సా. 4.40

అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉన్నప్పటికీ 10 సంవత్సరాల వరకే స్పెషలాఫీసరు పదవిని ఎక్స్టెండ్ చేయడానికి మనకు గడువు వుంటుంది. మరి 10 సంవత్సరాలు పూర్తి కాలేదా అన్నది నా సందేహం. పది సంవత్సరాలు పూర్తయితే కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషనును దృష్టిలో ఉంచుకోకుండా ఎందుకు ఇగ్నోర్ చేస్తున్నారు? గతంలో సుప్రీం కోర్టు డైరెక్షను ఇచ్చింది ఎన్నికలు జరపాలని. వారు కేటగారికల్‌గా మెన్షన్ చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని సుప్రీంకోర్టు డైరెక్షను ఇస్తే ఈ ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. అధ్యక్షా, నేను తమరి ద్వారా అడుగుతున్నాను, This Government is taking this House for a ride. ఎందుకు చెబుతున్నానంటే, అధికారం వారి చేతిలో ఉందని, సంఖ్యా బలం ఎక్కువని, ఈ బిల్లు పాస్ చేసుకుంటున్నారని మా పార్టీ తరపున త్రితంసారి కేటగారికల్‌గా చెప్పాము. వ్యతిరేకిస్తున్నామని చెప్పాము. స్పెషలాఫీసరును వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పాము. కాని మీరు ప్రజా ప్రతినిధులమైన మమ్మల్ని లెక్కచెయ్యలేదు.

ఇప్పుడు మునిసిపల్ మినిస్టరు గారి ప్లేస్‌లో ట్రాన్స్‌పోర్టు మినిస్టరు గారున్నారు. ఆయన ఏం ఎష్యూరెన్సు ఇస్తారో మాకు తెలియంది కాదు. చివరగా ఒక మాట చెబుతారు. ముహూర్తం అని చెప్పనక్కర లేదు, మీకు అర్థమైపోయి ఉంటుంది.

హైదరాబాదు సిటీలో పరిస్థితి చూడండి. నిన్న ఒక చిన్న వర్షం పడితేనే విద్యానగరు రోడ్సు అస్తవ్యస్తం అయ్యాయి. ఇళ్లు కూలిపోయాయి. అక్కడ ఎన్నికైన ప్రజా ప్రతినిధులుండి వుంటే అక్కడి స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించేవారు. ఆ సమస్యలు పరిష్కరించేవారు. కాని అధికారులు మాత్రం ఎవరు పవర్‌లో ఉంటే వారి మాటే వింటారు. ఇది రెగ్యులర్ ప్రాక్టీస్. దీనిని తప్పుపట్టే పని లేదు. ఎవరు అధికారంలో ఉంటే వారి చుట్టూ తిరిగే ఒక బ్యాడ్ ప్రాక్టీస్ మన దగ్గర అమలులో ఉంది. దీనిని తప్పించాలంటే లోకల్‌బాడీస్ ఎన్నికలు జరిపించాలి. ఆ విధంగా వచ్చిన ప్రజా ప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాల గురించి పట్టించుకుంటారు. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఇంతకుముందే చెప్పాము, జంటనగరాలలో సమస్యల గురించి అందరికీ తెలుసు. మీకూ తెలుసు. మీరు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన వారే. జంట నగరాల ప్రజల ఆవేదన మీకు తెలుసు. వీరి ఇబ్బందులు, సమస్యలు ఇంతా అంతా కాదు. పైన కనిపించే రోడ్సును చూపించి, స్ట్రీట్ లైట్సును చూపించి, క్లీన్ అండ్ గ్రీన్ కింద అభివృద్ధి కార్యక్రమాలను చూపించి జంటనగరాలు బాగుపడిపోతున్నాయని అనుకుంటే అది కేవలం మీ భ్రమ. వీటిని బట్టి అభివృద్ధి చేస్తున్నారని మేము అనుకోవడం లేదు. జంటనగరాల ప్రజలూ అనుకోవడం లేదు. తమరి ద్వారా మంత్రి గారిని కోరేది, మీరు పెట్టిన బిల్లును ఉపసంహరించుకోండి. ఎందుకంటే జంటనగరాలలో ఉన్న సమస్యల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే, లోకల్

బాడీస్ మీద, ప్రజాప్రతినిధుల మీద విశ్వాసం ఉంటే, ప్రజాస్వామ్యం మీద నమ్మకం, విశ్వాసం ఉంటే ఎన్నికలు జరిపించండి. లోకల్ బాడీస్, మునిసిపల్ ఎన్నికలు జరిపితే, మెజారిటీ మీకు వస్తే అప్పుడు చెప్పుకోండి, హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్‌గా డామినేషనులో ఉందని. ఎన్నికలు జరపకుండా, కేవలం అధికార పార్టీకి సంఖ్యాబలం ఉందని, అదే బలమని అనుకుంటే చివరకు ఎక్కడకు దారి తీస్తుందో ఆలోచించండి. మంత్రి గారిని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

అయ్యా సీతారాం గారూ, మునిసిపల్ మినిస్టరుగా మీరిచ్చిన కమిట్‌మెంట్సు నిలుపుకోలేదు మీరు. జంటనగరాలకు నీరివ్వక పోతే చెవి పట్టుకోమన్నారు.

అధ్యక్షా, జంటనగరాల ప్రజల సమస్యలు అంతా ఇంతా కాదు. కాబట్టి మీరు పెడుతున్న ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. కాబట్టి ఉపసంహరించుకోండి. జంట నగరాల ప్రజల సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి వుంటే వెంటనే ఎలక్షను జరిపించండి. జంటనగరాలలో మంచి నీటి సమస్య చాలా ఎక్కువగా వుంది. త్రాగడానికి నీళ్లు లేవు. వచ్చినా పొల్యూటెడ్ వాటర్ వస్తోంది. ఎప్పుడో నిజాం కాలంలో వేసిన పైపులివి. నిన్నో మొన్నో స్పోర్ట్సు మినిస్టరు గారు చెబుతున్నారు, రూ.160 కోట్లతో స్పోర్ట్సు డెవలప్ చేస్తున్నామని. రూ.149.50 కోట్లతో సింగూరు వాటర్ తెస్తున్నామని చెప్పారు. రూ.149 కోట్లు అవసరం లేదు, జంటనగరాలకు రూ.160 కోట్లు ఇస్తే డ్రింకింగ్ వాటర్ సమస్య తీరుతుంది. ఆలోచించండి. జంటనగరాల ప్రజలు తీవ్రమైన సమస్యలనెదుర్కొంటున్నారు. వారిని కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉంది. ప్రజల విషయం ఆలోచించండి. ప్రజల సమస్యను పట్టించుకోనందున, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. దీనిని ఉపసంహరించుకోవాలని కాంగ్రెసు పార్టీ తరపున నేను డిమాండు చేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr.Deputy Speaker Sir, more than ten years have passed since elections to Municipal Corporation of Hyderabad have been held. In the statement and objects and reasons of this Bill in para 3 the Government says that elections could not be held for want of delimitation of wards and division of Corporation wards. This is totally false, Sir. In fact I would say that by dong this, the Government is trying to mislead the people. They are denying the people the lawful right to have their locally elected representatives to solve the local problems. I want to draw your attention to the fact that in November,2000 new delimitation of wards was done by Municipal Corporation of Hyderabad and the notices were affixed at all concerned Circle Offices including Municipal Comissioner's Office and the people were asked to file objections, if any, against the delimitation work. M.I.M. was the only party to file objections. B.J.P. was also there. We have filed our objections.

SRI D.NAGENDER: I too filed.

SRI ASADUDDIN OWAISI: O.K., he alone has filed. We have filed our objections. A final date was given. In fact the final list was also published showing what are the wards. We were also shown how areas were cut down. Mr.Deputy Speaker Sir, my party had filed a writ in the High Court of A.P., requesting for the formation of wards to be based proprtionately. A bench-mark was given. The Commissioner of the Corporation said that each municipal ward in Hyderabad and Secunderabad will not be having more than 30000 to 35000 voters and that delimitation or breaking up of wards was done on the basis of 1991 census. We had series of meetings with the Commissioner. I find it very astonishing that the Government is denying the Constitutional right of the people. Sir, last year we had floods in Hyderabad. As of now MLAs are working as Municipal Councillors also. There are plethora of problems in Hyderabad City which can only be solved if elections are conducted to

Hyderabad Municipal Corporation. I find it very surprising that even in 1986 when the elections were held during the tenure of Sri N.T.Rama Rao as Chief Minister only on the direction of the High Court.

సా. 4.50

I want to know the reasons from the Government for not conducting elections to Municipal Corporation of Hyderabad. It is clear that delimitation of wards has been completed and the Municipal Corporation of Hyderabad has the final list. Why are you afraid of conducting elections? This Government has an alliance with B.J.P., let the Government conduct elections, let the people decide and give their verdict. Is this Government afraid of losing control over Cyberabad?

(Interruptions from treasury benches)

It is a fact that as and when elections are called for, M.I.M. Party is going to sweep the whole Municipal Corporation. It is a fact. I can also categorically and with responsibility say that M.I.M. Party will obtain the No.1 position, the second competition will be between Congress and B.J.P.

(Interruptions from treasury benches)

That we have to decide.

Another important matter is that we have seen nearly the regime of four Municipal Administration Ministers. Two of them are sitting over there, one Mr.Satyanarayana Murthy is sitting behind me. Now, I would like to call it prudence that this process was initiated i.e., the extension of time frame to the Municipal Commissioner was initiated by the Hon'ble Minister for Transport when he was the Minister for Municipal Administration. When this Bill was introduced for the first time in the year 1995, Mr.B.V.Mohan Reddy went on record and said that they are going to extend the time frame for the Commissioner, M.C.H. He promised various issues, he had even proudly said " if I could not get water to Hyderabad from river Krishna, you people can catch my ears. " I have to keep on reminding him about his promise. No doubt, Mr.Nagender has said that we have to remind him.

(Interruptions from treasury benches)

SRI D.NAGENDER: He is laughing at us. I am carrying the records with me. I have come with authentic proof.

SRI ASADUDDIN OWAISI: The introduction of this Bill in this august House is nothing but denying the people of their rightful right to have locally elected representatives. It is against the norms of democracy. Day in and day out, the Ministers are talking about the parliamentary practices, the values that have to be uphold in democratic set up. But when it comes to conducting elections to Municipal Corporation of Hyderabad this Government is turning a blind eye towards it.

As of now there are numerous problems. Take the example of Old city where the sewerage drains are very weak and the water pipe lines are seventy years old. There is no proper maintenance. Each MLA will be representing more than two lakh voters in his constituency. How is it possible for us to go round for solving the civic problems?

Our parliamentary democracy is divided on certain lines, we need to have municipal councilors. I hope atleast now this Government will fix a time frame and would announce elections for Municipal Corporation of Hyderabad. Kindly ensure that the people get their locally elected representatives. We know that by extending the time limit for the Commissioner, the Government is setting bad precedent. An undemocratic precedent is set up and through backdoor method the Government is extending time limit for the Municipal Commissioner. I thank you for giving me this opportunity.

శ్రీ జి అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, amendment to the Municipal Corporation of Hyderabad Act, 1955కు సంబంధించి ఇప్పుడు తీసుకుని వచ్చిన ఎమెండ్‌మెంట్ స్పెషల్ ఆఫీసర్‌కు సంబంధించింది . మేము దీనిని సపోర్ట్ చేస్తున్నాము . ఇంతకుముందు లెర్న్‌డ్ ఫ్రెండ్ అనేక విషయాలు తెలియజేయడం జరిగింది . మాకు డెమొక్రసీ మీద నమ్మకం ఉంది కాబట్టి మునిసిపల్ ఎన్నికలు పెట్టి ప్రజల తాలూకు ఉద్దేశాలు మనకు తెలిశాయని మనవిచేస్తున్నాను . ఎన్నికలంటే మాపార్టీకి మొదటినుండీ భయం లేదు . మొన్న బద్వేలు గానీ , గిద్దలూరు గానీ ఈ ఎన్నికలు చూచినప్పుడు we are not fearing for the elections.

( అంతరాయం )

ఎన్నికలంటే మాకు భయం లేదు .

SRI ASADUDDIN OWAISI: Then why doesn't the Government announce the schedule for the elections? Why are you speaking about the Giddalur and Badvel? We will show our power when you old elections to Municipal Corporation of Hyderabad.

శ్రీ జి అప్పల సూర్యనారాయణ : అదేవిధంగా మునిసిపల్ ఎన్నికలు జరపడం జరుగుతుంది . అయితే ఎన్నికలు డిలే కావడానికి అనేక కారణాలు వున్నాయి . కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ మీకు తెలుసు . వీటిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికలు కండక్ట్ చేయడం జరుగుతుంది . గతంలో హైకోర్టు డి లిమిటేషన్ ఆఫ్ వార్డ్స్ అని చెప్పారు . సుమారు 100 వార్డులు హైదరాబాదులో ఉంటే అవి ఈనాడు అనీవెన్‌గా కొన్ని వేల వార్డులుగా ఎక్స్‌టెండ్ కావడం జరిగింది . దానిపై కోర్టుకు వెళ్లగా దానిపై నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది . దానిపై చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . మన లెర్నెడ్ ఫ్రెండ్ చెప్పినట్లు ఒక వారం చాలదు . టైం కావాలని రిప్రజెంట్ చేశారు . గవర్నమెంట్ కూడా ట్రాన్స్‌పరెన్సీ ఉండాలనే ఉద్దేశ్యంతో అభ్యంతరాలను స్వీకరించి వాటిపై అన్నిరకాల చర్యలను తీసుకోవడం జరుగుతున్నది . డీ లిమిటేషన్ జరుగుతోందని మనవిచేస్తున్నాను . ఈ ఎలక్షన్లు పోస్ట్‌పోన్ చేయడానికి కారణం మీకు తెలుసు . సికింద్రాబా ద్ కంటోన్మెంట్‌ను ఎక్స్‌క్లూజివ్ చేద్దామని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌కు రాయడం జరిగింది . ఈ హైదరాబాదు ప్రెస్టేజియస్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కావాలనే మన తాలూకు ఆలోచన ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అనేక రకాలైన ఆటంకాలు వున్నాయి . రిజర్వేషన్ ఫర్ స్పెసిఫిక్ వార్డులు బిసి, ఎస్‌సి, వుమెన్ . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వీకర్ సెక్షన్లకు ముఖ్యంగా బిసి, ఎస్‌సి, వుమెన్ రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకోవడం వలన వీటిని ఫైనలైజ్ చేయాలని, ఎలక్షన్ రోల్స్, పోలింగ్ తాలూకు ఇతర హంగులన్నీ పూర్తి చేసుకున్నా, మీ అందరికీ తెలుసు . ఈనాడు సెన్సెస్ నుండి జివో వచ్చింది . ఎన్నికలకు రెడీగా వున్నా సెన్సెస్ పూర్తి కాకుండా, రిజర్వేషన్ కంప్లీట్ కాకుండా there should be some base for the reservation. ఆ సెన్సెస్ కోసం ఎదురుచూడడం జరుగుతోంది . ఆ జివో కారణంగా ఎన్నికలు పోస్ట్‌పోన్ చేయడం జరిగింది తప్ప రిఫరెండంకు భయపడి ఎన్నికలు ఆపలేదని మనవిచేస్తున్నాను . అనే క సందర్భాలలో మా పార్టీ పటిష్టత గురించి మేము రుజువు చేయడం జరిగింది . మై లెర్న్‌డ్ ఫ్రెండ్ కల కనవచ్చు గానీ అటువంటి అవకాశం ఖచ్చితంగా లేదని మనవిచేస్తున్నాను . పార్టీ చాలా సిన్సియర్‌గా ఉందని తెలియజేస్తూ, ఇంకొకటి రూలింగ్‌పార్టీ ఏమి చెబుతారు, ఏమి చేస్తారు అంటారు . ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి . పార్లమెంటరీ డెమొక్రసీలో ఎగ్జిక్యూటివ్ హై కమిటీ మినిస్టర్ . అందుకే the final decision will be taken by the Minister.

సా.5.00

అటువంటి పరిస్థితులలో ఎగ్జిక్యూటివ్ హెడ్ సంతకం పెట్టి జి.ఒ. తయారయ్యేటంత వరకు ప్రిన్సిపాల్ సెక్రటరీ కాని, సెక్రటరీ కాని తనయొక్క ఒపీనియన్ చెప్పవచ్చు. The final decision will be that of the Minister. అందుకని సెపరేషన్ ఆఫ్ పవర్స్‌లో మనం అనవసరంగా అఫిషియల్స్‌ను ఏదో నిందించడం సరియైన విషయం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. The spirit of the democracy should be understood. అని ఈ సందర్భంగా మనవి చేస్తూ, అఫిషియల్స్‌ను వీక్ చెయ్యకూడదు, వారు కూడా సెపరేషన్ ఆఫ్ పవర్స్‌లో ఒకటిగా వుండాలని మనవి చేస్తూ, సెపరేషన్ ఆఫ్ పవర్స్ ఎప్పుడో ఎస్టాబ్లిష్ అయిన థియరీలని, అఫిషియల్స్‌ను నిందించవద్దని తెలియజేసుకుంటూ, మేము ఎలక్షన్స్‌కు ఎప్పుడూ సిద్ధమని కూడా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్‌కు సంబంధించి ఇప్పటికే మా మిత్రుడు ఒవైసీగారు చెప్పారు. నేను తమరి ద్వారా మంత్రిగారిని క్యాటగరికల్‌గా ఒకటే కోరదలచుకున్నాను. ఇక్కడ వ్యతిరేకిస్తున్న వారు కొంత మందని, బలపరిచే వారు, బల్లలు కొట్టేవారు కొంత మంది అని కాదు కాని, కొన్ని విషయాలను గురించి ఖచ్చితంగా ఆలోచించవలసిన అవసరం వుంది. దేనికోసం టైమ్ అన్నపుడు 'డివిజన్ ఆఫ్ వార్డ్స్' అంటే వార్డుల విభజన జరగలేదని అంటున్నాము. ఎంతకాలం కావాలి? 'సమ్ మోర్ టైమ్, సమ్ మోర్ టైమ్' అంటే సరిపోతుందా? There must be some limitation.

అందుకని, ఇప్పటికి 10 సంవత్సరాలు దాటిపోయింది. ఈ పర్టిక్యులర్ టైమ్ నాటికి చేస్తామని చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఎక్స్‌టెన్షన్ జరగడంవల్ల ప్రత్యేకించి అధికారులకు సరిపోయే అధికారం వస్తోంది తప్ప మరొకటి కావడం లేదు. ఒకసారి మనం ఆలోచిస్తే, కేంద్రం మన మీద పెత్తనం చేయడాన్ని రాష్ట్రం సహించే పరిస్థితి లేదు. ఎందుకంటే, మనకు కావలసిన అధికారాలు రావాలని కోరుకుంటున్నాము. కాని స్థానిక సంస్థలకు సంబంధించి ఏ అధికారాలు కావాలన్నా ఇస్తామని చెప్పారు. కాని, ఇక్కడ ఒక్కటి మాత్రం నేను గట్టిగా చెప్పగలను. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ప్రజాస్వామ్య పునరుద్ధరణ, మండల వ్యవస్థ ఏర్పాటు పేరుతో పార్టీని స్థాపించారు. మీరు వారికి నిజమైన వారసులమని చెబుతున్నారు. అవునో, కాదో తేల్చుకోవలసిన బాధ్యత మీ మీద వుంది.

ఒకవైపు గాంధీగారు స్థానిక సంస్థలు వుంటేనే గ్రామ స్వరాజ్యం వుంటుందని చెప్పారు. మనకు తెలుసు, ఒక్కొక్క కాన్‌స్టిట్యుయెన్సీలో లక్షలాది మంది ప్రజలు వుంటే, వారి సమస్యలను మనం అధ్యయనం చేయలేము. ఒకవైపు అధికార విభజన చేయాలనుకుంటూనే మరొక వైపు అధికార కేంద్రీకరణకు దోహదపడుతున్నాము. నేను అడిగేది ఒకటే ఒకటి. మీరు అంటున్నారు, మాకు ఎన్నికలంటే భయం లేదని. చాలా మంచిది. మేము అప్రిషియేట్ చేస్తున్నాము. అయ్యా మండలాల ఎన్నికలు అయి ఎంతకాలమైందో ఒకసారి వెనుకకు తిరిగి చూసుకోండి. సుప్రీం కోర్టు ఏమి చెప్పిందో ఒకసారి ఆలోచించండి. హైకోర్టు ఏమి చెప్పిందో స్థానిక సంస్థల ఎన్నికలలో ఒకసారి ఆలోచించండి. మాకైతే భయం లేదు, భయం లేదు అంటే, ఏమంటే మీకు భయం లేదు? ఎన్నికలంటే భయం లేదా?

నేను తమరి ద్వారా కోరేది ఒకటే. మీకు భయం వుందో లేదో నాకు తెలియదు కాని, కోర్టు ముందర మీరు అభ్యర్థించిన తీరు చూస్తే, మీ పరిస్థితి చూస్తే, మీరు నడుపుతున్న తీరు చూస్తే, ప్రజలే అర్థం చేసుకుంటారు. ఒకటి మాత్రం నిజం. మీరు ప్రతిరోజూ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని చెబుతున్నారు. దానికోసమైనా స్థానిక సంస్థల ఎన్నికలను జరిపించండి. కనీసం 72వ, 73వ రాజ్యాంగ సవరణలను గురించి ఎందుకు ఆలోచించలేకపోతున్నట్లు? In another way, we are violating the Constitutional rights of local people. అవునా, కాదా అనేది ఒకసారి ఆలోచించండి. అందుకని ఈ బిల్లు తెచ్చే ముందు మిమ్మల్ని కోరేది ఒకటే ఒకటి. బిల్లు తీసుకురావాలంటే మీరు తెచ్చుకోగలరు. మీకు ఆబ్సొల్యూట్‌గా బల్లలు చరిచే మెజారిటీ వుంది. ఎన్నైనా చేయగలరు. కాని మనం రాజ్యాంగాన్ని వయొలేట్ చేస్తున్నామా లేదా అనేది ఆలోచించండి. చట్టాన్ని మన

చేతులలోకి తీసుకుంటున్నామా లేదా అనేది కూడా ఒకసారి ఆలోచించండి. చిన్న చేపను పెద్ద చేప మింగేసినట్లు జరుగుతోందా లేదా?

అధ్యక్షా, ఒకటి మాత్రం నిజం. నీతులు ఎదుటి వారికి చెప్పేటందుకు మాత్రమే వుంటాయి. ఒక అయ్యగారు ఉల్లిగడ్డ తినవద్దు, ఇది ఔషధం లాంటిదని చెప్పారట. ఇంటికి వచ్చిన తరువాత ఉల్లిగడ్డ లేదని అంటే ఇంటావిడతో తగాదా పడ్డారట. అందుకని ఈ ఉల్లిగడ్డల శాస్త్రం ఎంతకాలం చేస్తారు నాయనా? అందుకని మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుంటే, రాజమండ్రికి కాని, హైదరాబాదుకు కాని ఎన్నికలను నిర్వహించేందుకు ఖచ్చితంగా డేట్ అనౌన్స్ చేయండి. లోకల్ గవర్నమెంట్‌కు సంబంధించి హైకోర్టు, సుప్రీం కోర్టు చెప్పిన వాదనను మీరు వినండి. అది కాకుండా ఏదో బ్యాక్ డోర్ సిస్టమ్ ద్వారా కార్యక్రమాలను చేయడం మంచిది కాదు. అందుకని మేము ఈ బిల్లును అపోజ్ చేస్తున్నాము.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేందర్‌గారు, ఒవైసీ గారు, అప్పల సూర్యనారాయణగారు, నర్సింహయ్య గారు వారి అభిప్రాయాలను చెప్పారు. ఎలక్షన్లు 10 సంవత్సరాల నుంచి ఎందుకు పెండింగ్‌లో వున్నాయనే విషయానికి సంబంధించి ఈ సభలో కొన్ని పూర్వాపరాలను చెప్పాలి. ఏదో గుడ్డిగా చెయ్యలేదు. అనేక అడ్డంకులు వచ్చాయి. నేను కూడా గతంలో మునిసిపల్ మంత్రిగా వున్నాను, నాకూ సబ్జక్ట్ తెలుసు. గౌరవ సభ్యులకు కూడా తెలుసు, అయినా కొన్ని పాయింట్స్ చదువుతాను. 1-4-1992 నుంచి ఎన్నికలు జరపలేదు, దాదాపుగా ఈ మార్చి నాటికి 10 సంవత్సరాలైంది ఎలక్షన్లు జరపక. 1991 జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలను జరపాలని కోర్టులో, 1993లో డబ్లు.పి.నెం.10355 లో కొందరు ప్రజాప్రతినిధులు కేసు వేసారు. 29-12-1994 నాడు హైకోర్టు 1991 సెన్సస్ పద్ధతిలో చేయాలని చెప్పడం జరిగింది. కోర్టుకు వెళ్లినందువల్ల అప్పుడు ఆటంకం వచ్చింది. 1996వ సంవత్సరంలో జి.ఓ. ఎంఎస్.57 ద్వారా 1991 జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశాలను జారీ చేసింది.

1998 వ సంవత్సరం వచ్చేసరికి కంటోన్మెంట్ బోర్డ్‌లో వున్న ప్రాంతాలను సివిల్ కార్పొరేషన్స్‌లో కలపాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నపుడు కూడా రక్షణ మంత్రిత్వ శాఖ దానిని ఆమోదించలేదు. అప్పుడు మళ్లీ అడ్డంకి వచ్చింది. ఏప్రిల్, 1999 లో గ్రేటర్ హైదరాబాదు కావాలని, కొన్ని శివారు ప్రాంతాలను - గడ్డి అన్నారం పంచాయతీ వంటివి హైదరాబాదులో కలపాలని, హైదరాబాదును బాగా డవలప్ చేయాలని అనుకున్నపుడు, అప్పుడు కూడా హైకోర్టులో రిట్ పిటిషన్ వేసారు. దానికి స్టే వచ్చింది. అటు తరువాత 1999లో పార్లమెంటు, అసెంబ్లీ జనరల్ ఎలక్షన్లు రావడంవల్ల ఆలస్యమైంది. 10 ఏళ్లు ఎందుకు పట్టిందంటే, దానికి కారణాలున్నాయి.

2002 నాటికి గ్రేటర్ హైదరాబాదు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 2000లో 9 శివారు మునిసిపాలిటీలకు, పంచాయతీలకు ఎలక్షన్లు పెట్టడం జరిగింది. 1994 లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం డివిజన్ ఆఫ్ వార్డ్స్ చేయాల్సి వుండగా, ఆ అబ్జెక్షన్‌ను పూర్తి చేసి, మేము సిద్ధంగా వున్న తరువాత, జనాభా లెక్కల కార్యక్రమంలో మార్చి, 31, 2000 నాటికి వున్న వార్డుల హద్దులను మార్చవద్దని క్లియర్‌గా డైరక్షన్స్‌ను సెన్సస్ కమీషనర్ ఇవ్వడం జరిగింది. ఈ కారణంగా ఎలక్షన్లను పెట్టలేకపోతున్నాము.

సా. 5.10

2001 మార్చ్ నాటికి లిమిటేషన్ అయిపోతుంది. ఫైనల్ లిస్ట్ 31 మార్చ్ నాడు చేయబోతున్నాము. మేము ఎవరికీ భయపడేది లేదు. ప్రజాస్వామ్యంలో ఎవరికి ఎవరూ భయపడరు. ఆనాటి పరిస్థితులు, వాతావరణాన్ని బట్టి జరుగుతుంది తప్ప భయపడేది లేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక చాలా ఎలక్షన్స్ పెట్టాము. దానికీ, దీనికీ సంబంధం లేదని వారికి తెలుసు. డిలిమిటేషన్

అయిపోయింది. మార్చ్ 31కి ఫైనల్ లిస్టు అయిపోతుంది. ఈ లోపల 51 ఆబ్జెక్షన్స్ పెట్టారు. వచ్చిన వాటిని స్క్రూటినీ చేయడం జరిగింది. 31 నాటికి స్క్రూటినీ కార్యక్రమం అయిపోతుంది. ఈ ప్రభుత్వం ఎలక్షన్స్ పెట్టడం కోసం చిత్తశుద్ధితో వుంది. ఎవరికీ భయపడే పరిస్థితులు లేవు. డెవలప్‌మెంట్ గురించి అడిగారు. 13 మంది శాసనసభ్యులు, నలుగురు యంపిలు వున్నారు. 2001 సంవత్సరంలో పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు కలిసి బ్రహ్మాండంగా పనులు చేశారు. లిస్టు వుంది కావాలంటే చదువుతాను. ఒవైసీ గారు మాట్లాడుతూ, గెలవలేరని, భయపడుతున్నారని అన్నారు. మేము తప్పకుండా గెలుస్తాము. మీ ధైర్యం మీకుంటే, మా ధైర్యం మాకుంది. మేము వెనక్కు పోయే పరిస్థితి లేదు. అదే విధంగా మునిసిపాలిటీలకు సంబంధించి రాజమండ్రి మునిసిపాలిటీకి సంబంధించి కొన్ని విషయాలు చెప్పాలి. 1995లో రాజమండ్రిని మునిసిపల్ కార్పొరేషన్ చేయడం జరిగింది. అప్పుడు పది గ్రామాలు కలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు ఆ గ్రామాలను కలపాలని, కొంతమంది కలపకూడదని భావించడం వల్ల ఇరు పక్షాల వారు కోర్టుకు పోయారు. 99 జూన్‌లో జీవోయంయస్ నం . 74 ద్వారా యింటీరియం ఆర్డర్ వచ్చింది. ఇప్పుడు కలపాలని చెప్పారు. ఇది కోర్టులో వున్నది. ఇప్పుడు క్లియర్ అయింది. పంచాయతీరాజ్ శాఖ పరిశీలనలో వున్నది. త్వరలో రాజమండ్రికి ఎలక్షన్స్ పెట్టబోతున్నాము. తిరుపతి, హిందూపూర్‌లకు సంబంధించి కూడా కోర్టు ఆబ్జెక్షన్స్ వుండడం వల్ల పెట్టలేదు తప్ప లేకపోతే మాకు అభ్యంతరం లేదు. మునిసిపాలిటీలకు, మునిసిపల్ కార్పొరేషన్స్‌కు ఎలక్షన్స్ పెట్టే విషయంలో మేము ఎవరికీ భయపడము. అన్ని సీట్స్ గెలుస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు (కడియం) : అధ్యక్షా, గ్రామాల విలీనానికి సంబంధించి 1995 నుండి కోర్టులో కేసులు పెండింగ్‌లో వున్నాయని మంత్రిగారు అంటున్నారు. స్టిల్ పెండింగ్ వున్నాయా? వారికి నాలెడ్జ్ వుందా? పరిశీలించి చెప్పమనండి. గ్రామాలను కలపాలని, కలపకూడదని కోర్టులో వేసిన వారు ఇరు వైపుల వారు క్రియా శీలక తెలుగుదేశం శాసనసభ్యులే. ఆ విషయం మేము చాలాసార్లు చెప్పడం జరిగింది. మరొకటి, మోచంపూడి రోడ్డులో కోటి రూపాయల కుంభకోణం జరిగింది. వేసిన రోడ్డు వారం రోజుల్లోనే పోయింది. జన్మభూమి పేరుతో, ఎలక్షన్స్ లేకపోవడం వల్ల , నామినేషన్ బేసిస్‌లో టెండర్స్ లేకుండా చేయడం వల్ల ఈ విధంగా అయింది. మీకు చెడ్డ పేరు రాకూడదనే యిదంతా చెబుతున్నాను. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆ విషయం అంగీకరించారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా రోడ్డును పరిశీలించారు. జన్మభూమి పేరుతో ఉడా చైర్మన్ కొడుకు రోడ్డు వేసి మొత్తం డబ్బు డ్రా చేశాడు. అది ఒక పెద్ద కుంభకోణం . మీరు ఎన్నికలు పెట్టకపోవడం మూలాన, స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో, దోపిడీ సాగించే వుద్దేశం స్పష్టంగా కనబడుతోంది. ఎంత కాలం గడిచినా ఎలక్షన్స్ పెట్టకపోతే , టెండర్స్ కాల్‌ఫర్ చేయకుండా, జన్మభూమి పేరుతోనో, మరొక పేరుతోనో నామినేషన్ల ద్వారా కోట్ల రూపాయల విలువగల పనులు చేయించడంలో ఎంతో నిధుల దుర్వినియోగం జరుగుతోంది. ఒక ఐఎయస్ ఆఫీసర్, వివేక్‌రాజ్ అనే వ్యక్తి తప్పులు చేస్తూ వుంటే కేవలం ట్రాన్స్‌ఫర్‌తో సరిపెట్టారు. ఆ రకంగా దోపిడీ సాగే విధంగా యిదే విధానం కొనసాగిస్తారా? లేక మంచి మనసుతో ఎలక్షన్స్ నిర్వహిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: స్పీచ్ వద్దు, ప్రశ్న రూపంలో క్లారిఫికేషన్ అడగండి. జన్మభూమికి, ఎలక్షన్స్‌కు ఏమిటి సంబంధం ?

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: కోర్టులో వ్యవహారం తేలింది. మంత్రిగారికి ఈ విషయంలో నాలెడ్జ్ వుందో, లేదో తెలియదు.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి: జీవో నంబర్ 68 ద్వారా 2.2.2000 నాడు పై గ్రామాలను రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్‌కు కలిపారు. దాన్ని పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు పరిశీలన కొరకు పంపాము. అన్నీ క్లియర్ అయిన వెంటనే ఎలక్షన్స్ పెడతాము.

రాజమండ్రికి సంబంధించి చిత్తశుద్ధితో ఎలక్షన్స్ పెట్టబోతున్నాము. రీసెంట్‌గా కోర్టు పని అయిపోయింది. విషయం పంచాయతీ రాజ్ శాఖ పరిశీలనలో వుంది. డిస్‌ప్యూట్ వల్ల ఎలక్షన్స్ విషయంలో లేట్ జరిగింది.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: ఎలక్షన్స్ పెట్టాలనే చిత్తశుద్ధి వుంటే డేట్స్ యివ్వండి. మునిసిపల్ మినిష్టర్ గారు టూర్ చేసినప్పుడు ఎలక్షన్స్ పెట్టబోతున్నట్లుగా స్పష్టంగా ప్రకటించారు. కానీ ఇంతవరకు స్పందన లేదు. కోర్టులో క్లియర్ అయిందని చెబుతున్నారు. పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ కూడా ప్రభుత్వానికి సంబంధించిందే కదా. ఎలక్షన్స్ పెట్టి ప్రజలకు మోక్షం కలిగించండి. సిన్సియారిటీ వున్నట్లయితే, నెలలోనో , రెండు నెలల్లోనో ఎలక్షన్స్ పెట్టబోతున్నట్లుగా ప్రకటించండి. చిత్తశుద్ధిని నిరూపించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, బిల్ నంబర్ టు ఆఫ్ 2001, బిల్ నంబర్ 3 ఆఫ్ 2001 , రెండూ కలిపి డిస్కషన్ తీసుకోవడం జరిగింది. మేము డిజప్రూవ్ చేయవలసిందిగా కోరుతూ స్టాట్యుటరీ రిజొల్యూషన్ కూడా మూవ్ చేశాము. ఇది చాలా అప్రజాస్వామికమైనది. ఒక బిల్‌లో డివిజన్ ఆఫ్ వార్డ్స్ గురించి యిచ్చారు. మరొక బిల్లులో కోర్టులో కేసు పెండింగ్‌లో వుందని యిచ్చారు. ఇది అంత కష్టసాధ్యమైనదా? నేను ఒకటే అడుగుతున్నాను. హైదరాబాదు, రాజమండ్రికి సంబంధించి వార్డ్స్ డివైడ్ చేయడం అనేది కుంటిసాకు తప్ప మరొకటి కాదు. కోర్టు అంటున్నారు. మీ గవర్నమెంట్ ప్లీడర్స్ ఏమి చేస్తున్నారు? లక్షల కొద్ది జీతాలు యిస్తున్నారు. న్యాయశాఖకు ఒక మంత్రి కూడా వున్నారు. వారికి కవితలు వ్రాయడంలోనే కాలం గడుస్తుందేమో నాకు తెలియదు. మీకు యిష్టం వుంటే మాత్రం ఆఘమేఘాల మీద సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. హిందూపూర్‌ను మరొక హుస్నూర్‌గా యిండస్ట్రియల్ ఏరియాగా చేస్తానని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. యన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వుండగా అక్కడ పరిశ్రమలు స్థాపించిన వారు, స్థాపించాలని అనుకున్నవారు అక్కడి నుండి పరిగెత్తి వెళ్లిపోతున్నారు. కారణం అక్కడ కంట్రోల్ లేదు. బెంగుళూరుకు చాలా దగ్గరగా వున్నందున అభివృద్ధి చేయాలని రామారావుగారు అనే వారు. అక్కడ ఎలక్టెడ్ బాడీ లేనందున యిదంతా జరుగుతోంది. ఈ రోజు అక్కడ బిందెడు మంచినీరు రెండు రూపాయలకు అమ్ముతున్నారు. అక్కడ పరిస్థితి భయంకరంగా వుంది. అక్కడ 6000 లెట్రిన్స్ శాంక్షన్ చేస్తే యిప్పుడు వెయ్యి లెట్రిన్స్ కూడా కనబడవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: హిందూపూర్ విషయం తరువాత మాట్లాడండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: బిల్‌లో దీని గురించి కూడా వుంది కాబట్టి మాట్లాడుతున్నాను. హిందూపూర్‌లో 6000 లెట్రిన్స్ కొరకు డబ్బు డ్రా చేశారు. కానీ వెయ్యి లెట్రిన్స్ మాత్రమే వున్నాయి. మిగతా 5000 లెట్రిన్స్‌కు కేటాయించిన డబ్బు ఎక్కడికి పోయింది? త్రాగు నీటి పరిస్థితి కూడా భయంకరంగా వుంది. 30 ప్రైవేట్ ట్యాంకర్స్ పెట్టి , బిందె నీరు రెండు రూపాయలకు అమ్ముతున్నారు. ఉన్నవారు కొంటారు, ఫరవాలేదు. హిందూపూర్‌లో సగానికి పైగా కూలి చేసుకొని జీవనం గడిపేవారు వున్నారు. పరిశ్రమల్లో, మార్కెట్ యార్డ్‌లో పనిచేసే వారు రెండు రూపాయలకు బిందె నీరు కొని జీవనం సాగించాలంటే అది సాధ్యమయ్యే విషయమేనా?

సా. 5.20

అక్కడ దీనిని సమీక్షించేవారు ఎవరు ? అంత ముఖ్యమైన సెంటర్‌లో గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల , ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల ప్రజల పరిస్థితి దుర్భరంగా ఉంది. తిరుపతి పుణ్యక్షేత్రానికి లక్షలాది మంది ప్రజలు రోజూ వస్తూ ఉంటారు. అక్కడ కూడా కార్పోరేషన్‌కి ఎన్నికలు జరుపలేదు. ఎన్నికలు జరుపకపోవడానికి కోర్టు కేసులు కారణమని చెపుతున్నారు. ఇది న్యాయమా ? ధర్మమా ? మన దగ్గర ఎంతో మంది గవర్నమెంట్ ప్లీడర్లు ఉన్నారు. ఎం

దు వల్ల సమస్య పరిష్కారం కాలేకపోతోంది. ఇంతకు ముందు రాజమండ్రి విషయాలు రామ్మోహనరావు గారు చెప్పినట్లు, ఇక్కడ హిందుపూరులో కూడా కొన్ని గ్రామాలు కలవాలని, కలవద్దని తెలుగుదేశం పార్టీ వారే చేస్తున్నారు. మంత్రిగారు మాట్లాడుతూ ఎన్నికలు జరపడానికి, నాకు భయము లేదు, నాకు భయము లేదు అని అంటున్నారు. నాకు ఒక సామెత గుర్తుకొస్తోంది. భయపడే వారంతా నా చుట్టూ వచ్చి పడుకోండి, నేను మధ్యలో పడుకొంటాను అన్న చందంలా ఉంది. అక్కడ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. మునిసిపల్ కార్పోరేషన్‌లు అధికారుల భోజ్యం అయిపోతున్నాయి. వారు సర్వనాశనం చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముగించండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ప్రత్యేకంగా జ్యోతిష్య శాస్త్ర శాఖను ఏర్పాటు చేసి మంత్రి గారి ఆధ్వర్యములో పెడితే బాగుండేది. ఆయన ట్రాన్స్‌పోర్టు శాఖ విషయంలో చెప్పిన మాట నిలుపుకోరు. మునిసిపల్ శాఖకి సంబంధించి ఇక్కడ చెపుతుంటే అంతా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో ఖచ్చితమైన తేదీని చెప్పమనండి. ఆ తేదీని చెపితే మీకు భయం లేదని మేమనుకొంటాము. ఆ డేట్ చెప్పకపోతే మీకు భయం ఎక్కువగా ఉందని అనుకొంటాము. It is highly undemocratic. దయచేసి మీరు ఎన్నికలను పోస్టుపోన్ చేయవద్దు. It is not too late. మీరు బిల్‌ని విత్‌డ్రా చేసుకోండి. ఈ బిల్‌ని డిస్‌అప్రూవ్ చేయాలని ఈ సభలో ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉన్న గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, మంత్రి గారు సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. ప్రభుత్వం కంప్యూటర్ యుగంలో నడుస్తోంది. నా దగ్గర అటువంటి సమాచారం ఉంది. The Chief Minister of A.P. Dot Com - What I mean to say ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి.నాగేందర్ :- కంప్యూటర్ యుగంలో నడిచే ఈ ప్రభుత్వానికి How much time he wants for de-limitation? డీ లిమిటేషన్ పేరుతో పేజ్ నెం. 4 ప్యారా నెం. 3 చూడండి. The election to the Municipal Corporations of Hyderabad and Rajahmundry could not be held for want of division of the Corporations into the wards of Corporations and it may take some more time. అంటే ఫుల్ స్టాప్ పెట్టారు. సమయం దాంట్లో పెట్టాల్సిన అవసరం ఉంది. సమ్ మోర్ టైం అంటే there is no limit for time. ఈ ప్రభుత్వానికి లిమిట్ లేదు. Sky is the limit for this Government.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నాగేందర్ గారు మీరు క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి. నాగేందర్ :- మంత్రి గారు చెప్పింది అంత, ఇంత కాదు.

( అంతరాయం )

అప్పల సూర్యనారాయణ గారు ఏమి మాట్లాడారు సార్. In what way he is concerned with Hyderabad? మా రైట్స్‌ని మీరు ఎంజాయి చేస్తున్నారు. అధ్యక్షా, హైదరాబాద్‌కి బిల్ క్లింటన్ గారు వచ్చినప్పుడు........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- బిల్ క్లింటన్ గార్కి దీనికి సంబంధం ఏమిటి ?

SRI D. NAGENDER: It is very much relevant.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి.నాగేందర్ :- ఆయన హైదరాబాద్ వచ్చినప్పుడు రెండు సెకనుల్లో విదేశీయులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చారు. మాకు గతి లేదు. ఇటువంటి కంప్యూటర్ యుగములో డీ లిమిటేషన్ చేయడానికి ఎందుకు సమయం పడుతోంది. మీకసలు ఎంత సమయం కావాలి. ఎంత కాలం మమ్మల్ని సఫర్ కమ్మంటారు. మా స్నేహితుడు అసదుద్దీన్ చెప్పినట్లు we are suffering like any thing. కార్పోరేషన్ లెవల్లో ఎక్కడైనా ఇంట్లో డ్రైనేజీ నిండినా ఎమ్.ఎల్.ఏ వెళ్లి తుడచాల్సిన పరిస్థితి మాకు ఈ హైదరాబాద్ సిటీలో ఏర్పడుతోంది. That is why we are very much concerned about this election. అది చాలా ఇంపార్టెంట్. ఎవరైనా వి.ఐ.పి. వస్తే ప్రతిదానికి మనం మీడియేటర్లను పెట్టి చేస్తున్నాము. మీరు ఇంకా కాలయాపన చేయకుండా హైదరాబాద్ ప్రజల ఆవేదనను, జంటనగరాల్లో, మేము ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవాలి. అందరు మంత్రులు మేజర్ టూరిస్ట్ సెంటర్‌గా హైదరాబాద్‌ని అభివృద్ధి చేస్తామని అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ డి.నాగేందర్ :- కార్పోరేషన్‌కి సంబంధించే అడుగుతాను. స్పెషలాఫీసర్ల కాలం పొడిగించే కొద్ది పేజ్ నెం.4 లో పేరా 1 గురించి చెపుతాను.

MR. DEPUTY SPEAKER: I cannot help.

శ్రీ డి. నాగేందర్ :-మీరు ఛైయిర్‌లో ఉన్నప్పుడు, మీరిచ్చిన సమయాన్ని మేము సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. మా ఆవేదనను మీరు అర్థం చేసుకోండి. మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. 2001వ సంవత్సరం చివరికైనా ఎన్నికలు జరుపుతామని చెప్పించండి. ప్రతి సారి ఏవేవో కారణాలు చెపుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ఒక పర్టిక్యులర్ తేదేని చెప్పమనండి. 2002 లో నిర్వహిస్తారా? లేక విజన్ 2020 వరకు ఇదే కార్యక్రమం కొనసాగుతుందా ? చెప్పమనండి. దీనిని ఇంకా ప్రొలాంగ్ చేయకండి. Because the people of Hyderabad are facing a lot of problems. Moreover, I being the Representative of Hyderabad city, am facing problems like anything. You have to come to our rescue. I request the Hon'ble Minister to specify the date. మీరు చెప్పలేనప్పుడు Kindly withdraw this Bill. This is our demand on behalf of our Party.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, గత పది సంవత్సరాల నుండి హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కి ఎన్నికలు జరుగలేదు. ప్రతి సంవత్సరం ఇటువంటి బిల్ తీసుకువచ్చి శాసనసభ సమయాన్ని వృథా చేస్తున్నాము. ఈ ఎన్నికలు జరగకపోవడం వల్ల అధికారులు వారి ఫ్యాన్సీ అయిటమ్స్ గురించి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రజలకు వాస్తవముగా ఏది అవసరమో వారు ఆలోచించడం లేదు. అందుకని ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని చెపుతున్నాను. మూసి

నదిలో కోట్లాది రూపాయలు పోసి రెండు గోడలు కట్టారు. అవి ఎందుకు కట్టారో నాకు అర్థం కావడం లేదు. ఎవరికో కాలువ మధ్యలో గోడలు కట్టాలనే ఆలోచన వచ్చిందిట కట్టారు. కాలువ భూమి లెవల్లో కడితే ఉన్న నీరు వెళ్లి డ్రై అయితే దోమలు రాకుండా బాగుంటుంది. ఇంజనీర్లు,టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. కాబట్టి, 10, 15 కోట్ల రూపాయలు మురగ బెట్టారు. అటువంటివి జరుగకుండా ఉండాలంటే అక్కడ ఉన్న డబ్బుని సద్వినియోగం చేసుకోవాలంటే ఈ రోజు హైదరాబాద్ సిటీని వరల్డ్ మ్యాప్‌లోకి తీసుకు వెళతామని అంటున్నారు. Sanitation is only 62 per cent. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హైదరాబాద్ సిటీలో 62 శాతం మాత్రమే ఉంది.

సా.5.30

నా దగ్గర చిన్న మునిస్పాలిటీ . అందులో గడ్డన్నారం వుంది. అందులో 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వుంది. ఇంత పెద్ద కార్పొరేషన్‌కి 62 శాతం అంటే మనం ఎక్కడికి పోతున్నామో, ఏమి చేస్తున్నామో తెలుస్తుంది. డాంబర్ రోడ్డు వేస్తున్నాము. దాని మీద సిమెంటు రోడ్డు వేస్తున్నాము. అది బాగాలేదని దాని మీద మళ్లీ డాంబర్ రోడ్డు వేస్తున్నాము. ఇంకోటి చేస్తున్నాము. ఈ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయికుండా వుండాలంటే ప్రియారిటీస్‌ని బట్టి అవసరమైనటువంటి పనులను టేకప్ చేయాలంటే ఎన్నికలు జరపాలి. వారు డి లిమిటేషన్ కాలేదని అన్నారు. వారికి వచ్చిన సమాచారం తప్పు. డి లిమిట్స్‌కు అనౌన్స్ చేశారు. బిల్స్‌ను రిసీవ్ చేసుకున్నారు. అవన్నీ క్లియరయ్యాయి. నేను మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే మళ్లీ ఎక్స్‌టెండ్ చేయమని చెప్పి,వాగ్దానం చేయాలి. మళ్లీ ఈ హౌస్‌లోకి ఇది రాదని కూడా ఒక వాగ్దానం చేయాలి. Atleast the Minister has to assure that they will not extend the time frame next time. మరొకసారి ఎక్స్‌టెండ్ చేయమని మంత్రిగారు హామీ యివ్వాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

రెండవ విషయం ఎన్నికలు పెట్టాలి. యింకొక కారణంతో కూడా ఈ హౌస్‌లోకి దానిని తేమని వారు వాగ్దానం చేయాలి. ఎందుకంటే ఈ రోజు డీ లిమిటేషన్‌తో హౌస్‌లోకి తెచ్చారు. అలాగే యింకోసారి మరో కారణంతో రిజర్వేషన్స్ కాలేదని, సెన్సస్ కాలేదనీ, బి.సి , ఎస్.సి, ఎస్.టి వారు ఎంత మంది వున్నారో తెలియదని, అందుకోసం పోస్ట్‌పోన్ మెంట్ అడగమని , ఈ హౌస్‌లోకి తేమని ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేస్తే మేము దీనిని ఓ.కే చేసి పాస్ చేస్తాము.

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, my clarification from the Minister is that just now he has said that a lot of development work is being done in Old City and the records to this effect, will be given to us, if required. Sir, I find it very unreasonable and astonishing that being a Senior Minister, he is in defence to deny the right of the people to elect their local representatives and he is going on putting forward his arguement. As the developmental works are taking place, the Minister is telling that there is no need for the people to have their elected representatives. Through you, Sir, I want to tell to this august House that he has got the environment of 'being a zero under a very big hero'.

(Interruptions)

It is not unparliamentary. Does it mean that the Minister wants to impose his thoughts on us. You please read the 73rd amendment to the Constitution. One more clarification I want to ask this Government is that because of not having the locally elected peoples representatives i.e. Councillors, more than 35 acres of Chiran Palace was taken for road widening. It is against the norms. Who has alloted this land? What is the MCH budget? What is the priority? What is the role of MLA? Do you mean to say that the peoples problems are being reflected in the MCH budget. More over, Mr. Deputy Speaker, Sir, we are not afraid. I would like to remind that in the year 1986, in my constituency, one ruling party MLA threw bombs in Hussaini Alam. What happened? Nothing has happened. You please tell us whether you want to uphold the parliamentary democracy or not and kindly do not say that the developmental works are taking place, you should not complain and we will continue to go ahead in an

undemocratic manner. It is against 73rd constitutional amendment. Kindly correct me If I am wrong. Please call for early elections to MCH. We are for delimitations. What is the time limit? When will you conduct elections? Is it after September, 2001? You are hiding under the garb of the High Court judgment. As the delimitation works are already done, you please hold elections. Just two days back, slight rain fall was there and due to which many areas in Ashoknagar were inundated with heavy rain water and my good friend, Dr. K. Laxman has gone over there. Unfortunately, these things will not come to the notice of the Government. I once again request the Government to kindly withdraw this Bill and call for early elections which will become a right step in the right direction.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి :- అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు తిరుపతి, హిందూపూర్‌ల గురించి చెప్పారు. 29.5.95 న తిరుపతిలో ఎన్నికల నోటీసు యిచ్చారు. ఎన్నికలు పెట్టమని చెప్పాము. అక్కడ రిజర్వేషన్స్ దానిలో గలాటా పెట్టుకుని హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు ఎలక్షన్స్ పెట్టమంటే నేను ఏమీ చేయలేను. హైకోర్ట్ స్టే వల్ల నేను ఏమీ చేయలేను. అందుకు మేము బాధ్యులమా? ప్రభుత్వం ఏమి చేస్తుంది? తిరుపతిలోనూ, హిందూపూర్‌లోనూ ఎన్నికలు పెట్టమంటే పెడతాము. కానీ స్టే వున్నప్పుడు ఎలా పెట్టాలి? ఎన్నికల నోటిఫికేషను యిచ్చిన తరువాత హిందూపూర్, తిరుపతిలోని వారు హైకోర్టుకు పోయి స్టేలు తెచ్చుకున్నారు. స్టే వెకేషన్ కోసం మేము సెప్టెంబర్ 1998లో కౌంటర్ వేశాము. హైకోర్ట్ లో ఆర్గ్యూ చేస్తున్నాము. మాకు కూడా ఎన్నికలు జరపాలనే వుంది. భయం అవీ మాకు తెలియదు. చిత్తశుద్ధితో ఎలక్షన్స్ పెట్టాలనుకుంటున్నాము. కార్పోరేషన్స్ గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు.

అలాగే ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడుతూ, డి లిమిటేషన్ గురించి నేను చెప్పేదేమంటే, 31 మార్చ్ 2001 లోపు ఫైనల్ లిస్ట్ పబ్లిష్ చేస్తున్నామన్నాను. డి లిమిటేషన్ అయిపోయింది. ఇది 31 తో క్లియర్ అవుతుంది. తరువాత ఫైనల్ పబ్లికేషన్ చేంస్తామని అన్నాను. అప్పుడు వారు లేరు. నలుగురు గౌరవ సభ్యులూ కూడా ఎలక్షన్స్ పెట్టమని చెపుతున్నారు. దానికి మేము భయపడటం లేదు.

రఘు వీరా రెడ్డి గారు వెకిలిగా చెప్పినా మేము ఎవరికీ భయపడము. మార్చి 31 తరువాత ఫైనల్ పబ్లికేషన్ చేస్తాము. స్టే వెకేట్ అయిన తరూత ఎలక్షన్స్ తిరుపతి, హిందూ పూర్‌లలో జరుపుతాము. రాజమండ్రి పంచాయతీ రాజ్‌లోకి పోయింది. దానికి ఎలక్షన్స్ పెట్టబోతున్నాము. మునిసిపల్ కార్పొరేషన్‌కు గానీ, పంచాయతీకి గానీ, రాజమండ్రికి గానీ,తిరుపతి, హిందూపూర్‌కు గానీ త్వరలో ఎలక్షన్స్ పెట్టబోతున్నాము. 31 తరువాత ఫైనల్ పబ్లిష్ తరువాత దానిని ఎలక్షన్ కమిషనుకు ఒప్పచెప్పి , దాని ఆదేశాలను తప్పక పాటిస్తాము.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారి నిస్సహాయత మాకు చాలా బాధ కలిగిస్తున్నది. కోర్ట్‌లో వుంది మమ్ములను ఏమి చేయమంటారని అంటున్నారు. ఇంత నిస్సహాయతనా ? మీరు ఏమి చేస్తున్నారు? మీ జి.పి.లు ఏమి చేస్తున్నారు? మీ 'లా ' మంత్రి ఏమి చేస్తున్నారు? మీ గవర్నమెంట్ ఏమి చేస్తున్నది? Don't you have capacity to fight it in the Court? ఎలాగండీ, యింత మిస్చీవస్‌గా చేస్తున్నారా?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- మూసీ నదిలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనవసరమైన దాంట్లో వృధా చేసిన దాని మీద ఎంక్వయిరీ వేస్తారా? అదేవిధంగా మళ్లీ ఈ బిల్లు తేమని చెప్పమనండి .

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి :– బిల్లు గురించి చదివితే ఎలా? అది చదివితే ఏమి చెప్పాలి? రేపు డిమాండు వుంది. ఆ చర్చలో చెప్పండి.. అలాకాకుండా నీళ్లు, రోడ్లు అంటే ఎలా? బిల్ ఉద్దేశ్యం చెప్పాలి. ఎలక్షన్స్ గురించి అడిగారు, ఖచ్చితంగా ఎలక్షన్స్ పెడతామని చెప్పాము. మళ్లీ మూసీనది, నీళ్లు అంటే ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– వారు బిల్ మళ్లీ హౌస్‌లోకి తీసుకు రామని చెప్పమని అడుగుతున్నారు.
సా.5.40

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు మళ్లీ తేమని చెబుతారా? లేదా? మళ్లీ ఈ బిల్లు తీసుకొనివస్తారా? అది చెప్పమనండి, మీరు అడిగి చెప్పండి నేను అడిగితే వారికి వినపడడం లేదు. నో అని చెప్పినా ఫర్వాలేదు. If he is not able to say yes, let his say it. ప్రభుత్వం యొక్క అభిప్రాయం నో కాని ఎస్ కాని ఏదో ఒకటి చెప్పమనండి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, తిరుపతి మరి కొన్ని చోట్ల కోర్టులలో కేసులు ఉన్నాయని చెబుతున్నారు. రాజమండ్రీలో ఎన్నికలు పెడతామని అన్నారు చాలా సంతోషం . సుమారుగా 3,6 నెలలో ఎన్నికలు పెడతామని డేట్ చెప్పమనండి. ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్టు ఈ సభలో ఈ సబ్జెక్టు రాకుండా చూడగలరా? అది క్లియర్‌గా చెప్పమనండి.

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, తిరుపతి, హిందూపూర్ విషయం క్లియర్‌గా చెప్పాము. రాజమండ్రి విషయంలో గ్రామాల విషయంల్లో పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వారు త్వరగా క్లియర్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం తరుపున సెప్టెంబరు, 1990లో కౌంటర్ కూడా వేశాము. ఇప్పుడే అధికారులను కనుకున్నాను ఆర్గుమెంట్సు అయిపోయాయి. హైకోర్టు నుంచి క్లియరెన్సు వస్తే వెంటనే ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, మా ఆవేదనను మీరు అర్థం చేసుకోండి. ఈ మంత్రిగారు ఏమైనా వాగ్దానం చేస్తే అది నెరవేరకపోతే నా చెవి పట్టుకోండి అని చెబుతారు. ఎన్నికలు పెట్టకుంటే చెవి పట్టుకోమంటారా చెప్పండి మంత్రిగారు. ఈ సజిషన్ ఆఫ్ ది పీపుల్ బైది పీపుల్ ఫర్ ది పిపుల్ ఇవి అన్నీ చెప్పడానికే ఉన్నాయి. వెబ్‌సెట్సులో ఇలాంటివి అన్నీ వీళ్లవి వస్తున్నాయి చివరికి ఎట్లా టరన్ అవుతుందో వువ్ విల్ అనేబుల్ టు అండర్‌స్టాండ్. క్యాటగారికల్‌గా చెప్పమని కాంగ్రేస్ పార్టీ తరుపున డిమాండు చేస్తున్నాము. ఎన్నికలు ఎప్పుడు పెడతారో స్పెసిఫిక్‌గా ఒక డేట్ చెప్పండి. ఎన్నికలు జరపకుంటే మీ చెవి పట్టుకోమంటారా చెప్పండి. కోర్టులో వుందని చెబుతున్నారు. Is it not the responsibility of the government to hold the elections to the local bodies? What is this? ఎన్నికలు జరిపేటటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం మీద లేదా? కోర్టులో పెడింగ్‌లో వుంటే కోర్టుకు పోయి విత్‌డ్రా చేసే అవసరం మీకు లేదా? ఈ జంట నగరాలలో ఉద్దేశ పూర్వకంగా ఎన్నికలను వాయిదా వేస్తున్నారు. అప్పలసూర్యనారాయణగారు రిఫరెండం అంటున్నారు. ఇది రిఫరెండంగా తీసుకోండి మీరు . జంటనగరాలలో ఎన్నికలు పెట్టండి కాంగ్రేస్, ఎంఐఎం స్వీప్ చేయకుంటే నేను చాలెంజీ చేస్తున్నాను. ఎన్నికలు నిర్వహించండి లేకపోతే డేట్ మెన్షన్ చేయండి. స్పెషల్ ఆఫీసర్సు పదవి కాలం పెంచుకుంటూపోతే పాపం పెరిగి,పెరిగి అసలు చివరికి మిమ్మూలనే ముంచుతుంది. మేము రిక్వెస్టు చేస్తున్నాము ఇప్పటికైనా ఆలోచించండి ఈ బిల్లు విత్‌డ్రా చేసి ఎప్పటి లోపల ఎన్నికలు పెడతారో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, ఎన్నికలు రిఫరెండం అని నన్ను అడిగారు కాబట్టి నేను ఒకటి చెబుతాను. ఈ రోజు మీరు రెచ్చిపోయి మాట్లాడుతున్నారు కాని పాలిటెక్స్‌లో ఎప్పుడు గెలుపు ఓటములు ఉంటాయి. దాని గురించి పెద్దగా సీయస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. రిఫరెండం అది అని ఇది అని మీరు అంటున్నారు. మేము ఎప్పుడు కూడా చాలా

ఈజీగా తీసుకుంటాము. డెమాక్రసీలో పీపుల్ విల్‌ను బట్టి మన పార్టీస్‌లో ముందుకు పోతాము. అటువంటి పరిస్థితులలో రిఫరెండం అని నేను చెప్పాను. ఛాలెంజ్ అని మీరు అంటున్నారు కాని మేము ఎప్పుడు కూడా అనలేదు.

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, మార్చి 30, 2001కి డిలిమిటేషన్ లిస్టు పబ్లిష్ చేస్తాము తరువాత మేము ఎన్నికలకు ఏర్పాటు చేస్తాము. ఎన్నికల తేదీ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఫిక్సు చేస్తుంది మేము చెప్పడానికి వీలు లేదు . ఫైనల్ లిస్టు అయిన తరువాత మేము తప్పకుండా ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తాము. మున్సిపల్ ఏరియాస్‌లో స్టే వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. రాజమండ్రిలో పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వాళ్లు క్లియర్ చేసిన తరువాత తప్పకుండా ఎన్నికలు పెడతానికి సిద్ధంగా ఉన్నాము. మీరు ఎన్ని వెకిల్ చేష్టలు చేసినా మేము భయపడేది ఏమి లేదు. మేము ఖచ్చితంగా ఎన్నికలు పెడతామని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తు న్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని మోకరిగా తయారు చేసింది. పాడిందెపాడరా పాచిపళ్లదాసరి అన్నట్టుగా గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ బిల్లు తీసుకురావడం తొందరగా ఎన్నికలు పెడతామని చెప్పడం మళ్లీ పెట్టలేకపోవడం, మళ్లీ ఆర్డినెన్సు, మళ్లీ బిల్లు తీసుకురావడం ఇవిఅన్నీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తుంది. ఇప్పటికైనా కూడా జంటనగరాలు, రాజమండ్రి, తిరుపతి, హిందూపూర్ వీటికి ఎన్నికలు నిర్వహించడానికి సబ్‌స్టాన్షియల్ రీజన్సు ప్రభుత్వం ఇవ్వలేకుండా ఉన్నది. ఇటువంటి ప్రభుత్వ ధోరణికి పూర్తి నిరసనగా కాంగ్రేస్ పార్టీ తరుపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

SRI ASADUDDIN OWAISI: Sir, the Hyderabad City has a plethora of problems. Even in this month, we are getting alternate day water. City drains are over flowing. Illegal constructions are going on. There is no control over them. The Minister is living in Kundanbagh area wherein he is getting sufficient water, hence, he is not able to understand the peoples problems. As we are not in favour of extending the time to hold the elections, our party is staging walk-out.

(Then the Legislators of MIM party staged a walk-out)

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను మంత్రిగారిని అడిగింది జోతిష్యం కాదు. ఏ నెల్లో ఎప్పుడు ఎన్నికలు జరపగల్గుతారో చెప్పమని మాత్రమే అడిగింది. స్థానికంగా ఖర్చు పెట్టవలసిన డబ్బు ఒక దానికి బదులు మరొక దానికి ఖర్చు పెడుతున్నారు అనేక రకాలుగా దుర్వినియోగం జరుగుతోంది. డెమాక్రసి బదులు బ్యూరోక్రసీతో ప్రజాసమస్యలను అర్ధ చేసుకోవడంలో ప్రభుత్వం క్లియర్ కట్‌గా రాకపోవడం బాధాకరం . ఒకవైపు స్థానిక సంస్థలలో నోడల్ ఆఫీసర్సు వ్యవస్థ మరొక వైపు ఒకవైపు స్పెషల్ ఆఫీసర్సు వ్యవస్థ. నేను అడిగేది ఒకటే మీరు గాంధేయ వాదులు కాదు. రెండు రూపాయలు కిలో బియ్యం పథకంతో, మద్యపాన నిషేధం మరియు స్థానికసంస్థలకు సక్రమంగా ఎన్నికలు జరుపుతామన్న ఎన్.టి.ఆర్. ఆశయంతో, ఆయన పేరుతో అధికారంలోకి వచ్చిన మీరు స్థానికసంస్థలను పూర్తిగా విస్మరించి ఎవరో మన దేశానికి కానివాడితో ఊడిగం చేస్తూ రాజ్యాంగ హక్కులను మింగివేస్తున్నారు. ఇందుకు నిరసిస్తూ సి.పి.ఐ (ఎం) పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

( ఈ సందర్భంలో సి.పి.ఐ (ఎం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: కౌన్సిల్ ఎలక్షన్స్ అయినప్పుడు కౌన్సిలర్స్, మేయర్ మొదలైన వారందరూ ఉండి నిర్ణయం తీసుకుంటారు. అందులో ఎమ్.ఎల్.ఎ.లు, ఎం.పి.లు సభ్యులుగా ఉంటారు. కౌన్సిల్ లేనప్పుడు ఎమ్.ఎల్.ఎ.లు, ఎం.పి.లతో

రెగ్యులర్‌గా మీటింగ్ పెట్టి సోషల్ ఆడిట్ ఉండేట్లుగా ఆ రకమైన సమావేశాలు పెడతామని వారు హామీ ఇచ్చినట్లయితే కోట్లాది రూపాయలు ఈనాడు దుర్వినియోగం కాకుండాపోవటానికి అవకాశం ఉంటుంది. కనీసం ఆ హామీ అయినా ఇస్తారా, లేదా అనేది చెప్పమనండి.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: రెండు నెలలకు ఒకసారి డి.డి.ఆర్.సి. మీటింగ్ ఉంది, ఏ ప్రాబ్లం లేదు.

సా 5.50

MR. DEPUTY SPEAKER: The question is

"That this House disapproves the Hyderabad Municipal Corporations (Second Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No. 10 of 2000) promulgated by the Governor on 15th October, 2000"

(Pause)

The motion was nagatived and the Statutory Resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. DEPUTY SPEAKER: There are no amendments to the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House:

The question is:

"That the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion wad adopted and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B. V. MOHAN REDDY: (Deputising the Minister for Municipal Administration) Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2001 be passed"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2001 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER: The question is

"That this House disapproves the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No. 11 of 2000) promulgated by the Governor on 15th October, 2000"

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. DEPUTY SPEAKER: There are no amendments to the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House:

The question is:

"That the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion wad adopted and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B. V. MOHAN REDDY: (Deputising the Minister for Municipal Administration): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2001 be passed"

MR. DEPUTY SPEAKER: The motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 3. 2000, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No. 12 of 2000) promulgated by the Governor on 31st October, 2000".

MR. DEPYT SPEAKER: Motion moved.

## ప్రభుత్వ బిల్లు
## 3. 2000, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు 4/2001)

SRI B.V. MOHAN REDDY: (Deputising the Minister for Municipal Administration): Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2001 be taken into consideration"

MR. DEPUTY SPEAKER: The motion moved. Now, you please explain the salient features of this Bill.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 1975 ను ఇంకనూ సవరించుటకై ఎల్.ఎ .బిల్లు నెం .4/2000 ప్రవేశపెట్టడం జరిగింది. కొత్తగా ఈ బిల్లు ద్వారా సెక్షన్-ఎ ను పొందుపరుస్తున్నాం . దాన్ని ఈ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. సెక్షన్-3 ప్రకారం పట్టణం గాని, పట్టణ సముదాయాన్ని అభివృద్ధి చేసుకునే సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు . అయితే ఇపుడు సెక్షన్-3లో( ఎ )ను పొందుపరుస్తున్నాం, దీని ద్వారా స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసుకోవచ్చు . గతంలో హుడా పరిధిలో వున్న ఏరియా గాని, లేని ఏరియా గాని రెండూ కూడా ఈ స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రిందకు వస్తాయి. సెక్షన్-3(ఎ)ను పొందుపరచడం వల్ల ఈ స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ రావడం జరిగింది. దీని ప్రధాన ఉద్దేశ్యం ఏమంటే సమగ్రమైన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ వంటి ప్రత్యేక లక్షణాలను సాధించడానికై ప్రత్యేక పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడానికై ప్రతిపాదించడం జరిగింది. హుడా క్రింద చాలా

పెద్ద ఏరియా వుంది. హైదరాబాదు, సికింద్రాబాదు లను కలుపుకుని మొత్తం దాదాపు 1800 చ.కి.మీ వుంటుంది. చిన్న ఏరియాను ఒక ప్రత్యేక ప్రాంతంగా డెవలప్ చేయడం కోసం అక్టోబర్ 31,2000 నాడు శాసనసభ సమావేశంలో లేనందున 12/2000 ఆర్డినెన్స్‌ను జారీ చేయడం జరిగింది. దీని వల్ల బుద్ద పూర్ణిమ, సైబరాబాదు ఈ రెండూ ఏరియాలు స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రిందకు వస్తాయి. సెక్షన్-3(ఎ) ప్రకారం స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి రావడం జరిగింది. గతంలో అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద కొన్ని పట్టణ ప్రాంతాలు డెవలప్ అయ్యాయి. అయితే ఈ స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ వల్ల పట్టణ ప్రాంతాలే గాకుండా వేరే ప్రాంతాలు కూడా అభివృద్ధి అవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో మంచి స్పెసిఫైడ్ ఏరియా వుంటే దాన్ని డెవలప్ చేయాలని ఈ కార్యక్రమం పెట్టుకోవడం జరిగింది. ఇది చాలా సింపుల్ బిల్లు, డెవలప్‌మెంట్ ఓరియంటేషన్‌తో ఈ బిల్లు తీసుకరావడం జరిగింది, కావున గౌరవ సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా దీనికి ఒప్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సా.6.00

SRI D. SRIDHAR BABU (Manthini) : Sir, any Bill which is proposed by the Government should aim it equitable development of the urban areas and the Hon'ble Minister has said that this Bill not only implies the urban areas, but also to other areas concerned to bring in special area development. I reiterate the point. All the Government policies should aim at equitable development. We are sorry to hear about this special area development Bill which has come in the form of Ordinance. I would like to ask the Hon'ble Minister as to what was the urgency in promulgating the Ordinance when the Assembly session is on. They should have waited till the Assembly is prorogued and in the recess, it should have taken-up and the bill should have been passed when the session is on. Was it so necessary to appease and to get credentials from other dignitaries to get this Bill approved. This Bill does not hold good as it does not have any financial memoranfum attached to it. Whatever is required to achieve the high standards of development that this Bill has envisaged is special investment zones and special tourist areas, infrastructural and managerial input. For all this, we need money without which this Bill does not hold good. I would like to ask the Hon'ble Minister that in this Bill, according to section 4, the Government may by notification declare such company or corporation. The definition of company or corporation in the urban areas is not mentioned and we cannot understand by this nomenclature specified in the urban areas, what do you mean by company or corporation? The constitution of any authority will not suffice the purpose without proper budgetary allocations or allocation of powers. It is not clearly mentioned in this Bill. As you all agree to dream for a noble objective, definitely it is a positive phenomena. But to make the people to live, definitely it will prove counter productive in promotion of societal works.

I would like to draw the attention of the Hon'ble Minister to the statement of objects and reasons wherein this Bill and the Government's commitment is being reflected. The last four lines definitely state creation of such things and the successful operation will catch the imagination of the people and eventually help in extending discipline, efficiency, managerial skills to the entire society. I would like to ask the Hon'ble Minister that when you have created Cyberabad in Hyderabad, was it instrumental in achieving this noble purpose? What is your experience Mr. Minister? If you catch the imagination of the people living in surrounding areas, definitely, I would like to say that we are still living in utopian society where we are visualising only the idealistic notions of such areas of development. Why not the government take broad-based development in all the urban areas. By telling in this Bill, the government by its approach has rightly said that the special investment zones and special tourist areas are exclusively inter-linked with the international laws and such high standards of development may not be achievable for the whole metropolitan areas. The Government on one side is agreeing that it cannot make development and on the other side they are going for development of special areas. Will it not create imbalance in the development of the State? Sir, I would like to mention here that the existing planning machinery which is available, the Government is definitely telling that this machinery is redundant to provide the necessary basic facilities to the people to live in urban areas. How can the Government fulfil its dream of Vision 2020 with its insufficient infrastructural facilities and insufficient administrative apparatus?

I would like to go for the master plan criteria which was envisaged in 1975 Act. Over the years, we are experiencing and the history is telling that all the master plan which has come through this Bill, the administrative machinery did not stick to it and ultimately resulted in chaos in the development of urban areas. You can see lots of encroachments and corruption in town planning in urban areas and the conglomeration of inefficient, unscrupulous and corrupt people around. I would like to talk on one more subject. This bill envisages growth and upgradation in priority areas. For environmental upgradation, we need systematic coordination between different departments. If you take Transport Department, if you take Civil Supplies Department and if you take Municipal Administration Department, if all these Departments work in tandem with each other, these objectives can be achieved. But, as a matter of fact, there is no such coordination between these Departments. You can see carbon monoxide in urban areas. The emission is so rampant. We can feel it 50 kilometers away from Hyderabad. Is it not proper to say by this special area development what we have envisaged? If you take Cyberabad into account, we have done environmental degradation. Recently, the Jubillee Hills road has been widened at the cost of depletion of natural resources i.e. natural forest without proper permission. Five to six acres of natural forest has been depleted. Is it upgradation or degradation? Lastly, Sir, we would like to denounce this bill as it brings inequitable development specially in urban areas and the Government have agreed through this Bill that it is incompetent to provide basic amenities and facilities to the existing urban areas without providing sufficient staff, with sufficient planning machinery and with sufficient financial resources. Thanking you very much for giving me this opportunity.

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, మనం వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం కొన్ని స్థానిక సంస్థలను ఏర్పాటుచేసుకున్నాము. గ్రామాల్లో పంచాయితీలు, మండలాల్లో మండల ప్రజా పరిషత్‌లు, పట్టణాల్లో మునిసిపాలిటీలు, నగరాల్లో కార్పొరేషన్లు ఏర్పాటుచేసుకున్నాము. కార్పొరేషన్స్‌ద్వారా పూర్తిస్థాయి అభివృద్ధి జరుగకపోవచ్చునేమోనన్న అనుమానంతో నగరాన్ని, కొన్ని పట్టణాలను, మండలాలను మరియు కొన్ని గ్రామ పంచాయితీలను కలిపి ఒక అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుచేసుకున్నాము.

సా .6.10

ఈయొక్క అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీని కూడా క్రియేట్ చేస్తున్నారు. ఇందులో మరలా కొన్ని నగరాలు, పట్టణాలు, పంచాయతీలు, మండలాలు వుంటాయి. అంటే కొన్ని మండలాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో వుంటాయి. స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద కొన్ని మండలాలు వుంటాయి. ఇదంతా చూస్తూ వుంటే స్టాటిస్టిక్స్ లోని ఒక థియరీ జ్ఞాపకం వస్తోంది. మ్యూచువల్ యిన్‌క్లూజివ్, మ్యూచువల్ ఎక్స్‌క్లూజివ్ అనేది ఆ థియరీ . ఆథియరీ వుంటే తప్ప ఏ పంచాయతీలు ఏసెక్టార్‌లో వున్నాయో తెలియని పరిస్థితి వుంది. మీరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏ ఆలోచనతో, ఏ లక్ష్యంతోనయితే పెట్టారో, అదే ఆలోచనతో, అదే లక్ష్యంతో స్పెషల్ ఏరియా డెవలవప్‌మెంట్ అథారిటీని కూడా పెట్టారు. ప్రత్యేకమైన ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం కోసం , పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం పెట్టబోతున్నట్లుగా చెబుతున్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా వఅంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఆటంకం కలిగిస్తున్న క్లాజులు ఏమిటి? ఈ అథారిటీని ఏర్పాటు చేయడంవల్ల అదనంగా కలుగుతున్న ఫెసిలిటీస్ ఏమిటి? ఈ రెండు అంశాలను వివరంగా చెబితే ఈ బిల్లును ఎందుకు తెస్తున్నారో అర్థం అవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వున్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాలను అదనంగా అభివృద్ధి చేయడం కోసం ఈ బిల్లును తేవాలని ప్రభుత్వం అనుకోవడం మంచిదే కావచ్చు. అది లేకపోవడం వల్ల వచ్చే నష్టం ఏమిటి? దాన్ని తీసుకువచ్చి ఏమి చేస్తున్నారు? జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కానీ వారు అందుకు సిద్ధపడడం లేదు. ఏదో ఒక రకంగా నెట్టుకుపోవాలని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం . ప్రకృతి పరిరక్షణకు, సహజవనరులు, మానవ నిర్మిత కట్టడాలకు సంబంధించి , ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి చట్టం వుంది. పట్టణ జనాభా అధికంగా

లేకపోయినా, పెద్దనగరాల పరిసరాల్లో లేకపోయినా, విస్తరింపచేయాలనేది భావం అని చెప్పారు. ఇంతకు ముందున్న వాటిని ఎంతవరకు అభివృద్ధి చేశారు? ఈ చట్టం వెలుగులో ఏమి చేస్తారు? ఇంకా గొప్పగా చేస్తామంటే ఎలా నమ్ముతాము? మరొకటి కూడా అన్నారు. ప్రస్తుతం వున్న ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన మహానగర, పట్టణ ప్రాంతాలలో ఎన్‌క్లేవ్స్ నిర్మాణం విజయవంతంగా చేయడానికి, అదేమాదిరిగా క్రమశిక్షణ, సమర్థత, నిర్వహణా సామర్థ్యం నగరాలలో విస్తరింపచేయడానికి దోహదపడుతుందని చెప్పారు. ప్రభుత్వం ఏమనుకుంటోంది? ఇప్పటివరకు చేయలేకపోయినాము. ఈ ఎన్‌క్లేవ్స్ ద్వారా చేస్తామంటున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు వచ్చే విధంగా చేస్తామంటే ఎలా నమ్మడం? మల్టీమిలియనీర్స్ కొరకు అంతర్జాతీయ ప్రమాణాలతో కడతాము. అంటే పెద్దవారికి ఒక రకంగా, చిన్న వారికి మరొక రకంగా వుంటాయా? దీనివల్ల ఎన్ని అనర్థాలు వస్తాయి? వారి కోసం ముస్తాబవుతున్నాము. అయినా ఈ బైటి శక్తులు మనల్ని వరించడం లేదు. ఈ యాక్టు లేనందున వచ్చే యిబ్బంది ఏమీ లేదు. చేస్తున్నందువల్ల వనగూడే ప్రయోజనం కూడా చెప్పలేదు. ఇంతకుముందు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వుంది. అయినా మహానగరాల్లో ఎంత అధ్వాన్న పరిస్థితి వుందనేది యింతకుముందే చర్చించాము. ఇదంతా ఎలా వుందంటే చట్టరీత్యా కొంతమందికి ఏదో ఒక రకంగా మేలు చేయాలనే దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నట్లుగా కనబడుతోంది. ఇది తప్పుడు బుద్ధితో కూడుకున్న బిల్లు. ఒక సామెత వుంది. బ్రతికి వున్నప్పుడు తండ్రికి గంజి కూడా పోయలేదు. చనిపోయాక మాత్రం తప్పకుండా తద్దినం పెడతానని నమ్మబలికినట్లుగా వుంది. ఉన్నదానితోనే ఏమీ చేయడం లేదు. ఈ బిల్లు ద్వారా అన్నీ చేస్తామంటే ఎవరయినా నమ్ముతారా? ఈ రకమైన దురాలోచన సరి అయినది కాదు. ఖచ్చితంగా ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, "To amend the A.P.Urban Areas Development Act,1975" అధ్యక్షా, ఈ బిల్లును పూర్తి స్థాయిలో నేను బలపరుస్తున్నాను. నా రాజకీయ జీవితం 1981 లో కౌన్సిలర్‌గా మొదలయింది. మునిసిపాలిటీస్‌లో మాస్టర్ ప్లాన్స్ యింప్లిమెంటేషన్ కానివ్వండి, సిస్టమేటిక్ యింప్లిమెంటేషన్ ఆఫ్ స్కీమ్స్ కానివ్వండి, అదే విధంగా ప్లానింగ్ కానివ్వండి, లేదా పట్టణాలు ఎలా దెబ్బతింటాయనేది నాకు అనుభవపూర్వకంగా తెలుస్తోంది. మాస్టర్ ప్లాన్స్ విషయంలో కానివ్వండి గవర్నెన్స్ , రెగ్యులేషన్స్ విషయంలో కానివ్వండి ఏమాత్రం పోస్ట్‌పోన్ చేయకుండా యింప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. ఇందాక శ్రీధర్ బాబు మాట్లాడుతూ చెప్పినట్లుగా ఇప్పటికే ప్రభుత్వాలు చెబుతున్నాయి మాస్టర్ ప్లాన్ యింప్లిమెంట్ చేయకపోతే మునిసిపాలిటీలకు ఆమాత్రం కూడా సహాయం చేయము అని. కొంతమంది యింప్లిమెంట్ చేయడంలేదు. ఆ విషయంలో ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. శ్రీధర్‌బాబు గారు పాజిటివ్ ఎప్రోచ్ అనే మాట అన్నారు. It is a positive approach. There is no second opinion about that. పాజిటివ్ అప్రోచ్ అనేది చాలా అవసరం . ఎందుకంటే పట్టణాల్లో జనాభా విపరీతంగా పెరుగుతోంది. కొన్ని ఏరియాస్‌లో మరీ ఎక్కువగా పాపులేషన్ పెరుగుతోంది. సిస్టమేటిక్ డెవలప్‌మెంట్ లేకపోతే భవిష్యత్తులో ఎన్విరాన్‌మెంట్ ప్రాబ్లమ్స్, ట్రాఫిక్ ప్రాబ్లమ్స్, , ఇంకా యితర సమస్యలు వచ్చే అవకాశం వుంది. స్పెషల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ అనేవి ఏరియాస్ ఎక్కువ వున్నప్పుడు ఐడెంటిఫై చేసి డెవలప్ చేయడానికి అవకాశం వుంటుంది. ఇది ఒక డ్రీమ్ అని, ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేదని గౌరవసభ్యులు అన్నారు. అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. One should have a dream. Then only one could try for reality. మనం రియాలిటీలోకి రావాలంటే, రియాలిటీని సాధించాలంటే డ్రీమ్ అవసరం . ఫైనాన్షియల్ మెమొరాండం లేకపోయినా, మునిసిపాలిటీలకు బడ్జెట్ వుంటుంది కనుక డెవలప్‌మెంట్ విషయంలో, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కొంత ఎలకేట్ చేయడానికి అవకాశం వుంది కనుక దీనికి ఫైనాన్షియల్ మెమొరాండం పెద్దగా అవసరం లేదు. ఇది ఒక రకమైన ఎమెండ్‌మెంట్. దీని ద్వారా కొన్ని ఏరియాస్‌ను నోటిఫై చేస్తాము కాబట్టి, ఆ ఏరియాస్ డెవలప్‌మెంట్ కొరకు చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. హుడా పరిధిలో కూడా స్పెషల్ డెవలపమెంట్ అథారిటీస్‌ను పెట్టాలని అనుకుంటున్నాము. అది మంచిదే. కొంతమంది అంటున్నారు మ్యూచువల్ యిన్‌క్లూజన్, మ్యూచువల్ ఎక్స్‌క్లూజన్ అని. వైజాగ్ దగ్గర ఋషికొండ వుంది. అక్కడ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడానికి కావలసిన నేచురల్ రిసోర్సెస్ వున్నాయి. టూరిజం కేంద్రంగా డెవలప్ చేయాలంటే

ఒక ప్లాన్ ప్రకారం చేయవలసి వుంటుంది. వైజాగ్‌లో కూడా చాలా పొటెన్షియల్ వుంది. అలాగే సైబరాబాద్, బుద్ధపూర్ణిమ, వీటిని డెవలప్ చేయాలన్నా, అంతర్జాతీయ స్థాయిలో నాణ్యతతో చక్కగా చేసి, ఫారినర్స్‌ను ఎట్రాక్ట్ చేయాలన్నా కొన్ని గైడ్‌లైన్స్ ప్రకారం డెవలప్ చేయవలసిన అవసరం వుంది. ఈ ఎనాక్ట్‌మెంట్ ద్వారా స్పీడ్‌గా ఐడెంటిఫై చేసి డెవలప్ చేయడంలో పొరబాటు ఏమీ లేదనేది నా అభిప్రాయం . ముందు డ్రీమ్ వుంటే, తరువాత రియాలిటీ వస్తుంది. విజన్ 2020 , ఇట్ ఈజ్ ఎ రియాలిటీ అని తమ ద్వారా మనవి చేస్తున్నాను. విజన్ 2020 కోసం కార్యక్రమాలను తయారు చేసి తప్పకుండా ముందుకు తీసుకుపోతాము. ఆ సెల్ఫ్ కాన్ఫిడెన్స్, కమిట్‌మెంట్ మాకు వుంది. విజన్ విషయంలో మాకు నమ్మకం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తప్పకుండా ఫైనాన్స్ కూడా అన్ని విధాలుగా ఏర్పాటు చేసుకుంటాము. డెవలప్‌మెంట్ కొరకు అనేకమంది ముందుకు వస్తున్నారు. తప్పకుండా ఇట్ విల్ బికం ఎ రియాలిటీ అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్ ప్రాధాన్యత గురించి నేను ముందుగానే చెప్పడం జరిగింది. 1800 చదరపు కిలోమీటర్ల అర్బన్ ఏరియా, ప్రత్యేక ప్రాధాన్యతగల ఏరియా గురించి అని చెప్పాను. ఇంపార్టెన్స్, స్పెషాలిటీ గల ఏరియాస్ కోసం అని చెప్పాను. అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియా మామూలుగా వుంటుంది. 1800 చదరపు కిలోమీటర్లు దొరకదు. స్పెషలైజేషన్ కొరకు దీన్ని తీసుకువచ్చాము. పట్టణపరిధిలో లేని భాగం కూడా దీని పరిధిలోకి వస్తుంది. శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆర్డినెన్స్ ఎందుకు తీసుకువచ్చారని అడిగారు. సైబరాబాదును త్వరగా అభివృద్ధి చేయాలని, బుద్ధపూర్ణిమ ప్రాజెక్టును కూడా త్వరితగతిన అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో , టూరిజం , ఐటి రంగాలను అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో ఆర్డినెన్స్‌ను తీసుకురావడం జరిగింది. ప్రభుత్వపరంగా కంపెనీ, కార్పొరేషన్ కూడా నడపడానికి వలవకాశం ఏర్పాటు చేయాలని, దానివల్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించవచ్చునని , ఈ రకంగా చేయడం జరుగుతోంది. మహరాష్ట్ర గవర్నమెంట్ ఇటువంటి కార్పొరేషన్‌ను ప్రైవేటు కంపెనీలతో వాటా పెట్టుకొని నడుపుతున్నారు. అదే పద్ధతి గురించి కూడా ఆలోచిస్తున్నాము. విదేశీ పెట్టుబడులు తేలిగ్గా రావాలనే వుద్దేశంతో కూడా తీసుకుంటున్నాము. ఇప్పటివరకు అర్బ న్ డెవలప్‌మెంట్ ఏమి సాధించారని కొందరుసభ్యులు అడిగారు. మాస్టర్ ప్లాన్స్ ఎన్నో చేశాము. పచ్చదనం, పార్కులు వచ్చాయి. సమగ్రాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. హరిబాబు గారు మాట్లాడుతూ ఎందుకు ప్రత్యేక చట్టం అని అడిగారు. నేను ఒకటే చెబుతున్నాను. బుద్ధపూర్ణిమ, టూరిజం డెవలప్‌మెంట్ మొదలైన అంశాలను తీసుకుంటే , పెట్టుబడులు పెట్టి ఆకర్షించడానికి అవకాశం వుంటుందనే వుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది తప్ప, మరే దురుద్దేశం లేదు. చాలా పెద్ద ఏరియాస్‌కు మాస్టర్ ప్లాన్ చేయడం కష్టం . ఆ వుద్దేశంతో చేశామనేది సభాముఖంగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చివరగా చెప్పేది ఏమంటే మాది దురుద్దేశం కాదు. ఉదాహరణకు అరకు లోయ వుంది. దీనివల్ల అక్కడ డెవలప్ చేయడానికి అవకాశం వుంటుంది. స్పెషల్ అథారిటీ ద్వారా చేయాలనే వుద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నాము తప్ప వేరే వుద్దేశం లేదు. రాష్ట్రంలో ఎక్కడైనా సరే స్పెషల్ ఏరియాను డెవలప్ చేయాలంటే దీని ద్వారా డెవలప్‌చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.
సా.6.20

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మనకు హుడా రెండు జిల్లాలలో స్పెషల్ డెవలప్‌మెంట్ కొరకు వుంది. అది కాకుండా కుడా ( కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ) కూడా వుంది. ఎంసిహెచ్ వుంది. ఇవి కాకుండా పది మునిసిపాలిటీలు వున్నాయి. చుట్టుపక్కల కొన్ని మండలాలు వున్నాయి. ఈ రకంగా స్పెషలైజేషన్ పేరుతో డివిజన్స్ ఓపెన్ చేసి అవసరం లేని స్టాఫ్‌ను అక్కడ పెట్టి చేస్తున్నారు. అడిషనల్ స్టాఫ్‌ను అక్కడ వుంచుతున్నారు. సిటీ పక్కనే వుంటారని తీసుకువచ్చి అక్కడ వేస్తారు. గడ్డి అన్నారం మునిసిపాలిటీలో ఇలాగే చేస్తున్నారు. ఎవరి కొరకైనా ఇది క్రియేట్ చేసి చేస్తున్నారా? ఆఫీసర్స్ కొరకు, క్లర్క్స్ కొరకు చేస్తున్నారా? చిత్తశుద్ధితో డెవలప్ చేయాలనుకుంటే ఎందుకు ఎమువుంట్స్ యియర్‌మార్క్ చేయలేదు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. కొన్ని ఏరియాస్‌ను స్పెసిఫిక్‌గా డెవలప్ చేయాలనుకున్నప్పుడు వెసులుబాటు వుండడం కోసం పెట్టిన బిల్లు అని చెప్పారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: కొంతమంది కన్వీనియెన్స్ కోసం ఇది క్రియేట్ చేస్తున్నారా లేక స్పెసిఫిక్ ఏరియాస్ డెవలప్‌మెంట్ కొరకు చేస్తున్నారా? ఉదాహరణకు సైబరాబాదు వుంది. దాన్ని వెల్‌కం చేస్తాను. కానీ సైబరాబాదులో ఒక్క కిలోమీటర్ దూరం కూడా ఒక్క డ్రైనేజ్ పంపు కూడా యింతవరకు వేయలేదు. అది వాస్తవం . ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌లో చేస్తామని అంటున్నారు. హైదరాబాదులో మంచినీరు లేదు. రెండు రోజులకు ఒకసారి మంచినీరు వస్తుంది. స్పెసిఫిక్ ఏరియాస్ డెవలప్ చేయాలన్నప్పుడు ప్రత్యేకంగా ప్లాన్‌లో మనీ యియర్‌మార్క్ చేస్తారా? ఎక్స్‌ట్రా ఎంప్లాయిస్‌కు ఆశ్రయంగా కాకుండా చూస్తారా? ఒక దానికి హుడా, మరొకదానికి మునిసిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్, యిండస్ట్రియల్ మునిసిపాలిటీస్ అంటూ రకరకాలుగా వున్నాయి. వాటిని మీరు కంట్రోల్ చేయడం లేదు. వారి యిష్టం వచ్చినట్లు వారు చేస్తున్నారు. దాని గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు ? కొన్ని ఏరియాస్‌ను మురికి కూపాలుగా మార్చే ఆలోచన ఏమయినా మీకు వుందా? ఆటోనగర్‌లో మునిసిపాలిటీస్ నుండి చెత్త తెచ్చి డంప్ చేస్తున్నారు. అక్కడ యింకా చెత్త ఎక్కువ తెచ్చి వేసి డెవలప్ చేసే లోచన చేస్తున్నారా?

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ వుద్దేశం చెప్పాను. మునిసిపాలిటీస్‌ను కానివ్వండి, మునిసిపల్ కార్పొరేషన్స్‌ను కానివ్వండి, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌ను కానివ్వండి దెబ్బతీసే ఆలోచన చేయడంలేదు. స్పెసిఫిక్ డెవలప్‌మెంట్ కొరకు తెస్తున్నామని చెబితే వద్దంటే ఎలా? బుద్ధపూర్ణిమ, నక్లెస్ రోడ్డు , హుసేన్‌సాగర్ యివన్నీ బాగున్నాయా, లేదా? ఇవన్నీ డెవలప్ చేశాము. ప్రత్యేక ప్రాంతాల డెవలప్‌మెంట్ కొరకు ప్రత్యేక అవకాశాలను వాడుకొని డెవలప్ చేయడం కొరకు ఏర్పాటు చేశాము. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అధికారాలు యిచ్చినట్లే దీనికి కూడా అధికారాలు యిస్తున్నాము. రాష్ట్రంలో మంచి కార్యక్రమం చేస్తున్నప్పుడు సపోర్టు చేయాలి. ఎక్కడ స్పెషాలిటీ వుంటే అక్కడ దీన్ని తీసుకుంటాము. టూరిజం, ఐటి ఈ రకంగా డెవలప్ చేయవలసినవి రకరకాలు వున్నాయి. అరకు లోయ విషయం చెప్పాను. ప్రత్యేక పరిస్థితుల్లో చేస్తామని చెప్పాను. అన్నీ తీసుకుంటామని చెప్పలేదు. ప్రత్యేక పరిస్థితుల్లో తీసుకుంటాము తప్ప వేరే వుద్దేశం లేదు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఎవరు అపోజ్ చేశారు? నేను అడిగిన దానికి జవాబు చెప్పకుండా విశాఖపట్నం మొదలైన ఊళ్లన్నీ తిరిగి వచ్చారు. నేనేదో అపోజ్ చేస్తున్నట్లుగా మాట్లాడారు. నేను అపోజ్ చేయడంలేదు. గవర్నమెంట్‌కు కమిట్‌మెంట్ వుండి ఎస్యూరెన్స్ యివ్వాలి. అది చెప్పమని అడిగాను. ఆటోనగర్‌లో చెత్త ఎక్కువ వేసే కార్యక్రమం గురించి ఆలోచిస్తున్నారా లేక తగ్గించే ఏర్పాటు చేస్తున్నారా అని అడిగాను. దానికి సమాధానం చెప్పకుండా వారు ఊరంతా తిరిగి వస్తే ఎలా?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న వివిధ ప్రాంతాలలో స్పెసిఫిక్‌గా వున్న ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం , రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా చేయడం కోసం ఈ బిల్లు తెచ్చామని అన్నారు. ఈ రాష్ట్రంలో ఆ విధంగా ప్రత్యేక ప్రాంతాలు ఏవయినా గుర్తించారా? లేక హైదరాబాదు,సికిందరాబాదు చుట్టుపక్కల ప్రాంతాలకే ఈ బిల్లు పరిమితమైందా? రాష్ట్రంలో యితర ప్రాంతాలలో కూడా గుర్తించినట్లయితే నిధుల కేటాయింపు జరిగిందా? డ్రీమ్ వుండవలసిందేనని గౌరవసభ్యులు అన్నారు. డ్రీమ్‌తోబాటు క్రీమ్ కూడా కావలసి వుంటుంది. డ్రీం తోబాటు క్రీం వుండే విధంగా ఎన్ని ప్రాంతాలను ఐడెంటిఫై చేశారు? ఆ ప్రాంతాలనన్నింటిని అభివృద్ధి చేయడం కోసం ప్లాన్ ఎలకేషన్ ఎంతో చెప్పగలుగుతే ఈ బిల్లు బాగుంటుంది. లేకపోతే సైబరాబాదుకో, బుద్ధపూర్ణిమకో, హైదరాబాదులోని ఒక ప్రాంతానికో ఈ బిల్లు పరిమితమయ్యే ప్రమాదం వుంది. క్లారిఫై చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఏరియాస్ గుర్తించారా అని మీరు అడిగిన దానిలో పాయింట్ వుంది. ఏరియాస్ ఐడెంటిఫై చేసినప్పుడు ప్రాజెక్ట్ రిపోర్టు వుంటుంది. దానిప్రకారం అక్కడికక్కడ యిస్తారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: వారికి డ్రీమ్ కూడా లేదు, కానీ డ్రీమ్స్ వున్నాయని అప్పల సూర్యనారాయణగారు చెప్పారు. క్రీం లేని డ్రీం ఏమి ఉపయోగపడుతుందని అడుగుతున్నాను.
సా.6.30

మీ యొక్క డ్రీమ్ ప్రకారం ఈ రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను గుర్తించటం జరిగింది. ఈ విధంగా గుర్తించి ప్రత్యేకంగా అభివృద్ధిచేయ తలపెట్టిన కేంద్రాలను స్పెసిఫిక్‌గా చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: ప్రస్తుతానికి రెండు ప్రాంతాలను గుర్తించాము,తరువాత మిగిలినవి చేస్తాము. హైదరాబాదులోని బుద్ధపూర్ణిమ ప్రాజెక్ట్, సైబరాబాద్‌లను గుర్తించటం జరిగింది. ఈ రెంటి తరువాత మిగిలిన కార్యక్రమాలను ఆలోచిస్తాము. రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాలు ఒకేసారి చేయలేము. అందువలననే రెండు ప్రాంతాలను ముందుగా గుర్తించటం జరిగింది. వాటిని డెవలప్‌చేయటానికి కావలసిన ప్రోగ్రామ్స్ ఇప్పుడు పెట్టుకున్నాము. ఒక మంచి కాన్‌సెప్ట్‌తో వచ్చాము. దీని ఉద్దేశ్యం అర్థంచేసుకోవాలి.

శ్రీ నోముల నరసింహయ్య: గౌరవమంత్రిగారు బాగా దులిపేస్తున్నారు. నేను స్పెసిఫిక్‌గా అడిగాను, అయినా సమాధానం రాలేదు. హైదరాబాదు ఎంతో చరిత్ర కలిగింది. నవాబు, ఇతర పెద్దమనుష్యులు అనేక రకాల ఎక్విప్‌మెంట్‌ను తెచ్చి ఇక్కడ పెట్టినారు. తరువాత మనవాళ్లు దీనిని హైదరా'బాదు'గా తయారుచేశారు. అదేవిధంగా 'సికిందరాబాదు' అనే మరొక 'బాదు'ను తయారుచేశారు. ఇప్పుడు 'సైబరాబాదు' అనే మరొక 'బాదు'ను తయారుచేస్తున్నారు. దీనికి నేను అభ్యంతరం పెట్టటంలేదు, తయారుచేయండి. ఈ సందర్భంగా నేను తమరి ద్వారా మనవిచేసేదేమంటే ప్రభుత్వ భూములను ఎన్‌క్లేవ్స్, రియల్ ఎస్టేట్స్ చేయటం కోసం వీటిని ఎవరైనా పెద్దమనుష్యులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారా, లేదా? హైదరాబాదులో 62% మాత్రమే డ్రైనేజ్ వ్యవస్థ ఉందని, మిగిలినదంతా మురికికూపంగా ఉన్నదని గౌరవసభ్యులు ఇప్పుడే తెలియచేశారు. ఏదైనా ఒక ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతాన్ని డెవలప్‌చేయాలని మీరు అనుకున్నప్పుడు ప్రస్తుతం ఉన్న మునిసిపాలిటీ చట్టాలు, స్థానిక చట్టాలు అందుకు అడ్డంరావు. ఈ చట్టాన్ని తెచ్చి ఏదో కొన్ని స్పెసిఫిక్ ఏరియాస్‌లో కొంతమంది లబ్ధికోసం చేసే ప్రయత్నం ఏదైనా ఉన్నదా, లేదా చెప్పండి. మంత్రిగారికి సూటిగా, అర్థమయ్యేలా ఒక మాట చెప్పదలచుకున్నాను. ''ఎల్లయ్యకు ఎద్దు లేదు, మల్లయ్యకు బండి లేదు, కాని వీరిద్దరూ బాడుగ కోసం కొట్లాడుకుంటున్నారు.'' మీ వద్ద డబ్బులు లేవు. అటువంటప్పుడు ఈ పంచాయితీ అంతా ఎందుకు? మీరేమి చేయబోతున్నారు?

శ్రీ పి. లక్ష్మయ్య (జనగాం) : అధ్యక్షా, క్రమానుసరమైన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ వంటి లక్ష్యాలను సాధించేందుకు మాత్రమే ఈ బిల్లును ప్రవేశపెట్టామని స్పెషల్ ఏరియాస్ జోన్ ఏర్పాటు ఉద్దేశ్యాన్ని చెప్పారు. దీని అర్థం ఏమిటి? ఇప్పుడు పనిచేస్తున్న సంస్థల ద్వారా పైన చెప్పిన రెండు రంగాలలో విఫలమైనట్లు మీరు అంగీకరిస్తున్నారా? ఇటువంటి ప్రత్యేకమైన జోన్‌లలో మనవారికి కమ్యూనిటి హాల్స్, సినిమా హాల్స్ కొరకు స్థలం కేటాయిస్తారా?

శ్రీ బి.వి. మోహనరెడ్డి: హుడా స్పెషలైజేషన్ క్రింద ఈ బిల్లును తీసుకురావటం జరిగిందని క్లియర్‌గా చెప్పటం జరిగింది. హుడా క్రింద చాలా పెద్ద ఏరియా ఉన్నది. కనుక అందులో రెండు ఏరియాస్ ప్రత్యేకంగా అభివృద్ధి చేయటం కోసం తీసుకుంటున్నాము. హుడా ఈ ఏరియాస్ అభివృద్ధిచేయటంలో విఫలమైందని చెప్పటంలేదు. 3,800 చదరపు కిలోమీటర్ల

విస్తీర్ణంలో ఈ హుడా ఉన్నది. నాలెడ్జ్‌పార్క్, బిజినెస్ స్కూల్, ఐ.టి.ఐ.లు ఎన్నో క్రొత్తగా వస్తున్నాయి. అటువంటివాటి అభివృద్ధి కోసం స్పెసిఫిక్‌గా ఒక అథారిటీ పెట్టుకున్నట్లయితే వాటిని బాగా అభివృద్ధిచేయటానికి బాగుంటుంది. మంచి కన్‌సల్టెంట్‌ను పెట్టుకుని చక్కటి వాతావరణంలో వీటిని అభివృద్ధి చేయటానికి అవకాశం ఉన్నది. తరువాత రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను డెవలప్‌చేయటానికి అవకాశం ఉన్నది. దయచేసి గౌరవసభ్యులు అర్థంచేసుకోవాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That this House disapproves the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No.12 of 2000) promulgated by the Governor on 31-10-2000."

(PAUSE)

The motion was negatived and the Statutory Resolution was lost.

MR.DEPUTY SPEAKER: The question is:

" That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2001 (L.A.Bill No.4 of 2001) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Clauses 2-4, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 2-4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V.MOHAN REDDY (DEPUTISING THE MINSTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

" That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill 2001 (L.A.Bill No.4 of 2001) be passed. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill 2001 (L.A.Bill No.4 of 2001) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.DEPUTY SPEAKER: Now, discussion on Agriculture group of Demands for G rants.

## 2001-2002 సం .నకు వార్షి ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన
## వ్యవసాయం మరియు తదితర డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

శ్రీమతి జి. అరుణకుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, ఒకనాడు యావత్ భారతదేశానికి భాండాగారమని వేనోళ్ల కొనియాడబడిన మన ఆంధ్ర రాష్ట్రం ఈరోజు రైతు ఆత్మహత్యలతో రికార్డు సృష్టిస్తోందంటే ఒక ప్రజాప్రతినిధిగా సిగ్గుపడుతున్నాను. రైతులు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులలో చనిపోతూ ఆ అప్పులనే తన వారసత్వంగా కుటుంబానికి ఇచ్చిపోతున్నారు. ''అన్నపూర్ణ నా దేశం నమో నమామి'' అన్న నినాదానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లోని రైతులు తలకుమించిన అప్పుల భారంతో క్రుంగిపోతుంటే మనమంతా చేష్టలుడికి చూస్తున్నాము. రూ.40,000 కోట్లు అప్పుల భారంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎకానమి సర్వేల ప్రకారం రాష్ట్రంలోని ఒక్కొక్క రైతు కుటుంబం రూ.30,000 అప్పులు కట్టవలసిన పరిస్థితి ఉందంటే అందులో ఏమాత్రం అతిశయోక్తిలేదు. సహకారసంఘాలకు, బ్యాంకులకు చెల్లించవలసిన అప్పులు మొత్తం సుమారు రూ.30,000 ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఆత్మహత్యలు తప్ప వేరే దారిలేదంటే అతిశయోక్తి కాదు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములు పేద రైతులకు పంచి ఇచ్చింది. అగ్రికల్చురల్ రీసెర్చ్ సెంటర్స్, అగ్రికల్చర్ కాలేజెస్ మాత్రమేకాక భారీ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించటం జరిగింది. బ్యాంకుల జాతీయికరణ తరువాత గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ఋణ సదుపాయం కల్పించటం జరిగింది. రైతులకు మద్దతుధర ఇవ్వటానికి నిర్ణయం తీసుకోవటం జరిగింది. మార్కెట్ యార్డులు స్థాపించటం జరిగింది. ఒక ప్రక్క నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులతో రైతులు దిక్కులేకుండా ఉంటే మరొక ప్రక్క పండించిన పంటకు గిట్టుబాటుధర కూడా లేనందున రైతులు వేరే ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. మదనపల్లెలో టమోటాలు ఎక్కువగా పండిస్తారు. 10 కిలోల బుట్ట ధర రూ.3 నుండి రూ.5 వరకు పలుకుతోంది. అనగా కిలో సుమారు 30 పైసలు పడుతోంది. తిరుపతికి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడుగారు వచ్చినప్పుడు మా నియోజకవర్గంలో కిసాన్ కార్డ్స్ పంచటం జరిగింది.ఆ కార్యక్రమానికి నన్ను కూడా బ్యాంకర్స్ ఆహ్వానించగా నేను కూడా వెళ్లటం జరిగింది. బ్యాంక్ అధికారి ఒకరు టమోటా ధర గురించి ఆ సమావేశంలో మాట్లాడుతూ బెంగుళూరులో కిలో రూ.8, ఢిల్లీలో కిలో రూ.18గా టమోట ధర ఉండగా మావద్ద మాత్రం 30 పైసలు మాత్రమే ఉందని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో రైతులకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాయి. మిరపకాయలు, చింతపండు, వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు మొదలగు వాటి ధరలు 10 సంవత్సరాల ముందు ఉన్న ధరలకంటే తగ్గిపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిని అందరూ గమనించాలి. చింతపండుకు గిట్టుబాటుధర లేదు. చిత్తూరు జిల్లా రైతులు చింతపండును కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచుకున్నారు.

సా.6.40

కాని ఈనాడు చింతపండు, మిరపకాయల ధరలు కూడా పడిపోయి కోల్డ్ స్టోరేజీలకు అద్దెలు కట్టలేని పరిస్థితిలో నాకు తెలిసి చిత్తూరు జిల్లాలోని రైతులు మగ్గుతున్నారు అంటే అతిశయోక్తి కాదు. ఈనాడు ప్రపంచంలో కేవలం 5 శాతం వ్యవసాయ రంగం పైన ఆధారపడిన దేశాలు వ్యవసాయాభివృద్ధికి నిర్దుష్టమైన స్థాయిలో సబ్సిడీలు ప్రోత్సహిస్తున్నది. 75 శాతం వ్యవసాయం

పైన ఆధారపడిన మన దేశంలో రైతులకు ఇస్తున్నది శుష్క వాగ్దానాలు తప్ప సబ్సిడీలు కాదు అన్నది ఈ వివరాలు చూస్తే మనకు అర్థం అవుతుంది. జపాన్ 72.5 శాతం, అమెరికా 25 శాతం ఇస్తున్నది. మన దేశానికి వస్తే 3 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఈ దేశం రైతు శ్రేయస్సు కోసం ఎంతవరకు పాటుపడుతున్నదో మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన గ్రామాలలో 75 శాతం రైతులు ఉన్నారు. 25 శాతం రైతు కూలీలు ఉన్నారు. మొత్తం భారత దేశ జనాభా 100 శాతం వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు. వీరిని ఆధారం చేసుకుని 25 శాతం రైతు కూలీలు ఉన్నారు. కాని ఈ రోజు రైతుకు గిట్టుబాటు ధరలు లేకుండా పండించిన పంటకు ఏ విధమైన ధరలు లేకుండా విద్యుత్ ఛార్జీలు కట్టలేకుండా, పెరిగిన ధరలతో ఎరువులు కొనలేకుండా రైతు ఇబ్బంది పడుతున్నాడు. రైతు దేశానికి వెన్నెముక, పట్టుగొమ్మ అని నినదించిన మహోన్నతులు గ్రామాలలోని రైతులు కాని, రైతు కూలీలు కానీ ఈ రోజు ఏమీ లేకుండా నిరాధారంగా ఉండే పరిస్థితి వచ్చి టౌన్స్‌కు వలసపోతున్నారు. ఈ తరుణంలో భారత దేశంలో కాని ఆంధ్రదేశంలో కాని నిరుద్యోగ సమస్య పెనుభూతమై పట్టిపీడిస్తున్నది. గ్రామాలలోని ప్రజలు ఏమి చేయాలో తెలియక వ్యవసాయం మీద ఆధారపడి బ్రతకలేక అప్పుల పాలయ్యి పట్టణాలకు వెళుతుంటే వీరందరికీ ఉద్యోగాలు ఎట్లా వస్తాయి? వీరందరికీ జీవనోపాధి ఎట్లా వస్తుంది అని ఈ తరుణంలో ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇంతకు ముందు సహకార రుణాలు మార్చి 31 లోగా చెల్లిస్తే 6 1/2 శాతం రిబేటు ఇస్తాము అని చెప్పి స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ప్రవేశ పెట్టారు. కాని కాంగ్రెసు ప్రభుత్వం మూడు నెలలు ఆలస్యం చేసేసరికి తెలుగు దేశం పార్టీవారే ఆరోజు సభలో గొడవ చేయడం జరిగింది. కాని ఈ రోజు మార్చి 31 లోగా చెల్లిస్తే 6 1/2 శాతం రిబేటు ఇస్తాము అని చెప్పింది ఎక్కడికి అదృశ్యం అయిందో తెలియని పరిస్థితిలో ఉంది. దానిని ఎందుకు కొనసాగించడం లేదు?

ఇకపోతే రైతుల కరెంటు కష్టాలు – కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దుష్టంగా వ్యవసాయ రంగానికి 12 గంటలు విద్యుత్ సరఫరా చేసింది. విద్యుత్ సంక్షోభం ముదిరిన తరువాత ప్రభుత్వం రైతులకు ఎట్టి పరిస్థితిలో కూడా 9 గంటలు సరఫరా చేస్తామని వాగ్దానం చేసి 5 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేసింది. ఓన్ యువర్ ట్రాన్స్‌ఫార్మర్ అని అర్థం లేని ప్రణాళికలు ప్రవేశ పెట్టి ట్రాన్స్‌ఫార్మర్‌కి, దానితోబాటు స్తంభాలకు, వైర్లకు రైతు చేత డబ్బు కట్టించేలా వత్తిడి చేసి దాని వెనుక ఉన్న ప్రయోజనాన్ని రైతుకు అందకుండా దళారుల జేబులు నింపుతున్నదీ ఈ ప్రభుత్వం.

చిత్తూరు జిల్లా లోని పల్లెసీమలలో సన్నకారు, చిన్నకారు రైతులు చాలామంది పట్టు గూళ్ల పరిశ్రమలో బ్రతుకుతున్నారు. అర ఎకరం ఉండే వారు కూడా సెరికల్చర్ పైన ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా మహిళలు మల్బరీ శాఖ పట్ల ఆకర్షితులవుతున్నారు. చిత్తూరు జిల్లాలో చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు పట్టుపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. పట్టుగూళ్ల ఖరీదు ఇంతకు ముందు రు.400 లు ఉంటే అది రు.130 లకు పడిపోయింది. ప్రస్తుతం సిల్క్ ధర రు.1300 నుంచి రు.900 లకు తగ్గిపోయింది. రైతులు పాత పద్ధతులు అనుసరించి సరయిన దిగుబడులు పొందలేక పోతున్నారు. అర ఎకరం ఉన్న రైతులు కూడా పట్టుపరిశ్రమ రైతులు నేడు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయి నాకు ఒక లేఖ రాశారు. పట్టు పరిశ్రమలో ఉన్న సమస్యల గురించి రాశారు. '' చిత్తూరు జిల్లాలో ఎక్కువ విస్తీర్ణం సాగు చేస్తున్నారు. అంతా సన్న చిన్న కారు రైతులు. కానీ ఇప్పటికీ వారు పాత పద్ధతులనే అవలంభిస్తున్నారు. దాని వల్ల నాణ్యత తక్కువ గల గూళ్ళు, పట్టుదారము పండిస్తున్నారు. మల్బరీ శాఖలో జీవనోపాధి సాగిస్తున్నవారిలో పూర్తిగా మహిళల పాత్ర ఎంతో ఉంది. మల్బరీ శాఖలో ఉన్న సమస్యలు వారు వ్రాసినది. మహిళా రైతులకు ప్రత్యేకమైన తొట్లెలను ఏర్పాటు చేశారు. మహిళా పట్టు రైతు సంవత్సరం జరిపారు. అయినా మార్కెట్లలో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కలిగించలేదని రాయడం జరిగింది. ''

మార్కెట్లో వేలంపాట పాడే విధానాన్ని కూడా మార్పు చేయాలని వారు కోరారు. వేలం పాట 10 పైసల నుంచీ పెంచుతూ పాట పాడుతున్నారు. ప్రభుత్వం దీనిని 20 పైసలకు పెంచారు. ఈ కాలంలో 10 పైసలు అంటే అడుక్కునే వారు కూడా నిరాకరిస్తున్నారు. రైతుకు విలువ కట్టేది 10 పైసలతోనా? స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయింది. ఇంకా పాత పద్ధతిలోనే ఉన్నాము. వేలం పాట 50 పైసల నుంచి రూపాయికి పెంచాలని సెరికల్చర్ రైతులు అందరూ కూడా వారు నాకు ఈ ఉత్తరంలో రాయడం జరిగింది.

డైరీ విషయానికి వస్తే చిత్తూరు జిల్లా లోనే కాక దేశంలోనే మన్ననలు అందుకున్న చిత్తూరు జిల్లా డైరీ మహిళలతో నిర్వహింపబడి పేరు గాంచింది. ఈనాడు పాల సేకరణ తగ్గిపోయింది. ఆవుపాల సేకరణకు అగ్రగామిగా నిలిచిన చిత్తూరు డైరి దిక్కు తోచని స్థితిలో మూసివేతకు దారి వెతుక్కుంటున్నది అంటే అతిశయోక్తి కాదు. అగ్రికల్చర్ తరువాత దాదాపు లక్ష కుటుంబాలు చిత్తూరు జిల్లా సహకార డైరీ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. రోజులు 3 లక్షల లీటర్లు సేకరించే స్థాయి నుంచి ఈరోజు 27 వేల లీటర్లు సేకరించే స్థాయికి దిగజారిపోయింది. ఈ నెల కనుక్కుంటే రోజుకు 3 వేల లీటర్లు మాత్రమే సేకరిస్తున్నట్లు తెలియ వచ్చింది. మరో పక్క ప్రైవేటు రంగంలో 1991 లో చిత్తూరు జిల్లాలోనే స్థాపితమైన హెరిటేజ్ ఫుడ్స్ డైలీ 3 వేల లీటర్లు సేకరించే స్థాయి నుంచి 3 లక్షలు సేకరించే స్థాయికి పెరిగిన కథ లోక విదితం అన్నది మీ అందరికీ తెలిసిన విషయమే. ఈనాడు మినరల్ నీటి ధర రు.11 లు పలుకుతున్నది. పాల ధర రు.6.00 లు పలుకుతున్నది. రైతుకు ఇచ్చేది రు.6.00 లే. ఇవన్ని అగ్రికల్చర్‌లో మహిళా ఇండస్ట్రీస్. పాల డైరీ కాని, పౌల్ట్రీ కాని, సెరికల్చర్ కాని. మహిళలను దెబ్బ కొట్టే విధంగా సహకార వ్యవస్థలను మూత వేసే తరుణం వస్తున్నది. డ్వాక్రా మహిళలు అంటున్నారు. దీపం పథకం ఇస్తాము అంటున్నారు. సెల్ ఫోన్స్ ఇస్తాము అంటున్నారు. కాని రైతు మహిళలు అందరూ కూడా ఆధారపడి బ్రతుకుతున్న పౌల్ట్రీ ఫారమ్స్ కాని, డైరీ కాని, సెరికల్చర్ కాని వీటి అన్నిటికి గిట్టుబాటు ధరలు కల్పించండి. వీరికి ఉపయోగపడే రీతిలో కావలసిన సౌకర్యాలు కల్పించండి. వాటికి పోటీగా సహకార వ్యవస్థను నాశనం చేసే విధంగా దెబ్బ తీయడం శోచనీయం అని గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

(డా.ఎమ్.వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

చిత్తూరు జిల్లాలో ఇజ్రాయిల్ టెక్నాలజీ అని కుప్పంలో చాలా గొప్ప టెక్నాలజీ అని అభివర్ణించి దానిని పదే పదే చెబుతున్నారు. 162 మంది రైతుల నుంచి 200 ఎకరాలు తీసుకుని 182 ఎకరాలు సాగులోకి తెచ్చారు. దీనికి పూర్తిగా ఖర్చు పెట్టింది 1997 నుంచి 2000 సంవత్సరం వరకు అంటే మూడు సంవత్సరాలలో రు.9,63,77,000 లు. మొదటి సంవత్సరం రైతుకు మాగాణీకి రు.8000 లు, మెట్ట ప్రాంతానికి ఎకరానికి రు.3000 లు ఇస్తాము అన్నారు. రెండవ సంవత్సరానికి ఎకరాకు రు.10 వేలు, మూడు సంవత్సరాల 6 నెలలకు రు.5 వేలు ఇస్తాము అన్నారు. అంటే మొత్తం మీద రు. 9.43 కోట్లు ఖర్చు పెడితే రెండున్నర సంవత్సరాలకు రు.1,74,38,692 లు వచ్చింది. అంటే ఎకరాకు ఖర్చుతో కలిపి రెవిన్యూ రు.29,306 లు వచ్చింది. ఇదే విధంగా రైతుకు ఇచ్చేట్లయితే అన్ని భూములు తీసుకుంటాము అంటున్నారు. ఇందులో కన్సల్టన్సీ ఫీజు ఈ ఫారినర్స్‌కు ఈ మూడు సంవత్సరాలకు రు.2.50 కోట్లు ఇచ్చారు. వారికి కారు నివాసానికి విలాసవంతమైన భవనాలు, ఖర్చులు అవన్నీ కూడా కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టారు. ఈ డబ్బు రైతులకు చెల్లించి ఉంటే ఎంతో బాగుండేది అని మొన్న కుప్పం వెళ్లినప్పుడు అక్కడి రైతులు ఏడుస్తున్నారు. మా భూములు మాకు ఇచ్చివేయండి ఇదంతా పంచితే ఎకరాకు మాకు రు.5.00 లక్షలు వస్తుంది ఈ ఖర్చు పెట్టిన డబ్బు అంతా చూసినట్లయితే అని అంటున్నారు.
సా.6 . 50

ఎకరాకు 5 లక్షలు వస్తుంది . కాబట్టి, ఇవన్ని ఖర్చులు తగ్గించేసి, ఎకరాకు 5 లక్షలు ఇస్తే చాలా బాగుంటుంది . మా భూములు మాకు ఇవ్వండి? మాకు ఏమీ గిట్టుబాటుధరలు లేవు . తెలుగు దేశం ప్రభుత్వం వచ్చినప్పుడు

ఇజ్రాయిల్ టెక్నాలజి పెట్టడానికి చిత్తూరు, కడప , అనంతపూర్ నుంచి ఒక సర్వేయర్ – ఎంఆర్‌వొ ఆఫీసు నుంచి వచ్చారు . రాయలసీమలోని రైతు కుటుంబాల దగ్గరికి వెళ్లి సర్వేచేయడం – పాసుపుస్తకాలు తీసుకెళ్లి, వారికి ఇవ్వడం జరుగుతా వుంది . మాకు ఎంతో మంచి కాలం వచ్చింది, మేమంతా స్వర్గంలో వుంటాం అనుకున్నారు రైతులు . భూములు తనఖా పెట్టుకోవాలంటె, ఒక విధిలేని పరిస్థితుల్లో రైతులు విలవిల్లాడుతున్నారంటె, రైతాంగం పరిస్థితి ఆలోచించాలి . ముఖ్యమంత్రిగారు, తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు, ఎంఎల్‌ఏగా లేనప్పుడు కర్షకపరిషత్‌ను ప్రకటించడం జరిగింది . దానిలో చంద్రగిరి మండలమును ఆదర్శమండలంగా చేయడం జరిగింది . 1988లో రైతుల సంక్షేమం కోసం కర్షకపరిషత్తును ఏర్పర్చాలని ప్రకటించి, ఈ పరిషత్తుకు విస్తృతాధికారాలు కట్టబెట్టారు . అప్పుడు 7 శాఖలకు సంబంధించిన మంత్రులు అందరూ కూడా దీనికి అన్ని అధికారాలు కుడా కర్షక పరిషత్తుకు ఇవ్వడం జరిగింది . దీని ఉద్దేశ్యం ఏమిటంటె, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించే అధికారం, మండలాల్లో కర్షకపరిషత్తుకు ఎన్నికలు జరుపుకుని, అక్కడే రైతులకు కావలసిన గిట్టుబాటు ధరలు, రైతుల సమస్యలకు సమాధానంగా కర్షకపరిషత్తును ఏర్పరచామన్నారు . కాని, ఈరోజు రైతు బజార్ అని పెట్టారు . ముఖ్యమంత్రిగారు ఆనాడు ఈ కర్షకపర్షత్‌కు ఛైర్మన్‌గా కూడా వున్నారు . ఈనాడు కర్షకపర్షిత్‌ను మర్చిపోయి రైతు బజార్ అని పెట్టారు . అందులో దళారీలకు మేలు అయింది కాని రైతులకు ఒరిగేది ఏమీ లేదు . ఈ టమోటో ధరలు చూస్తే తెలుస్తుంది . ఒకసారి, 1974లో నేను కొత్తగా అమెరికాలో ఉద్యోగం చేస్తున్నప్పుడు రైతులందరూ కూడా పౌల్ట్రీ కి మద్దతు ధర రాలేదని, అందరు కూడా కోడిగుడ్లను తెచ్చి రోడ్ల మీద దొర్లించారు . రోడ్లు అంతా నిండిపోయి వుంటె, నేను ఇంకో దారి గుండా పోయాను . దారి లేక తిరిగి ఇంటికి రావలసి వచ్చింది . జనజీవనం స్తంభించి పోయింది . ఆరోజు రైతుల కోపానికి గురైన ప్రభుత్వాలు అన్ని కూడా దిగివచ్చి ఆ కోడి గుడ్లకు గిట్టుబాటు ధరలు ఇవ్వడమేకాకుండా కోడిగుడ్లను రోడ్లమీద దొర్లించరాదని, గుడ్లకు ధర కట్టి ఇచ్చారు . అమెరికా దేశంలో మన దేశంలోకన్నా రైతుల యొక్క సంఖ్య చాలా తక్కువ . అయినా గాని, రైతులు ప్రభుత్వాలను, రాజకీయ అధికారాన్ని శాశించగల శక్తి సామర్థ్యాలు వున్నాయి . వారు అంత ఎదిగారు . డబ్లుటివొ గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు ఈరోజు . కాంగ్రెసు ప్రధానమంత్రుల్లో శ్రీ పి .వి . నర్సింహారావు ఆనాడు సరళీకృత విధానాలను ప్రవేశపెట్టారు . డబ్లుటివొ సంతకం చేయడం వల్ల నేడు దీనావస్థకు కారణమనడం చాలా హాస్యాస్పదం . 185 సభ్యదేశాలు ఎన్నో ఆకాంక్షలకు అనుకూలంగా పరిస్థితులను విధించుకుంటూ చేసిన డబ్లుటివొ ఒప్పందం ఈనాడు రైతుల ప్రయోజనాలను దెబ్బతీ సే విధరిగా వుంది అంటున్నారు . ఇంకా రెండేళ్లపాటు కొనసాగించవలసి వుంటుంది . ఇక్కడ ఎన్‌డిఎ ప్రభుత్వం విదేశీ ఉత్పత్తుల దిగుమతులపై వున్న ఆంక్షలను ఎత్తివేసింది . ఉదా – నవంబరు 2001లో డబ్లుటివొలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటె బాగుంటుంది . డబ్లుటివొ సంతకం చేయడం తప్పు అని చెప్పి తే ఎన్‌డిఎ ప్రభుత్వం దాన్ని రెవ్యూ చేసుకోవాలి . నిందలు అనేవి అనవసరం . రైతుల ప్రయోజనాల కోసం ఆలోచించవలసిన సమయం ఎంతైనా వుంది అని మీద్వారా మనవి చేస్తున్నాను . అదేవిధంగా పరదేశాల నుంచి వచ్చే దిగుమతులపై టాక్సు వేయాలి . ఎందుకు ఊరుకున్నారో అర్థం కావడం లేదు . వాటిపై టాక్సు వేస్తే మన వస్తువులు ఆక్కడే అమ్ముడు పోతాయి . ధర లు పెంచుకోగలము . ఉదా – పామోలిన్ అయిల్ రు . 15 లకు విదేశాల నుంచి వస్తుంటె, దానిపై సుంకాలు వేయకుండా, వుండడం వల్ల మనం పండించిన వేరుశనగ నూనెను రు . 30 లకు అంటే కూడా కొనడం లేదు . పామోలిన్ మీద రు . 15 టాక్సు వేస్తే 30 రూపాయలు కావడం వల్ల వాటిని ఎవరు కొనరు . అప్పుడు మన వస్తువులు సరసమైన ధరలకు అమ్ముకోవడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయి . కాబట్టి, డబ్లుటివొ గురించి కాంగ్రెసు ఏదో తప్పిదము చేసినట్లు మాట్లాడడం మంచిది కాదు . 187 సభ్యదేశాలతోబాటు మన దేశం కూడా రైతు ప్రయోజనాలను ఆశించి చేయడం జరిగింది కాని, రైతులను చెడగొట్టాలని చేసింది కాదని మనవిచేస్తున్నాను . తరువాత, చెరుకు గురించి , ముఖ్యంగా మా చిత్తూరు జిల్లాలో చెరకు రైతులు ఎక్కువగా వున్నారు . చెరుకు ఫ్యాక్టరీకి తోలడం బదులుగా బెల్లం తయారు చేస్తున్నారు . ఆ బెల్ల ం చేయడానికి బండికి 5,020 వస్తుంది . ఖర్చు రు . 1700 అవుతునది ఈనాడు . బెల్లం చేయడానికి, గానుగ ఆడడానికి లేబర్ ఛార్జెస్ ఇవన్ని కాకుండా చెరుకు

వేయడానికి , చెరుకు విత్తనానికి ఎంతో ఖర్చు అవుతోంది . అది అంతా లెక్క చూసుకుంటె రైతుకు ఏమీ గిట్టుబాటు ధర రావడం లేదు . నేను రైతు బిడ్డను, రైతు కుటుంబం నుంచి వచ్చిన దానిని . ఇప్పుడు కూడా నేను వ్యవసాయం చేస్తున్న రైతును . ప్రతిశనివారం, ఆదివారం మా పల్లెకు వెళ్లి వ్యవసాయం చేస్తున్నాను . నేను అమెరికా నుంచి వచ్చిన కొత్తలో నేను స్వంతంగా వ్యవసాయం చేశాను . ఎంతో డబ్బు ఖర్చు పెట్టినా కూడా వ్యవసాయం మీద ఒక్క పైసా కూడా చేతికి రాకుండా పోయింది . కొబ్బరి తోటలు, మామిడితోటలు వేయించడం జరిగింది . కాని, ఈనాడు కొబ్బరితోటలు, మామిడితోటలు చూస్తుంటె, ఏడవాలో ఏమి చేయాలో తెలియడం లేదు . వారు చనిపోవడానికి మాత్రం సిద్ధంగా వున్నారు . కొబ్బరి తోటలకు ఏదోరకమైన రోగం వచ్చింది అంటె, చిత్తూరు జిల్లాలో, దానిని వ్యవసాయ అధికారులకు చూపడం జరిగింది . మీతోటలకు మందు వేస్తే లాభం లేదు మిగతా తోటలకు కూడా చీడ వుంటె , వాటికి కుడా మందు వేయాలని చెప్పారు . ఈతోట ఇలా వుండాల్సిందేనని చెప్పడం జరిగింది . వర్షాలు లేక మామిడితోట సరిగా పంట ఇవ్వకపోతే, ఇంకో సంవత్సరం పండవచ్చునిని అనుకుంటారు . మా రాయలసీమలో ఎకరాలు ఎవరికి వుండవు . 50 గుంటలు వుండె రైతు వ్యవసాయం చేస్తి సొసైటీలో 50 పర్సెంట్ అప్పుచేస్తాడు . నూరు గుంటలు వుండె రైతు వ్యవసాయం చేస్తే ఈనాడు ఒక లక్ష రూపాయలు సొసైటీలో – సంఘాల్లో, బ్యాంకుల్లో, రుణాలుంటాయి . ఈవిధంగా రైతు భూమిని నమ్ముకుని జీవనం గడపలేకుండా , భారం తప్పించుకోలేకుండా వ్యవసాయం చేస్తూ, చేస్తూ కృంగి పోతున్నాడు . ఈ మధ్యకాలంలో ఇప్పుడు 145 కరువు మండలాలు ప్రకటించారు . మా చిత్తారు జిల్లా కలక్టరుగారు 65 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు . కాని, మళ్లీ 45 మండలాలు ఇచ్చారు . నా నియోజకవర్గంలో– కరువు ప్రాంతం అయిన చంద్రగిరి మండలం, పెరాల, పులిచెర్ల కరువు మండలాలుగా ప్రకటించారు . మధ్యలో వున్న పాకాలను కరువు మండలంగా ప్రకటిం లేదు . విద్యుత్ ఛార్జీలను తప్పనిసరిగా తగ్గించాల్సిన అవసరం ఎంతైనా వుంది . విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే కాకుండా ఎరువులు సబ్సిడీలై ఇవ్వాలి . అలా రైతులను ఆదుకోవాలని నేను అడుగుతున్నాను .

ఛైర్మన్ : ముగించండి.

( బెల్ )

శ్రీమతి గల్లా అరుణకుమారి : రోజూ గంటలు గంటలు మాట్లాడుతున్నారు . నిన్న శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డిగారు గంటకు పైగా సమయం ఇచ్చారు . నేను ఎక్కువ మాట్లాడను . మీరు బెల్ టింగ్ – టింగ్ మని కొడితే మేము ఏమి మాట్లాడాలి అధ్యక్షా .

రా. 7.00

తరువాత మా చిత్తూరు జిల్లాలో త్రాగునీటి సమస్య చాల ఎక్కువగా ఉంది. పొద్దునే మా సోదరులు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడటం జరిగింది. చిత్తూరు జిల్లాలో రిగ్ యాజమానులకు, పైపుల రిపేర్సుకు, స్పేర్‌పార్ట్స్ కొనుగోలుకు సంబంధించి, ట్యాంకర్స్ ద్వారా నీరు సరఫరా చేసినందుకు గాను దాదాపు నాలుగు కోట్ల రూ.ల బకాయిలను చెల్లించవలసి ఉంది. ఎం.ఎన్.పి., ఎ.ఆర్.డబ్ల్యూ.ఎస్. క్రింద చేపట్టన పనులకే ఇంకా దాదాపు 7.5 కోట్ల రూ.లను పే చేయాలి. పోయిన సంవత్సరం కరవు నివారణ పనుల నిమిత్తం ఒక కోటి రూపాయాలు శాంక్షన్ చేశామంటున్నారు. దాని ప్రకారం

చూసుకుంటే మండలానికి 80 వేల రూ.ల కంటే ఎక్కువ రాదు. ఈనాడు జిల్లాలో నీరు లేక అటు రైతులే కాకుండా ఇటు పాడిపరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్న లక్ష మంది రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ఎమర్జన్సీ శాంక్షన్ క్రింద మా జిల్లాకు కనీసం పది కోట్ల రూ.లు అయినా వెంటనే విడుదల చేయాలని నేను కోరుతున్నాను.

తరువాత నిన్న గౌరవ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిగారు రైతుల సమస్యల గురించి చాల చక్కగా మాట్లాడారు. నేను కూడ చాల సంతోషించాను. కాని వారు లాస్ట్‌లో ఒక చిన్న *పిట్టకథ చెప్పారు. అది ఏమిటంటే, స్వాతంత్ర్యం* వచ్చిన తరువాత గాంధీగారు చనిపోయిన తరువాత వారి ఆత్మ స్వర్గానికి వెళ్లిందని, ఆ తరువాత నెహ్రూగారు చనిపోయిన తరువాత గాంధీ గారి ఆత్మ వెళ్లి నెహ్రూ గారిని అడిగిదంట, భారతదేశం ఎలా ఉందని. అప్పుడు నెహ్రూగారు చెప్పారంట, నేను పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ పెట్టాను ఇరిగేషన్ ప్రాజెక్ట్సు కట్టాను అని చెప్పారంట. ఆ తరువాత లాల్‌బహుద్దర్ శాస్త్రి గారి చనిపోతే , వారి దగ్గరకు కూడ గాంధీ గారి ఆత్మ వెళ్లి దేశం ఎలా ఉందని అడిగితే, మీ విగ్రహాల్ని దేశమంతా పెట్టించాను అని చెప్పారంట. ఆ తరువాత మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుగారిని--పాపం వారు ఇంకా బ్రతికి ఉన్నా, చనిపోయినట్లుగా భావించి రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు-- మహాత్మాగాంధీ గారి ఆత్మ అడిగితే, నరసింహారావుగారు చెప్పారంట, ప్రజలందర్నీ మీలాగే చేశాను అని . అంటే గాంధీగారు గోచి కట్టుకుంటారు కాబట్టి ప్రజల్ని కూడ గోచితో మిగిల్చారని దాని అర్థం . కాని మీరు......

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. కాని వీరు అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన 50 రూ.ల శ్లాబ్ విధానాన్ని ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడ దానినే కొనసాగించారు. ఆ తరువాత దేవుడు ఇచ్చిన భూమికి శిస్తు ఎందుకు అని దానిని తీసేశారు. దేవుడు ఇచ్చిన నీటికి నీటి తీరువ కట్టక్కర్లేదన్నారు. అదే విధంగా మహిళల మాంగల్యాన్ని కాపాడటానికి మద్యపాన నిషేధం అమలుచేస్తామని చెప్పారు. ఆ తరువాత రెండు రూ.ల కు కిలో బియ్యం పథకం, మధ్యాహ్న భోజన పథకం ఈ విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. అలాగే పేద వాళ్లకు సబ్సిడీలు ఇస్తామనారు. ఈ పథకాలన్నీ కూడ వారు బ్రతికి ఉన్నంతవరకు కొనసాగించారు. కాని మన ముఖ్యమంత్రి వస్తూనే అన్నింటికి మంగళం పాడేశారు. మధ్యపాన నిషేధం వల్ల ఆదాయం తగ్గిపోయిందని రైతులకు చెందిన భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారు. ఆ తరువాత సంవత్సరానికి 5 వేల కోట్ల రూపాయలు అదనపు పన్నులను వేసి, సంక్షేమ పథకాలన్నింటిని ఎత్తివేశారు. బ్రాందీ షాపులు ఓపెన్ చేశారు. ఇక బార్లు పెట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. నాకు ఇప్పుడు నిజంగా అనిపిస్తున్నది, వారు చెప్పినట్లుగానే, ఎన్.టి.రామారావు వర్ధంతి, జయంతి రోజున మీ నాయకులు , ముఖ్యమంత్రిగారు అందరూ వెళ్లి మాలలు వేస్తూ ఉంటారు. ఆ మాలలు వేసేటప్పుడు ఒకవేళ ఎన్.టిరామారావుగారి ఆత్మే లేచి వచ్చి ముఖ్యమంత్రిని అయ్యా భారతదేశం ఎలా ఉందని అడిగితే, మీరేమి సమాధానం చెపుతారో తెలుసా-- పి.వి.నరసింహారావుగారు ప్రజల్ని గోచి కట్టుకునే పరిస్థితికి తీసుకొని వస్తే, మేము రైతుల్ని దిగంబరులుగా చేశాం అని చెపుతారు......

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి హర్షధ్వనాలు )

ఇప్పటికే 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇంకా చేసుకోబోతున్నారు.

తరువాత అధ్యక్షా, ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న వడ్డే శోభనాద్రీశ్వరరావుగారు అంటే మాకు చాల గౌరవం . వారు రంగాగారి శిష్యులు. రంగాగారి తత్త్వాన్ని పూర్తిగా అర్థం చేసుకొన్న వ్యక్తి. రంగాగారి రైతు ఉద్యమాల్లో వారు చురుకుగ్గా

పాల్గొని, రైతు వాణిని వినిపించి, రైతుల సమస్యల్ని ఆర్టికల్స్‌గా వ్రాసిన వారు. వారు అగ్రికల్చర్ మినిస్టర్‌గా అయిన వెంటనే మేము చాల సంతోషపడ్డాం . కాని ఈ రోజున వారి గొంతు ఎందుకు మూగవోయింది అని ప్రశ్నిస్తున్నాను. రైతుల గురించి ఎన్నో కలలు కని, రైతు ఉద్యమాలు నడిపిన నాయకుల దగ్గర పెరిగి, పెద్ద అయిన మంత్రిగారు ఈ రోజు రైతుల గురించి మరచిపోయారంటే నాకు చాల బాధగా ఉంది. రైతుల కష్టాలను తీర్చి, వారిని కాపాడి, ఆంధ్ర దేశాన్ని రక్షించమని చెప్పి కోరుతున్నాను.

చివరగా మంత్రిగారిని అడుగుతున్నాను. రైతుకు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలి. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి రైతుకు వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. వ్యవసాయ రంగానికి ప్రతి రోజూ 18 గంటలకు తక్కువ కాకుండా ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలి. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి. రైతులకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలి. షుగర్ ఫ్యాక్టరీస్, ఫ్రూట్స్ యొక్క పల్ప్‌లు తయారుచేసేటటువంటి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూతపడకుండా సమర్థవంతంగా నిర్వహించాలి. ఈనాడు రూరల్ ఏరియాలకు ఇండస్ట్రీస్ ఎంతో అవసరం. ఎందుకంటే ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక, గ్రామీణ యువకులు, రైతులందరూ వలస పోతున్నారు. అందుకని గ్రామీణ ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ నెలకొల్పి గ్రామీణ యువతను మీరు కాపాడాలని చెప్పి కోరుకొంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.ముత్యం రెడ్డి (దొమ్మేట) : అధ్యక్షా, వ్యవసాయం, ఉద్యానవనాలు, పౌరసరఫరాల నిర్వహణ శాఖ, పాడి పరిశ్రమ, పశు సంవర్థన, ఫిషరీస్ శాఖలకు సంబంధించి ప్రవేశపెట్టిన డిమాండ్‌లకు మద్దతునిస్తూ, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను......

(శ్రీ ఎన్.రఘువీరారెడ్డి నుండి అంతరాయం )

రఘువీరారెడ్డి నువ్వు అసలైన రైతువి కావు. నేను చేత గాని రైతును కాదు నీ లెక్క.. మీ లెక్క కాగితాల్లో వ్రాసుకొని వచ్చి మాట్లాడను. నేను ఒరిజనల్ రైతును. మీలో అసలైన రైతులు ఎంతమంది ఉన్నారో నువ్వు వెళ్లి విజయభాస్కరరెడ్డిని, జనార్దనరెడ్డిని అడుగు తెలుస్తుంది...

..

(శ్రీ పి.గోవర్థన్‌రెడ్డి నుండి అంతరాయం)

గోవర్థన్‌రెడ్డిగారూ, మీకెందుకండీ అంత ఆవేశం? నీ చరిత్ర నాకు బాగా తెలుసు. మీరు పెద్దలు కాస్త వినండి. కేంద్రంలో దాదాపు 50 ఏళ్లు మీ ప్రభుత్వమే ఉంది. మీ చేతకాని తనం వల్లనే స్వాతంత్ర్యం వచ్చి 53 ఏళ్లు అయినా రైతుకు గిట్టుబాటు ధర లభించక రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. మీ ప్రభుత్వం ఏమి చేసిందో ఒకసారి ఆలోచించుకో. గుమ్మడి కాయ దొంగ ఎవరంటే భుజాలు ఎందుకు తడుముకొంటారు? ఒకసారి వినండి, మీ చరిత్ర కూడ చెపుతాను.....

ఛైర్మన్: సబ్జెకులోకి రండి.

శ్రీ సి.ముత్యంరెడ్డి : అధ్యక్షా, దయచేసి హౌజ్‌ను జర ఆర్డర్‌లో పెట్టమని కోరుతున్నాను.

అధ్యక్షా, వ్యవసాయం గురించి చాల మంది పెద్దలు మాట్లాడటం జరిగింది. మాట్లాడినందుకు నేను సంతోష పడుతున్నాను. ఈనాడు నేను ఒక వ్యవసాయదారునిగా అసెంబ్లీకి వచ్చినందుకు సంతోషపడుతున్నాను. రైతులకు గిట్టుబాటు

ధరలు రానందుకు నేను కూడ బాధను వ్యక్తం చేస్తున్నాను. నేను కాదనడం లేదు. కేంద్రప్రభుత్వం యొక్క ధరల విధానం గురించి, మార్కెటింగ్ విధానం గురించి, పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లభించే విధానం గురించి ఎగుమతి, దిగుమతుల విధానం గురించి ఈవేళ మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో మాట్లాడటం జరుగుతున్నది.
రా.7.10

ఈ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేనపుడు మీ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రి గాని, పౌర సరఫరాల శాఖ మంత్రి గాని, మార్కెటింగ్ శాఖ మంత్రి గాని ఎవరైనా ఢిల్లీ వెళ్లి అక్కడి మంత్రులతో సంప్రదించారా? కాని రైతులకు గిట్టుబాటు ధర లేదని మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు స్వయంగా ఢిల్లీ వెళ్లి, అక్కడి ఎంపీలను, మంత్రులను కలిసి రైతుకు గిట్టుబాటు ధరలేదని చెప్పి, ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేయించడానికి కృషి చేశారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గిట్టుబాటు ధర ఇప్పించడం జరిగింది. అలాగే, మక్కలకు, జొన్నలకు గిట్టుబాటు ధర లేదు, ఒప్పుకుంటాను. ఇది రాష్ట్ర ప్రభుత్వ పాలసీ కాదు. కేంద్ర ప్రభుత్వ పాలసీ. డబ్ల్యుటిఓ ఒప్పందం పైన, వ్యవసాయ విధానం పైన, రీసెర్చిపైన, ఇతర సమస్యల పైన దృష్టి పెట్టి 24 గంటలూ పని చేస్తున్న వ్యవసాయ మంత్రి గారి మీద రైతు సదస్సుల అవసరమేమిటని అంటూ, ఏవో అభాండాలు వేస్తున్నారు. ఒకటే చెబుతున్నాను. ఈ ప్రభుత్వంలో వ్యవసాయం అతి ముఖ్యమైన విషయం. నూటికి 70 మంది వ్యవసాయం మీద జీవిస్తున్నపుడు గ్రామాలను, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా, కేవలం పట్టణాలనే అభివృద్ధి చేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారే తప్ప, వారు చేసిన ఘనకార్యమేమీ లేదు. ఈ ప్రభుత్వం వచ్చేక 5-6 సంవత్సరాలలో రైతు సదస్సులు పెట్టడం జరిగింది. మార్కెటింగ్ విధానంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

అలాగే పురుగు మందులు, కల్తీ విత్తనాల గురించి చెప్పారు. కల్తీ విత్తనాలు తయారు చేసే వారి మీద యాక్షను తీసుకోవడం జరిగింది. మరి కల్తీ విత్తనాల కల్చర్ ఎవరిది? మీ సోదరులే చేస్తున్నారు. 50 ఏళ్ల నుంచి చేస్తునారు. వారిని ఒక్క సంవత్సరంలో మార్చలేము. వారందరిదీ కాంగ్రెసు కల్చరే. వారు మారడం లేదు. స్వార్థబుద్ధితో భారతదేశానికే చీడ పురుగుల్లా ఉన్నారు. ఇప్పటికీ పోవడం లేదు. అది కాంగ్రెసు బ్రీడ్. కాంగ్రెసు గడ్డి దేశంలోకి వచ్చింది, అది పోవడం లేదు. దానిని గురించి ఆలోచించాలి.

అలాగే, డబ్ల్యుటిఓ మీద సుమారు130 దేశాలు సంతకాలు పెట్టినపుడు, అలీన దేశాలతో సమానంగా పోవడానికి, సరైన ప్రణాళిక అనేది లేకుండా, సంతకాలు పెట్టి, రైతులను ముందుకు తోసినందుకు కేంద్రంలో ఉన్న బీజేపీ కూడా బాధ్యత వహించాలి. రైతులు పండించే పంటలు ఎక్స్‌పోర్టు చేయడానికి ఎక్స్‌పోర్టు విధానం గాని, ఎగుమతుల విషయంగాని ఇవన్నీ కేంద్రప్రభుత్వ విధానాలు. దానితో బాటు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలి. ఈ విషయంలో మన ముఖ్యమంత్రి గారు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇజ్రాయిల్ విషయం చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో నేను కూడా 30 -40 మంది ఎమ్మెల్యేలతో కలిసి, కాంగ్రెసు ఎమ్మెల్యేలతో కలిసి ఇజ్రాయిల్ పోవడం జరిగింది. ఇజ్రాయిల్ వ్యవసాయ విధానం ప్రయోగాత్మకంగా కుప్పంలో ప్రవేశ పెడితే దానిని విమర్శిస్తూ ఏదో రాసుకొచ్చి చదివేరిక్కడ. అలా చదవ కూడదు. ఇజ్రాయిల్ వ్యవసాయంలో నీరు లేదు, మట్టి లేదు, భూమి లేదు. కాని మనకు అన్ని హంగులూ ఉన్నాయి. ఇన్నీ ఉన్నా మనకు గిట్టుబాటు ధర ఎందుకు రావడం లేదు? ఎందుకు ఎక్స్‌పోర్టు చేయడం లేదు? గౌరవ ముఖ్యమంత్రి గారు ఇజ్రాయిల్ టెక్నాలజీ టెస్టింగ్‌కి పెడితే దానిని కూడా విమర్శించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది దమ్ముంటే కేంద్రప్రభుత్వాన్ని అడగండి మీ ఎంపీలు అక్కడ ఉన్నారు. అపోజిషనులో ఉన్నారు. పార్లమెంటులో అడగండి మార్కెట్ విధానం గురించి. రైతుల గురించి అక్కడ మాట్లాడలేరు. అక్కడ నిలదీయండి.

రైతుల గురించి, ఎలక్ట్రిసిటీ గురించి మాట్లాడేరు. రఘువీరారెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. 13 గంటలని చెప్పి 3 గంటలు కూడా వారు కరెంటు ఇవ్వకుండా మోసపూరిత మాటలు చెప్పేరానాడు. తప్పులు చేసి, సరిదిద్దుకునే ప్రయత్నం చేయకూడదు. అది నేనైనా, మీరైనా సరే. 3 గంటలు కూడా కరెంటు ఇవ్వలేదు. హైదరాబాదులో 2 నుంచి 4 గంటల కరెంటు బంద్ చేశారు. రైతుల నుంచి రూ.1300 చొప్పున వసూలు చేసి 50 వేల కనెక్షన్సు రెగ్యులర్ చెసి, ఈవేళ మొసలి కన్నీరు కార్చడం తప్ప చేసిన ఘనకార్యం ఏదీ లేదు. నేను రైతుగా ఉన్నపుడు కరెంటు ఉండేది కాదు. ఎప్పుడూ లోవోల్టేజి ఉండేది.

అధ్యక్షా, బైరెడ్డి రాజశేఖరరెడ్డి గారు మాట్లాడినపుడు కాంగ్రెసువారు అది చేశాం ఇది చేశాం అన్నారు. పీవీ నరసింహారావు గారు ప్రజల చేత గోచీలు పెట్టించారో, ఏం చేశారో అన్నది మాకనవసరం. చేసిన దానికి ఎవరు అనుభవించాలో వారనుభవిస్తారు.

మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ చేయాలనుకుంటున్నారు. విజన్ 2020లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ను చేసి, స్వయం సమృద్ధితో అభివృద్ధి చేయాలనుకుంటున్నారు. మీరు కూడా ఒకసారి ఆలోచించండి.

ఈరోజు వాటర్‌షెడ్ ప్రోగ్రామ్సు డెవలప్ చేశారు. అప్‌ల్యాండు ఏరియా రైతులకు నీళ్లు రావాలని చెప్పారు. రైతుకు గిట్టుబాటు ధర కావాలి. ఎక్స్‌పెండిచర్ తక్కువ కావాలి. నిజానికి మన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విధానం మంచి పద్ధతిలో లేదు. పెట్టుబడి ఎక్కువగా ఉంది. దిగుబడి తక్కువగా ఉంది. సరైన వాటర్ సిస్టం లేదు. వీటికి సరైన చర్యలు మంత్రి గారు తీసుకోవాలి ముఖ్యమంత్రి గారు వాటర్‌షెడ్ ప్రోగ్రామ్సు పెట్టి, వనసంరక్షణ సమితులు పెట్టి, గ్రౌండ్ వాటర్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. లోవోల్టేజి లేకుండా, మోటర్లు కాలిపోకుండా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఎక్కువ పెట్టుబడులు పెట్టి, రైతులు నష్టపోతున్నారు. రైతు నష్టపోకుండా పవర్‌ను నిక్కచ్చిగా 9 గంటలు ఇవ్వాలని కోరుతున్నాను.

మన దగ్గర రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం జరిగింది. వీటిని ఎక్కువ వేయడం వల్ల రైతు నష్టపోతున్నాడు. దిగుబడి తక్కువ వస్తోంది. మినిస్టరు గారిని కోరేది, మన దగ్గర ఎ.ఇ.ఓ. పోస్టులు 700 ఖాళీగా ఉన్నాయి. దయచేసి వాటిని భర్తీ చేసి, ట్రైనింగ్ క్లాసులు రైతులకు పెట్టించండి. తక్కువ పెట్టుబడితో కంపోస్టు ఎరువులు, పచ్చి రొట్ట వాడి దిగుబడి పెంచి, డబ్ల్యుటిఓ కు సమానంగా ఎగుమతులు చేద్దాము. స్వర్ణాంధ్రప్రదేశ్‌లో భాగంగా వీటిని చేస్తారని మంత్రి గారికి సజెషన్సు ఇవ్వడం జరుగుతోంది. నవీన పద్ధతులలో వ్యవసాయం చేయాలి. సైంటిస్టులను తీసుకుపోయి, ట్రైనింగు క్లాసులు పెట్టి, 50 శాతం పంట దిగుబడి తక్కువ వస్తోంది కనుక ఈల్డ్ పెంచి, వరల్డు మార్కెట్‌లో దేనికి డిమాండు ఉందో వాటిని పండించి, కేంద్రప్రభుత్వ వ్యవసాయ విధానం ద్వారా ప్రపంచదేశాలలో ఆంధ్రప్రదేశ్ రైతు పండించిన పంటలకు మంచి డిమాండు వచ్చి, మనం డబ్బు సంపాదించుకునేలా చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, సబ్సిడీ గురించి వారు మాట్లాడేరు. రూ.30 వేలు సబ్సిడీ ఇచ్చి కోత కోసే మిషన్సును ఇవ్వడం జరుగుతోంది. సబ్సిడీ మీద ట్రాక్టర్సు, టిల్లర్సు ఇవ్వడం జరుగుతోంది. మెషినరీతో అగ్రికల్చర్ చేసి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడానికి ప్రయత్నం చేసి, డబ్ల్యుటిఓ మీద సంతకం చేసి, తప్పు చేసిన దానికి కేంద్రప్రభుత్వంతో ఫైట్ చేసి, మంచి ఫలితాలు రాకపోతే సాధించేది లేదని చెబుతూ ఎక్స్‌పోర్టుకు ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను.

అయితే ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు అభివృద్ధి కాలేదు. కాంగ్రెసు ప్రభుత్వం పెద్దపెద్ద విషయాలు చెప్పింది కాని, ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టును మాత్రం తేలేకపోయింది.

రైతుకు కావలసిన నీరు లిఫ్ట్‌ల ద్వారా తెచ్చి ఇరిగేషనుకు సహాయపడితే, రైతు కూరగాయలు, పూలు పండించి, ఎగుమతి చేసి బ్రతకవచ్చును. దివంగత చెన్నారెడ్డి గారున్నపుడు కూరగాయలు అరబ్ కంట్రీస్‌కు ఎగుమతి చేయడం జరిగింది. వెజిటెబుల్స్, పువ్వులు ఎగుమతి చేయడం జరిగింది. తర్వాత కొద్ది రోజులకు అది ఆగిపోయింది.

కెమికల్స్, ఫెర్టిలైజర్స్ వేయకుండా, నాణ్యత గల పంటలను పండించి మనం ఎక్స్‌పోర్టు చేయగలగాలి ఇతర దేశాలతో సమానంగా చేయగలగాలని, కష్టనష్టాలు ఎదుర్కొని వ్యవసాయం చేయాలని మంత్రులు చెప్పడం జరిగింది. ఈ సమస్యలన్నీ అందరికీ తెలుసు. తెలిసినప్పటికీ కొన్ని సజెషన్సు ఇచ్చి, వచ్చే సంవత్సరానికల్లా రైతులకు ట్రైనింగిచ్చి, ఇంప్లిమెంటు చేసి బ్రహ్మాండమైన ప్రొడక్షను చెయ్యాలని కోరుతున్నాను.
రా 7 . 20

హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ దీనిపైన ప్రత్యేకించి ఆ అధికారులు శ్రద్ధ తీసుకోవలసి ఉంది . మన రాష్ట్రంలో మెట్టభూములు చాలా ఎక్కువగా ఉన్నాయి . మనం ఎక్కువగా మామిడి, బత్తాయి వంటి ఫలజాతులను పెంచి తద్వారా ఎగుమతులను పెంచి, రైతులకు ఆర్థికంగా నిలద్రొక్కుకునే విధంగానే కాకుండా విదేశీమారక ద్రవ్యం సంపాధించి దేశాన్ని కాపాడుదామనే ఆలోచన అధికారులు చేయవలసి ఉంది . మన భూములు మంచి పంటలు పండుతాయి, పండ్లు, కూరగాయలు, పూలు వంటి పంటలు వేసుకోడానికి మనకు చాలా అవకాశాలున్నాయి . అటవీ ప్రాంతం ఉండే చోట చెక్‌డ్యాంలు కడితే అడవులలో చెక్‌డ్యాంలు కట్టవద్దని ఆ అధికారులు అనడం జరుగుతోంది . సంవత్సరానికి కేవలం మూడు మాసాలు వర్షం కురిస్తే దానిని మిగిలిన 9 మాసాలు వాడుకునేందుకుగాను , భూగర్భజలాలు తగ్గకుండా వుండేందుకు అటవీశాఖ వన సంంక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది . ఇవి కాక వాటర్ షెడ్ కార్యక్రమంలో వూట చెరువులు, నీటి కుంటలు పర్యావరణ పరిక్షణకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి .

ఇక పౌర సరఫరాల గురించి మంత్రివర్యులు బాగానే పనిచేస్తున్నారు గాని నియోజకవర్గాలలో గోదాములు లేని కారణంగా శాసనసభ్యులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . రవాణా వలన కూడా చాలా దుబారా జరుగుతోంది . ఆవిధంగా కాకుండా ఎంఎల్‌ఏ పాయింట్ పెట్టడం వలన దుబారానుండి అదనంగా మరొక 20 శాతం ఆదాయం చూపించడం జరిగింది . సహకార రంగంలో పెయిడ్ సెక్రటరీలు పురుగుల మాదిరిగా ఆ రంగాన్ని తొలిచి సర్వ నాశనం చేయడం జరిగింది . ప్రభుత్వం ఈ పెయిడ్ సెక్రటరీ లకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంది . పాడి పరిశ్రమ అభివృద్ధి కూడా ఇప్పటివరకు సక్రమంగా జరగడంలేదు . గోపాల మిత్ర పథకం ద్వారా ఉత్సాహవంతులైన యువకులను శిక్షణ ఇచ్చి వారికి తగు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉంది . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన చిన్న పరిశ్రమలు కూరగాయల పెంపకం, పాడి పరిశ్రమ, పం డ్లతోటల పెంపకం వంటి స్కీములను సమర్థవంతంగా నిర్వహించగలగినపుడు గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య కొంతవరకు తీర్చబడి వారు కొన్ని కులాలవారు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని మా డిమాండు . దీనిని సమర్థవరతంగా చేయాలని కోరుకుంటూ, మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను .

శ్రీ ఆర్ పాపారావు (సిరిసిల్ల) ః అధ్యక్షా, వ్యవసాయ డిమాండు పైన మాట్లాడే ముందు ప్రధానంగా మన రాష్ట్రం, మన దేశం గానీ మన జనాభాలో నూటికి 80 శాతం వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారు . అలాగే రైతుకూలీలు, వ్యవసాయదారులు కూడా ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పనిచేస్తే గిట్టుబాటు ధర లేకుండా, అదేవిధంగా రైతుకూలీలకు కూడా గిట్టుబాటు ధర లేకుండా పస్తులు పడుకుని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉత్పన్నం అయింది . ముఖ్యంగా మొట్టమొదట మన భారతదేశ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయానికి

దానితోపాటు ఆ కాలంలో పిఎల్ 48 ఫండ్స్ మన దేశానికి అమెరికా నుండి దానరపంగా వచ్చిన సందర్భంగా ప్రణాళిక ద్వా రా భక్రానంగల్, నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్ఆర్ఎస్పి అనే డ్యాములు నిర్మాణం చేసి ఎన్నో ప్రణాళికల ద్వారా ఇంటెన్సివ్ అగ్రికల్చర్ బ్లాక్సను ఏర్పాటుచేసి దేశాన్ని తిండిగింజలు, మిగతా తృణధాన్యాలు, నూనెగింజలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు స్వయం సమృద్ధంగా మనకు సరిపోయేవిధంగా ఉత్పత్తి చేసుకుంటూ బయటకు కూడా ఎక్స్పోర్ట్ చేసే పరిస్థితి ఉండడం అంటే గతంలో తీసుకోబడిన ప్రణాళికలు, పెట్టుబడులు, చర్యలు కార్యరూపం దాల్చి, మనం చేసిన ఉత్పత్తులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతు పొట్టగొట్టే పరిస్థితి ఏర్పడింది . దానికొరకు ప్రజాళికలు సిద్ధం చేసి డిమాండ్ అండ్ సప్లయి మీద – దీనిపై ఏ గవర్నమెంట్ను నిందించుకునే పరిస్థితి కాకుండా ఈ రెంటి మధ్య తారతమ్యం నిర్ణయించబడుతుంది . ఉత్పత్తి చేసిన పంట కన్జంప్షన్ను బట్టి ధరలు మనకు నిలకడగా ఉంటాయి తప్ప ఎవరో కారకులు, ఎవరో చేశారు అనుకుంటే, బయటదేశాలలో ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలలో యూరప్లో పంట ఎక్కువ ఉత్పత్తి చేసినపుడు అవసరమయిన మేరకు ప్రభుత్వం సబ్సిడి ఇచ్చి తీసుకుని చాలినంత నిల్వచేసి మిగిలినదానిని సముద్రంలో పోయడమో లేక మనలాంటి పేద దేశాలకు లేక ఆకలితో అలమటిస్తునన ఇథియోపియా లాంటి దే శాలకు వాటిని పంపితూ సబ్సిడీ ఇస్తున్నారు . ఇటువంటి ఆలోచన కూడా చేయవలసి ఉంటుందని సూచనగా చెబుతున్నాను . ముఖ్యంగా విజన్ 2020 లో ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఎంతో దయతో రైతులకు వ్యవసాయానికి గిట్టుబాటు ధర ఉండే విధంగా ఉత్పత్తి పెంచేవిధంగా 1 లక్ష 60 వేల కోట్లు అవసరం ఉంటుందని చూపించారు . ఈనాడు విజన్ 2020 నుండి గత సంవత్సరం గడిచిపోయింది . ఈ సంవత్సరం గడుస్తున్నది . ఆవిధంగా చూచినపుడు పోయిన సంవత్సరం 8 వేల కోట్లు, ఈ సంవత్సరం 8వేల కోట్లు వ్యవసాయ ఉత్పత్తులపై ఎలోకేషన్రూపంగా, ఎస్టిమేట్ రూపంగా పెట్టవలసి ఉంది . ఇక్కడ చూస్తే దానికి భిన్నంగా 80 వేల కోట్ల రూపాయలు ఉంది . ప్లాన్ కు నాన్ప్లాన్ వ్యత్యాసం చూస్తే నాన్ప్లాన్ కు రెండింతలు, ప్లాన్కు ఇంత బడ్జెట్ వుంటే మనం ఎక్కడ పొరబాటు చేస్తున్నామో దీనిని బట్టి గ్రహించాలి .

రా.7.30

ముఖ్యంగా ఈ హౌజ్లో వున్న మెంబర్స్ కాని, మీరు కాని, వ్యవసాయ శాఖా మంత్రిగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని, చాలా మందిమి 90% మంది వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారమే. కాబట్టి అంగట్లో అన్నీ వున్నాయి, అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లుగా ఇంతమంది వుండి కూడా రైతులకు అండదండలుగా వుండకుండా, రైతు కోసం, వ్యవసాయం కోసం బడ్జెట్ ఎలొకేషన్ను ఎందుకు చేయలేకపోతున్నామని ప్రశ్నించుకోవలసిన అవసరం వుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. పోయిన సంవత్సరం 'కాగ్' రిపోర్ట్ ప్రకారం 1999-2000 సంవత్సరంలో రు.324.00 కోట్లను ఒరిజినల్ బడ్జెట్ ప్రావిజన్స్లో కేటాయిస్తే, దానికి సప్లిమెంటరీగా రు.48.00 కోట్లను కేటాయించడం జరిగింది. టోటల్గా రు.372.00 కోట్లను కేటాయిస్తే, ఎక్స్పెండిచర్ మాత్రము రు.249.00 కోట్లనే చేసి, రు.123.00 కోట్లను మిగిల్చారు.

ఈ రకంగా బడ్జెట్ను కేటాయించిన తరువాత ఎందుకు ఖర్చు చేయలేకపోయామని వెనుకకు చూడవలసిన అవసరం వుంది. వ్యవసాయోత్పత్తులకై బడ్జెట్ ఎస్టిమేట్స్ 2001-02 సంవత్సరం కోసం రు.211.00 కోట్లు వుంది. ప్లాన్లో రు.83.00 కోట్లు ఇన్క్లూడింగ్ సెంట్రల్ అసిస్టెన్స్ వుంది. దానితోపాటుగా నాన్ ప్లాన్ క్రింద కూడా కేటాయింపులు చేయడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి కొత్త ఉత్పత్తులను చేసి గ్లోబలైజేషన్లో, 'గాట్' ఒప్పందం ప్రకారం, డబ్లు.టి.ఒ. ఒప్పందం ప్రకారం మనం పోటీ పడవలసిన అవసరం వుంది. గతంలో వుండే ప్రభుత్వం డబ్ల్యు.టి.ఒ. ఒప్పందం చేసింది. దానికి ఇప్పుడు గిట్టుబాటు ధర లేకపోవడానికి ఆ ప్రభుత్వమే కారణమని మనం ఇప్పుడు చర్చించుకోవలసిన అవసరం లేదు. దానిని ఎలా అధిగమించగలుగుతాము, దానికి గిట్టుబాటు ధర ఎలా తీసుకురాగలుగుతామనేది ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ఈవాళ విత్తనాల విషయాన్ని చూస్తే, వ్యవసాయానికి కావలసింది ముఖ్యంగా సాయిల్, వాటర్, విత్తనాలు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్. ఈవాళ చైనా మనకు రు.650.00లకే మంచి సూపర్ ఫైన్ రైస్ అందజేస్తోంది. అంటే, అది కేవలం ఒక ఎకరానికి 100 క్వింటాల్స్ ధాన్యాన్ని పండిస్తున్నది. దానివల్ల మార్కెట్‌లో తక్కువ రేటుకే వారు ధాన్యాన్ని సప్లయ్ చేస్తున్నారు. నేను వ్యవసాయ శాఖా మంత్రిగారిని ముఖ్యంగా కోరేదేమిటంటే, వాటికి దీటుగా 100 క్వింటాళ్లు పండించకపోయినా, కనీసం 20 క్వింటాళ్లు పండించే విధంగా సీడ్ డవలప్‌మెంట్ కోసం రీసెర్చ్ చేసేందుకు సైంటిస్టులను ఎంకరేజ్ చేయండి. అందుకు బడ్జెట్‌ను ఏర్పాటు చేయండి. రు.13.00 కోట్లను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేటాయించారు. రు.13.00 కోట్లు కేటాయిస్తే, మన సైంటిస్టులు కొత్త విత్తనాలను ఏ రకంగా కనపెడతారు?

మొన్ననే మనం అసెంబ్లీలో చర్చించుకున్నాము. క్రీడలకు సంబంధించి మల్లేశ్వరి గారు కాని, గోపీచంద్‌గారు కాని మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. అలా తీసుకొచ్చిన సందర్భంగా ఇక్కడ చాలా మంది సభ్యులు, ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారూ కూడా వారిని అభినందిస్తూ, వారికి ప్రోత్సాహకరంగా రు.25.00 లక్షలను ఒక హౌజ్ సైట్‌ను ఇస్తామని ప్రభుత్వం అనౌన్స్ చేసింది. వాటికి మేము వ్యతిరేకం కాదు. ఇంత కష్టపడి, ఇన్ని సంవత్సరాలు రీసెర్చ్ స్టేషన్‌లో పని చేసిన సైంటిస్టులకు, కొత్త వంగడాలను కనిపెట్టిన మన సైంటిస్టులకు, గత ప్రభుత్వాలు కాని, ఈ ప్రభుత్వం కాని, ఏమైనా అవార్డులను ఇచ్చాయా? ఏ సైంటిస్ట్‌కైనా హౌజ్ సైట్ ఇచ్చారా? వారికి డబ్బులు ఇచ్చారా? సైంటిస్టులకు ఎంకరేజ్‌మెంట్ సరిగ్గా లేక వారు బయట దేశాలకు వలస పోతున్నారు. మన దేశంలో వారు వుండదలచుకోలేదు. ఇక్కడ వున్న వారికి ఎంకరేజ్‌మెంట్ లేదు.

పంటలకు విత్తనమనేది మూలం. కాబట్టి రీసెర్చ్ స్టేషన్‌కు ఎక్కువ డబ్బు కేటాయించమని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. బయట దేశాలలో రీసెర్చ్ కోసం కోట్లాది డాలర్లను ఖర్చు చేస్తున్న నేపద్యంలో మంచి ఫలితాలు వచ్చి ఈ రోజు ఆ దేశాలు అభివృద్ధి చెందాయి. కాబట్టి ఆ లైన్‌లో మీరు ఆలోచన చేయండని కోరుకుంటున్నాను. చైనాలో సూపర్ ఫైన్ రైస్ ప్రొడ్యూస్ చేసారు. అందుచేత జెనెటిక్ సీడ్స్‌ను మనం ప్రొడ్యూస్ చేయవలసిన అవసరం వుంది. ప్రొటీన్ సీడ్స్ ప్రొడ్యూస్ చేయవలసిన అవసరం వుంది. ఇటువంటి సీడ్స్‌ను ప్రొడ్యూస్ చేసినపుడు చీడ, పీడలకు తట్టుకుని దాని మీద కాస్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ తగ్గిపోయి, పంట బాగా వచ్చి, బయట మార్కెట్‌లో పోటీకి తట్టుకునే పద్ధతిలో వుంటామని, ఆ కోణంలో ఆలోచించమని కోరుతున్నాను.

మన దేశం యొక్క పంట ఈల్డ్ చూస్తూ వుంటే, కోటి ఎకరాలలో వరి పంట వేస్తే కేవలం ఎకరానికి 12 క్వింటాళ్లు పంట వస్తోంది. బయట దేశాలలో 100 క్వింటాళ్లు వస్తోంది. యూనివర్సిటీ నుంచి ఉత్పత్తి చేసిన బ్రీడర్ సీడ్‌ను ఫౌండేషన్ సీడ్‌గా మార్చుకుంటూ, సర్టిఫైడ్ సీడ్‌గా రైతులకు అందజేస్తున్నాము. ఇందులో ఒక లొసుగు వుంది. రైతులకు కల్తీ విత్తనాలు అందుతున్నాయంటే, ప్రభుత్వం మార్కెట్‌లో రుత్విక్ సీడ్స్‌ను అలౌ చేసింది. కాబట్టి మీరు రుత్విక్ సీడ్‌ను మార్కెట్‌లోంచి తీసివేసి, సర్టిఫైడ్ సీడ్‌ను మాత్రమే మార్కెట్‌లో వుంచితే, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే అవకాశం వుంటుంది. గవర్నమెంట్ ఎ.పి. సీడ్స్ ద్వారా ఇచ్చే విత్తనాలలో కల్తీ విత్తనాలుంటున్నాయంటే, అంతకంటే ఘోరమైన విషయం మరొకటి వుండదు. కాబట్టి ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక నీటి సమస్యకు వస్తే, గోదావరీ జలాలకు మీరు ఇంకా ఎక్కువ నిధులను కేటాయించి, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఇంకా సస్యశ్యామలం చేస్తే, రైతులను అన్ని విధాలా ఆదుకున్న వారమవుతాము. ఫెర్టిలైజర్స్‌లో కెమికల్ ఫెర్టిలైజర్స్‌ను వాడడంవల్ల బయట దేశాలలో మన ఉత్పత్తులను కొనే పరిస్థితి లేదు. మనం పంపించిన ఉత్పత్తులను వారు రిటర్న్ చేస్తున్నారు. అందులో ఫెర్టిలైజర్ శాతం ఎక్కువగా వుంది, మేము తినలేమని చెబుతున్నారు. అట్లాగే మన దేశం నుంచి పంపిస్తున్న చిల్లీస్ విషయంలో

విపరీతమైన కెమికల్స్‌ను స్ప్రే చేయడంవల్ల వాటిని రిటర్న్ పంపిస్తున్న సందర్భాలు కూడా వున్నాయి. వాటికి ఐ.పి.ఎం. ఆర్గనైజ్డ్ మాన్యూర్స్, సేంద్రీయ ఎరువులు వాడుకుంటూ, ఉత్పత్తులు చేసుకుంటే మనం బయటకు ఎక్స్‌పోర్ట్ చేయగలం.

ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ ను మనం చేపట్టి, పెద్దఎత్తున రైతులకు అందజేస్తే, విచ్చలవిడిగా వాడే కెమికల్స్‌ను మనం అరికట్టగలుగుతాము. ఇండోనేసియా వంటి చాలా చిన్న చిన్న దేశాలు, ఇంకా యూరోపియన్ కంట్రీస్ కూడా ఈరోజు పెస్టిసైడ్స్‌ను బాన్ చేయడం జరిగింది. ఆ స్థానంలో ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ బయలాజికల్ కంట్రోల్ ద్వారా ఎన్.పి.వి. వైరస్ వంటి మిత్ర పురుగులు – అంటే పురుగును పురుగు చంపడమనేది బయలాజికల్ కంట్రోల్. ఎలుకను చంపడానికి మనం బిల్డింగ్‌ను కాల్చినట్లుగా కాదు. ఒక పురుగును చంపడానికి మరొక పురుగును వాడితే రైతులకు నష్టం లేకుండా వుండి, పొల్యూషన్ రాకుండా వుండి, మంచి పంటలు వస్తాయి. దానిని ఇప్పుడు డిస్ట్రిక్ట్‌కు ఒక ల్యాబ్‌ను పెట్టారు, అది సరిపోదు. నేను మంత్రిగారిని కోరేది, ఈ విషయంలో మీరు పెద్దఎత్తున చర్యలను చేపట్టి, రైతులను ఎడ్యుకేట్ చేయాలి. మనం ఎంతో పెట్టుబడి పెట్టి పంటలు వేస్తే, అందులో మూడవ వంతు కలుపు మొక్కలు తింటున్నాయి. ఆ దొంగ గురించి కూడా మీరు రీసెర్చ్ చేయండి. అప్పుడు పంట ఉత్పత్తిని పెంచడంతోపాటు రైతుకు ఖర్చు తగ్గించిన వారమవుతాము, ఇన్‌వెస్ట్‌మెంట్‌లో చేదోడువాదోడుగా వున్నవాళ్లమవుతాము.

రా.7.40

ముఖ్యంగా మార్కెటింగుకు వస్తే, మీ పాలసి ఎట్లా వుందంటె, ఉల్లిగడ్డలు పండినప్పుడు బయట దేశాలకు ఎక్సుపోర్టు చేయడం – మన మార్కెట్‌లో ఉల్లిగడ్డ ధరలు పెరిగినిప్పుడు ఉల్లిగడ్డలను తెప్పించుకోవడం – ఢిల్లీ ఏర్‌పోర్టులో అవి మురిగిపోతున్నాయి . మన ఉత్పత్తులు బయటకు పోవడం, బయట నుంచి తెప్పించడం జరుగుతున్నది . గోధుమలు తెప్పిస్తున్నా . షుగర్ కూడా పట్టణాలలో మొత్తుకుంటె రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పాకిస్తాన్ నుండి షుగర్ దిగుమతి చేకుంటున్నారు . ఎక్సుపోర్టు విధానంలో, ఒక తప్పు వుంది . దానిని కూడా ఆలోచించవలసిన అవసరం వుంది . ఘాట్ ఒప్పంధంలో ఆలోచించాలి . క్రాప్ ఇన్‌స్యూరెన్సులో 15 క్రాప్సును తీసుకున్నారు . రబీలో మిగతా క్రాప్సను కూడా ఇన్‌స్యూరెన్సులో తీసుకోవాలని మనవిచేస్తున్నాను . గుంటూరులో వ్యవసాయ రిసెర్చి స్టేషన్ వుంది . అందులో నేను వుండడం జరిగింది . అప్పుడు శ్రీ కె . విద్యాధరరావుగారు , వ్యవసాయశాఖ మంత్రిగా వున్నప్పుడు విచ్చారు . లామ్ ఫారమ్‌లో ఇంతవరకు నీరు లేదు . జగిత్యాల రిసెర్చి స్టేషన్‌లో ల్యాబ్ వుంది – ఎయిర్ కండిషన్ వుంది కాని జనరేటర్ లేదు . మీరు బడ్జెట్ పెట్టకుండా సైంటిస్టులకు కొత్త విత్తనాలు తయారు చేయమంటె, ఎట్లా చేస్తారు . ఎక్కడ లోపం వుంది? ధనం మూలం మిదం జగత్ అంటారు . డబ్బు ప్రొవిజన్ పెడితే, సైంటిస్ట్సు ప్రపంచస్థాయికి ధీటుగా కొత్త విత్తనాలను ఉత్పత్తి చేసే స్థాయిలో వుండగలరని మనవిచేస్తిన్నాను . నాకు చివరగా అవకాశం ఇచ్చారు . నేను 40 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్నానమ . సైంటిస్టులకు కూడా చెప్పగలను . నాకు అవకాశం ఇవ్వాలి . రేపు మాట్లాడమంటె, రేపు మాట్లడతాను . ఐఎఎస్ ఆఫీసర్సు కంటె నాకు ఎక్సుపీరియెన్సు వుంది . అందుకే చెప్పుతున్నాను . ఇప్పటికి కుడా వ్యవసాయం చేస్తున్నాను . నా ఎగ్రికల్చరు ఫామ్ ఒక రీసెర్చి స్టేషన్‌లాగా పనిచేస్తున్నది . కాబట్టి, ఎక్స్‌పీరియెన్సును బట్టి చెపుతున్నాను . దయచేసి, పూర్తిగా వివరణ చెప్పనీయండి? శ్రీ రత్నకిషోర్‌గారికి ( వ్యవసాయ కమీషనరు ) తెలుసు . శ్రీ నరోత్తమరెడ్డిగారికి తెలుసు . అధికారులందరికి కూడా తెలుసు . సీడ్ డెవలప్‌మెంటు చేయడం జరిగింది . డిసిసిబి ఛైర్మెన్‌గా ఇంప్రూవ్ చేశామని తెలుసు . గుంటూరు నుంచి, కర్నూలు నుంచి కరింనగర్‌కు వచ్చి

విత్తనాలు తీసుకువెళ్లారు . కొత్త విత్తనాలు తయారుచేశాము . అందులో అనుభం వుంది . సజెషన్స్ చెప్పనీయండి? చెప్పితే లాభం కలుగుతుంది . నేను స్పీచ్‌రూపంలో చెప్పడం లేదు . గవర్నమెంటును విమర్శించడం లేదు . సజెషన్స్ చెప్పుతున్నాను . దానివల్ల కొద్దిగ ప్రభుత్వానికి లాభం జరుగుతుంది కాని నష్టం జరుగదని మనవిచేస్తున్నాను . ఒకవేళసభ్యులకు పోవాలని తొందరగా వుంటె, రేపు చెప్పుతాను . ఇక్కడ వున్నవారందరూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు . అధికారులు అందరు కూడా వచ్చారు . ప్రస్తుతం నూటికి 90 మంది కూడా వ్యవసాయం చేయడం లేదు . ఎందుకు పోవాలని తొందర వుంది? మళ్లీ రేపు అవకాశం ఇస్తే తప్పకుండా ఇంకా వివరణగా చెప్పడం జరుగుతుంది . పాయింట్సు అన్ని 10 రోజుల నమంచి తయారు చేసుకుని పెట్టుకున్నాను .

ఛైర్మన్ ః పాపారావుగారు మీరు తయారు చేయవచ్చు – వాటిని మినిష్టరుగారికి ఇవ్వండి?

శ్రీ ఆర్ .పాపారావు ః ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు .

శ్రీ నోముల నర్సింహయ్య ః తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటె, వ్యవసాయ మంత్రిగారు చాలా సుదీర్ఘంగా వివరణ ఇస్తారు . అందుకని రేపు ఏమీ హాలి డే లేదు –– వర్కింగు డేనే కాబట్టి, రేపు తీసుకుంటె మంచిది . ఉదయం 8 .౦౦ గంటలకు వచ్చాము . ఇప్పుడు మళ్లీ 8 అవుతున్నది . ఈరోజు చర్చలు ముగించి రేపు రిప్లయి తీసుకోవాలని సవినయంగ మనవిచేస్తున్నాను .

శ్రీ జె .సి . దివాకరరెడ్డి (తాడిపత్రి) ః అధ్యక్షా, వ్యవసాయం మీద రిప్లయి రేపు ఇవ్వాలని కోరుతున్నాను . ఈ సభలో శాఖలకు సంబంధించిన మంత్రులు అందరు లేరు . రా . 8 .00 గంటలకు హౌసును ఎడ్జరన్ చేయాల్సింది, ఆయన స్పీచ్‌ను కంటిన్యూ చేయాల్సిందిగా కోరుతున్నాను . వారితో అయిన తరువాత కావాలంటె రేపు మొదలు పెట్టండి?

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) ః ఎగ్రికల్చరు డిమాండు 1వ తారీఖున మొదలు అయింది . ఈనాటివరకు చాలా విషయాలు మాట్లాడారు . అన్ని పార్టీలతో మాట్లాడడం జరిగింది . ఈరోజు ఈ డి మాండును క్లోజ్ చేయవచ్చని చెప్పారు . వారు సహకరించాలి . ఇంకా సోషల్‌వెల్‌పేర్ డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు వుంది . ఇరిగేషన్ వుంది, చాలా వున్నాయి అవన్ని కూడా డిస్కస్‌చేసే పరిస్థితి వుంది . క్లుప్తంగా అందరు కూడా పార్టిసిపేట్ చేయవచ్చు . అందరూ సహకరిస్తే వైండింగ్ అపట్ చేసుకుంటె బాగుంటుంది .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి ః అధ్యక్షా, అసలు ఎగ్రికల్చరు డిమాండే చాలా సుదీర్ఘమైన డిమాండు . దీనికోసం ప్రత్యేకంగా ఒకరోజు అంతా డిస్కస్ చేసుకోవాలి . మిగతా బిజినెస్ లేకుండా డిస్కస్ చేయాలి అనుకున్నాము . ఇది చాలా ముఖ్యమైంది . దీనికి ఎక్కువ టైమ్ పడుతుంది అనే ఉద్దేశ్యంతో బిఎసి . లతో సోషల్‌వెల్‌పేర్ డిమాండు ముందు వుంటె, దానిని వెనక్కి జరిపి ఇది ముందుకు తీసుకురావడం జరిగింది .ఎగ్రికల్చరు డిమాండు అంటె కేవలం ఎగ్రికల్చరు మాత్రమే కాదు, అందులో పౌల్ట్రీ , యానిమల్ హస్బెండరి, హార్టికల్చరు, ఫిషరీస్, కోపరేషన్ వున్నాయి . ఉదయం 8 గంటలకు వచ్చి అసెంబ్లిలో వున్నాం . ఇప్పుడు రాత్రి 8 .30 నిముషాలు అయింది . శ్రీపాపారావుగారు స్పీచ్ కంప్లిట్ కావాలి తరువాత మంత్రిగారి రిప్లయికి కనీసం గంట పడుతుంది, తరువాత క్లారిఫికేషన్స్ వుంటాయి . డబ్లుటివొ మరియు ఇతర సీరియస్ గా డిస్కస్ చేసిన వాటికి క్లారిఫికేషన్స్ అవసరం వుంటుంది . మళ్లీ మేము ఉదయం 8 గంటలకు రావాలి . Please for heavens sake, we will not be able to cope up with you.

శ్రీ ఎం . ధర్మారావు ః ఇది ప్రధానమైన డిమాండు . అనేక డిమాండ్సు చర్చకు రాకుండా గిలెటిన్ అవుతున్నాయి . రైతుల విషయంలో అనేక విషయాలు వ్యక్తం చేశారు . గాట్ – డబ్లుటివో వాటికి సరైన సమాధానాలు రావాలి . కాబట్టి, సవివరమైన సమాధానం ఇవ్వవలసిన అవసరం అధికార పక్షానికి వుంది . దయచేసి, ఈచర్చను ముగించి – సమాధానం కొరకు పోస్టుపోన్ చేస్తే బాగుంటుంది . వ్యవసాయం అంశంలో పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ, అడవులు మొదలగు ఆరు మంత్రులకు సంబంధించిన సమాధానం ఇవ్వాలి . తరువాత తప్పనిసరిగా సభ్యులయొక్క సప్లిమెంటరీస్‌కు సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది .కాబట్టి రేపు సమాధానాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ వి . శోభనాద్రీశ్వరరావు ః గౌరవసభ్యులు శ్రీ పాపారావుగారు లాస్టు స్పీకరు అయితే వారు మాట్లాడిన తరువాత చాలా క్లుప్తంగానే చెప్పుతాను .

(అంతరాయం )

మీరు స్త్రావించిన అంశాలకు చాలా క్లుప్తంగా నేను సమాధానం చెప్పుతాను .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి ః ఆయన క్లుప్తంగా చెప్పుతాను అంటున్నారు . చెప్పకుండా వుంటరా? కాని మాకు ఎలాబొరేట్‌గా కాలి . We require a detailed discussion and a detailed answer. ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు . గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటె మీకు స్పంధన లేదాండి?

శ్రీ వి . శోభనాద్రీశ్వరరావు ః నాకు అభ్యంతరం లేదు . నేను ఏదో చెపుతనాను అని వారు ఊహించుకుని ఏదో చెప్పుతున్నారు . దాదాపుగా అన్ని కవర్ చేస్తాను .

ఛైర్మన్ ః పాపారావుగారు – మీరు కంప్లీట్ చేయండి తొందరగా .

రా. 7.50

శ్రీ ఆర్. పాపారావు :–వ్యవసాయములో రైతులకు కల్తీ లేని ఎరువులు, పురుగు మందులు అందించాలి. బయోలాజికల్ కంట్రోల్ ద్వారా అధికోత్పత్తి సాధించడానికి అవకాశం ఉంది. అగ్రిక ల్చర్ క్రెడిట్ అనేది మేజర్ రోల్ ప్లే చేస్తుంది. వ్యవసాయదారుడు పెట్టుబడి పెట్టుకోడానికి డబ్బు లేని పరిస్థితులు ఉన్నాయి. నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా, కో–ఆపరేటీవ్ బ్యాంకు ద్వారా, డి.సి.ఎమ్.ఎస్. ద్వారా మనం ఎరువులు, విత్తనాలు సప్లయి చేస్తున్నాము. రైతు అప్పుపై వడ్డీ ఎంత వేస్తున్నామో మనం ఒక పర్యాయం ఆలోచించాలి. నాబార్డు, ఆప్కాబ్‌కి 6 శాతం వడ్డీకి డబ్బులిస్తే, ఆప్కాబ్ సెంట్రల్ బ్యాంకుకి 8 శాతం వడ్డీకి, తరువాత సెంట్రల్ బ్యాంకులు పి.ఎ.సి.లకు 13 శాతం పైన వడ్డీకి ఇస్తున్నాయి. అంటే రైతుకి 18 శాతం పైన లభిస్తోంది. ఆఖరికి, రైతు నడ్డి విరుస్తున్నామని తెలియజేస్తున్నాను. రైతు అన్నదాత అని, రైతే దేశానికి వెన్నెముకని, రైతులకు అది చేస్తాము, ఇది చేస్తామని చెప్పి 80 శాతం ఓట్లు వారి నుండి పొంది మనం ఎన్నికల్లో గెలిచి ఇక్కడకి వచ్చాము. వారి సమస్యలపై మనం కనీసం రెండు గంటల సేపైనా సమయం కేటాయించి నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఇంతకంటే అధ్వాన్నమైన పరిస్థితి వేరే ఉండదు. రైతులకు అన్యాయం చేసిన వారమౌతున్నాము. రైతాంగ సమస్యలపై మాట్లాడుతుంటే వద్దని చెప్పే వారి విషయాన్ని రైతులే చూసుకొంటారని తెలియజేస్తున్నాను. చిన్న చిన్న కమతాలు ఉన్న జపాన్, థాయిల్యాండ్, తైవాన్ దేశాలు రైతుకి మెకనైజ్డ్ పరికరాలు ఇవ్వడం వల్లనే అభివృద్ధి చెందాయని తెలియజేస్తున్నాను. ట్రాక్టర్లు, క్రషర్లు, తదితరములు మనం

ఇవ్వలేకపోతున్నాము. తైవాన్ లాంటి దేశాలు వ్యవసాయాన్ని మెకనైజేషన్ ద్వారా చేయడం వల్లనే అభివృద్ధి చెందాయని తెలియజేస్తున్నాను. హైదరాబాద్ సమీపములోని పటాన్ చెరువు వద్ద ఉన్న ఇక్రిశాట్ ని సందర్శిస్తే అక్కడ వివిధ దేశాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు ట్రోపికల్ కల్టివేషన్‌పై రిసెర్చ్ చేసి, వేడి ప్రదేశాలలో పండించే పంటల పై పరిశోధనలు జరుపుతున్నారు. కంది, జొన్నలు తదితర పల్సెస్‌ని ఉత్పత్తి చేస్తున్నారు. వరల్డ్ బ్యాంకు నుండి సొమ్ము తెచ్చుకొని వివిధ దేశాల వారు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకొంటున్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు నుండి ఋణాన్ని తీసుకువచ్చి ముఖ్యమంత్రి గారు అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాను. అప్పుడు రూపాయలు 5వందలకే క్వింటాల్ బియ్యం పండించే అవకాశం ఉంటుంది. రిసెర్చ్ విషయమై ఎక్కువగా దృష్టినికేంద్రీకరిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. స్టడీ టూర్స్ ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేస్తున్నాను. ఇంట్రస్ట్ ఉన్న శాసనసభ్యులు, రైతులను వ్యవసాయం పై స్టడీ చేయు నిమిత్తం ఇతర దేశాలకు తీసుకువెళ్లి చూపించడం మంచిదని తెలియజేస్తున్నాను. దీని విషయంలో బడ్జెటులో సొమ్ము కేటాయిస్తే బాగుంటుందని కోరుతున్నాను. నేడు ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఎకరానికి కేవలం రెండు క్వింటాల్లే ఆవరేజీగా పండించుకొంటున్నారు. 2001-2002 లో 169 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడానికి టార్గెట్‌గా పెట్టుకొన్నాము. ఆయిల్ సీడ్స్ 29 లక్షలు, కాటన్ 29 లక్షల బేళ్లు మేజ్, జనుము 71/2 లక్షలు టార్గెట్‌గా పెట్టుకొన్నాము. రైతులు పండించే పంట, ఇతర బై ప్రొడక్ట్స్ మొత్తం లెఖ్ఖలోకి తీసుకొంటే దాదాపు 4,5 వేల కోట్ల రూపాయలు ఈ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఇండైరెక్ట్‌గా ఆదాయం వస్తున్నది. ఈ పరిస్థితుల్లో కేవలం రూ. 80 కోట్లు మాత్రమే బడ్జెటులో పెట్టాము. ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదు. మొక్క జొన్న యొక్క బై ప్రొడక్టులు 120కి పైగా అమేరికాలో తయారౌతున్నాయి. కానీ మన దగ్గర పౌల్ట్రీ ఫీడ్‌గానే దీనిని వాడుతున్నాము. సరైన అవగాహన లేకుండా, ప్రణాళిక లేకుండా మనం వ్యవహరిస్తున్నాము. అగ్రికల్చర్ మార్కెట్ కమిటిలో రైతుబంధు పథకం పెట్టారు. ఇంతవరకు రైతు అక్కడ ధాన్యం నిలువ చెసుకొని డబ్బులో 75 శాతం తీసుకువెళ్లే విధంగా మొన్ననే ప్రభుత్వం ఇంట్రస్ట్ లేకుండా ఇస్తామని చెప్పడం మంచిదే. దానిని ఆహ్వానిస్తున్నాము. మార్కెటులో ఎఫ్.సి.ఐ., మార్క్‌ఫెడ్, డి.సి.ఎమ్.ఎస్. కాని వచ్చినప్పుడు రైతులు ఉత్పత్తి చేసిన పంటని వారు కొనలేకపోతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఎఫ్.సి.ఐ. రెండు లక్షల బ్యాంగ్స్‌ని పంజాబ్‌కి పంపించడం జరిగింది. వడ్లు కొనమని కలెక్టర్ గార్ని డి.డి.ఆర్.సి.లో కోరితే సంచులు లేవని చెప్పారు. కరీంనగర్‌కి వచ్చిన రెండు లక్షల బ్యాగ్స్‌ని పంజాబ్‌కి తరలించిన తరువాత, వాళ్లకి ఎఫ్.సి.ఐ. నుండి కొనాలనే ఆదేశాలు ప్రభుత్వ పరంగా వస్తే గుంటూరు నుండి 60 వేల బ్యాగ్స్ తెప్పించారు. రెండు లక్షల బ్యాగులను అటు పంపించారు. 60 వేల బ్యాగ్స్‌ని ఇటు పంపించారు. అలా ప్రభుత్వం యొక్క విధానాలు జరుగుతున్నాయి.

ఛైర్మన్ :- దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆర్. పాపారావు :- ఇప్పుడు సమయం ఇవ్వలేకపోతే నన్ను రేపు మాట్లాడనీయండి. హార్టీకల్చర్, డెయిరీ , ఫిషరీస్, ఆనిమల్ హస్బెండరీ తదితర శాఖల గురించి మాట్లాడాల్సి ఉంది.

CHAIRMAN: If your rich research experience is given in writing it will benefit the House and the State also will get benefited. It is not possible to allot time for hours together to you. Kindly conclude in another five minutes. You can table it in the House. Kindly cooperate.

శ్రీ ఆర్.పాపారావు :- అధ్యక్షా, అగ్రికల్చర్ శాఖలో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆనిమల్ హాస్బెండరీ శాఖ ఆధ్వర్యములో ఉన్న అనుబంధ శాఖల విషయానికి వస్తే పౌల్టరీ, ఫిషరీస్, డక్ ఫార్మింగ్ తదితరాలు ఉన్నాయి. వాటికి సరైన ప్రొవిజన్స్ బడ్జెటులో పెట్టక పోవడం వల్లనే మనం వెనకబడి ఉన్నాము. వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్స్‌లో కాంపౌండర్స్ లేక వాక్సినేషన్ గానీ, ట్రీట్‌మెంట్‌ల గానీ జరగడం లేదు. ఈ హౌజ్‌లో వచ్చి గంటలు గడిపి పోవడం కాదు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.
రా.8.00

CHAIRMAN: No, it is not possible. Please conclude in another 3 to 4 minutes.

శ్రీ ఆర్. పాపారావు :- హార్టీకల్చర్ గురించి ప్రభుత్వం ఎలాంటి బడ్జెట్ ప్రొవిజన్ ఎక్కువ పెట్ట లేక పోతున్నది. ముఖ్యంగా క్రాపింగ్ ప్లాంట్స్ , హార్టికల్చర్ ప్రొడక్ట్స్‌కు సంబంధించి మనం మొన్ననే పేపర్లలో చూశాము. టమోటాలు 30 పైసలు కె.జి. చొప్పున రైతులు అమ్మవలసి వచ్చిందని. మరి ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకు గాను ప్రభుత్వం టమోటాలను కొని, వాటిని ప్రాసెస్ చేసి, పేస్ట్‌లాగా చేసి గానీ, లేకపోతే ఆహార రూపకంగా గానీ , ఇండస్ట్రీస్‌కు గానీ సప్లై చేస్తే బాగుంటుంది. ఆ విధంగా అవి వేస్ట్ పోకుండాను, ధరలు నిలబడేలాగానూ చేసే బాధ్యత ప్రభుత్వం పైన వుంది.

ఈనాడు నేషనల్ ఎగ్జిబిషన్స్ ఏవైతే హార్టీకల్చర్, అగ్రికల్చర్ మీద పెడుతున్నారో వాటిని చూడాలనుకున్నప్పటికీ, ఆ ఇంట్రెస్ట్ మాకు వున్నప్పటికీ యిక్కడ అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటం మూలంగా వాటిని అటెండ్ చేయడానికి మాకు అవకాశం లేకుండా వుంది. ఇక్కడ జరుగుతున్న ఈ అసెంబ్లీ సమావేశాల మూలంగా, యిక్కడ అగ్రికల్చర్ గురించి డిమాండు మీద మాట్లాడవలసి వుండటం తోను కూడా మేము వాటిని అటెండ్ కాలేక పోతున్నాము. ఇక ముందయినా అలా జరుగకుండా వుండేందుకు గాను మంత్రి గారు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు నేషనల్ ఎగ్జిబిషన్‌లను పెట్టకుండా వుండాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

కోపరేటివ్ వ్యవసాయం గురించి చెపుతున్నాను. వాస్తవంగా మంత్రి గారు చెప్పినట్లు ఈ వ్యవసాయం అన్నది పెట్టుబడి పెట్టలేని రైతుల నుంచి బలవంతంగా తీసుకునే పరిస్థితి లేనప్పుడు ఆ విధంగా ఇతరుల నుంచి క్యాపిటల్ తీసుకుని చేయడం మంచి చర్యే. పెట్టుబడి పెట్టడానికి ఎవరైనా ముందుకు వస్తే అది కూడా మంచి చర్యే. ఎకరానికి రూ. 10 వేలు, 15 వేలు యిచ్చే విధంగా తీసుకు వస్తే బాగానే వుంటుంది. కానీ బలవంతంగా వారిపై రుద్దకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను. మనం క్రాప్ హాలిడేలను ప్రకటిస్తున్నాము. మార్కెటు లేనందు వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల విషయాలకు బడ్జెట్ అలాట్‌మెంట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, మనకు చాలా డిమాండ్స్ వున్నాయి. 53 డిమాండ్స్ వున్నాయి. ఈ విధంగా మనం వెళ్లినట్లయితే కనీసం ఒక్కడిమాండును కూడా పాస్‌చేసుకోలేము. మొత్తం అన్ని గిలెటిన్ అయ్యే పరిస్థితి వస్తుంది. అలా రాకుండా వుండాలంటే , మనం డిమాండుకు 3 రోజులు టైము యిస్తున్నాము, ఈ రోజు మూడవ రోజు కనుక త్వరగా వైండప్ చేస్తే బాగుంటుందని మాత్రమే నేను గౌరవ సభ్యులందరినీ రిక్వెస్టు చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :-అధ్యక్షా, అగ్రికల్చర్ డిమాండ్స్ గురించి చాలా రకాలుగా ఎక్స్‌ప్లైన్ చేయాలి . రాష్ట్రంలో పరిస్థితులు చాలా గంభీరంగా వున్నాయి. క్లారిఫికేషన్స్ మేము అడగాలి కనుక రిప్లై మరియు క్లారిఫికేషన్స్ కొరకు కనీసం రెండు, రెండున్నర గంటలు పడుతుంది.

శ్రీ వై.రామకృష్ణుడు :- వైండప్ చేసి, క్లోజ్ చేయమనండి. అప్పుడు రేపు రిప్లై యివ్వడానికి అవకాశం వుంటుంది.

CHAIRMAN: You won't get any time. Please conclude. Afer five minutes I will cut your mike. I am allowing you five minutes. Please confine to five minutes only, not more than that at any cost.

శ్రీ ఆర్. పాపారావు :- వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పాడిపరిశ్రమ. అయితే ప్రభుత్వపరంగా మనం రైతులకు మంచి బ్రీడ్‌ను సప్లై చేయలేకపోతున్నాము. పంజాబ్‌లోని ముర్రాస్‌ను గానీ, ఓల్డ్ స్టైన్ ఆవులను గానీ బాగా పెంచి , మంచి పోషణకు తెచ్చి రైతులకు అందించినట్లయితే బాగుంటుంది. మరి మనం క్షీర సాగర విప్లవం అని అంటున్నాము. దానిని స్లోగన్స్‌కే పరిమితం చేస్తున్నాం తప్ప వాస్తవంగా ఏమీ చేయలేక పోతున్నాము. 'గోపాలమిత్ర' పెట్టారు. కాని దానికి సంబంధించిన వాలంటీర్లు ఎవరూ ఏ గ్రామంలోనూ కనపడటం లేదు.

యానిమల్ హజ్‌బెండరీ గానీ, హార్టీకల్చర్ విషయంలోగానీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు అగ్రికల్చరుకు పోటీగా తయారు చేశాము. మరి వాటిని మీరు ఈ రోజు వైండింగ్ చేస్తారా? అందులోని ఉద్యోగులకు వాలంటరీ రిటైర్‌మెంట్ యిప్పించే చర్యలు తీసుకుంటారా? ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నదో మంత్రి గారు సమాధానం చెప్పాలి.

అలాగే ఫారెస్ట్‌కు సంబంధించి చెట్లను నాటుతున్నామని చెపుతున్నారు తప్ప, చెట్లు ఎక్కడా పెరగడం లేదు. దాని మీద ఖర్చు మాత్రం పెట్టడం జరుగుతోంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- రాజశేఖర రెడ్డి గారూ మీరు ప్రతి పక్ష నాయకులు, మీరు సభ్యులకు చెబితే బాగుంటుంది. వారిని రెండు నిమిషాలలో క్లోజ్ చేయమని చెప్పండి. ఆల్‌రెడీ ఈ విషయమై ఆయన 40, 50 నిమిషాలు మాట్లాడారు. ఇందాక అరుణ గారు కూడా 50 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ కాగిత వెంకట్రావు :- అధ్యక్షా, మేము ముత్యం రెడ్డి గారు మాట్లాడుతూ వుంటే అరగంటలో ముగించేలా చేశాము. ఎందుకంటే టైము అడ్జెస్టు కావాలని అలా సమయాన్ని కుదించుకుని మాట్లాడాలి. వాళ్లు కూడా టైము కుదించుకుని మాట్లాడమనండి మాకు అభ్యంతరం లేదు. అగ్రికల్చర్ మీద అందరికీ మాట్లాడాలనే వుంటుంది. అందరికీ పబ్లిక్ ఇంట్రెస్ట్ వుంటుంది. కానీ మేము తక్కువ మాట్లాడి, వారు ఎక్కువ మాట్లాడటం కాదు. దయచేసి టైము అడ్జెస్టు చేసుకుని మాట్లాడమనండి. ఇంకా 14 డిమాండ్స్ వున్నాయి. అవి కంప్లీట్ కాకుండా చేస్తే బాగుండదు. ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్ యింకా చాలా డిమాండ్స్ వున్నాయి.

CHAIRMAN: Papa Rao Garu, don't cause inconvenience to the House. Maximum five minutes, not more than. I will not allow more than that.

శ్రీ ఆర్. పాపారావు :- ఫిషరీస్ సంగతికి వస్తే , యిక్కడ స్వీట్ వాటర్స్‌ను డెవలప్ చేసినట్లయితే ముఖ్యంగా తెలంగాణాలో కరీంనగర్ జిల్లాలో లోయర్ మానేరు డ్యాం, శ్రీశైలం ప్రాజెక్ట్, నిర్మల్ దగ్గర ప్రాజెక్ట్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ లలో ఈ సీడ్ ప్రాన్‌ను తీసుకు వస్తే ఎన్నో కోట్ల రూపాయలు విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించే అవకాశం వుంది. మొన్న విదేశానికి చెందిన సైంటిస్ట్ ఒకరు యిక్కడి వ్యాపారానికి సంబంధించి మాట్లాడుతూ, ఈ సీడ్ ప్రాన్స్ ప్రాజెక్ట్‌ల ద్వారా కొన్ని కోట్ల డాలర్లను సంపాదించవచ్చని చెప్పడం జరిగింది . గౌరవ మంత్రిగారు ఆ కోణంలో ఆలోచించి కరీంనగర్ ప్రాంతంలోని ప్రాజెక్టులను అభివృద్ధిపరచే విధంగా

చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతూ నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up for consideration in the evening sitting of 15th March,2001 and the amendments to the said Bills will be received up to 1.00 p.m. tomorrow, the 15th March,2001:

1. A.P.Municipal Laws (Second Amendment) Bill,2001 and
2. A.P.Municipalities (Amendment) Bill,2001.

Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 15th March,2001.

(The House then adjourned at 8.10 p.m. to meet again at 8.30 a.m. on 15th March,2001)